
గెలవండి

బంగారు బహుమతులు

బంగారు బహుమతులు కొనండి గాంధిటెక్స్ కాటన్ చీరలు



మీకోసమే 25 బహుమతులు

1 మొదటి బహుమతి, నగల సెట్టు· బంగారపు నెక్లెస్, దిద్దులు, ఒకజత గాజులు, ఒక వుంగరం బరువు 65 గ్రాములు, 22 క్యారెట్లు

2 రెండవ బహుమతి బంగారపు గొలుసు, ఒకజత లోలాకులు, బరువు 28 గ్రాములు, 22 క్యారెట్లు

3 మూడవ బహుమతులు (రెండు) ఒక్కొక్క జత బంగారపు గాజులు, ఒక్కొక్క గాజు 10 గ్రాములు, మొత్తం 40 గ్రాములు, 22 క్యారెట్లు

4 నాల్గవ బహుమతులు 21· ఒక్కొక్క జతలోలాకులు, బరువు 8 గ్రాములు, మొత్తం 168 గ్రాములు

చీరచీరకి కూపన్
ప్రతి కూపన్‌కీ బహుమతి పొందే అవకాశం

వరించి మీ గడపలోకి వస్తోంది మహాలక్ష్మి. ఆహ్వానించండి పొందికగా గాంధిటెక్స్ చీర కట్టుకుని మెడలో బంగారపు నెక్లెస్ చెవులకి దిద్దులూ చేతికి గాజులూ వేలికి వుంగరం ఇవన్నీ అలంకరించుకుని అద్దం ముందు నిల్చోండి. మీ యింట్లో వాళ్ళు మురిసిపోతారు మీ అంద చందాల్ని చూసి. ఇంతకీ మీరు చెయ్యవలసిందల్లాయింతే తిన్నగా బట్టల షాపుకు వెళ్ళి మీకు కావలసిన రంగుల్లో డిజైన్లలో మీ మనసును ఆకట్టుకునే గాంధిటెక్స్ చీరల్ని కొనండి మీరు కొనే ప్రతి చీరకీ ఒక కూపన్ చీరలెన్ని కొంటే కూపన్లన్ని ప్రతి కూపన్‌కీ బహుమతి పొందగల బంగారు అవకాశం కూపన్లని జాగ్రత్తగా పెట్టుకోండి. జూన్ 30వ తేదీన పెద్దల సమక్షంలో లక్కీ డ్రా తీస్తారు ఆ అదృష్టం మీ యింటి గడపే తొక్కొచ్చు ఆనాడు.

బంపర్ లక్కీ డ్రా
విజయవాడలో
జూన్ 30వ తేది 1989



గాంధిటెక్స్© నిలువెల్లా అందం!
కాటన్‌శారీస్ వంటినిండా బంగారం!!

అధీకృత డీలర్లు: సునీల్ ఎంటర్‌ప్రైజెస్, 111 వస్త్రలత, విజయవాడ-1. * గిరిజా శారీ ట్రేడర్స్, 136, ఏ, వస్త్రలత, విజయవాడ-1.* శ్రీ శాయిబాబా టెక్స్‌టైల్స్, వస్త్ర భారతి, షాపు నెం. 27, ప్రొద్దుటూరు.* ప్రీతీ టెక్స్‌టైల్స్, చిన్నవీధి, విజయనగరం. * శ్రీ బాలాజీటెక్స్‌టైల్స్, సుభాష్ రోడ్, సికిందరాబాదు.* నవీన్ టెక్స్‌టైల్స్, తారాచంద్ మార్కెట్, రికాబ్ గంజ్, హైదరాబాదు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

"నక్సల్స్"ఘాతుకం : ప్రభుత్వ "ప్రతిస్పందన"

కరీంనగర్ జిల్లా తాడిచెర్ల మండలాధ్యక్షుడు శ్రీ మల్హరరావు 'హత్య' ఏ కోణంలోనుంచి చూసినా చివరికి నక్సలైట్ల దృక్కోణంలో నుంచి ఆలోచించినా కూడా - అతి దారుణం - అమిత కిరాతకం - సందర్భశుద్ధిలేని యిటువంటి ప్రతీకార చర్యలకు పీపుల్స్‌వార్ గ్రూప్‌లోని ఉత్తర తెలంగాణా జిల్లాలోని 'గ్రూప్'లు - తాము ప్రకటించుకొన్న ఉద్యమ లక్ష్య సిద్ధికి "వర్గశత్రు నిర్మూలన" అనే సిద్ధాంత లబ్ధికి కూడా భిన్నంగా అపశ్రుతిగా - పూనుకుంటున్నాయీ అంటే యీ "గ్రూపు"లు ఎంతగా 'నిస్పృహ'కి గురి అయిపోయాయో వూహించుకోవచ్చును. 1987 డిసెంబరులో "గూర్తేడు" నుంచి ఏడుగురు ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లను ఎత్తుకుపోయి - వారి విడుదలకు షరతుగా రాజమండ్రి జైలులో వున్న ఏడుగురు అనుయాయుల్ని విడిపించుకుపోయిన దరిమిలా యీ విధమైన "కిడ్నాప్" వ్యూహం తమకి కావాలన్న ఫలితాలు యివ్వగలుగుతుంది అని నక్సలైట్ "గ్రూపు"లు భావించి యిటీవల మండలాధ్యక్షుల 'అపహరణ'ను- తమ సహచరుల విడుదలకు ఒక ఎత్తుగడగా పెట్టుకున్నారన్నది పోయిన నెల కమాన్‌పూర్ మండలాధ్యక్షుణ్ని వారు 'కిడ్నాప్' చేసినప్పుడే ప్రభుత్వం గ్రహించవలసింది - దరిమిలా వారు అతనిని వదిలివేయడంచేత పోలీసు వర్గాలలో 'ప్రమత్తత' చోటు చేసుకున్న దనుకోవాలి. ప్రజా సేవకుడు, విద్యావంతుడు, నిరపరాధి అయిన శ్రీ మల్హరరావుని వారు "ప్రతిభువు"గా పెట్టుకున్నప్పుడే - ప్రభుత్వం "యిట్టి" వ్యక్తి ప్రాణాలను అమూల్యంగా భావించి దిగివస్తుందని అనుకొని వుండాలి. "రహస్యంగా నిర్బంధించివుంచ బడిన" ముగ్గురు అతి కీలకమైన సహచరుల విడుదల కూడా - రాజమండ్రి జైలు నిర్బంధితుల విడుదల మాదిరి ఫలితాలు యివ్వకపోడంతో వారు - తాము "చెప్పుకుంటున్న" ఉద్యమ లక్ష్యాన్నే "కించ"పరిచే కిరాతకానికి పాడిగట్టారు అనుకోవాలి. "అన్నల" యీ ఘాతుకాలకు ప్రతిగా "అన్న"గారి ప్రతిస్పందన వెంటనే స్పష్టం కాలేదు కాని రెండు మూడు రోజులలోగా ముఖ్యమంత్రి బాగా స్పందించారు ప్రతిపక్షాలను - కొంతమంది పత్రికా ప్రతినిధులను ఇతర ప్రముఖులను సంప్రదించారు అటు తరువాత "నక్సలైట్"లను లొంగిపొమ్మనవల్సిందిగా ఒక శ్రీముఖం ప్రకటించారు దీనికి 30 రోజుల గడువు యిచ్చారు - ఆయుధాలతో సహా గడువులోగా లొంగిపోయినవారికి పునరావాసం కల్పించగలమన్నారు-మరొకప్రక్క, ప్రజా రక్షణ సమితుల ఏర్పాటును, సమన్వయ సంఘాలను ప్రకటించారు. ఈ మధ్యనే లొంగిపోయిన ముక్కు సుబ్బారెడ్డి వంటి నక్సలైట్ నాయకులు "తమవలె - ఉద్యమంవల్ల నిస్పృహ చెంది లొంగిపోవడానికి చాలామంది "వార్ గ్రూపు" సభ్యులు సిద్ధంగా వున్నారని చెప్పిన మాటల మీద "అన్నగారి"కి ఏదో ఆశ వున్నదని అనుకోడానికే తప్ప ఈ "అల్టిమేటం" ఫలితాలు ఎవ్వరికీ ఆశాజనకంగా కనపడలేదు దానికి కారణం ముఖ్యమంత్రి "ఆఫర్"ని తిరస్కరిస్తున్నట్లుగా "నక్సలైట్ వార్ గ్రూపు"లు వెంటనే 13 అర్ధరాత్రి పెదపల్లి రెవిన్యూ డివిజనల్ కార్యాలయాన్ని తగులబెట్టారు

యిప్పటికైనా 'అయిలయ్య' 'రాజమల్లు'ను కోర్టులో హాజరుపరచని పక్షంలో ప్రతీకార చర్యలు తీవ్రాతి తీవ్రం చేస్తామని -ప్రభుత్వ "దయాభిక్ష" సూచనకి బదులుగా- కరీంనగర్ జిల్లా ప్రాంత "వార్ గ్రూపులు" సుదీర్ఘ ప్రకటన జారీ చేయడంతో వారు "తాడో పేడో" ధోరణిలో వున్నారన్న అనుమానం వస్తున్నది చిక్కని అడవులలో పొంచివుంటూ- ప్రభుత్వంమీద యెట్టి విశ్వాసంలేని గిరిజన గ్రామీణుల సహాయ సహకార మన్ననలతో- "హింసాయుత పోరాటం" సాగిస్తున్న నక్సలైట్ ఉద్యమం ఎదుర్కొనడానికి పదేపదే ప్రజల సహకారాన్ని కోరుతున్న రాష్ట్ర ప్రభుత్వం- అక్కడి "గిరిజనుల" విశ్వాసాన్ని మన్ననను తాము ముందుగా పొందగల ప్రయత్నాలు చాలినన్ని చేయకపోడం- వర్గ శత్రువు నిర్మూలన పేరిట సాయుధ పోరాటం సాగిస్తూ-"లక్ష్యశుద్ధి"ని మరచిపోయి; పోలీసు ప్రతి దాడుల పేరిట జరుగుతున్న తీవ్రవాదుల "హత్య"లకు "ప్రతి చర్యగా" ఆ "కక్ష"ను- వర్గ శత్రువులు ప్రజా వ్యతిరేకులు కాని అమాయకులపై అఘాయిత్యాలుగా మార్చుకుంటున్నాయనుకోవాలి. ఈ "వార్ గ్రూపు"లు యిప్పుడు ఈ విధంగా సాగిస్తున్న అగడాలు ఒక వంక- "వార్ గ్రూపుల" అనుపానులు యిప్పటికీ సరిగా తెలియక- వారిని సమర్థిస్తున్న గిరిజనులపై "పోలీసు ప్రతీకార చర్య"లను సాగిస్తూ- గిరిజనులను వారి సంక్షేమాన్ని ఆచరణలో విస్మరిస్తున్న గవర్నమెంటును మరొక వంక చూస్తూఉంటే ఒక వేమన పద్యపాదం జ్ఞాపకం వస్తున్నది. "పుట్టమీద కొట్టంగా భుజంగమ్ము చచ్చునా?"- అన్నది. ఇది మేము యిరు "వర్గాల"కు అన్వయించిపేర్కొంటున్నాము.

వార్ గ్రూపులు తమ దృష్టిలో ఏది "పాము" (లక్ష్యం) అనుకొంటున్నారో దానిమీద దెబ్బతీసేబదులు- మల్హరరావుల వంటి మంచి బుద్ధి జీవులను "హత్య" చేయడం లాంటి ప్రజాకంటక హింసాత్మక అగడాలకు పూనుకోవడం వల్ల వారు అనుకుంటున్న "పోరాటం" తప్పుదారి త్రొక్కి కక్షసాధింపు స్థాయికి దిగజారుతుందే తప్ప...

అదే మాదిరి ప్రభుత్వం అక్కడి ప్రజల సహకారం కావాలి అంటూ పదే పదే యెన్‌కౌంటర్ల పేరిట సాగించే బూటకపు హత్యలు- కోర్టులకు హాజరుపర్చకుండా ఎంతో కాలం నిర్బంధాలు వంటివి సత్ఫలితాలను యివ్వలేక పోవచ్చును! ఇప్పుడే "అల్టిమేటమ్" కూడా సమస్యను యెంతవరకు పరిష్కరించగలదు లేదా ఎదుర్కొన గలదూ అన్న అనుమానం కూడా కరీంనగరం మున్నగు "ఉగ్రవాద అగడాల" ప్రాంతాలలో క్షణ క్షణం భయంగా వున్న ప్రజలకి కలుగుతుంది అది సహజం వాస్తవానికి చెదురు మదురుగానైనా రాష్ట్రంలో ఇతర జిల్లాల్లో కూడా నక్సలైట్ల కార్యకలాపాలు సాగుతూనే వున్నాయి. ఇవి ముమ్మరంగా కాని రీతిలో కట్టుదిట్టం చేయవలసిన బాధ్యత- గత జల సేతు బంధనం గాని రితి పని చేయవలసిన అవసరం కూడా వున్నాయి ఇప్పుడు గవర్నమెంటు స్పష్టంగా అందించిన "ప్యాకేజీ పథకాన్ని" తరచి తూచి చూసి- హింసామార్గాన్ని విడనాడే ప్రయత్నం నక్సలైట్లు కూడా చేస్తే వారికి కూడా ప్రజాస్వామ్య పంథాలో తమ పోరాటాన్ని కొనసాగించే అవకాశం వస్తుంది- అందుకే యీ 30 రోజులు అత్యంత కుతూహల జనకమైనవిగా, ఆసక్తిదాయకమైనవిగా రాష్ట్రమే కాదు దేశమంతా కూడా ఎదురు చూస్తున్నది! ●

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

సంపుటము 81 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 45

30-6-1989
విజయవాడ

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు

(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

శ్రీ శుక్ల నామ సం॥ జ్యేష్ఠ బ ద్వాదశి

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ   ఎడిటర్· వీరాజీ

ముద్రాపకుడు, ప్రచురణకర్త . శివలెంక నాగేశ్వరరావు

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు: 75667, 61247, 61248

వీక్లీ పోస్ట్

బహుమతి పొందిన ఉత్తరం

మార్పు ఎందుకో?

2-6-89 పత్రికలో జి బాలగంగాధరశర్మ దుళ్ళవారు రాసిన ఎందుకీ మార్పు? అంటూ రాసిన లేఖ చదివాను మార్పు రావడం చాలా మందికి నచ్చింది ఏభయి ఏళ్ళుగా ఒకే రకం శీర్షికలతో ఒకే రకపు మూస సీరియల్స్‌తో మూస పత్రికగా పేరు పొంది, యిప్పుడు ఈ జనరేషన్‌కి తగినట్లుగా తీర్చిదిద్దినందుకు పత్రిక అభిమానులు హర్షం వెలిబుచ్చారు యింక అడ్వర్‌టైజ్‌మెంట్స్ అంటారా? ఏ వీక్లీలో లేవు? వాటి వలన యితోధికంగా పత్రికకు లాభమే మనకు కావల్సింది వివిధ శీర్షికలు, సీరియల్స్, కథలు, కవితలు యివన్నీ ఏకముఖంగా పత్రిక అందచేయడంలో కూడా మనం విమర్శ చేయకూడదని నా భావన, పూర్వంకన్నా యిప్పుడు రచనలు చేయడంలో ఆసక్తి చూపే పాఠకులు ఎక్కువ మంది ఉన్నారు వారికి ఉపయోగించేలా అయిదారు శీర్షికలు ప్రవేశపెట్టారు సీరియల్స్‌లో శైలి విషయంలో ఆయా రచయితల శైలి కదా సంపదానంని బట్టి ఉంటుంది అయినా ఈ అబ్బాయికి పెళ్ళి అవుతుందా? ద్రౌపదిలాంటి సీరియల్స్ సర్వజన రంజకంగా ఉన్నాయికదా మార్పు అన్నది పత్రికలకి తప్పనిసరిగా ఉండాలి లేకుంటే ఏ కొద్ది మందో కోరుకునేట్లు మూస పత్రికలా మిగిలిపోతే వారపత్రిక కాస్తా మాసపత్రికలా మిగిలే ప్రమాద ముందని నా భావన యిలా రాసినందుకు అన్యదా భావించకండి పత్రికలో మార్పు నచ్చినదాన్ని కాబట్టి యింతగా రాసాను

కామేశ్వరి, తిరుమలగిరి పోస్ట్, సికింద్రాబాద్-15

(74వ పేజీ చూడండి)

పదండి లోపలికి!

విడి ప్రతి వెల రు. 3.50



ముఖచిత్రం:
టి. వి. లో సీతనే గాని
బయట దీపికని!
(ఫొటో : జగ్‌మోహన్)

ఫైవారం:
"నీకిష్టమైన రంగు నీ రంగు
బయటపెడుతుంది"

తెలుగువారి నిరంతర సేవలో మాకిది 81వ సంవత్సరం

తాజాకాలమ్ వీరాజీ

24 గంటలూ 'ఎ.ఐ.ఆర్.' 19 గంటల టి.వి. పైగా పత్రికలకు ఉరిత్రాడు!!

దూరదర్శన్ 19 గంటలూ, ఆకా-
శవాణి 24 గంటలు-ప్రచారధనంతోనే ప్రజల
మీద గవర్నమెంటు బాకా వదుతూంటే
చాలు! దేశంలో యిప్పటికే వున్న అక్షరా-
స్యులు వందకి ముప్ఫయి మంది కూడా లేరు-
కేవలం వినడం చూడడం మాత్రం అలవాటు
చేసుకుంటే యింక యిప్పుడు లభించే అక్ష-
రజ్ఞాన వికాసం కూడా వుండదు. వయో-
జనులకు కాలక్షేపంతో పాటు-విజ్ఞాన వినోద
వికాసాలందించే అచ్చుపత్రికలకు అంత్యక్రి-
యలు చేసేద్దాం అనుకుంటున్న నెహ్రూగారి
మనుమడు-రాజీవ్ గాంధీ కనీసం తాతగారి
పాతవుపన్యాసాలైనా పొరపాటున వింటున్న-
ట్లు లేదు. చెక్కభజన చేయడం లేదనే కక్షతో
రాజీవ్ గాంధీగారు పత్రికల మీద ప్రత్యక్షంగా
పరోక్షంగా చావు దెబ్బలు తీస్తూనే వున్నాడు-
బోఫోర్స్‌లూ థక్కర్ నటరాజన్‌లు యిక
మీదట బయట పడగూడదూ అనుకుంటే-
పత్రికల నోరునొక్కేయడమే మంచి మార్గం-
దేశంలో అక్షరమ్ముక్కల జ్ఞానం పెరగకుండా
అభ్యుదయాన్ని, ప్రజాసమూహాలను విద్యావం-
తులను చేయాలని వీడియో విద్యను నేర్పించే
రాష్ట్ర ప్రభుత్వం కన్నా నాలుగాకులు యెక్కువ
చదువుకున్న-కేంద్రం యిప్పుడు-వార్తా పత్రిక-
లు వాటికి బానటగా వుంటూ ప్రింటయ్యే
పాప్యులర్ వార పత్రికలూ కూడా అచ్చయ్యే
"న్యూస్ ప్రింటు" కాగితం ధరనిఆకాశంలోకి
తీసుకుపోయింది! అసలే అంతంత మాత్రంగా
ఉన్న న్యూస్ ప్రింటు కాగితం సప్లయ్‌కి తోడు-
గా దాని ధర కూడా యిప్పుడు 30 నుంచి
40 శాతం పెరిగిపోయింది-న్యూస్ ప్రింటు
దిగుమతి వంపిణీల మీద స్టేట్ ట్రేడింగ్
కార్పొరేషన్ ద్వారా గుత్తాధిపత్యం తీసుకు-
న్న సెంట్రల్ గవర్నమెంటు-అధిక లాభాలు
తినడమేగాక-దుఃఖపెట్టి దుఃఖపెట్టి యిస్తు-
న్న కోటాలను కూడా యిస్తూ వుంటుంది-
అది చాలక యిప్పుడు టన్ను ధర 15
వేల రూపాయల రేటు పడేలాగ ప్రయివేటు
కర్మాగారాల న్యూస్ ప్రింటుకు అవకాశమిచ్చి-
పాఠకుల జేబులు కత్తిరించాలని నిర్ణయించు-
కున్నది! దేశంలో మొగుడు పెళ్లాలు-ప్రేయసీ
ప్రియులు, స్నేహితులు ఎవ్వరూ ఉత్తరమ్ము-
క్క లేగాని ఉత్తరాలు రాసుకోకుండా పోస్టల్
ధరలు పెంచేసిన గవర్నమెంటు 'రాయడం'
అలవాటున్నవారిని అది కాస్తా మరిచిపోయేలాగ
యెప్పుడో చేసింది! మేధావులు- బుద్ధిజీవు-
లు, స్నేహితులు, ప్రియులు ప్రియురాండ్రూ
కూడా "వైరు" మీద మాట్లాడు కోకుండా
టెలిఫోన్ల రేట్లు అమితంగా పెంచేసింది.
ఆహా! దేశంలో బుద్ధి, విద్య, మనోవికాసాలకు
యెంతటి దోహదమిది?!-ఎంతసేపూ ప్రజల
నోళ్లు కొట్టి-ఆ సొమ్ముతో అందులో పేదవ-
ర్గాలనే వారికే 'భ్రాంతి' కలిగించే జనాకర్షక
పథకాలు పెట్టి-రోగాల్లు కోరుకునే వైద్యుడి-
లాగ-జనాలకు మనోవికాసం లేకుండా-వోట్లు
అమ్ముకునే కుసంస్కారులుగా మార్చి ఏమార్చి
నొక్కి పట్టివుంచి ప్రజాస్వామ్య ప్రగల్భాలు
పలికే యీ అధికార మదాంధత యిప్పుడు
ప్రజలలో కొంత డొక్క శుద్ధి వున్నవారు కూడా,
పత్రికలు కొని చదవకుండా చేస్తున్నది-పత్రి-
కల మనుగడకి-పెరుగుదలకి-విస్తారానికి ఎన్నో
దోహదాలు సబ్సిడీలు యివ్వవలసిన చోట-వాటి
కుత్తుకలు ఉత్తరించే పాలసీని -ఎన్నికల ముందు
అనుసరించి-వాటిని బ్లాక్‌మెయిల్ చేయాల-
నుకుంటున్నది. దినపత్రికలు రూపాయిన్నర-
వారపత్రికలు నాలుగు రూపాయలు చేయం-
దే పొట్టగడవని రీతి-పత్రికల మీద ఘనతవ-
హించిన మన ప్రజాస్వామ్య ప్రభుత్వం దెబ్బ-
కొడుతున్నది-"కమ్యూనికేషన్ యీజ్ నెసె-
సెరీ "టూల్" ఫర్ లెర్నింగ్-ప్రెస్ ఈస్‌ది
రైట్ పాత్ ఆఫ్ కమ్యూనికేషన్" అన్న
హెరాల్డ్ బెంజిమిన్ గారి మాటలు శ్రీ
రాజీవ్ గాంధీకి ఎవరు చెపుతారు?-టి.వి.-
రేడియోలు యిప్పటికే పత్రికలకు రావలసిన
ప్రకటనలన్నీ దిగమింగుతూ-ప్రజల మీద మత్తు
మందు జల్లుతూ-వారిని "కాలా అక్షర్ భైంస్
బరాబర్" [పొట్టపొడిచినా అక్షరమ్ముక్క లేని-
వాళ్ళుగా] బాపతుగా మార్చేస్తున్నాయి-అయి-
తే పత్రికలు అక్షర గవాక్షాల నుంచి చూపిం-
చే ప్రపంచాన్నిపాఠకులు వదులుకోరు-పత్రికలు
నిత్యావసర వస్తువుగా భావించని ప్రభుత్వం
వున్న చోట-వాటిని ఆదరించి పోషించే ప్రజలూ
వుంటారనే "యిటీవల నడుస్తున్న చరిత్ర"
రుజూ చేసింది. అది మరోసారి 'రూఢి'
అవుతుంది!



వీరోచితంకాని పోరాటం!

'బ్లూస్టార్' చర్య జరిగిన నాలుగేళ్ల తరువాత-దాని వార్షికోత్సవాన్ని అమాయకుల ప్రాణాలను బలిగొని జరుపుకోవాలనే హత్యా-రాజకీయాలు-12వ తేదీ సోమవారంనాడు దేశ రాజధాని ఢిల్లీ రైల్వే ప్లాట్‌ఫారం మీద బాంబు ప్రేలుడు రూపంలో వికటాట్టహాసం చేశాయి! ప్రభుత్వం మీద కక్ష కావేషం వున్న హింసావాదులు-ఏం నేరం చేయని అమాయక ప్రయాణీకుల మీద టైముబాంబ్ ప్రయోగించి పారిపోడం వీరోచిత కార్యంగా - యిటువంటి టెర్రరిస్టులను సమర్థించే వర్గాలు కూడా అనలేరు-పిల్లా పాపాసహా అనేకులు మారణాయుధం ప్రేలుడికి తునాతునకలై వికావికాలైపోయిన దారుణ సంఘటన దేశ వ్యాప్తంగా-విచారాన్ని-టెర్రరిస్టుల మీద అసహ్యాన్ని కలిగించింది. 9 మంది నిండు ప్రాణాలు టెర్రరిజానికి బలి అయిపోయాయి. ట్రాన్సిస్టర్ బాంబుల తడాఖా చూసిన ఢిల్లీ పౌరులకు అనుమానాస్పద వస్తువులను తాకకుండా వుండడం యెప్పటి నుంచో అలవాటు-కాని రైల్వే ప్లాట్‌ఫారం మీద పెట్టబడి వున్న "పరుపు చుట్ట"లో సామూహిక మృత్యువు దాగి వుంటుందని వూహించలేరు కదా. టెర్రరిస్టులకు యింత బలమైన గట్టి బాంబులు




విద్యార్థులు నిర్మిన చైనా ప్రజాస్వామ్య దేవతా విగ్రహం లీపెంగ్, డెంగ్‌ల దుష్ట రథచక్రాల క్రింద నలిగిపోయింది

ఎక్కడి నుంచి వస్తున్నాయో? అర్థంకాదు ఈ దేశంలో కానుకు కక్కుర్తిపడే తత్వం ఉండబట్టే అనుమానించ దగ్గ వ్యక్తులు "వంద రూపాయల కాగితం చేతిలోవుంచి" బాబూ యీ హోల్డాలు తీసుకుపోయి జన సంచారం ఎక్కువగా వున్న అక్కడ పెట్టు అంటే ఒక వేరాశ పోర్టరు యీ భయంకర టైమ్ బాంబులని భద్రంగా తీసుకుపోయి జనం మధ్య వుంచాడు. అది అతన్ని మాత్రం వదిలిపెట్టిందా? తీవ్రంగా గాయపరచి చంపేసింది. కిలోమీటరు దూరందాకా భయంకర చప్పుడు చేసిన యీ బాంబును పెట్టిన యీ అమాయకుని పేరు "కళ్యాణ్‌సింగ్"

సి.ఐ.డి.లు-వేగులవాళ్లు-ప్రత్యేక గూఢచారులు-భద్రతా యంత్రాంగం-టాస్క్‌ఫోర్సు-లాంటి వెన్నోవున్న కేంద్ర ప్రభుత్వం టెర్రరిస్టుల ఆగడాలను ఆపలేకపోతున్నది-వారికి ఆయుధాల సప్లయి మార్గాన్ని మూసివేయలేకపోతున్నది. బహుశ యీ పైన పేర్కొన్న యంత్రాంగాలన్నింటా కూడా మన పోర్టర్ కళ్యాణ్‌సింగ్ లాంటి ప్రలోభవరులున్నారేమో - లేదా ప్రాణభయంతోనైనా "ఆతంకవాదుల"కు "ఫ్రీ లైఫ్"ను కొందరు అధికారులు వదిలివేస్తున్నారేమో- ఏదిఏమైనా ఉద్యమాల పేరిట టెర్రరిస్టు ఘాతుకాలు పెచ్చరిల్లి ఏ పాపమూ ఎరుగని అమాయక పౌరులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు యిది నిస్సహాయస్థితి, యిది ఘోర దారుణం!

(16-6-1989)



26 పాఠకులకో సవాల్! టిట్ ఫర్ టాట్

★ మా యింట్లో గదికి రెండేసి దీపాలు ఒక్కో ఫ్యానూ వున్నాయ్!

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి– ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్టవచ్చినట్లుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం ప్రచురించిన రెంటికీ రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!– ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

5-7-'89 లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి! -సం.

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం బహుమతులు పొందిన రెండూకాక– మరికొన్ని యిక్కడ వేశాము /తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్ళీ ప్రయత్నించండి! సం.

"మగాడన్నాకా మగాడు చేసేపన్లు చేస్తాడు వద్దంటే ఎట్లా?"

* **రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:**

"ఎంత మగాడైతే మాత్రం 'నలభీమపాకం' పేరిట చెత్త తయారు చేసి తినిపిస్తే ఎట్లా?"

-శ్రీమతి బగ్గాం వాసుదేవి (చీపురుపల్లి)

* **రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:**

"అలాగా ... వీధి కుళాయి దగ్గర్నుంచి
ఓ బిందెడు నీళ్లు పట్రండి!"

-సుజాతా బాబూరావు (తిరుపతి)

మరి కొన్ని వాగ్బాణాలు

"సరే కానీ, వంటింట్లో కూర మాడుతున్నట్లుంది... వెళ్లి చూసి రండి!"

-మహర్షి (కొత్తగూడెం)

"అయ్యో... మీ మతిమరుపు మండా! చీర కట్టుకోడం మగాళ్లు చేసే పనేటండీ!"

-టి. రాజగోపాల్ (రాజమండ్రి)

"అందుకే కదండి వాడ్ని మీలా వంట చేయమంటున్నాను."

-టి. ఉమ (వరంగల్)

"ఇల్లు ఊడవడం, బట్టలుతకటం, అంట్లు తోమడం- ఇవేనా మగపన్లు?"

-ఎ. కేశవరావు (అనకాపల్లి)

లక్కీ పేర్లు

పి. శివరామకృష్ణ (కావలి), కె. లీలాకుమారి (ఏలూరు), వి. అప్పారావు (నౌపడా), ఎ. రాంబాబు (తుని), ఎం. శ్రీనివాసరావు (విశాఖపట్టణం), కె. రామారావ్ (హైదరాబాద్), కె. కళ్యాణవల్లి (చీరాల), పి. వి. రత్నా–సుబ్బారావు (దుర్గ్), ఎం. సూర్యప్రకాశరావు (ఆకివీడు), రాజు చెన్న (కొత్తగూడెం), మోహన్‌రావు (తామరకొల్లు), ఎస్. నరసింగరావు (గవరకంచరపాలెం), కామేశ్వరి (వెంకటాపురం), ఎం. భాస్కర్ (మెట్‌పల్లి), డి. జె. నరసింహారావు (మూజివీడు).



షూటింగ్‌లకు 'రెడీ' అంటున్న సంజయ్‌ఖాన్

'టిప్పుసుల్తాన్' టి వి సీరియల్ నిర్మాణం సందర్భంగా జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన సంజయ్‌ఖాన్ 124 రోజుల పాటు ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడి చివరికి విజయం పొంది యింటికి చేరాడట

ఈ ప్రమాదంలో 40 మందికి పైగా మరణించిన విషయం అందరికీ తెలిసిందే ఆస్పత్రిలో వున్నప్పుడు 86 సీసాల రక్తం ఎక్కించారట పైగా ఒళ్ళు కాలిపోయిన చోటల్లా ప్లాస్టిక్ సర్జరీ కూడా చేశారట

ఇంటికి వెళ్లాడే కాని షూటింగ్‌లు ఎప్పుడు మొదలెడదామా అని కాచుక్కూర్చున్నాడట మళ్ళీ ఏం భారీ సెట్టింగులకు ప్లానేస్తున్నాడో! ఈసారి 'సుల్తాన్'లో మాదిరి సెట్టింగులేస్తే మాత్రం ఆర్టిస్టులు సంజయ్ వైపు తిరిగి కూడా చూడరేమోనంటున్నారు

విజయరాఘవరావుకు "స్వర్ణకవి" అవార్డు

ప్రముఖ సంగీత కళాకారుడు, కవి శ్రీ విజయ రాఘవరావుకు 1989 సంవత్సరానికి "స్వర్ణకవి" (గోల్డెన్ పొయట్) అవార్డు లభించింది.

కవితా ప్రపంచ డైరెక్టర్ల బోర్డు ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేసింది. కవితల పోటీకి శ్రీ రాఘవరావు పంపిన "2001 ఎ. డి." అన్న కవిత ఈ అవార్డును అర్జించి పెట్టింది. ఈ అవార్డు క్రింద విజేతకు 15 వేల డాలర్లు లభిస్తాయి.


సెప్టెంబరు 2వ తేదీన అమెరికాలోని వాషింగ్టన్‌లో జరిగే ఒక కార్యక్రమంలో శ్రీ రాఘవరావుకు ఈ అవార్డు అందజేయబడుతుంది.

నెస్టమ్® బేబీ సిరియల్ – రైస్

మీ పాపాయి యొక్క ఆదర్శప్రాయమైన తొలి ఘన ఆహారం

వాడి చూడండి!

నెస్టమ్ బేబీ సిరియల్‌ని పాలలో కలిపినప్పుడు అది అన్నానికి గల తేలిగ్గా జీర్ణమయ్యే గుణం పరిపూర్ణ పోషకాహారపు మంచితనం అందజేస్తుంది 4 నెలలు వయసు వచ్చాకా పాపాయి ఆహారంలో మీరు ఘన పదార్థాలు ప్రవేశ పెట్టేటప్పుడు, నెస్టమ్‌తో ప్రారంభించండి బియ్యంతో తయారు చేయబడిన నెస్టమ్, తేలిగ్గా జీర్ణయం అయ్యేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది అంతేకాదు, నెస్టమ్, ఇనుము, విటమిన్‌లతో మరింత బల వర్ధకం చేయబడింది



నెస్టమ్‌ని తయారు చేయడం ఎంతో సులువు దీనిని ముందుగా కాచిన వెచ్చటి పాలల్లో కలపండి అంతే పాపాయికి తినిపించేందుకు ఆహారం తయారు!

నెస్టమ్ పాలు లేకుండా అందుబాటులో ఉన్న ఒకే ఒక సిరియల్ మీరు మీ పాపాయి ఆహారంలో వివిధ రుచులు తెచ్చేందుకు ముందుగా ఉడికించి యింట్లోనే తయారు చేసిన మెత్తటి గుజ్జుగా చేసిన కూర ముక్కలు, పప్పు, పండ్లు నెస్టమ్‌లో కలపండి

కేవలం రూ 9/-* కే డబ్బాలో 200 గ్రా. సంచి



* స్థానిక పన్నులతో సహా

ఉచితం!
నెస్టమ్ రెసిపి బుక్‌లెట్
ఈ చిరునామాకు వ్రాయండి
నెస్టమ్
పోస్ట్ బాక్స్ నెం 6016
న్యూ ఢిల్లీ 110 008

ప్రస్తుతం ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే దొరుకుతోంది

Nestlé

R K SWAMY FSL 5327 TEL

నిర్ణయం

గోపరాజు రాధాకృష్ణ

శిథిల సంధ్యాగగనం రుధిరాన్ని కక్కుతోంది. డాబా మీద చాప వేసుకుని - ప్రాక్పశ్చిమాల నడుమ ప్రస్థానాన్ని ముగించి పడమటి కనుమల్లోకి అస్తమిస్తున్న సప్తాశ్వరథికుడు సృష్టించిన ఆ అందమైన దృశ్యాన్ని చూస్తూ కూర్చున్నాను.

ఎవరో వస్తున్న అలికిడైతే వెనక్కి చూశాను. ఆరు నెలల పాపాయిని ఎత్తుకుని నా వైపు వస్తోంది నర్మద అక్కయ్య. "మధ్యాహ్నం వేళ ఎండలు మండిపోతున్నా సాయంత్రం కాస్త గాలేస్తుందిలే, నయమే" పాపాయిని చాపమీద పడుకోబెడుతూ అంది అక్కయ్య. నిద్ర పోతున్న పాపాయి ప్రక్కగా కూర్చుంది.

"ఏమిట్రా విశేషాలు? అన్నట్టు వాల్తేరులో ఎండలెలా వుంటాయి? అక్కడా కొండలే. మరీ వేడనుకుంటా..." సంభాషణలు ప్రారంభిస్తూ అంది అక్కయ్య.



ఆ ఉదయమే నేను వాల్తేరు నుంచి, అక్కయ్య ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ నుంచి మా వూరు చేరుకున్నాం సందర్భం... చిన్నాన్నగారి పెద్దమ్మాయి పెళ్లి.

"మేం వుండే ప్రాంతం బాగానే వుంటుంది. ఇంతల్లా వుండవులే ఎండలు". ఊళ్లో పిలుపులకి వెడుతున్నారు కాబోలు వీధిలో బ్యాండు వాయించటం మొదలు పెట్టారు.

"ఏదీ... మీ పెద్దమ్మాయి కనిపించదేం?" పెద్ద కూతురు తరంగిణి కనిపించకపోవటంతో అడిగాను.

"అందరితో పిలుపులకి బయల్దేరింది... ఊఁ.. ఇంకేమిట్రా విశేషాలు ?" లేవబోయిన పాపాయ్ని జోకొడుతూ అడిగింది అక్కయ్య.

యూనివర్శిటీ జరిగే కార్యక్రమాలు... గర్వించదగ్గవి, తలొంచుకోవలసినవి, భయం గొలిపే సంఘటనలు... ఏవేవో... ఇలా !

మా ప్రశ్నోత్తరాయణం అంజమ్మ పిలుపుతో హఠాత్తుగా ముగించక తప్పలేదు. "ఏమ్మా! మద్దేలొచ్చినారంటగా. బావున్నారా?" మావైపు వస్తూ అంది అంజమ్మ.

మేం కూర్చున్న చాపకి కొంచెం ఆవలగా కూర్చోబోతూ చాపమీద ప్రశాంతంగా నిద్రపోతున్న పాపాయి ముఖంలో ముఖం పెట్టి చూస్తూ అంది అంజమ్మ "రెండో పాపగారేంటీవిడ? పుట్టినాకా ఇదే సూట్టం. మీ పెద్దమ్మ గారు (తరంగిణిని అంజమ్మ పెద్దమ్మ అని పిలుస్తుంది) అచ్చు అరి నాన్నగారి పోలిక. ఈవిడ మీ పోలిక" అనేసి చతికిలబడింది. "జాగ్రత్తమ్మా... పసిపిల్లల్తో. ఎండాకాలం మెలకువగ్గా సాకాల" దూరంగా బ్యాండు వినిపిస్తోంది.

అంజమ్మ మా ఇంట్లో పనిమనిషి కాదు. మామూలు రోజుల్లో కులవృత్తిలో భర్తకి సహకరిస్తూ, ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో అభిమానంతో

ఫొటో చిత్రం!

"బూటు" తొడుక్కున్న గజరాజు!



ఈ ఫొటోలో వున్న గజరాజు ఫుట్‌బాల్ ఆడుకుంటున్నదనుకుంటున్నారు- కదూ! పొరబడ్డారు. ఆట కాద్లూ, పాడూ కాదు. 'బంది' అనే ఈ గజరాజుకి ఒక కాలు పొట్టి. ఒక కాలు పొడుగట. వాటి తేడా ఎనిమిది సెంటీ మీటర్లు వుండటంతో ఆ సైజుకు తగ్గట్టు బూటు తయారు చేయించుకుందట. అందుకే నేను తొడుక్కున్న బూటు చూడండంటూ కాలెత్తి చూపెడుతున్నట్లుంది ఫొటోలో. ఎరుపు, నీలం, తెలుపు బూట్లు తొడుక్కునే 'బంది' ప్రత్యేక సందర్భాలలో మాత్రం గులాబీ రంగు బూట్లు ధరిస్తుందట.

నడిచేటప్పుడు మాత్రం బూటు తొడుక్కున్న కాలే ముందుకు వేసి నడుస్తుందట ఈ 'బంది'. నేనూ ఆటల్లో పాల్గొంటానని మొరాయిస్తోంది కాబోలు యజమాని అంకుశం పెట్టి పొడుస్తున్నాడు!

తనకు తానుగా వచ్చి ఆసరాగా వుండి తృణమో పణమో తీస్కెళ్తుంది.

అక్కకి, అంజమ్మకి మధ్య లోకాభిరామాయణం ప్రారంభమైంది. లోకం పోకడ గురించి ఎక్కడలేని విషయాలూ నవరసాలకీ లోటు చేయకుండా చెబుతోంది అంజమ్మ. 'ఆహో... అలానా.. అదా సంగతి... ఓహో' అంటూ అక్కయ్య నన్ను పట్టించుకోవటం మానేసింది.

చాపమీంచి లేచి పిట్టగోడమీద కూర్చుని ఇద్దరినీ అబ్జర్వ్ చేస్తున్నాను.

"ఏమే మొన్నటిసారి వచ్చినప్పుడు నీ పెద్దకూతురికి నెలలని చెప్పావ్, ఆడా? మగా?" అక్కయ్య ప్రశ్నతో అప్పటి వరకూ నవ్వు ముఖంతో వున్న అంజమ్మ ముఖ కవళికలు మారిపోయాయి. "ఆడబిడ్డేనమ్మా" నిర్లిప్తంగా, నిస్తేజంగా జవాబిచ్చింది. కొంత తడవు నిశ్శబ్దం తాండవించిందక్కడ. మళ్లీ అంజమ్మే అంది.

"కానీ అది తల్లి కాపురం సెడగొట్టడానికే భూమ్మీదికొచ్చిందమ్మా"

"ఛ! అవేం మాటలే..." కించిత్ మందలింపుతో ఆశ్చర్యంగా అంది అక్కయ్య. "ఏం చెప్పేదమ్మా ! నిజమే... పసిగుడ్డు అదేం పాపం ఎరగదు" అంజమ్మ కంఠంలో బాధ ధ్వనించింది

"అసలేం జరిగిందే? తల్లీ పిల్లా బాగానే ఉన్నారుగా" ఆశ్చర్యంగా అడిగింది అక్కయ్య.

బాధని అదుపులో వుంచుకుంటూ ఆగి ఆగి చెప్పసాగింది అంజమ్మ తన కూతురి బాధాపరితప్తగాథ. "పెల్లయిన రెండేల్లకి గాని దాని కడుపు పండలేదమ్మా! రెండు సంవత్సరాల తర్వాత అది నీల్లోసుకున్నాదని కబురొచ్చినాది. నెలల్నిండినాకా మా కట్టుబాటు ప్రకారం తొలి కాన్పు మా ఇంటికాడే పొయ్యటానికి తీస్కొచ్చాం. తొలి కాన్పులో ఆడబిడ్డని కన్నాది. బిడ్డ ఎంత ముద్దుగున్నదో! మా ఆయన ఆ కబురు దాని పెనిమిటింటికెల్లి సెప్పొడమ్మా... ఒక్క పురుగూ రాలేదక్కన్నుంచి."

"ఎవరూ రాకపోవటమేమిటే? కనీసం దాని మొగుడైనా రావాలి కదా?" అక్కయ్య ఆశ్చర్యం.

"పన్రోజులు కదా అని సరిపెట్టుకున్నాం. తరోత రెండు నెల్లకి మా ఆయన దాన్ని దాని పెనిమిటింటికాడ ఇడిసిరాటానికి తీస్కెల్లాడమ్మా"

కాస్సేపు నిశ్శబ్దం. అంజమ్మ ముక్కు ఎగపీల్చింది. చిరు చీకట్లు కమ్ముకుంటున్నాయి.

"ఏ పాపం ఎరగం. కారనం ఏం సెప్పకుండా ఆ ఇంటి కోడల్ని - ఆ ఇంటి గుమ్మం తొక్కడం కుదర్దని తంటెమెట్టుకున్నారంట. మాటా లేదు, మంతీ లేదంటండి.... పొమ్మన్నారంట."

"రెండు సంవత్సరాలు కాపురం చేసి, బిడ్డనెత్తుకుని గుమ్మంలోకొచ్చిన కోడల్ని అలా అన్నారా.... ఏం కాలమొచ్చిందే?" బాధగా అంది అక్కయ్య.

"మా ఆయన బతిమాలాడంట. అచ్చుకోలేదంటాల్లు. ససేమిరా అన్నారంట సచ్చినోల్లు. ఊరు పెద్దలు నలుగురికీ సంగచెప్పి కడిగించేశాడంట. గొడవకి బయపడి లోనకి రానిచ్చారమ్మా".

అక్కయ్య ముఖంలో కాస్త రిలీఫ్ గమనించాను- చిరుచీకట్లో. "ఇంతకీ దానిక్కారణం ఏమిటట? ఇంట్లోకి రానివ్వకుండా గుమ్మంలోంచే పొమ్మనేటంత తప్పు యిదేం చేసిందట.??" అక్కయ్య ప్రశ్న.

"ఆడపిల్లని కన్నందుకంటండి."

అంజమ్మ మాటలకి షాక్ తిన్నాను. స్త్రీ శిశువును కన్నందుకు స్త్రీకి శిక్ష.

"ఇదెక్కడి దారుణమే" అక్కయ్య ఆశ్చర్యం. "ఊ తర్వాత"

"కొంపలోకైతే రానిచ్చారంటగానమ్మా దాని పేణానికి సుకం లేకుండా సేసే ఓరంట. మా అల్లుడి అన్నొకడున్నాడమ్మా ఆడు మడిసీ జన్మెత్తవల్సినోడు కాదమ్మా. రోజు ఆడు తాగొచ్చి అసలు నువ్వెందుకు ఆడ ముండని కన్నావ్ అంటూ నానా గొడవానంటండి."

"ఏం ఖర్మొచ్చిపడిందే దాని ప్రాణానికి. ఛఛ" అక్కయ్య స్పందన.

"ఇంకా యినండి పోనీ ఆడు తాగుమోదెదవే. దానత్తగారూ అదే

వేలావనంట. ఇంటిల్లపాదీ రోజూ కొట్టడమే నంట. పసిగుడ్డు దీంతో చెప్పి మరీ భూమ్మీదడ్డట్టు మాటాడేవోరంట"

'ఇంతలా హింసిస్తుంటే ఇంటికి తెలియచెప్పలేదా మీ అమ్మాయి' జాలిగా అంది అక్కయ్య.

"ఎట్టాగమ్మా. దానికి సదువురాదు."

"మరెలా తెలిసిందీ సంగతి మీకు."

"కడకి ఓ నాడు రాత్రికాడ పిల్లకాడ తల్లి లేకపోవటం చూసి మా అల్లుడి అన్నగాడు సచ్చినోడు... పసిగుడ్డు పీక పట్టుకొని నులిమెయ్యబోయాడంట. కేరమన్నాదంట ఆ పసి పేణం. కాని అదురుట్టసొత్తు మా అమ్మాయిని వచ్చి సూత్తే యిదంట అ పశువు చేత్తున్న పని... రేత్రికి రేత్రికి మా యింటికి వచ్చేసిందమ్మా. ఒకేల అక్కడున్నా పిల్లనీ, తల్లినీ కూడా సంపేత్తారు. భయంతో వచ్చేసిందమ్మా. వచ్చేటప్పటికి బిడ్డా, తల్లీ తోటకూరకాడల్లాగున్నారమ్మా. దాని పేనాలు కల్లల్లో ఉన్నాయి. దాన్ని సూత్తంటే కడుపు తరుక్కుపోయిందమ్మా. గుండె చెరువై పోయింది."

...అందుకే ఆడదై పుట్టేకంటే అడవిలో మానై పుట్టడం మేలని సామెత చెబుతారు.

నవనాగరీక సమాజంలో సమాధి కావలసిన సామెతే ! కాని నవనవోన్మేషంగా ఆ రోజు వినిపిస్తోంది. ఎవరు పలికినా అది వ్యవస్థలో ఉన్న వాస్తవానికి దర్పణం. ఈ నవ నాగరికత అంతా ఈ భ్రమ అని చెప్పడానికి ప్రబల పరాకాష్ట. సాక్ష్యం ! గతం గతించ లేదనడానికి నికషోపలం.

"మళ్లీ దానిచేత కాపురం పెట్టించడానికి మీరేమైనా ప్రయత్నించారా?" ఆత్రంగా అడిగింది అక్కయ్య.

"చేసాం. జరిగిందేదో జరిగిపోయింది. దాన్ని ఏలుకోటానికి ఏంసెయ్యటానికైనా మేం సిద్ధం అని కబురంపాం. ఆ రోజే కోర్టు నుంచి కాయితాలొచ్చినయ్. అమ్మాయి నుంచి విడాకుల కోసం. మా అమ్మాయి లబోదిబోమన్నాది."

"ఎంతలో ఎంత మార్పే. ఆ !"

"మూడు మాసాలమ్మా - ఎండ నక, వాననక నేను, పసిగుడ్డుతో అది పని మానుకొని కోర్టంట తిరిగాం. పనికెల్లాపోతే పదేను రూపాయలు పోతాయ్. తీరా దాన్ని అత్తింటికి పంపితే ఆల్లు బతకనిత్తారనే నమ్మకం సచ్చిపోయింది. అయిన అల్లరెలాగా అయిందని మా ఆయన్ని రాజీకి పంపాను. అలక్కావల్సిందదేగదమ్మా - ఒప్పేసుకున్నారు. ఆ రోజు అందరూ కూకున్నాం. తప్పాలా, సెంబులసైతం మాకు తిరిగి యిచ్చేరు. అల్లుడు అన్నగాడన్న మాట గురుతుకొత్తుంటే...కాంద్రించి ఉమ్మాలనిపిస్తాదమ్మా. నలుగురు కూతుల్లున్నారుగా. పెద్ద కూతురు సత్తే ఏం అవ్వదులే అన్నాడంట. ఆడు మడిసి కాదనిపించిందమ్మా"

చీకటి చిక్కనైంది. వీధిలో చిన్నగా కలకలం. పిలుపులకి వెళ్లినవాళ్లు తిరిగొచ్చినట్టున్నారు.

అంజమ్మ అది విని సంభాషణ ముగిస్తున్నట్టుగా అంది " ఇప్పుడింటికాడే ఉన్నాదమ్మా. కూలి పని చేస్కుంటన్నాది. దాని బతుకలా తెల్లారిపోద్దేమో."

పులిట్జర్ బహుమతులు

1989 సంవత్సరానికి పులిట్జర్ ఫిక్షన్ అవార్డు ప్రముఖ రచయిత్రి యాన్ టేలర్‌కు దక్కింది.

పత్రికా రచన, వ్యాఖ్యానం, సాహిత్య, సంగీత రంగాలలో అత్యుత్తమ కృషిసల్పిన వారికి ఈ బహుమతులను అందజేస్తారు.

కొలంబియా యూనివర్శిటీ అధికారులు, జర్నలిస్టుల బృందంతో ప్రతిష్టాత్మకమైన ఈ పులిట్జర్ బహుమతుల రచనలను ఎంపిక చేసే సంఘం **1917**లో ఏర్పాటైంది. ఈ ఏడాది అందిన రచనలలో అమెరికాకు సంబంధించిన గత, ప్రస్తుత సామాజిక అంశాలు ప్రధానంగా చోటు చేసుకున్నాయుట.

పులిట్జర్ సాహిత్య బహుమతి కీర్తిశేషుడు రిచర్డ్ ఎల్మన్‌కి (మరణానంతరం) లభించింది.

ఈ బహుమతులలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ప్రజాసేవ' అవార్డును 'యాంకొరేజ్ డైలీ న్యూస్' పత్రికకు లభించింది.

"అమ్మా ! వచ్చేసాం" తరంగిణి పరుగెత్తుకొస్తూ అంది . "పెద్దోరైపోయారు" అంజమ్మ ముఖకవళికలు మారాయి. 'నీళ్లపొయ్యమ్మా' అంది తరంగిణి.

"నేను పోత్తాను రామ్మా" అని తరంగిణిని ఎత్తుకొని "నా కూతురు నాకు బరువు కాదమ్మా! మా యిల్లల్లో ఎవరి బతుకాల్లది. మొగోడయితే సరేసరి. ఆడదైతే ఏదో పని చేసుకు బతుకుతాది. దాని కాళ్లమీద అదినిలబడతాది. దాని పొట్టని అదే పోసించుకుంటాది."అంటూ మెట్లు దిగింది అంజమ్మ.

"ప్చ్. ఎలా ఉందో చూడరా ? లోకం ఎలా అయిపోయిందో" నన్నుద్దేశించి అంది అక్కయ్య చాపమీదున్న పాపాయిని ఎత్తుకుంటూ అక్కయ్య కూడా దిగిపోయింది. చాప ఎత్తి నేను కూడా దిగుతున్నాను.

...స్త్రీ ఉనికి యిప్పటికీ జవాబు దొరకని ప్రశ్నేనా ? ఆమె జీవితం విస్తరిస్తున్న విషవలయమేనా? "యత్రనార్యస్తు పూజ్యంతే"అన్న నానుడి చెదలు పడుతున్న పుస్తకాల్లో జీర్ణమైపోతోంది. సహగమనం నుంచి బైటపడ్డ స్త్రీ యిపుడు వరకట్న సమస్యతో సతమతమౌతోంది. ఆడ శిశువులు జన్మిస్తే తల్లి దొమ్ముల కు విషం పూసి ప్రాణాలు తీస్తే - నదుల గర్భంలో ఉక్కిరిబిక్కిరిగా ముగిసిన ప్రాణాలు కొన్ని! స్త్రీ సమస్యల్లో మునిగితేలుతోంది. స్త్రీ పరంగా చరిత్రలో స్వర్ణయుగం ఎప్పుడో?! ...అంజమ్మ తన కూతురు గురించి తీస్కున్న నిర్ణయం నా చెవుల్లో ప్రతిధ్వనిస్తోంది.- "అయినా మా యిల్లల్లో ఎవరికీ ఎవరూ బరువుకాదమ్మా. ఎవరి బతుకాల్లది. మొగోడైతే సరేసరి. నా కూతురు ఏదేనా పన్చేసుకు బతుకుతాది. దాని కాళ్లమీద అది నిలబడతాది. దానిపొట్ట అదే పోసించుకుంటాది..." తృప్తిగా మెట్లు దిగాను. ●

(అన్నయ్య గోపరాజు నారాయణరావుకి అంకితం-రచయిత)

ఫొటో వ్యాఖ్య పోటీ - 21 ఫలితాలు



బహుమతి పొందిన వ్యాఖ్య

"హద్దు మీరనంతవరకే ముద్దూ మురిపం
నెత్తికెక్కితే వస్తుంది ఎవరికైనా కోపం!"
-జి. విజయలక్ష్మి (హిల్ కాలని)

"స్నేహానికి లేదు జాతి
దానికి ఏదీ రాదు సాటి!" -జి. పి. రామచంద్రుదు

"కిందుండవే పిట్టా అంటే
పైన ఏస్తానంది రెట్ట!"
-కె. రాజ్యలక్ష్మి (శ్రీకాకుళం)

"అబ్బ! ఆవలించకే చింపాంజీ
నెత్తిమీద నన్ను తీయిస్తున్నావు గుంజీ!"
-పులవర్తి శ్రీభవ్య (అల్లవరం)

లక్కీ పేర్లు

కె. శ్రీనివాసరావు (రామచంద్రపురం), ఎస్. నరసింగరావు (గవరకంచరపాలెం), బి. రామిరెడ్డి (కూడేరు), జి. కుప్పమ్మ (కృష్ణాపురం), బి. శ్రీనివాసరావు (ద్రాక్షారామ), కె. వి. నాగేంద్రరావు (హైదరాబాద్), యు. ప్రసాద్ (రామవరం), జి.వి. రాఘవేంద్రరావు (మచిలీపట్నం), బి. కుమారస్వామి (వరంగల్), బి. ధనలక్ష్మి (అనకాపల్లి) ●

చింతలూరు ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: చింతలూరు-533 232 (A.P)

ఆనువంశికముగా వచ్చు ఆయుర్వేద వైద్యమునందు, ఔషధ నిర్మాణము నందు, రోగనిర్ణయము నందు, 55 సంవత్సరముల అనుభవముతో..
వైద్యవిద్వాన్, ఆయుర్వేద భిషక్
డాక్టర్ ద్విభాష్యం కాశీవిశ్వనాథం & సన్స్ చే
స్థాపింపబడి అతితక్కువకాలములో
పలువురిప్రశంశలు అందుకున్న సంస్థ!

ఔషధములన్నియు
సీల్డుప్యాకింగులలో
మాత్రమే లభించును!

మా ప్యాకింగులు



GAYATRI.
Shah.

సీరియల్

శత్రుసంహారం

లల్లాదేవి

(గత సంచిక తరువాయి)

జరిగినకథ-3 : చైనా యుద్ధంలో అసువులు బాసి పరమవీర చక్ర అవార్డు అందుకొన్న మహేష్‌చంద్ర కొడుకు రాహుల్ వైమానిక దళంలో పైలట్‌గా చేరతాడు తల్లి, భార్య కారు ప్రమాదంలో మరణించారన్న వార్త అందిన రాహుల్ తన వూరు వెళ్ళి అంత్యక్రియలు పూర్తి చేస్తాడు కుమార్తె సుషుమ్న వదలకుండా పట్టుకు తిరుగుతున్న ఒక ఎలెక్ట్రానిక్ పరికరం గురించి మరదలు తన్విని ఆరా తీస్తాడు. అటువంటి పరికరం వల్లనే సంపత్ మాస్టారి కొడుకు మరణించాడన్న విషయం తెలుసుకొన్న రాహుల్ తన తల్లి, భార్య మరణానికి సంబంధించిన వివరాలను సేకరించేందుకు పోలీసు ఎస్ పి ని కలుస్తాడు.

శ్రీమహాదేవి అలయన్స్ సంస్థ ఆవరణ చాల కోలాహలంగా ఉంది. వేలాదిమంది ఉద్యోగులు, వందల సంఖ్యలో ఉన్న ఇంజనీర్లు టెక్నీషియన్లకు ఆరోజు శలవుదినంగా ప్రకటించారు

కొన్ని లక్షలు ఖర్చుపెట్టి సిల్వర్‌జూబ్లీ పండుగను ఆకర్షణీయంగా జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతాయి కాని ఈ సంవత్సరం ప్రత్యేకమయిన ఆడంబరం కన్పిస్తోంది.

ఒక నెల జీతం బోనస్‌గా ప్రకటించారు.

అంతర్జాతీయంగా సంస్థకి మంచి ఆర్డర్లు వచ్చాయి సంస్థ స్థాపించి యిరవై అయిదు సంవత్సరాలు నిండాయి ఎన్నో విధాల యాజమాన్యం సంతృప్తితో ఉంది. ఉత్పత్తులు పెరిగాయి.

మార్కెట్‌లో మహాదేవి సంస్థవారి ఉత్పత్తుల నాణ్యత గురించి కూడా మంచి పేరు వచ్చింది.

ఆ కంపెనీవారు వ్యాపార పథంలోకి ఉల్కలా వచ్చి దూసుకుపోతున్నారు వారి పురోగతివల్ల ఎన్నో సంస్థలు మూతపడ్డాయి

కొన్ని తరహాల ప్రొడక్షన్ కంపెనీలు నామరూపాలు లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. అలయన్స్ కంపెనీ షేర్లుకి మార్కెట్ రంగంలో మంచి డిమాండ్ పెరిగిపోయింది. వారికి ఎదురులేదు.

ఇన్ని సంవత్సరాలుగా మకుటంలేని మహారాజులా ఆ కంపెనీ మీద అధిపత్యాన్ని చెలాయించుకుంటూ వస్తున్నాడు దేవి ప్రసాద్‌నహతా !

కొన్ని శతాబ్దాలకు పూర్వం ఇరాన్ నించి వచ్చిన ఉన్నత ఆర్య వంశీకులు గుజరాత్‌లో రాజులను ఆశ్రయించి స్థిరపడ్డారు వారి వంశాచారాన్ని తాత్త్విక సంపదని "అవెస్తా" సాంప్రదాయాన్ని నిలబెట్టుకుంటున్నారు.

ఒక చిన్న దేశం తాలూకు వార్షిక బడ్జెట్ అంత పెట్టుబడి వారిది ! టర్నోవర్ వేల కోట్లు ! వార్షిక లాభాలు వందలకోట్లు! అంత గొప్ప సంస్థ !

పార్శీలకు తెలిసిందే పెద్ద అంకెలు ! వారు చేసేదే వ్యాపారం!

అయినా దాని అధిపతి దేవి ప్రసాద్-నహతా గొప్ప తాత్త్వికుడని పేరు

మెడలో రుద్రాక్షమాలలు ! నుదుటిమీద పెద్ద బొట్టు ! పింక్ కలర్ కుర్తా! పైజమా ! అదీ ఆయన రూపం!

ఆయన తల్లి పార్శీ భగవతి ! ఎనభై దాటినా వర్చస్సుమాత్రం సడలని ఆవిడలో కన్పించేది వృద్ధాప్యంకాదు. సౌందర్యమే ! ఆయన భార్య ప్రౌఢ ! అందానికి ప్రతిరూపం!

దేవీ ప్రసాద్ నహతా కూతురు పార్శీ భగవతి! అందానికి అందమ్! వ్యాపారాలలో తెలివితేటలు పార్శీ పురుషుల సొత్తు అయితే అప్సరసల్నితలదన్నే సౌకుమార్యం అందం వారి స్త్రీల సొత్తు!

ఆయన సెక్రెటరీ కైలాస్ ఛద్దా బుద్ధిలో బృహస్పతి !!

నహతాగారు సాధించిన విజయాలన్నిటికి వెనుక కైలాస్ ఛద్దాగారి అమోఘమయిన ప్రజ్ఞాపాటవాలు నీడలా దాగిఉన్నాయి.

"భాయీ సాహబ్ ! ఇలాంటి ఒక అద్భుతమయిన రోజునా జీవితంలో రావాలని ఎంతో కాలం కలలు కన్నాను. ఇవాళ వచ్చింది నాకు చాల ఆనందంగా ఉంది. మీరు మరింత సంతోషంతో ఉత్సాహంతో పని చేయటానికి ఏదైనా బహుమానం ఇవ్వాలనుకుంటున్నాను. ఏం కావాలో అడగండి" అన్నాడు దేవీ ప్రసాద్ నహతా !

సెంట్రల్ ఎ.సి. చేయబడిన పెద్ద-హాలులో ఇద్దరే కూర్చొని ఉన్నారు ఛద్దా ముఖంమీదికి ఇంకా చిరునవ్వు రాలేదు.

"మనం సాధించవలసింది ఇంకా ఎంతో ఉందిసాబ్! ఇప్పుడే బహుమానాల ప్రస్తావన ఎందుకు?" అన్నాడు పొడిగా !

"అలాకాదు భాయిసాబ్! మీకేదయినా ఇవ్వాలని నా మనసుకి అనిపిస్తోంది కదా! అది భగవంతుడి ఆదేశం అనుకుంటున్నాను" అన్నాడు దేవిప్రసాద్

అతని ముఖంలో ఏదో ఉజ్వలత కదలాడుతూ ఉంది. ఒక చేతిలో అవెస్తా పవిత్ర గ్రంథముంది. మరో చేతిలో జపమాలకూడ ఉంది. మెడలో పెద్ద పెద్ద స్ఫటికాలు, రుద్రాక్షమాలలు ఉన్నాయి.

కళ్లు చాలా కాంతివంతాలుగా మెరుస్తున్నాయి

"మీరు నాకు బహుమతి ఇవ్వాలని ఆలోచించేముందుగా మరొక ముఖ్యమయిన విష-

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు

త్రివేణి నట్ పౌడర్ మాన్యుఫాక్చరింగ్ కంపెని

మచిలీపట్నం.

యం గురించి విచారించాలి."

"భాయీ! నువ్వు ఏ విషయం మాట్లాడాలనుకుంటున్నావో తెలుసు నాకు. ఈరోజు చాల పవిత్రమయినది. చాల ఆనందకరమయినది. వ్యాపారం గురించిన ఒక్కమాట అయినా మాట్లాడకూడదని, వినకూడదని నిర్ణయించుకున్నాను. దట్సాల్! నీకేం కావాలో చెప్పు."

"సాబ్! నా మనసులో చాల రోజులుగా ఒక ముఖ్యమయిన ఆలోచన ఉంది."

"దట్స్ గుడ్ ! అదేమిటో చెప్పు డన్."

"జూబిలీ హిల్స్‌లో మన సంస్థకి స్థలం కేటాయించారు కదా !?"

"అదుగో మళ్లీ వ్యాపార విషయమా ?"

"అందులో నా స్వార్థం కూడ ఉంది."

"అయితే చెప్పు" వెనుక ఉన్న అఖండ దీపాన్ని చూస్తూ అడిగాడు. ఛద్దాకి తన స్వంత విషయాలకన్నా వ్యాపారమే అతి-ముఖ్యం!

అతని సిన్సియారిటీని ఏనాడూ అనుమానించలేదు డి.పి. సహతా ! అయినా మరొక మారు అతనిముందు రుజువు చేసుకున్నాడు.

వాస్తవానికి రెండున్నర దశాబ్దాలు ప్రతి రోజూ పురోగతి సాధిస్తూ వ్యాపారాలు చేయగలుగుతోంది ఆ సంస్థ! అందుకు కారణం ప్రజల ఉదాసీనత ! ప్రభుత్వాల బలహీనతలు ! కాని అదంతా ఛద్దా మేధా సంపత్తివల్ల సాధ్యమవుతోందని సహతాగారి అభిప్రాయం! తన కోసం ఆలోచించే ఉద్యోగి కాదు సంస్థకోసమే రాత్రింబవళ్ళు కృషి చేస్తాడు!


"అక్కడ ఓ అందమయిన భవనం కూడ కట్టించాలని నా అభిప్రాయం" అన్నాడు కైలాష్ ఛద్దా

"ఓ.కె. దానికేం. నిరభ్యంతరంగా! ఎన్ని లక్షలయినా ఖర్చు పెట్టి నీకు నచ్చేవిధంగా కట్టించుకో ! ఇన్ని సంవత్సరాలుగా నాతో కలిసి పని చేస్తున్నావు. ఆ జీతం డబ్బులు మినహా ఎన్నడూ ఏమీ అడగలేదు నువ్వు పెళ్ళి కూడ చేసుకుని జీవితంలో స్థిరపడాలనుకుంటున్నావా ?" అని అడిగాడు దేవీప్రసాద్ సహతా !

"నో! అలాంటి ఆలోచనలు నాకేమీ లేవు అయినా ఈ వయసులో నాకు పెళ్లేమిటి ?" అన్నాడు కైలాష్ నవ్వుతూ

"మరేం చెయ్యాలనుకుంటున్నావు"





"మీరు నాకు బహుమతి ఇవ్వాలని ఆలోచించే ముందుగా మరొక ముఖ్యమయిన విషయం గురించి విచారించాలి."

అమెచ్యూర్ ఫోటోగ్రాఫర్లు రెడీగా వుండండి!

[illegible]

"చాలకాలంగా తీరని కోరిక ఒకటుంది నాకు"

"మన సంస్థ అభివృద్ధి కాక మరో కోరిక లేనివాడిలా కన్పిస్తావు. కోరిక ఉండటం మంచిదే అదేమిటో చెప్పు."

"ప్రపంచంలోకెల్లా అతి భయకరమయిన కెమికల్ వెపన్ ఒకటి తయారు చేయించాలన్నదే నా కల."

"అందుకోసమే జూబ్లిహిల్స్‌లో ఇల్లు కట్టించాలనుకుంటున్నావా?"

"అంతకుమించి నాకు మరే కోరికలూ లేవు."

"నగరానికి ఇంత దగ్గరలోనా?"

"అలా అయితేనే దాని ఫలితాన్ని మనం పూర్తిగా పొందగలం." ఖండితంగా చెప్పేశాడు చద్దా.

అందమయిన భవనాలకు పునాదులు నిర్మించినవాళ్ళు ఎవరో ఉంటారు. గొప్పగొప్ప సంస్థలు మూడు రేసులు ఆరుగుర్రాలుగా దౌడుతీయటానికి కారణం ఎవరో ఒకరు ఉంటారు.

శ్రీ మహాదేవీ సంస్థకి అలాంటివాడు చద్దా! ఆ వ్యాపారం తాలూకు అభివృద్ధి పథకాలు మినహా మరొక ఆలోచన అతని మెదడులోకి రాదు. అతనికి అంకిత భావముంది!

లోలోపల చాల సంతోషించాడు దేవిప్రసాద్.

"కాని ఇది చాల ప్రమాదకరమయిన ప్రయోగం" అన్నాడు పైకి.

"నాకు తెలుసు. కాని ప్రస్తుతం మనకున్న స్థాయి పోటీ వ్యాపారుల్లో కొందరు ప్రభుత్వ ప్రముఖుల్లో అసూయని రేకెత్తిస్తోంది. వారినించి మన సంస్థకున్న ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలంటే అలాంటి ప్రయోగాలు సాధించటం అవసరం.

శత్రువుల్ని సాధించాలనుకున్నప్పుడు తుపాకులు పేల్చటం, బాంబులు విసరటం చాల నాటు పద్ధతి. చాల మొరటు!

ఒక డ్రాప్ అతని శరీరంమీద పడితే కొన్ని సెకన్లలోగా అతను చనిపోవాలి. బాధలు అరుపులు కేకలు ఉండకూడదు. అంత నిశ్శబ్దంగా ప్రశాంతంగా జరిగిపోవాలి!

ఇలాంటిదాన్ని ఒకచిన్న పిల్లాడి ద్వారా మనం సాధించగలం. అది సాధించగలిగిన రోజు మన రక్షణకోసం లక్షలాది పెట్టుబడి పెట్టి మిలిటెంట్స్‌ని ఆకట్టుకోవాల్సిన అవసరం ఉండదు. వందలాది కేసుల్లో మన అనుచరులు ఇరుక్కోవటం, వారిని రక్షించటంకోసం రాజకీయవాదుల్ని ఆశ్రయించటం, వారు అడిగే హిరణ్యాక్ష వరాలన్నీ తీర్చటం! ఈ బాధలేవీ ఉండవు. అంతా నిశ్శబ్దంగా ప్రశాంతంగా జరిగిపోతుంది. ఎవరు ఎలా చనిపోయారో గుర్తించే వీలుండదు. మనవాళ్ళు కేసుల్లో ఇన్‌వాల్వ్ కావటం అనేది ఉండనే ఉండదు." అని తన పథకమంతా వివరించాడు కైలాష్!

దేవిప్రసాద్ నేత్రాలు విశాలమయినాయి.

తనకోసం ఏదైనా కోరుకోమంటే ఇలాంటి కోరిక కోరటం అతని సిన్సియారిటీకి నిదర్శనం. అతని బుర్రలో వ్యాపారం అభివృద్ధి తప్ప మరొక ఆలోచన ఉండదని రుజువు అయిపోయింది మరోసారి!

"భారమంతా నీకు అప్పగించి నేను అవేస్తా చదువుకుంటున్నాను. ఇలాంటి విషయాలలో నీవు స్వయంగానే ఓ నిర్ణయానికి రావచ్చు. అయినా అడిగావుకాబట్టి నా అంగీకారాన్ని తెలియచేస్తున్నాను.

మన ప్రత్యర్థులకన్నా ఆలోచనలో ఎప్పుడు నువ్వు ముందుంటున్నావు. అది యధార్థమని మళ్లీ యిప్పుడు నిరూపించుకున్నావు. ఈ ఆలోచన అర్థం చేసుకుని సమాధానం యివ్వటానికి మరో పది సంవత్సరాలు పడుతుందనుకుంటాను. వారు వెనుకపడిపోవటం ఖాయం. ఈలోగా మన సంస్థ ఎవరికీ అందనంత ఎత్తుకు ఎదిగిపోతుంది. తక్షణమే నీ పని ప్రారంభించు" అంటూ సంతోషంగా తన అంగీకారాన్ని తెలియచేశాడు దేవిప్రసాద్.

చాల ఉత్సాహంగా కన్పించాడు కైలాష్ చద్దా!

ఊహించి ప్రత్యర్థులు అంతుచిక్కని కారణాలవల్ల చనిపోతారు. వారిని రక్షించేందుకు ఏ దేవుడు దిగిరావాలో!?

చద్దా ఊహాలోకాల్లో తేలిపోతున్నాడు.

"ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా సిద్ధం చేయించాను. ప్లాను తయారయింది. నిర్మాణం ప్రారంభించటమే తరువాయి" అన్నాడు.

"వెరీగుడ్! కాని చట్టబద్ధంగా ఆలోచించు ఆ వ్యవహారం బయటపడినా మన జోక్యం ఎవరికీ తెలియకూడదు."

"ఈ విషయం జాగ్రత్తగానే ఆలోచించాను భాయిసాబ్! ఈ వ్యవహారమంతా మన చుట్టూ తిరుగుతున్న ఒకరి మెడకు తగిలిస్తాను.

"నాకు తెలుసు నువ్వు మేధావిగా ఆలోచిస్తావని. ఎవరా బ్లాక్ షీప్?"

నవ్వాడు కైలాష్! మెత్తని నవ్వులో క్రూరత్వం నిండి ఉంది.

"కారవెల్లి ప్రమాదంలో ఇండికేటర్ ఛీఫ్ ఇంజనీర్ల బృందానికి అప్పగించిందికదా ప్రభుత్వం. దాన్ని వారి దగ్గరనించి తెప్పించాను. కాని అతి ఆశ్చర్యకరంగా అది మన దగ్గరనించికూడ అదృశ్యమయింది. దాన్ని వెతికి తెచ్చేందుకు ఓ చాకులాంటి అమ్మాయిని నియమించాను. మీకు తెలియదా?"

"గతంలో ఒకసారి చెప్పావు. ఆ అమ్మాయి పేరు పీయూష కదా!"

"అవును. ఒక స్కూలు మాస్టారి కూతురు చలాకీరవ్వ."

"ఎలాగయినా ఆ యిండికేటర్‌ని సాధించితీరాలి. అది ప్రభుత్వం చేతిలో పడి రిపోర్టు వెళ్ళిపోతే మనకు చాలా నష్టం! ఆ యిండికేటర్‌కి కాంట్రాక్టర్ మన సంస్థ!

అది పనిచేయకపోటం మూలంగా నే కారవెల్లి కూలిపోయిందని రిపోర్టు వెళ్ళిందనుకో! ప్రభుత్వం వందకోట్లు మనమీద క్లయిమ్ చేస్తుంది. ఆ సందర్భంగా విమానంలో ప్రయాణిస్తు మరణించిన ప్రముఖుల

కుటుంబాలకి అంతకన్నా ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. కొన్ని వందల కోట్లు నష్టం భరించాలి. మనకి కాంట్రాక్టులు రావు. బ్లాక్ లిస్టులో పడిపోతాం! అంటే పూర్తిగా దివాలా తీయటం ఖాయమన్నమాట! ఈ నకాచినక్కలపాలు అవుతాయి నా సంపదలన్నీ! దీనికంతా కారణమయిన ఆ యిండికేటర్‌ని మనం సాధించితీరాలి. అందుకోసం ఎంత ఖరయినా బాధలేదు. ఇది మన శత్రువులు సాధించిన విజయమేనంటావా?"

"కావచ్చు. కాకపోవచ్చు. ఎవరూ ఏమీ చెప్పలేకపోతున్నారు. ఎవరిని అనుమానించటానికి వీలులేకుండా అది మాయమయింది. ఒకవేళ ఇది ప్రత్యర్థుల పనే అయితే వాళ్ళు చాల తెలివయిన వాళ్ళు అనుకోవాలి. పీయూషకి ఆ వ్యవహారమంతా అప్పగించాను.

రెండురోజులుగా ఆమె కన్పించలేదు. రాగానే కొన్ని వివరాలు తెలియవచ్చు. ఎలాగయినా దాన్ని సాధిస్తాను."

"దట్స్ గుడ్. కెమికల్ వెపన్స్ తయారుచేసే పనిలో ఆమెను ఎలా వినియోగించుకోవాలనుకుంటున్నావు?"

"ఆ భవనాన్ని ఆమెకు బహుమతిగా యిస్తాం. ఒకవేళ ఎవరయినా దాడిచేస్తే బాధ్యురాలు ఆమె అవుతుంది. ఆమెను లేపేస్తే ఫైలు పడిపోతుంది. దట్సాల్!" పథకాన్ని వివరించాడు.

ఇదంతా మంచి వ్యూహం అని భావించాడు దేవిప్రసాద్!

"అయితే ఇప్పుడామె ఎక్కడుంది ?" అన్నాడు.

** ** ** ** **

"నేనిక్కడున్నాను. మీరెవరూ నామీదినించి చూపులు మరల్చుకోలేరు." అని ఛాలెంజ్ చేస్తున్నదానిలా అలంకరించుకుంది పీయూష! ఆమె నడకలో సమ్మోహనశక్తులున్నాయి.

చూడగానే చూపులు త్రిప్పుకోలేనంత అందమూ అంతకుమించిన ఆకర్షణ ఆమె స్వంతం!

ఆమె ఓ సందుమలుపు తిరుగుతున్నప్పుడు ట్రాఫిక్ బంద్ అయింది. ట్రాఫిక్ కంట్రోలర్ చూపులు మరల్చుకోలేక బొమ్మలా బిగుసుకుపోయాడు. అల్చిప్పల్లాంటి రెప్పలు విప్పి ఎదురుగా ఉన్న గేటుమీది సైన్ బోర్డువంక చూచిందామె! అదే తనకి కావలసిన యిల్లు అన్నట్లు ఆగిపోయింది.

ఆ యింటి తలుపులు తెరుచుకున్నాయ్!

"వెల్‌కం. నీకోసమే ఎదురుచూస్తున్నాను" మాటలు విన్పించాయ్.

"అబద్ధాలు చెప్పకు. తాగుతూ కూర్చున్నావు." అంది పీయూష.

"క్షమించు. ఇదొక్కటే నా బలహీనత."

"నిన్ను నేనెందుకు క్షమించాలి. నువ్వు త్రాగితే నాకేమిటి నష్టం."

"కలిసి పని చేస్తావు. కాని దూరంగానే ఉంటావు."

"దగ్గర అయేందుకు నువ్వు అలయెన్స్ సంస్థ అధిపతివా! వారి వ్యాపారాల అభివృద్ధికోసం, రక్షణ కోసం అపాయింట్ చేసుకున్న ఆత్మాహుతి దళంలో ఒక సభ్యుడివి. అంతేకదా!"

"కాని నిన్ను నేను ప్రేమించాను."

"పూర్ ఫెలో! ఎంత అమాయకుడువిరా నువ్వు? ఈ దేశంలో దరిద్రం తాండవించే ఈ సమాజంలో డబ్బుకోసం మనుషులు చేయని పనులు ఏమీలేవు. కొందరు తెలివిని అమ్ముకుంటున్నారు. కొందరు చదువుని అమ్ముకుంటున్నారు. కొందరు మేధస్సుని అమ్ముకుంటున్నారు. ఒక కోటీశ్వరుడి వ్యాపార సంస్థ అడ్డంకుల్ని తొలగించేందుకు తయారుచేసుకున్న ఆత్మాహుతి దళంలో నువ్వూ నేనూ ప్రాణాలనే అమ్ముకుని పని చేస్తున్నాం.

ఏ క్షణంలో వారికోసం మన ప్రాణాలను పణంగా పెట్టి పోరాడాల్సి వస్తుందో తెలియదు. మనకి ప్రేమలేమిటి? నాన్సెన్స్! "

"ఏ క్షణంలో చనిపోతామో తెలియదు. అందుకే బ్రతికి ఉన్నంతసేపూ సుఖపడాలంటున్నాను."

"వాట్ డూయూ మీన్?"

"మనసు లేకపోయినా నువ్వు నాకు కావాలి"

"షటప్. పశువులకి మనుషులకి తేడాలున్నాయి. బ్రతికి వున్నంతకాలమయినా వాటిని నువ్వు గుర్తుపెట్టుకో!"

"ఈ గదిలో నువ్వు నేను తప్ప మరెవరూ లేరు. ఎన్నో హత్యలు చేసిన వాడికి నిన్ను రేప్ చేయడం గొప్ప కాదు."

"దీని పేరేమిటి తెలుసా? " ఓ వస్తువు చూపించింది పీయూష.

"టియర్ శాన్"

"ఇదేమిటో కూడా తెలుసనుకుంటాను"?


"బాంబ్ షెల్"

"ఇవి నా దగ్గర ఎప్పుడూ ఉంటాయి. నీ పరిధులు దాటి అడుగు ముందుకు వేసావంటే నిర్దాక్షిణ్యంగా చంపేస్తాను. ఖబడ్దార్. గుర్తుంచుకో" తిరిగి వాటిని హేండ్ బ్యాగ్‌లో దాచుకుంది.

ఆ యువకుడికి చావు అంటే భయం తెలియదు. బాంబులంటే అతనికి ఆటవస్తువులు. కాని బాంబ్ షెల్ లాంటి ఆడపిల్ల వార్నింగ్ ఇచ్చేసరికి వొణికిపోయాడు.

"నీ లాంటి వాళ్లని చాలా మందిని చూశాను. " అన్నాడు బింకంగా.

"అలాగే చూస్తూ ఉండు. నా వంక మాత్రం ఆ దృష్టితో చూడకు." అంటూ హెచ్చరించింది పీయూష.



శశాంక ఆర్ట్స్ వారి "తాతయ్య పెళ్ళి - మనవడి శోభనం"

శత్రుసంహారం

"వెళ్లిన పని ఏమయింది?" తలకెక్కిన పెద్దమ్మ దిగిపోయింది. మామూలుగా అయిపోయి వృత్తిపరమయిన సంభాషణ ప్రారంభించాడు.

"యాక్సిడెంట్‌లో ఇద్దరు చనిపోయారు."

"వాళ్ల వివరాలు తెలుసుకున్నావా?"

"ఒకామె పేరు తనూజ! ముసలావిడ ఆమె అత్తగారు. వారితో ఉన్న మూడు సంవత్సరాల పాపాయి తప్పించుకుంది."

"అదెలా సాధ్యమయింది?"

"అర్థంకాలేదు. ఇప్పుడు అసలు వ్యక్తి రంగంలోకి వచ్చాడు."

"అసలు వ్యక్తి అంటే ఎవరు?"

"తనూజ భర్త రాహుల్!"

"వివరాలు తెలుసుకున్నావా?"

"అతను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో పని చేస్తున్నాడు. బెంగుళూరులో అద్భుతమయిన ప్రదర్శన ఇచ్చి అధికారుల మెప్పు సంపాదించాడు. చాకులాంటి కుర్రాడు.

వృత్తి తప్ప మరొక ఆలోచన లేదు. ఐ.ఎ.ఎఫ్.లో చేరక మునుపే నాలుగు సంవత్సరాల క్రితము అతనికి పెళ్లయింది భార్య కాపురానికి వచ్చాక రెండు నెలలు ఇంటిపట్టున ఉన్నాడు.

రెండు సంవత్సరాల తరువాత ఓ సారి వచ్చాడు. అప్పుడు అతని పాప సుషుమ్న వయసుఒక ఏడాది. కొద్ది రోజులు మాత్రమే ఉన్నాడు. ఆ వెళ్లడం మళ్లా రెండు సంవత్సరాలకు ఇదే రావడం.

భార్యకి, తల్లికి, అంత్యక్రియలు చేశాడు. ఒకసారి పోలీస్ కంట్రోల్ రూంకి వెళ్లి యాక్సిడెంట్ వివరాలు తెలుసుకున్నాడు" అంటూ తాను సేకరించిన సమాచారం అంతా యిచ్చింది పీయూష!

"ఇలాంటి వివరాలు మెరుపులా సంపాదిస్తావు. ఎలా చేస్తావు. ఏమిటి నీ టెక్నిక్" నవ్వుతూ అడిగాడా యువకుడు.

"నీ పొగడ్తలు నాకు అక్కర్లేదు. ఈ సమాచారం అంతా కైలాష్ ఛద్దాకి అందించాలి నువ్వు. దట్సాల్! వెళ్లిపోతున్నాను."

"ఎలక్ట్రానిక్ క్రూయిండికేటర్ సంగతి ఏమిటి?"

"అది ఎక్కడుందో ఇంకా తెలియలేదు"

"ఈ విషయం వింటే ఛద్దా మండిపడ్తాడు"

"అలాగని అబద్ధాలు చెప్పలేంకదా! త్వరలో తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తామనితెలియజెయ్యి."

"ఓ.కె. నువ్వు అప్పుడే వెళ్లిపోవాలా?" దురాశ నిండిన చూపుల్ని ఆమె మీదికి సారించాడు ఆ యువకుడు మళ్లా.

"ఒళ్లు దగ్గరుంటేనే నాతో కలిసి పని చేయగలుగుతావు"

"మళ్లీ ఎప్పుడు వస్తావు?" జాలిగా చూశాడు.


"మరికొంత సమాచారం సేకరించి తిరిగి వస్తాను"

"ఈ రాత్రికి వస్తావా" ఆశ నిండిన ఆరాటం.

"అవసరమనుకుంటే రాత్రయినా వస్తాను. నన్ను నువ్వేమీ చేయలేవని తెలుసు నాకు. ఉత్త వాజెమ్మవి" అతను ముఖం ప్రక్కకు మరలించుకున్నాడు. ఈ మాటలు మరొకరు అని వుంటే పరిణామాలు చాలా క్రూరంగా ఉండేవి.

కాని పీయూష విషయంలో అతను అశక్తుడయిపోయాడు. ఆలోచనల్నించి అతను తేరుకునేలోగానే ఆమె వెళ్లిపోయింది!

(ఇంకా వుంది)





'పోయిందే!'
'ఇట్స్ గాన్!'
'గాయబ్!'
పోయిందే!
నొప్పులు, బాధలు త్రుటిలో సమసిపోగలవు!
పది ప్రకృతిసిద్ధమైన ధాతువులు వుపశమనము చేకూర్చే లేపనముగా సమ్మిళితము చేయబడ్డాయి—అదే అమృతాంజన్ 90 సంవత్సరాలకు పైగా విశ్వసించబడినది
తలనొప్పి వొళ్ళునొప్పి బెణుకు ఏదైనా అమృతాంజన్‌తో మృదువుగా మర్దనా చేయండి మీరు తెలుసుకోగలిగేలోగానే నొప్పి పోయిందే!
అమృతాంజన్
అమృతాంజన్ లిమిటెడ్
OBM 824 TG R

కథల వర్క్‌షాప్-2

రెండో కథ

కాకినాడ నుంచి శ్రీమతి "ఎస్. ప్రసన్నలక్ష్మి ఏడిద" గారు పంపిన అదృష్టజాతకురాలు, - దీన్ని ఎంపిక చేయడంలో గల ముఖ్య కారణాలు, ఇది చదవగానే మీరు గ్రహిస్తారు - ఇదొక సంస్కరణాభిలాష గల మధురోహ ! అదీ ఒక స్త్రీ కలం నుంచి వచ్చింది. ఇలా జరగదు కాని జరిగితే కొందరికైనా బాగుండుననిపిస్తుంది. సినిమాలు, నవలలు చూసినా- చదివినా- వాటి ప్రభావం గూడా రచనల మీద తప్పక వుంటుందనటానికి చకాచకా చదివించే ఈ కథ ఒక ఉదాహరణ.

ఎంపికయిన కథ : ఎస్. ప్రసన్నలక్ష్మి ఏడిద

"అనగా అనగా ఓ అమ్మాయి ఆమెకు - ముప్ఫయిఏళ్ళు"



పేరు - నర్మద

అందానికి - అపరంజిబొమ్మ.

ఆమెకు తనవాళ్ళు సంపాదించి పెట్టిన ఆస్తి కుప్పలుగానే వుంది. కానీ యేం లాభం? ఆమెకు ఇంకా పెళ్ళవ్వలేదు వయసు చేసే అల్లరిని భరిస్తూ... మౌనంగా నిట్టూర్చేది ఆమె చేతి రేఖల్లో అదృష్టరేఖ వుందని జ్యోతిష్కుడు చెప్పినప్పటినుంచీ ఆమెలో కొద్దిగా ఆశ. తన కోరికమేరకు ఆ అదృష్టంకోసం ఎదురుచూస్తూ... తన పెద్దలకు అయిష్టంగా చదువుసాకుతో... కాలాన్ని అతి భారంగా ఈడ్చుకొస్తుంది.

** ** ** ** **

"ఏయ్... నర్మదా" !

బస్‌స్టాండ్‌లో ఆమెకు కొంచెం దూరంలో నిలబడ్డ రౌడీమూక గేలి చేసిందామెను.

అసలే భయంతో పుస్తకాలను గుండెలకదుముకుని నిలబడ్డ నర్మద - మరింత భయంతో యింకా ముడుచుకుపోయింది.

"సందెకాడకు మా శ్రీనుగాడి దగ్గరకొస్తావా? మా రవిగాడి దగ్గరకొస్తావా? లేక నా దగ్గిరకొస్తావా? ఎవరు కావాలో త్వరగా ఎంచుకో! ఇంకా ఎన్నాళ్ళు మాకీ విరహం" ఆమె చెవులకు తాకేలా... ఆ మూకలో ఒకడు అనేసరికి... అందరూ గొల్లుమన్నారు.

అటువంటి మాటలను వినడం పరువంలోకి అడుగుపెట్టినప్పటినుంచీ అలవాటైపోయింది నర్మదకు. దాదాపు నర్మద వాళ్ళ ప్రవర్తనకు అలవాటుపడిపోతున్నా... ఆమెలో ఎక్కడో విషాదం. ఆ విషయమై తల్లి నచ్చచెప్పబోతుంది. కానీ... నర్మద తల్లితో రాజీపడలేక... ఆమె కళ్ళు వర్షించని రోజంటూ లేదు.

** ** ** ** **

"ఐ లవ్ యూ" !

ఎప్పటిలా ఎకిలిపిలుపులు కాక... ఆరాధనతో కూడిన స్వరం వినిపించేసరికి ఆశ్చర్యంగా పక్కకి తిరిగి చూసింది - నర్మద.

ఓ అపరిచిత వ్యక్తి చేతిలో కిట్‌తో ఆమె పక్కకొచ్చి నిలబడి వున్నాడు.

"ఇఫ్ యూ డోంట్ మైండ్ ! నా పేరు శైలేష్. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా జాబ్ చేస్తున్నాను. మీ పేరేంటో తెలీదు. గత నాలుగయిదు నెలలుగా ఈ ఊరు క్యాంప్ కొచ్చినప్పుడల్లా ఇదే స్థలంలో మిమ్మల్ని చూడటం జరుగుతుంది. ఎందుకో మిమ్మల్ని చూసిన క్షణమే నాకు నచ్చారు. మీకు అభ్యంతరం లేకపోతే... మీ పెద్దవాళ్ళను కలుసుకుని మిమ్మల్నే పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. మనసులోనే పెంచుకున్న ప్రేమ భావాన్ని బయట పెట్టేశాడు - శైలేష్.

అతని మాటలు - నర్మద మనసులో అమృతసోనలుగా వర్షించాయి. అయినా.... నర్మద 'ఊ' అనలేదు.

'ఏది చేసినా ఆలోచించి చేయాలనుకునే మనస్తత్వం ఆమెది. అందుకే... అతని కళ్ళలోకి లిప్తకాలంపాటు చూసి ... మౌనంగా అక్కడనుంచి తొట్రుపాటుతో కదలివెళ్ళిపోయింది.

ఒక నెల కాలం దొర్లిపోయింది.

నర్మదతో - శైలేష్ మళ్ళీ అదే అభ్యర్థన ! - స్థలం అదే !

ఈసారి నర్మద మనసు కరిగింది. ఆశ చిగురించింది.

ఇంటికొచ్చి తన తల్లితో మాట్లాడుతానంటున్న శైలేష్ నోటిని మూసేసింది. "వద్దు... వద్దు. మాది సాంప్రదాయమైన కుటుంబం. ఇటువంటి ప్రేమ వివాహాలు మా ఇంటావంటా లేవు. మనం పెళ్ళిచేసుకుంటున్నామని తెలిస్తే మిమ్మల్ని, నన్నూకూడా మా వాళ్లు బ్రతకనీయరు. అందుకే... వాళ్లకు తెలియకుండా... ఇక్కడ కాకుండా... మీకోసం మరెక్కడకయినా దూరంగా నేను రావడానికి సిద్ధమే." నిశ్చయమైన తన అభిప్రాయాన్ని చెప్పేసింది - నర్మద.

ఆ మాటలంటున్నప్పుడు... నర్మద దేవతలా కనిపించింది - శైలేష్‌కు. తన వూరు తీసుకుపోయి నర్మదను ఆడంబరంగా పెళ్లిచేసుకున్నాడు!

అది వారి శోభనం రాత్రి....

"థాంక్యూ నర్మదా! నా కోరిక మన్నించి నన్ను పెళ్లి చేసుకున్నందుకు ధన్యుణ్ణి. నిజంగా నువ్వు నా జీవితంలోకి ప్రవేశించివుండకపోతే పిచ్చోడినైపోదును - " తన్మయంగా నర్మదను దగ్గరకు తీసుకున్నాడు శైలేష్.

నర్మద తన అదృష్టానికి పొంగిపోతూ... శైలేష్ వైపు చూసి... చిన్నగా నవ్వింది.

ఆ నవ్వుకు ఆమె మనసులోని భావం - నువ్వు నా జీవితంలోకి ప్రవేశించి వుండకపోతే నాకిష్టంలేని ఛాండసమయిన ఆ వేశ్యావృత్తికే నన్నుకూడా బలవంతంగా బలిచేసివుండేది మా అమ్మ. నీ ధర్మమా అని ఇన్నాళ్ళకయినా అందరిలా కాగలిగిన ఇల్లాలిని ఈ శుభ సమయాన్న నీకా విషయం చెప్పకుండా నాలోనే సమాధి చేసుకుంటున్నాను. కానీ... శైలేష్! ఆ రొంపిలో పుట్టిన నేను ముప్పయియేళ్లనుంచి కాపాడుకుంటూ వస్తున్న నా యవ్వనాన్ని మొదటిసారిగా నీకే అర్పిస్తున్నానన్న నిజం చెప్పినా నమ్మే మనస్థత్వంకాదు మీ మగాళ్లది. భార్యాభర్తల మధ్య దాపరికం వుండకూడదని చెబితే... నన్ని సింహాసనంమీదనుంచి గెంటేస్తావ్ ! ఆ ఎంగిలి బ్రతుకులోకే పొమ్మని తరిమేస్తావేమోకూడా అదే భయం. అందుకే.... వెదుక్కుంటూ వచ్చిన ఈ అదృష్టాన్ని కాలదన్నుకోలేక నీకీ విషయం ఎప్పటికీ చెప్పలేనంటూ.... భర్త నుదిటిపై ముద్దుపెట్టుకుని... సారీ శైలేష్ అనుకుంది - నర్మద మనసులోనే మౌనంగా! అతను ఆ వెచ్చదనానికి కదిలి ఏమిటి 'నర్మదా' అన్నాడు - "మనం ఏ మద్రాసుకో కలకత్తాకో పోదామండి" అంది. సరే చూద్దాంలే అని ఆమెను పైకి లాక్కున్నాడు శైలేష్. ●

జూలై 21 సంచికలో "దొంగల రాజ్యంలో..." కొత్తనవల ప్రారంభం!



నూనె, క్రొవ్వు పదార్థాలు తగ్గించుకోండి రుచిని మాత్రం తగ్గించుకోకండి.

నిర్లేప్ మీకు రుచి, దాంతోటే ఆరోగ్యం అందిస్తుంది
ప్రత్యేకమైన నాన్‌స్టిక్ పూత కల్గినది కనుక నూనె పదార్థాలు తక్కువగా వాడినప్పటికీ, మీ కుటుంబం వారికి పసందైన భోజనం రుచికరంగా తయారుచేసుకోవచ్చు.
అవునండీ, మీ కుటుంబానికంతా మంచి ఆరోగ్యానికి హామీ ఇస్తుంది నిర్లేప్
- వంట పాత్రల విస్తృత శ్రేణి
- తక్షణ విక్రయానంతర సేవ
- ఐ.ఎస్.ఐ మార్కు పొందిన ఉత్కృష్ట నాణ్యత

నిర్లేప్
నాన్‌స్టిక్ కుక్ వేర్


నిర్లేప్ వుండటంతో ఎంత మేలు!

అన్ని ప్రసిద్ధి చెందిన దుకాణములలో లభించును



ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
Mahavir Enterprises
కాంచన్‌జంగ కాంప్లెక్స్, కింగ్ కోఠి రోడ్, హైదరాబాద్-1 ఫోన్స్: 231198, 231747

అన్ని ప్రముఖ దుకాణాలలో లభించును



(గత సంచిక తరువాయి)

"వ...జ్ర...పా...ణీ..." అప్రయత్నంగా అన్నాడు.

ఆయన మొహం వున్నట్టుండి కఠినంగా మారింది.

నల్లగా నిగనిగా మెరిసిపోతున్న గుర్రంమీద ఓ ఆకర్షణీయమైన యువకుడు కూర్చుని వున్నాడు. మొహం ఆకర్షణీయంగా వున్నా కళ్ళు క్రూరంగా చూస్తున్నాయి.

"నే నిక్కడి కెందుకు వచ్చానని ఆశ్చర్య పోతున్నావా విశ్వధరవర్మా? జస్ట్ నీళ్ళు పడేనందుకు పరామర్శించి పోదామని వచ్చాను."

ఆ వృద్ధుడు మాట్లాడలేదు.

"ప్... ప్... ప్... పాపం! నిజంగానే నీళ్ళు పడలేదు!" వెక్కిరిస్తున్నట్టుగా అన్నాడా యువకుడు.

"నా భూమిలో నీళ్ళే పడతాయో... వజ్రాల గనులే పడతాయో నీ కనవసరం వజ్రపాణీ!"

"తప్పు!" నింపాదిగా గుర్రం మీంచి దిగుతూ అన్నాడతను. "చాలా తప్పు! నీ భూమిలో నీళ్ళు పడకపోవడం నాకు చాలా అవసరం విశ్వధరవర్మా! నువ్వు వూరు విడిచిపోయేదాకా పాపం నా మనసు శాంతించనంటోంది!"

ఈసారి ఆ వృద్ధుడు నవ్వేడు.

"అది అసాధ్యం వజ్రపాణీ! నాచేత వూరు విడిపించడం నీ తరం కాదు."

"చూద్దాం!" భుజంమీదనుంచి కళ్ళెం ముందుకు లాగి పట్టుకుని విలాసంగా గుర్రాన్ని నడిపించు కుంటూ అతన్ని సమీపించాడు వజ్రపాణి.

"చూద్దాం ఎందుకు నా తరం కాదో! ఇది నా రాజ్యం విశ్వధరవర్మా! నా రాజ్యంలో సూదిమొన మోపినంత భూమి కూడా నువ్వు అనుభవించడం నేను సహించలేను. ఇక్కడ సర్వం నాదే విశ్వధరవర్మా నీదంటూ ఏమీలేదు.!"

ఆ మాట వింటూనే రాజేంద్రవర్మ కోపంగా ఒకడుగు ముందుకు వేయబోయాడు. ఆ వృద్ధుడు చప్పున అతణ్ని ఆపాడు.

"నువ్వేంచెప్పదల్చుకున్నావ్ వజ్రపాణీ?" కనుబొమలు ముడివేసి అడిగాడు.

"ఇంకా గ్రహించలేదా విశ్వధరవర్మా! ప్రాణాలపైన ఆశ వుంటే ఇక్కడ బావి తవ్వి పంట పండించే ప్రయత్నం మానేసి మర్యాదగా వెళ్ళిపో!"

"లేదంటే?"

"ఏం జరుగుతుందో నువ్వే చూస్తావ్?"

"అలాగా! అయితే నేను చెప్పేది కూడా నువ్వు జాగ్రత్తగా విను వజ్రపాణీ! తక్షణం నువ్విక్కడ్నుంచి తిరిగి వెళ్ళకపోతే ఏం

కోస్టల్ హెల్త్ కేర్

40-1-53, Banz Circle,
Vijayawada-520 010. Tel: 75037

కన్సల్టెంట్ సర్వీసెస్.

1. కార్డియాలజీ	ఉ. గం. 9 నుండి సా. గం. 5 (ప్రతిరోజూ)
2. గ్యాస్ట్రో ఎంట్రోలజీ	ఉ. గం. 8 నుండి సా. గం. 6 (ప్రతిరోజూ)
3. యూరోలజీ	సా. గం. 4 నుండి రా. గం. 7 (సోమ, బుధ, శుక్ర)
4. ఆర్థోపెడిక్స్	సా. గం. 4 నుండి రా. గం. 7 (సోమ, బుధ, శుక్ర)
5. న్యూరోలజీ & న్యూరోసర్జరీ	మ. గం. 3 నుండి సా. గం. 6 (ఆదివారం మినహా మిగతా ఆరు రోజులు)
6. అబ్స్టెట్రిక్స్ & గైనకాలజీ	సా. గం. 4 నుండి రా. గం. 7 (ఆదివారం మినహా మిగతా ఆరు రోజులు)
7. గుండె సంబంధ వ్యాధులు	ఉ. గం. 9 నుండి రా. గం. 7 (ప్రతినెలా మొదటి, మూడవ శనివారాలు)
8. రూమటోలజీ	ఉ. గం. 9 నుండి సా. గం. 5 (ప్రతినెలా మొదటి, మూడవ శనివారాలు)
9. ఎండోక్రినోలజీ & డయాబిటీస్	ఉ. గం. 9 నుండి సా. గం. 5 (ప్రతినెలా రెండవ, నాల్గవ శనివారాలు)
10. సెక్సాలజీ	ఉ. గం. 9 నుండి సా. గం. 5 (ప్రతినెలా రెండవ, నాల్గవ ఆదివారాలు)
11. డెర్మటాలజీ	సా. గం. 4 నుండి రా. గం. 7 (బుధ, శని, ప్రతివారం)

గమనిక :

11 జూన్ నుండి నూతన్ స్పెషలిస్ట్ కన్సల్టేషన్స్ లభించును ముందుగా అనుమతి తీసుకొనుట అవసరము.

జరుగుతుందో నువ్వూ చూస్తావ్!"

వజ్రపాణి భుజాలెగరేశాడు

"ఆల్‌రైట్, అలాగే వెళ్తాను! కానీ, వెళ్ళేముందు నిన్ను హెచ్చరిస్తున్నాను విశ్వధరవర్మా! ఈ భూమిలో నాగలి పట్టారో, నాగలి పట్టిన చేతులు తెగిపోతాయి! ఈసారి నేను తిరిగి నీ ముందుకొస్తే మామూలు రూపంలో రాను విశ్వధరవర్మా! మృత్యువు రూపం ధరించి మరీ వస్తాను! గుడ్‌బై!" ఒక్కసారిగా గుర్రంపైకెక్కి కూర్చుని బెత్తం ఝుళిపించాడతను ఆ మరుక్షణం ఆ గుర్రం శరవేగంతో ముందుకు దూసుకుపోయింది

క్షణంలో కనుమరుగైపోయిన వజ్రపాణి గుర్రం దిశగా చూస్తూ కొద్ది క్షణాలు అలాగే నిలబడిపోయాడా వృద్ధుడు

'సుడిగాలిలాగా హఠాత్తుగా వచ్చాడు సుడిగాలిలాగే వెళ్ళిపోయాడు' అప్పటిదాకా నోరు తెరుచుకు చూస్తుండిపోయిన వీరన్న ఆశ్చర్యంగా అన్నాడు "ఎవరు బాబూ ఆయన? ఏంటి జబర్దస్తీ? మీ భూమి మీరు దున్నుకో గూడదంటాడేంటి?"

ఆ వృద్ధుడు వీరన్న వైపు గంభీరంగా చూశాడు

వీరన్న ఆ వూరికి కొత్త అతని కెవరూ లేరు అక్కడక్కడా పని వెతుక్కుంటూ వచ్చి ఆ వృద్ధుడి పేరు విని ఆయన దగ్గరికొచ్చి పనిలో చేరాడు ఎవరికీ ఏదీ లేదనని ఆ వృద్ధుడు అతనికి అడిగిన వెంటనే పనిచ్చాడు


"కొందరి పద్ధతి అంతే వీరన్నా! కేవలం బలంతోనే ప్రపంచాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవాలనుకుంటారు! కొత్త వాడివి కాబట్టి నీకు తెలీదు - ఆ వజ్రపాణి చాలా ప్రమాదకరమైన వ్యక్తి అతను నాకు తమ్ముడౌతాడు మేమిద్దరం దాయాదులం" అన్నాడాయన

వీరన్న తలూపేడు

ఈ కథ అతను ముందే విన్నాడు

విశ్వధరవర్మ పూర్వీకులు జమీందార్లు వజ్రపాణి తండ్రి వరకు కూడా వాళ్ళు జమీందార్లే విశ్వధరవర్మ తండ్రి కాంగ్రెస్‌లో చేరి స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నాడని బ్రిటిష్ ప్రభుత్వం ఆయన జమీందారీ రద్దు చేసింది దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక వజ్రపాణి తండ్రి జమీందారీ కూడా రద్దయింది వజ్రపాణి తండ్రీ, విశ్వధరవర్మ తండ్రీ ఒకే తండ్రికి ఇద్దరు భార్యలవల్ల కలిగిన బిడ్డలు అవడానికి అన్నదమ్ములే అయినా విశ్వధరవర్మకూ, వజ్రపాణికి వయసులో చాలా పెద్ద తేడా వుంది

విశ్వధరవర్మ తండ్రి తన కాలంలోనే తన ఆస్తిలో చాలావరకు కాంగ్రెస్ కిచ్చేశాడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్‌తో విభేదించి విడిపోయింతర్వాత ఆయన అడుగుజాడల్లోనే ఆయన కూడా కాంగ్రెస్ విడిచిపెట్టి ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరిపోయాడు బ్రిటిష్ ప్రభుత్వం



ఆయనమీద హత్యానేరం బనాయించి ఉరి తీసింది

విశ్వధరవర్మ తండ్రి జీవితం దేశ సేవలో గడిస్తే వజ్రపాణి తండ్రి జీవితం రాజసేవలో గడిచింది ప్రభుత్వానికి విశ్వధరవర్మ తండ్రి పట్టుబడడంలో వజ్రపాణి తండ్రి కుట్ర కూడా వుందంటారు అప్పట్నుంచీ ఆ రెండు కుటుంబాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది

విశ్వధరవర్మ హయాంలో మిగిలిన ఆస్తి కూడా దేశ సేవకూ దాన ధర్మాలకూ హరించుకుపోయింది ప్రభుత్వం తండ్రిని ఉరి తీశాక తాను కూడా ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరిపోయాడు రెండో ప్రపంచ యుద్ధంలో నేతాజీ అదృశ్యమయ్యాక కూడా ఆయన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పని చేస్తూనే ఉన్నాడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ఆయన స్వగ్రామంలో స్థిరపడి ఉపాధ్యాయుడిగా జీవిస్తున్నాడు ఆయన మిగుల్చుకోగలిగింది కొంత ప్రాంతంలో కొద్ది ఎకరాల బీడు, ఓ తెల్లగుర్రం

వజ్రపాణి ఆయనకు పూర్తిగా విరుద్ధం ఒక్క మాటలో చెప్పాలంటే విశ్వధరవర్మ మంచికీ మానవత్వానికీ ప్రతీక వజ్రపాణి అహంకారానికీ, దుర్మార్గానికీ ప్రతీక అటువంటి వ్యక్తి విశ్వధరవర్మకు మిగిలిన ఆ బీడు భూమి కూడా తానే హరించాలనుకోవడం ఆశ్చర్యం కాదు

వజ్రపాణి గుర్రంమీద నిష్క్రమించాక ఆ వృద్ధుడు తనవాళ్ళవైపు తిరిగాడు

"ఏమిటలా చలనం లేకుండా నిలబడిపోయారు?" ఆయన కంఠం ఖంగుమంది "ఆ మూర్ఖుడు బెదిరింపులకు ఎవరూ భయపడనవసరం లేదు పని కానివ్వండి" ఆజ్ఞాపిస్తున్నట్టుగా అన్నాడు

* * * * *

మరోసారి విస్ఫోటనం జరిగింది

మరోసారి ఆ చుట్టుప్రక్కల కొండలు భయంకరంగా ప్రతిధ్వనించాయి. మరోసారి పక్షులు భయంతో అరుస్తూ చెల్లాచెదరైపోయాయి

"నీళ్ళు పడ్డాయ్!" ఆనందం పట్టలేక బిగ్గరగా కేక పెట్టాడు వీరన్న

అక్కడున్న వాళ్ళందరి మొహాలూ ఒక్కసారిగా వికసించాయి

"నీళ్ళు పడ్డాయ్!"

"నీళ్ళు పడ్డాయ్!"

"నీళ్ళు పడ్డాయ్!"

సంతోషంగా ఒకరి కొకరు చెప్పుకుంటున్నారు

ఆ వృద్ధుడు మాత్రం వాళ్ళెవరి వైపూ చూడ్డంలేదు ఆయన కళ్ళు తదేకంగా ఒకే దృశ్యాన్ని చూస్తున్నాయి

డైనమైట్ పేలిన చోట ఆ బావిలో పడిన బ్రహ్మాండమైన శిల పగిలి బీటలు వారింది ఆ బీటలు వారిన సందులోంచి చివ్వున పాతాళగంగ పైకి దూసుకొస్తోంది

అద్భుతమైన దృశ్యం

పైకి అత్యంత కఠినంగా కనిపిస్తున్న ఆ శిల క్రింద అమృతధారలు దాగి వుంటాయని ఎవరు చెప్పగలరు? మానవుణ్ని తన వడిలోకి తీసుకుని జోల పాడి సేదదీర్చే నేలతల్లి గర్భంలో ఎన్ని అద్భుతాలు దాగి వున్నాయి?!

ఎన్నెన్ని ఖనిజాలు, ఎన్నెన్ని అపురూపమైన అమూల్యమైన ప్రకృతి సంపదలు ఈ నేలతల్లి కడుపులో నిక్షిప్తమై వున్నాయి!

అలా ఆలోచిస్తున్న ఆ వృద్ధుడు ఉన్నట్టుండి ఉలిక్కిపడ్డాడు

ఆయన ఒక్కసారిగా తన కళ్ళను తాను నమ్మలేకపోయాడు

జరిగినకథ-2 : చేయని నేరానికి ఉరిశిక్ష పడి జైల్లో వున్న కొడుకును కలుసుకొనేందుకు కాళ్ళపారాణి కూడా ఆరని తన కోడలికి అవకాశం కల్పించవలసిందిగా తనకు ఓనమాలు నేర్పిన మాస్టారు- జైలర్ సత్యాన్ని అర్థించగా అందుకు అంగీకరిస్తాడు. ఒక రోజు రాత్రి ఆ అమ్మాయికి భర్తను కలుసుకొనే అవకాశాన్ని కల్పిస్తాడు. తమకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకోగల మగబిడ్డను ప్రసాదించమని భర్తను కోరుకొంటుంది ఆ నూతన వధువు. దట్టమైన అడవుల్లోని పర్వత ప్రదేశంలోని ఒక గుహలో వున్న ఆదిమ మానవుడు అనుకోకుండా దొరికిన ప్రకాశవంతమైన 'రాయి' విలువ తెలియక గిరాటు వేస్తాడు.

భూగర్భంలోంచి ఫౌంటెన్‌లా పైకి విరజిమ్ముతున్న జలదారలో తడిసి బావిగోడలు పులకిస్తున్నాయి బావి గోడలో ఒక వైపు మట్టి నీటిలో తడిసి క్రమంగా కరిగిపోతోంది కరిగిపోతున్న మట్టి క్రింద కొన్ని వేల ఏళ్ళుగా దాగిపోయిన ఒక అపురూపమైన వస్తువు నెమ్మదిగా బయటపడుతోంది

ఆ వృద్ధుడు ఒకసారి తన రెండు కళ్ళూ నులుముకున్నాడు

బండరాయి మెరవడమా!

ఏమిటి తను చూస్తున్నాడు?!

ఆయన మరోసారి కళ్ళు చిట్లించి ఆ మహాద్భుత దృశ్యాన్ని చూడసాగేడు

నీటిలో తడిసి మట్టి కరిగిపోతున్న కొద్దీ మరింత ప్రకాశవంతంగా ఆ వస్తువు తళతళా మెరిసిపోతోంది

భూమిలోంచి అమృతధారలు పైకుబికి భూమి మీది కొండరాళ్ళన్నింటినీ నక్షత్ర శిలలుగా మార్చేయబోతున్నాయా!

ఆయన మనసులో ఏదో అనుమానం పొడసూపింది ఆ సందేహం కలగగానే ఆయన ఒక్క క్షణం కూడా నిలవలేకపోయాడు హఠాత్తుగా ముందుకు కదిలి చకచకా మెట్లు వెంబడి బావిలోకి దిగిపోసాగాడు

ఆయన ఆ పని చేయడం చూసి అక్కడ వున్న వాళ్ళందరూ కంగారుపడ్డారు

బావి మెట్లు మట్టితో తొలిచినవి శరవేగంతో పైకి దూసుకొస్తున్న జలధారలో తడిసి విరిగిపోవచ్చు





నిర్మాత జయాబచ్చన్

ప్రముఖ హిందీనటి, మాజీ ఎం.పి. భార్య శ్రీమతి జయాబచ్చన్ నిర్మాతగా మారిపోయిందట. , చిత్ర పరిశ్రమనుంచి రిటైర్ కావచ్చునని కాని పరిశ్రమతో సంబంధాలు పూర్తిగా తెంచేసుకోదని చాలామంది అంటున్నారు.

'దాజు' అనే చిన్నపిల్లల చిత్రాన్ని నిర్మించిందట. చైనాలో జరిగే ఫిల్మోత్సవానికి ఈ చిత్రాన్ని తీసుకు వెళ్తుందట. ఈ చిత్ర నిర్మాణం సందర్భంగా అసలు సెట్స్‌కే రాలేదట జయ. కారణమేమిటంటే అదో పెద్ద కథ అంటున్నారు. ఆ కథేంటో ఎవ్వరూ బయట పెట్టటం లేదు.

చైనాకు బయలుదేరి వెళ్ళేముందు విలేఖరులతో ముచ్చటిద్దామనుకుందట కాని వాళ్ళు అడ్డమైన ప్రశ్నలు వేస్తారని ఆ నిర్ణయాన్ని మార్చుకుందట. పబ్లిసిటీ అక్కర్లేదేమో!

అందరూ కలిసి ఒక్కుమ్మడిగా ఆయన్ని వెనక్కు పిలవనారంభించారు

ఆయన ఆ పిలుపుల్ని ఏమాత్రం పట్టించుకోలేదు

ఏదో మంత్రానికి కట్టుబడిపోయిన వాడిలా అలా బావిలోకి దిగిపోతూనే వున్నాడు పైకెగజిమ్ముతున్న జలధారలో తడిసిపోతూ ఆ వస్తువు కనిపిస్తున్న చోటికి చేరుకున్నాడు హోరున కురుస్తున్న వానలో తడిసిపోతున్న వాడిలా వుందాయన పరిస్థితి

ఒక్క క్షణం అక్కడ నిలబడి కళ్ళలోకి పోతున్న నీళ్ళు తుడుచుకున్నాడు నీళ్ళు ధారాపాతంగా కురుస్తుండడంతో రెండు మూడుసార్లు కళ్ళు తుడుచుకోవలసి వచ్చింది

పైనుంచి అతన్ని వాళ్ళు పిలుస్తూనే వున్నారు

వాళ్ళ పిలుపులు ఆయనకు వినిపిస్తున్నట్టుగా కూడా లేవు

కళ్ళప్పగించి ఎదురుగా కనిపిస్తున్న వస్తువును పిచ్చివాడిలా చూశాడు

ఆయన గుండెలు మృదంగాల్లా మోగడం ప్రారంబించాయి

రెండు చేతుల్తోనూ చకా చకా ఆ వస్తువును కప్పిన మట్టిపెళ్ళగించాడు

తను చూస్తున్నది కలో నిజమో ఆయనకెంత మాత్రం అర్ధంకాలేదు వణుకుతున్న చేతుల్తో ఆ వస్తువును దోసిట్లోకి తీసుకొని కళ్ళకు దగ్గరగా చేర్చి మరీ చూశాడు సూర్యుడిలా ప్రకాశిస్తున్న ఆ వస్తువును అంత దగ్గరగా ఎక్కువ సేపు చూడలేకపోయాడు

ఆ వస్తువేమిటో గుర్తించగానే సంతోషం పట్టలేకపెద్దగాపిచ్చివాడిలా నవ్వేడు.

ఒక్కసారిగా దాన్ని ముద్దు పెట్టుకుంటూ వెనక్కి తిరిగి చరచరా బావి మెట్లెక్కి పైకి రాసాగాడు మట్టిపెళ్లలు విరిగిపోతున్నా లెక్క చెయ్యలేదు

"రాజేంద్రా!" బావిలోంచి బయటికొస్తూనే ఒక్క పొలికేకపెట్టాడు

రాజేంద్రవర్మ ఆ పొలి కేక విని అదిరిపడ్డాడు

అందరూ ఒక్కుమ్మడిగా పరుగెత్తుకుంటూ వచ్చి ఆయన చుట్టూ గుమికూడారు

"రాజేంద్రా! రాజేంద్రా! ఇదేమిటో చూడు!" ఉద్వేగపూరితంగా అరిచాడు

రాజేంద్రవర్మ ఆయన చేతిలోని ఆ వస్తువును కళ్ళప్పగించి చూశాడు

ఒక ప్రత్యేకమైన షేపుగానీ, పరిమాణంగా లేకుండా అడ్డదిడ్డంగా కనిపిస్తున్నపెద్ద రాయి!

సూర్యుడిలా ప్రకాశిస్తున్న రాయి!

"తెలియలేదు కదూ!" పకా పకా నవ్వేడాయన

"మీకు మీకు మీకు కూడా తెలియలేదు కదూ!" మళ్ళీ పకపకానవ్వేడు

హఠాత్తుగా ఆయన నవ్వు ఆపేశాడు తల పైకెత్తి రాజేంద్రవర్మ వైపు చూశాడు ఆయన రెండు కళ్ళూ రెండు వజ్రాల్లా ప్రకాశిస్తున్నాయి

"వజ్రం రాజేంద్రా! మహా వజ్రం! అయిదు వేల కారెట్లకు తక్కువ వుండదు! ఇంత పెద్ద వజ్రం ప్రపంచంలో మరెక్కడాలేదు వుండడానికి వీల్లేదు!" మరోసారి బిగ్గరగా నవ్వేడాయన

"ముడివజ్రంగా వుండగానే ఇంతగా ప్రకాశిస్తోందంటే దీన్ని కోసి సానబెట్టాక దీన్నెవరూ రెండు కళ్ళతో సమంగా చూడలేరు సూర్యకిరణంలా ఆ కళ్ళను కాటు వేస్తుంది సూర్యకిరణం సూర్యకిరణం కాదు కాదు సూర్యనేత్రం సూర్యనేత్రం సూ ర్య నే త్రం !"

ఆయన మళ్ళీ బిగ్గరగా నవ్వేడు

మళ్ళీ నవ్వేడు మళ్ళీ నవ్వేడు అలా నవ్వుతూనే వున్నాడు

అంతలో రాజేంద్రవర్మ కంఠం బిగ్గరగా వినిపించి నవ్వు ఆపేశాడు

రాజేంద్రవర్మ కళ్ళు మహానందంతో ప్రకాశిస్తున్నాయి

నాన్నా! అయితే ఇది మనకు ప్రకృతి ప్రసాదించిన మహాసంపద! ఈ నాటితో మనం కోటీశ్వరులం! ప్రపంచంలో అందరికంటే దనవంతులం! ఉద్వేగాన్ని ఆపుకోలేక అరిచాడతను

ఆ వృద్ధుడి కళ్ళు హఠాత్తుగా గంభీరంగా మారాయి కొడుకు వైపు కఠినంగా చూశాడు

రాజేంద్రా! ' ఆయన కంఠం ఖంగున మోగింది ప్రకృతి ప్రసాదించే సంపద లేవీ ఒక్క వ్యక్తికి చెందినవికావు ప్రకృతి ప్రసాదించిన ఈ అమూల్య సంపద సకల మానవజాతికి చెందింది మానవ కల్యాణం కోసం దీనివల్ల లభించనున్న ఆదాయం ఖర్చు కావాలి '

తండ్రి ఆ మాట చెప్పగానే రాజేంద్రవర్మ తన తొందరపాటుకు సిగ్గుతో తలవంచుకున్నాడు

ఆ వృద్ధుడు గంబీరంగా దోసిలి పైకెత్తి తళతళా ప్రకాశిస్తున్న ఆ ముడివజ్రాన్ని అందరికీ చూపించాడు

ఈ క్షణం నుంచే మానవ జాతికి ఈ మహాసంపద అంకితమౌతుంది!

ఆయన కంఠంలో ధ్వనించిన వజ్రసంకల్పానికి చకితులై అక్కడున్న వాళ్ళందరూ ఆయన వైపు మహాశ్చర్యంగా చూస్తుండిపోయారు

మహాసంపద!

ఆ మహాసంపద విలువెంతో ఆ నాటి ఆ ఆదిమ మానవుడ్ని అడిగితే బహుశా చెప్పివుండేవాడు!

ఆ మహాసంపద విలువ ఒక తొండ!

కాదు

తొండకంటే తక్కువ!

ఆ నాటి ఆ సంఘటనకు సాక్షిగా నిలిచి ముసిముసిగా నవ్వుకున్న ప్రకృతి ఈ నాటి ఈ సంఘటనకు కూడా సాక్షిగా నిలిచి మానవజాతికి ఏవిధమైన ఉపయోగమూ లేని ఆ మెరిసే బొగ్గుముక్క కోసం సమీప భవిష్యత్తులో ఎంతటి మారణహోమం జరగబోతూందో తలుచుకొని బయంతో వణికి పోయింది

సరిగ్గా అదే సమయంలో

అక్కడ జరుగుతున్న సంఘటనకు సాక్షిగా నిలిచిన మరో జత కళ్ళు చాటునుంచి నిశ్శబ్దంగా పక్కకు తప్పుకున్నాయి

మారణహోమానికి ఆ క్షణమే రంగం సిద్ధమైంది!

(ఇంకా ఉంది)

ఈ సీరియల్ సమర్పిస్తున్నవారు : కోస్టల్ హెల్త్ కేర్, A.B.C. హెల్త్ కార్డ్.

విశ్వవిద్యాలయాల మధ్య ఆంధ్రా వైస్

విద్యార్థులలో ప్రబలుతున్న అశాంతికి కారణాలేమిటని కొంత కాలంగా, కళాశాల ప్రిన్సిపాల్స్‌ని అడిగి- వారు విశ్లేషించి అందించిన అభిప్రాయాలను- పాఠకులకు అందిస్తూ వచ్చాము- తల్లిదండ్రుల తర్వాత "పిల్లల" భవిష్యత్ గురించి అంత బాధ్యతతో ఆ లోచించవలసింది అధ్యాపకులే కనుక- అతీ సన్నిహితంగా వారితో వుండేదీ వీరే కనుక యీ శీర్షికను ఒక సామాజిక స్పృహతోనే నిర్వహిస్తూ వస్తున్నాము- అందులో మరో మెట్టుగా యీసారి యిక్కడ "కులపతి"తోనే ప్రత్యేకంగా ఆంధ్రసచిత్ర వారపత్రిక రూపొందించుకున్న సందేహాల ఆధారంగా ప్రసిద్ధ రచయిత, విశ్వవిద్యాలయ అధ్యాపకుడు డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. కె. వి. రమణగారితో చేసిన సంభాషణాన్ని యిక్కడ అందిస్తున్నాం- దీని మీద విద్యార్థి లోకం- అధ్యాపక వర్గం కూడా తమ దృష్టి సారిస్తారనే ఆశ- మీ వి.సి., మీ యింటర్‌వ్యూ ఇదిగో ప్లీజ్!

-ఎడిటర్

ప్రశ్న: విద్యార్థులలో ప్రస్తుతం ఉన్నఅశాంతికి ప్రధాన కారణాలేమిటి?

జవాబు. భవిష్యత్తుపట్ల భద్రత లేకపోవటం, తాము చదువుకుంటున్న సంస్థ పట్ల, తాముంటున్న వ్యవస్థ పట్ల విశ్వాసం లేకపోవడం విద్యార్థులలో అశాంతికి ప్రధాన కారణంగా మనకు కనబడుతుంది. అయితే మనముంటున్న సమాజంలోని వివిధ రంగాలలో వేరుకుంటున్న అశాంతి కూడా ప్రచ్ఛన్నంగా విద్యార్థులలో అశాంతి పెరగటానికి దోహదం చేస్తున్నది. కేవలం నగరాలలో, పట్టణాలలో లభించే ఉద్యోగాల కోసమే ఎక్కువ మంది విద్యాభ్యాసం



డా॥ కె.వి.రమణ
వి.సి.తో యింటర్‌వ్యూ

చేయడం, లక్ష్యరహితంగా డిగ్రీ, తర్వాత డిగ్రీ చదువుకుంటూ పోవడం, ఉద్యోగాలు లభించకపోవడం, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, రాయితీలు కారణంగా శాశ్వతంగా విద్యార్థిగా ఉంటేనే బాగుంటుందనే భావన పెరగటం ఇవన్నీ విద్యార్థులలో అశాంతి పెరగటానికి అవకాశం కల్పిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు కాగా రాజకీయ పార్టీలకు అనుబంధంగా పని చేస్తున్న విద్యార్థి సంఘాలకు నాయకత్వం వహిస్తున్న వారిలో ఎక్కువమందికి మన దేశంలోని వాస్తవ సమస్యల పట్ల సరి అయిన అవగాహన లేని కారణంగా

*** విద్యా సంస్థల మీద సమాజ వ్యవస్థ మీద ఏర్పడుతున్న విశ్వాస రాహిత్యం విద్యార్థులలో అశాంతికి ఒక కారణం.**

*** స్కాలర్‌షిప్‌ల దుర్వినియోగం సక్రమమయిన తనిఖీ లేకపోవడంచేత జరుగుతూ వుంటుంది.**

సిలబస్‌ల పొంతనకై కృషి
ఛాన్సలర్ వివరణ

జూన్ 1వ తేదీనాడు ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకుల కోసం అడిగిన ప్రశ్నలకి వైస్ ఛాన్సలర్ డా రమణగారి సమాధానాలు క్లుప్తంగా యిస్తున్నాము.


విద్యార్థులను దేశ సేవకు, సమాజ నిర్మాణ కార్యక్రమాలకు ప్రోత్సహించవలసింది పోయి పెడత్రోవ పట్టిస్తూ విద్యార్థులలో అశాంతికి కారకులవుతున్నారు. అందుచేత యన్.యస్.యస్., యన్.సి.సి. వంటి వాటి ద్వారా విద్యార్థులను సక్రమ పంథాలో నడిపిస్తే, విద్య కేవలం ఉద్యోగాల కోసమే అన్న భావన తుడిచి వేసి విద్య, వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది అన్న భావన విద్యార్థులలో కలిగించగలిగితే విద్యార్థులలో పేరుకుంటున్న అశాంతిని గణనీయంగా తగ్గించవచ్చు.

ప్రశ్న: వివిధ విశ్వ విద్యాలయాలలో బోధిస్తున్న కోర్సుల మధ్య సమన్వయం, విద్యా సంవత్సరం నిర్వహణలో సారూప్యం సాధ్యపడతాయా?

జవాబు: కోర్సుల మధ్య సమన్వయం, విద్యా సంవత్సరం సమానంగా నిర్వహించే విషయాలలో విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షుల సమావేశాల ద్వారా, 'కాలేజిమేట్ కౌన్సిలు' ద్వారాను ప్రయత్నం చేస్తున్నాము. డిగ్రీ స్థాయి వరకు వివిధ విశ్వ విద్యాలయాలలో కామన్ సిలబస్ ఏర్పాటు చేసాం. అది విజయవంతంగా మొదటి, రెండవ సంవత్సరం డిగ్రీ తరగతులలో అమలు జరిపాం. ప్రస్తుతం డిగ్రీ మూడవ సంవత్సరంలో అమలు చేస్తున్నాం. పి.జి. స్థాయిలో కూడా ఈ సమన్వయం సాధించగలిగితే బాగుంటుందనే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు చేస్తున్నాం. విద్యా సంవత్సరం సమానంగా సాగించే విషయంలో కామన్ ఎకడమిక్ కాలండర్ తయారు చేస్తున్నాం. యు.జి.సి. వారు కూడా దేశ వ్యాప్తంగా ఉపయోగపడే 'నేషనల్ ఎకడమిక్ కాలెండర్' తయారు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. వీటిని అమలు చేయుటంలో కొంచెం కఠినంగా వ్యవహరించగలిగితే విద్యా సంవత్సరాన్ని సమానంగా నిర్వహించగలుగుతాం.

ప్రశ్న: అటానమస్ కళాశాలల వలన విశ్వ విద్యాలయాల ప్రాబల్యం తగ్గుతుందా?

జవాబు: ప్రాబల్యం తగ్గటం, పెరగటం అన్నది సమస్య కాదు. ప్రస్తుతం విశ్వ విద్యాలయాలకు అనుబంధ కళాశాలలకు మధ్య సంబంధాలు అంత పటిష్టంగా లేవు. అనుబంధం అన్నది మొక్కుబడిగా తయారయ్యింది. అటానమస్ కళాశాలల వలన విశ్వ విద్యాలయాలకు, కళాశాలలకు మధ్య క్రొత్త సృజనాత్మకమైన సంబంధాలు ఏర్పడుతాయి. ప్రస్తుతం యాంత్రికంగా ఉన్న సంబంధాలు పరస్పర విశ్వాసంతో గౌరవంతో పెంపొందటానికి అటానమస్ కళాశాలల ఏర్పాటు దోహదం చేస్తుంది. కళాశాలలకు ఆత్మవిశ్వాసం, గౌరవం పెరిగి, మేము కూడా విశ్వ విద్యాలయ వ్యవ-



ఆంధ్ర విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య కె. వి. రమణతో ఇంటర్వ్యూ!

* ప్రస్తుతం విద్యా సంస్థలయిన అనుబంధ కళాశాలలకి విశ్వ-విద్యాలయాలకి మధ్య పొంతన తక్కువగానే వున్నది!

స్థలో సమానమైన హక్కుదారులము అనే భావం పెంపొంది కొత్త శక్తితో, నూతనోత్సాహంతో పని చెయ్యటానికి దోహదం జరుగుతుంది. ఇందు వలన విశ్వ విద్యాలయ వ్యవస్థ పటిష్టమవుతుంది.

ప్రశ్న విద్యార్థి వేతనాల దుర్వినియోగం జరగకుండా చర్యలేమయినా తీసుకుంటున్నారా?

జవాబు స్కాలర్‌షిప్ ఇచ్చే విధానంలో ప్రస్తుతం ఉన్న కొన్ని లోపాల కారణంగా కొంత మేరకు విద్యార్థి వేతనాలు దుర్వినియోగం జరుగుతున్న విషయం యథార్థమే. ఒకే విద్యార్థి వివిధ కోర్సులు ఒకదానివెంట ఒకటి చదువుతూ, సంవత్సరాల తరబడి కాంపస్‌లో వుంటూ విద్యార్థి వేతనం అనుభవిస్తున్నాడు. ఒక విద్యార్థికి ఒకే కోర్సులోనే విద్యార్థి వేతనం ఇవ్వాలన్న జి.వో. ఉన్నప్పటికీ సక్రమమైన, పటిష్టమైన తనిఖీ లేని కారణంగా దుర్వినియోగం జరుగుతున్నది. దీనిని నివారించటానికి చర్యలు తీసుకుంటున్నాం. చాలా మంది విద్యార్థులు తాము ఉపకార వేతనం పొందుతున్న సంగతి తల్లితండ్రులకు తెలియనీయకుండా, తల్లిదండ్రుల దగ్గర నుండి డబ్బు తెచ్చుకుంటూ మొత్తంలో చాలా వరకు దుర్వ్యయాలు చేస్తున్నారు. ఈ విషయంలో తల్లిదండ్రుల సహకారం కూడా చాలా అవసరం.

ప్రశ్న: పి.జి. సెంటర్ల వలన విద్యాస్థాయి పడిపోతున్నదా?

జవాబు: పి.జి. సెంటర్లు అన్నప్పుడు వీటిలో రెండు రకాలు వున్నాయి. విశ్వ విద్యాలయ నిర్వహణలో ఉన్న విస్తరణ కేంద్రాలు, ఆంధ్ర విశ్వ విద్యాలయానికి నూజివీడు, కాకినాడ, శ్రీకాకుళం వంటివి. ఇవి కాకుండా అనుబంధ కళాశాలల్లో ఉన్న పి.జి. కోర్సులు. విశ్వ విద్యాలయ నిర్వహణలో ఉన్న పి.జి. కేంద్రాలు విశ్వ విద్యాలయంలో అంతర్భాగంగానే ఉంటాయి కాబట్టి వాటి వలన స్థాయి తగ్గే ప్రమాదం లేదు. అనుబంధ కళాశాలల్లో పి.జి. కోర్సుల విషయానికి వస్తే చాలాచోట్ల లైబ్రరీ, లాబొరేటరీ సౌకర్యాలు తగినంతగా లేని కారణంగా స్థాయి పడిపోయే ప్రమాదమున్న విషయం వాస్తవమే. అంతే కాకుండా అనుబంధ కళాశాలల్లో పి.జి. కోర్సులకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ లేని కారణంగా సమర్థులైన అధ్యాపకుల కొరత వుంటుంది. అది కూడా విద్యా ప్రమాణాలు పడిపోవటానికి కారణమవుతుంది. వీటిని జాగ్రత్తగా అధిగమించి ప్రమాణాలు కాపాడటానికి చర్యలు తీసుకుంటున్నాం.

ఇంటర్వ్యూ:

డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

అక్కసుతో హత్య!

సేలం శీలనాయకన్ పట్టికి చెందిన 35 ఏళ్ళ మారియప్పన్‌కు కుష్ఠురోగం వచ్చేసరికి అతని భార్య 25 ఏళ్ళ సరోజ తన ముగ్గురు పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్ళిపోయిందట. అక్కడ శంకరన్ అనే అతనితో రహస్య ప్రేమాయణం పెట్టుకుందట. ఈ విషయం తెలిసిన మారియప్పన్ వూరి పంచాయితీ పెట్టిస్తే వారూ సరోజ తన భర్తతోనే వుండాలని తీర్మానించారట. దానికామె ఒప్పుకోకపోయేసరికి వో రాత్రి అక్కసుతో మారియప్పన్ తన భార్యతో కలుకుతున్న శంకరాన్ని చంపేశాడట.

ఫాలాక్షుని డైరీ

గుండు గీచి గుండుకి బలి!

అమెరికాలో వో పెద్ద పెర్సనాలిటీ వో క్షవుర మందిరానికి వెళ్ళి, తన క్రాపు ఎలా కత్తిరించాలో క్లుప్తంగా వివరించి, కుర్చీలో కూలబడ్డాడట. ఆ బార్బరుషాపు వోనరు రాబర్ట్ తానే స్వయంగా ఆ పనికి పూనుకుని, అతని మెడవరకూ తెల్లటి గుడ్డ కట్టి, కత్తెర దువ్వెన తీసుకొని, జింగ్ ఛిక్ ఢింగ్ బిక్ అంటూ పేట్రేగిపోయాడట. దాంతో క్షవరం చైమంటే బుర్ర గొరిగేస్తావా అని ఆ ఆసామీ వెర్రెత్తిపోయి, నానా తిట్లూ తిట్టి, పరుగున వెళ్ళి తనింట నుంచి పిస్తలు తెచ్చి, కాల్చి పారేశాట్ట. అతన్ని అరెస్టు చేయబోయిన పోలీసులు అట్టే వుండిపోయారట— కారణం!! ఆయన పోలీసు శాఖలో వో వున్నతాధికారిట!

నేరమయిన ధూమపానం!

ఫిలిపిన్స్‌లో సిగరెట్టు కాల్చడం నేరమట. ఆ దేశంలో ధూమపానం పబ్లీకున చేయరాదన్న ఆజ్ఞ వున్నా, దానిని ధిక్కరించి అంత పనీ చేసినందుకు గాను ఒకే రోజున 18 నుంచి 25 సంవత్సరాలలోపు యువతీ యువకులనో పదివేలమందిని పట్టి, కోర్టుకు హాజరుపరిచారట పోలీసులు. ●

మీ పాపాయికి అందించండి సెరిలాక్ లాభం



తొలిసారిగా ఘన పదార్థాలను ఇస్తూ

4 నెలల నుంచీ మీ పాపాయికి, పాలతోబాటు ఘన పదార్థాలు కావాలి. సెరిలాక్ లాభాన్ని అందించండి.

పోషకాహార లాభం : సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలూ అన్నీ వున్నాయి. అన్నీ సమ పాళ్లలో వున్నాయి.

రుచి లాభం : పాపాయిలకు సెరిలాక్ రుచి ఇష్టం.

సమయం ఆదా లాభం : సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార వున్నాయి. దానికి వెచ్చటి నీటితో కలిపితే చాలు.

ఎంపిక లాభం : ఎంచుకునేందుకు మూడు రకాల సెరిలాక్ వుంది.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకూ తయారుచేయటంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.



6 మాసాలు నుంచి

4 మాసాలు నుంచి

6 మాసాలు నుంచి

ఉచితం
సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి.సెరిలాక్
పోస్ట్ బాక్స్ నెం 3
న్యూ ఢిల్లీ 110008

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంతో పరిపూర్ణం-ఎంతో రుచికరం

RK SWAMY/TSL/5112/TE

యువతా! కవితా!

ఆ క లి

పేదవాడికి పడితే రోగం
పట్టెడు మెతుకులే దివ్యౌషధం!
పెద్దవాడిని పీడిస్తే ప్రణం
ఓ పదవి దొరికితే సర్వం మటుమాయం!

– సి. వి నరసింహదాసు

వారధి

నేల –
నీటి ఆవిరి నిచ్చి
నింగి
దప్పిక తీరుస్తుంది!
నింగి –
జలనిధి ప్రసాదించి
నేలకు
జీవంపోస్తుంది!

– బొల్లిముంత వెంకటరమణా రావు

ప్రతిఫలం!

అడగగానే అప్పిచ్చే వాడెప్పటికీ దేవుడు
తిరిగి ఇమ్మనే వాడు ముమ్మాటికీ దానవుడు!
మంచితనం మర్యాద మరచిన వాడు మానవుడు
అవి రెండూ ఉన్న వాడు ఆదిమ నివాసుడు!
మాయా మోసాల తోటి మసిలే వాడు మొనగాడు
మోసగింపబడ్డ వాడప్రయోజకు డసమర్థుడు!
నగ్నంగా నలుగురిలో నడిచే వాడు నాగరికుడు
అయ్యయ్యో! అదేమిటని అడిగేవాడనాగరికుడు!
రాతి యుగం కాదిది రాకెట్ యుగం అంటాడు
పోతున్నాం పైపైకి ప్రగతి పథానికి అంటాడు
ప్రగతి కోరిన "ప్రతిఫలం" ప్రళయంకరం
భయంకరం!

–కె. సూర్యం

ఇల్లరికం


మేడ మిద్దెల్లో –
రాచరికం!
పూరి పాకల్లో –
పేదరికం!
ఎన్నాళ్ళు ఈ –
అరాచకపు
రాజకీయ –
ఇల్లరికం?

– "బాసంశెట్టి

రవి– కవి

తూరుపు కొండల మాటు నుంచి వచ్చి
తన కిరణాలతో
జనులను మేల్కొలుపు తాడు రవి!
అనుభవాల మాటు నుంచి వచ్చి
తన రచనలతో
జనులను జాగృతం చేస్తాడు కవి!

–యస్ బడేజాని



జీవితంలోని ఉద్రిక్తతలు
మిమ్మల్ని మందగొడిగా
చేస్తున్నాయా?

జీవితం కష్టమైంది పనిలో ఉద్రిక్తత, ఇంట్లో సమస్యలు నీ శరీరానికి హాని కల్పించే విధంగా మనసును మలుస్తాయి దీనితో నిస్పృహతో కూడిన మందగొడితనం, నిర్వీర్యం, మానసికంగా, శారీరికంగా అలసట, నిస్సత్తువ సంక్రమిస్తాయి. కాని ఇప్పుడు ఈ సమస్యలన్నిటికి గట్టి మందు ఉంది. "వైద్యనాథ్-విటా-ఎక్స్" కేవలం రోజూ రెండు మాత్రలు వేసుకోండి. మిమ్మల్ని చూసుకుని మీరే ఆశ్చర్యపడతారు

బైద్యనాథ్ విటా-ఎక్స్

మరీమరీ చురుకుదనానికీ-శక్తికీ.

అన్ని ప్రముఖ మందుల షాపుల్లో దొరుకుతుంది



B/VITA/ IT.

టూ లేట్

బేహారా వర్మమూరాజు

పది రోజులు ఆఫీసు పనిమీద హైద్రాబాదు వెళ్ళివచ్చేసరికి సృజన పెళ్ళి శుభలేఖ వచ్చింది ఆశ్చర్యపోయాను, తెల్లబోయాను సృజనకు పెళ్ళా? తనకు తెలియకుండా, తనని అడగకుండానే! తనకు చెప్పకుండానే! ఏమిటిది? ఎందు కిలా జరుగుతూంది?

ఇంత తొందరగా సృజనకు సంబంధం ఎందుకు కుదుర్చుకున్నారు? కనీసం అమ్మా వాళ్ళయినా వ్రాయలేదేమిటి?

ఆత్రుతగా వరుడి పేరు చూసాను ఎవడో పవన్‌కుమార్‌ట ఎవడయితే నా కెందుకు? అసలిలా ఎందుకు జరిగిందన్నది నా బాధ! ఆలోచించి తల బ్రద్దలయింది ప్రయాణం చికాకుకు తోడు అదో చికాకు సంగతేమిటో తెలియని బాధ భరించరానిదయింది

ఎల్లుండి రాత్రి పెళ్ళి! పెళ్ళికి వెళ్ళాలా? ఎందుకు? నాకేం అవసరం? మాట మాత్రమైనా చెప్పకుండా పెళ్ళిచేసుకుంటున్న వాళ్ళింటికి నే నెందుకు వెళ్ళాలి? పెళ్ళికి ఒప్పుకునే ముందు కనీసం సృజనయినా ఉత్తరం ముక్క వ్రాసి నీ అభిప్రాయం ఏమిటని అడిగితే ఎంత బాగుండేది! తర్వాత చేసుకోవచ్చుగా ఆ పెళ్ళి కనీసం అమ్మయినా, నాన్నయినా వ్రాయొచ్చుగా? వాళ్ళకు తెలియదేమో!

తలచుకున్నకొద్దీ ఒళ్ళు మండుతోంది, అందరిమీద కోపం వస్తోంది ఏదో కసి, ఉడుకుమోత్తనం వస్తున్నాయి మనస్సంతా అవ్యక్తమైన బాధతో నిండింది ఎవరిని ఏమనాలో, ఎవరిది తప్పో, ఎందు కిలా జరిగింది? అన్న ప్రశ్నలు, సందేహాలు మనస్సుని పిండేస్తున్నాయి

స్నానం అన్నా చేయకుండా అలా పక్కమీద వ్రాలిపోయాను పెళ్ళికి వెళ్ళకుండా, అసలు సంగతి తెలియకుండా బాధపడుతూ కూర్చోవటంకంటే వెళ్ళి సంగతేమిటో తెల్సుకోవటం మంచిదేమో! కష్టమైన సంగతి తెలిసిన భరించగలననిపించింది

ఎల్లుండి రాత్రి పెళ్ళి! రాత్రి ట్రయిన్ ఎక్కితే ఎల్లుండి ప్రొద్దుట చేరగలను ఆ ఆలోచన వచ్చాక యింకా ఆలశ్యం చెయ్యలేదు

రాత్రి ట్రయిన్ ఎక్కాక మనస్సు కాస్త స్థిమితపడింది ఆరాటం, ఆందోళన కాస్త తగ్గినట్లనిపించింది

* * *

రిక్షా సందు మలుపుతిరగకుండానే బాజాలు గట్టిగా విన్పిస్తున్నాయి రిక్షా దిగాను రాటలు పందిళ్ళు, రంగవాటికలు, చాందినీలు, కుర్చీలు అంతా అట్టహాసంగానే వుంది వీధి పందిరి

పందిట్లో స్నాతకం అవుతోంది నేను లోపలికి వెళ్ళేసరికి హడావుడిగా తిరుగుతున్న మావయ్య ముఖం అదోలా అయింది పైనున్న జరీ కండువాతో మొహం తుడుచుకుంటున్నట్టు తన మొహం చాటుచేసుకున్నాడు నేను ముందుకు వెళ్ళటం చూసి, అప్పుడే నన్ను చూసినట్టు ఆశ్చర్యంగా ముఖంపెట్టి నవ్వాడు!

ఏరోగ్యు బాదేనా ఆపటం? నిన్న సె యంత్రానికి కూడా లేకపోతే యింక రావనుకున్నాం' అన్నాడు

రావనుకున్నాం' అన్న మాటలో ఎలా వచ్చావు? అన్న అర్థం విన్పించింది నాకు

పద, పద లోపలికి వెళ్ళి కాఫీ గట్రా త్రాగి స్నానం చెయ్యి అంటూ యింకో ప్రక్కకు వెళ్ళిపోయాడు

నాల్గడుగులు వేసాను లోపలికి

పందిట్లో అమ్మ నన్ను చూ సిందిగ బోలు లేచివచ్చింది

రాజా వచ్చావా? అంది

తర్వాత నెమ్మదిగా రావనుకున్నాను అంది



"నాన్నగారేరమ్మా?'

కాలేదు నేను ఒక్కడినే వచ్చాను " అంటూ నా ముఖంలోకి అదోలా చూసింది

ఇంతలో ఏదో పట్టుకుని అటు వెడుతున్న అత్తయ్య నన్ను చూసి గతుక్కుమంది అందో లేక నాకలా అన్పించిందో ఏమయ్యా వచ్చావూ?' అంటూ దీర్ఘం తీసింది

నాకు ఒళ్ళుమండింది అందరూ ఒకటేమాట! వచ్చావూ' అంటూ రాననుకున్నారా? ఎందుకు రాకూడదూ లేక ఏమొహంపెట్టుకుని వచ్చావు అని అడగటమా యిది! సృజనకు పెళ్ళవుతుంటే ఓర్వలేననుకున్నారా? చూసి ఏడ్చుకుంటా ననుకున్నారా?

ఒళ్ళు మండుతున్నా నవ్వుతూనే అన్నాను ఏం రావద్దనుకున్నారా? రాకూడదనుకున్నారా? రాలేననుకున్నారా? నవ్వుతూ అన్నా ఆ మాటల్లో వున్న కఠినత నాకే వినబడింది

అత్తయ్య ముఖం అదోలాపెట్టింది అయ్యో! రావద్దనుకుంటే శుభలేఖెందుకేస్తాం? నీలాంటి ఆఫీసరు రాతగడానికి సరిపోరని నీవనుకోవాలిగాని, మేమెలా అనుకుంటా మయ్యా?

ఓహో! నా ఆఫీసర్తనం ఈవేళ క్రొత్తగా తెల్సినట్టుంది కయ్యానికి కాలుదువ్వాను

పనుందికాబోలు అత్తయ్య నవ్వేసింది పోట్లాటకి వచ్చినట్టున్నాడు వదినా మీ అబ్బాయి అడపడుచుకి ఫిర్యాదు చేసింది

పోట్లాటకు రావల్సిన అవసరం వాడికేమిటి వదినా! అమ్మ అర్ధవంతంగా నావైపు చూస్తూ అంది

సరేగాని, పదవోయి - కాఫీ అది త్రాగి స్నానం చెయ్యి మీ అబ్బాయిసంగతి చూడమ్మా వదినా! అంతా అయ్యాక యిప్పుడు మన వాదన ఎందుకు? గుంభనంగా అంది అత్తయ్య వెడుతూ

అమ్మ నావైపు, అత్తవైపు చూసింది 'చూసావా ఆ మాటలు' అన్నట్టు

నా కంతా అయోమయంగావుంది ఇద్దరూ ఒకరిని మించిన ఒకరిని గూఢంగా మాట్లాడిన ఆ మాటల్లో నాక్కావలసిన జవాబు ఏదీ దొరకలేదు

'పదరా' అంది అమ్మ లోపలికి దారితీస్తూ నా పెట్టె, బెడ్డింగు చుట్టాలకని యిచ్చిన గదిలో పెట్టింది ఇద్దరూ వంట పందిట్లోకెళ్ళాం!

పంతులుగారూ! మా వాడొచ్చాడు. కాస్త కాఫీ కలిపి యిద్దురూ!" వంటాయనతో అంది అమ్మ

తమరి అబ్బాయిగారా? ఏం చేస్తున్నారు? ' వంటాయన ప్రశ్నలు, అమ్మ జవాబులు ఏమీ నా తలకెక్కటం లేదు నా కళ్ళు చుట్టూ ఆరాటంగా చూస్తున్నాయి కావల్సిన మనిషి కనబడక నిరుత్సాహం వేసింది

ఉప్మా చల్లారిపోయినట్టుంది తింటావా?

వద్దన్నాను అమ్మని అడగాలి యిలా ఎందుకు జరిగిందో? చుట్టూ మనుష్యులు ఎలా అడగాలి?

నిక్షేపంలాంటి మేనరికం వుండగా పై సంబంధం చేస్తున్నారేం?

వంట హెడ్డుకాబోలు సావకాశంగా కత్తిపీటముందు కూర్చుని కూరలు తరిగి పోస్తున్నాడు

ఉంటేమాత్రం అన్నీ జరుగుతాయా" ఎవరు కెవరు రాసిపెట్టారో!

అమ్మ నావైపు చూస్తూ అంది నేను చూపులు తప్పించాను

స్నానం చేస్తానమ్మా చిరాగ్గావుంది

పద నా వెంట గదిలోకి వచ్చింది

పెట్టెలు బెడ్డింగులు, పక్క చుట్టలతో గదంతా నిండివుంది పెట్టెతీసి సబ్బు బట్టలు వగైరా తీసాను ఆ గదిలో ఎవరూ లేరు అమ్మని అడగటానికి యిదే మంచి సమయం కానీ

సృజన ఏదమ్మా కనపడదు? [illegible] మరొకటడిగాను

'పెళ్ళికూతురుకదా స్నాతకం చూడకూడదు గదిలో ఎక్కడో కూర్చుని వుంటుంది అమ్మ అటూ యిటూ చూసింది నా దగ్గరికి జరిగింది

చూసావురా ఏం చేసారో వీళ్ళు?' రహస్యంగా చెప్పినట్టు అంది

ఏం చేసారు? తెలియనట్టు అమాయకంగా అడిగాను

ఏం చేయడమేమిటి? చిన్నప్పటినుంచి సృజనని నీ కిచ్చి పెళ్ళిచేద్దా మనుకున్నది వాళ్ళూ, మేము అనుకున్నమాటేకదా? అసలు రెండు మూడేళ్ళ నుంచి నువ్వు ఉద్యోగంలో చేరినదగ్గర్నుంచి ఎప్పుడు చేసుకుంటా వంటూ పోరుతునే వున్నాడుకదా! అలాంటిది వున్నట్టుండి యింకో సంబంధం చూసుకున్నారు కుదుర్చుకున్నాక ఓ కార్డుముక్క వ్రాసిపడేశాడు మావయ్య పోనీ ముందన్నా మీ అభిప్రాయం ఏమిటని? అడగలేదు సంబంధం చూసేముందు పోనీ, ఆడపిల్ల వాళ్ళకే అంత టెక్కయితే మనకేల? ఈ మాత్రం సంబంధం దొరకదనా మనం బెంగపెట్టుకోవాలి"

నా ఒళ్ళు మండిపోయింది సుమా! అసలు మీ నాన్నగారయితే ఈ పెళ్ళికే వెళ్ళొద్దన్నారు ఎవరూ రాకపోతే మన మేదో ఏడుస్తున్నాం అనుకుంటారని వచ్చాను అత్తయ్య మాటలు విన్నావా? పోట్లాటకు వచ్చావుట పోట్లాటకు రావల్సిన అవసరం నీ కేమిటి? ఈ సృజన లాంటివాళ్ళు లక్షమంది దొరుకుతారు


అమ్మ చెప్పిన మాటల్లోనూ నా సందేహం తీర్చేది ఒక్కటీలేదు నా పజిల్ సాల్వ్ కాలేదు నిజమే సృజన నా భార్య అని పుట్టినప్పటి నుంచి మొన్నటి వరకు అందరూ అనుకున్నమాటే! అదీనాడు ఎందుకిలా తయారయింది అవ్వాల్సిన అవసరం ఏం వచ్చింది? పోనీ ఈ వరుడు నాకన్నా పెద్ద ఉద్యోగస్తుడా, ఆస్తిపరుడా, అందగాడా అంటే అదీ లేదు! మరి?

అదిసరేనమ్మా! అసలు వీళ్ళిలా ఎందుకుచేసినట్లు?. '

'అదేరా సరిగా తెలియటంలేదు .. నే నడిగితే మన మేదో సృజన కోసం కొట్టుకుపోతున్నాం అనుకుంటారని అడగలేదు. వాళ్ళంత లెక్కలేనట్టుంటే, మనమూ అలాగే వుండాలి. మీ అత్త మావయ్య మాటలనిబట్టి 'ఎన్నాళ్ళుంచుతాం పిల్లని' అంటూ ఏదో మాట్లాడారు...

ఆ మాట అర్ధమేమిటో నాకు బోధపడలేదు . '

'సృజనేమనలేదా? ఒప్పుకుందా?" ఆత్రుతగా అడిగాను.



అసలు సృజన పట్టుదలవల్లే ఈ పెళ్ళి జరుగుతూందట' సుబ్బలక్ష్మి అంది 'బావ తప్ప యింకే మగాడు లేడా నన్ను పెళ్ళాడటానికి' అందిట సృజన వాళ్ళమ్మతో '

నిజంగా . సృజనందా అలా!" తెల్లబోయాను

"ఊ అందుకే మావయ్య వెంటనే పై సంబంధం చూసాడట!"

ఏమే కాంతం రాజా వచ్చాడుట ఏడి? మా దూరపు వరుస బంధువొకావిడ గదిలోకి రావటంతో సంభాషణ ఆగిపోయింది అవిడ నన్ను నఖశిఖపర్యంతం పర్యవేక్షించింది జీతం వగైరాలు ఆరా తీసింది విసుగ్గావున్నా బాగుండదని ఓపిగ్గా చెప్పాను జవాబులు

'అదేమిటి కాంతం' నిక్షేపంలాంటి మేనరికం వదిలి పై సంబంధం చూసాడు రాఘవ రాజా లాంటి మేనల్లుడు ,

అక్కడ్నుంచి మెల్లగా జారుకుని బాత్‌రూమ్‌లోకి జొరపడ్డాను స్నానం చేస్తున్నంతసేపూ నా మనసు మనసులో లేదు . అమ్మ చెప్పిన మాటలు విన్నాక నా సందేహం తీరకపోగా మరిన్ని ప్రశ్నలు పుట్టాయి సృజన వేరే సంబంధం చూడమందిట! బావ తప్ప మరో మగాడు లేడా అందిట సృజన . సృజనిలా ఎందుకంది? హఠాత్తుగా సృజనిలా ఎందుకు మారింది? చిన్నప్పటినుంచి అందరూ అనుకునే మాట కాస్త జ్ఞానం వచ్చిన దగ్గర్నుంచి యిద్దరం వింటూనేవున్నాం అందరూ 'మొగుడు మొగుడు' అనటం అది సిగ్గుపడటం నాకు తెల్సు అలాంటిది హఠాత్తుగా సృజన నన్ను మొగుడుగా అంగీకరించకపోవటానికి కారణం ఏమిటో? అకస్మాత్తుగా నామీద అయిష్టత ఎందుకొచ్చింది? అందరికీ రాజాలా కన్పించే నాలో ఏం లోపం కనిపించి యింకొకరిని వెతుక్కుంది? సృజనకు నేనంటే యిష్టంలేనట్లు యిప్పటి వరకు ఏ సందర్భంలోనూ తెలియదు. పైగా నేనంటే ప్రేమభిమానాలు, గౌరవం వున్నదన్నట్లే అనేక సందర్భాలలో వ్యక్తపరిచినట్లు గుర్తు... పోనీ, ఏ ప్రేమో వ్యవహారమో అనుకోవటానికి వీల్లేదు . . మావయ్య కుదిర్చిన సంబంధమే యిది..

ఒళ్ళు రుద్దుకోకుండా . నీళ్ళన్నీ పోసేసుకుంటున్నానన్న సంగతన్నా గుర్తురాలేదు – బాల్చీలో నీళ్ళన్నీ అఖరయ్యేవరకు

ఇదేమిటో సృజనను అడగాలి నన్నింత అవమానపరచడానికి కారణం ఏమిటో సృజననే అడగాలి. అవమానంకదూ! చిన్నప్పటి నుంచి అనుకున్నది ఉద్యోగంలో ప్రవేశించిన దగ్గర్నుంచి రోజుకో ఉత్తరం వ్రాసి ప్రాణాలు తీసేవాడు మావయ్య యించుమించు సృజన నా భార్య అయిపోయిందన్న దృష్టితో వున్న నన్ను... .. యిలా యీనాడు.. ..... నేనేదో చచ్చుదద్దమ్మని, చేతకానివాడిని అన్నట్టు నన్ను కాదని యింకొకరిని చేసుకుంటుందా? మగాడన్న వాడికి యింతకంటే యింకేం అవమానం కావాలి? నేను చేసిన నేరం ఏమిటి?

మొహంమీదే అడిగి తేల్చుకుంటాను

ఆవేశంగా గబగబా ఒళ్ళు తుడుచుకుని, బట్టలు కట్టుకుని పైకి వచ్చాను గదిలోకి వెళ్ళి తల దువ్వుకున్నాను . గదుల్లో ఎవరూలేరు అంతా పందిట్లో చేరారు. ఇదే మంచిసమయం

నెమ్మదిగా గదులన్నీ వెతుక్కుంటూ మావయ్య కచేరి గదిలోకి వచ్చాను సృజన వుందక్కడ చుట్టూ పెట్టెలు, ప్రక్క చుట్టలమధ్య పెట్టెమీద కూర్చుని పత్రిక చదువుతోంది.

ప్రొద్దుటే పెళ్ళికూతుర్ని చేసినట్టున్నారు

తలంటుకుని వదులుగా వేసుకున్న జడ, తలనిండా చామంతి పూవులు, కళ్యాణబొట్టు, కళ్ళకి కాటుక, కాళ్ళకి పారాణి, మొహంలో ఏదో కాంతి 'పెళ్ళికళ' అంటే యిదేకాబోలు!

ఎంతో అందంగావుంది! ఈ అందం అనందం .. . అంతా నాకు సంబంధించినది కాదుకదా!

సృజన ప్రక్కన పెళ్ళికొడుకుగా కూర్చోవలసిన నేను పరాయివాడిలా ఎదుట నిలబడ్డాను నా కేమిటో దిగులనిపించింది

నే నెవర్ని యిక్కడ? ఎందుకుసిగ్గులేకుండా పౌరుషం, అభిమానం లేకుండా ఈ పెళ్ళి కెందుకొచ్చినట్టు? వెంటనే సృజనకు కనబడకుండా వెనుదిరిగిపోవాలనిపించింది కానీ మనసులో ఏ మూలో అసలు సంగతి తెల్సుకోవాలన్న కుతూహలం నన్ను కదలనీయలేదు మరో అడుగు ముందుకువేసాను. నా పిచ్చికాని

ఆంధ్రసచిత్రవారపత్రిక

ట్రయిలర్! కొత్త సీరియల్స్

- ★ మల్లాది వేంకటకృష్ణమూర్తి మనోహర మనోజ్ఞ సీరియల్
- ★ మన్నెం శారద "సూపర్ హీరో" జీవితానికి అద్దం పట్టే నవల
- ★ డా. కొత్త రవీంద్రబాబు సరికొత్త సీరియల్!

- ★ సాహిత్య హంతకోపాఖ్యానం
- ★ దొంగల రాజ్యంలో....
- ★ భలే పెళ్ళి

మూడు గొప్ప హాస్యరసభరిత సూపర్ సీరియల్స్

ఆంధ్రసచిత్రవారపత్రిక ఆదిపత్రిక
అది మీ అందరి పత్రిక

యిప్పుడు అసలుసంగతి తెల్సుకునిమాత్రం ఏం చేయాలని నా ఉద్దేశ్యం?

యింకో కొన్నిగంటలలో శాశ్వతంగా పరాయిదయిపోతుంది సృజన

యింకిప్పుడు కారణం తెలుసుకుని ఏం చేయగలను?

ఇదేమన్నా సినిమానా పీటలమీద పెళ్ళికొడుకుని లేవదీసి నేను కూర్చోవటానికి

ఎటూ తేల్చుకోలేనిస్థితిలో అలాగేవుండిపోయాను

అంతలో చివుక్కున తలెత్తింది సృజన నన్ను చూసింది ఒక్కక్షణం బిత్తరపోయింది మొహం నల్లబడింది బహుశా తన పెళ్ళికి నేను వస్తానని అనుకునివుండదు ఏదో తప్పుచేసినదానిలా తలవంచుకుని నిలబడింది యింక వెనక్కివెళ్ళే ఉపాయం లేక ముందుకు అడుగువేసాను అలా యిద్దరం ఒకరికెదురుగా ఒకరు నిలబడ్డాం కొన్ని నిమిషాలు ఆ సన్నివేశం యిద్దరికీ యిబ్బందిగానేవుంది ఆఖరికి సృజనే తల ఎత్తి చిరునవ్వు నవ్వింది ఎప్పుడొచ్చావు బావా? అంది అతిమామూలుగా ఆ ప్రశ్నకి జవాబు అనవసరం

సృజనా!' అన్నాను నా గొంతులో భావం కనిపెట్టి సృజన కలవరపడుతూ చూసింది అటుపక్కకి ఆమె చూపులననుసరించి నేను చూసాను ఆ గదిలో వున్నది మేమిద్దరమే కాదు ఎవరో ఆమె అటుతిరిగి కూర్చుని ఒళ్ళో చంటిబిడ్డకి పాలిస్తోంది నయమే అనుకున్నాను గొంతులో ప్రశ్నని మళ్ళీ లోపలికి పంపేసాను

కూర్చో బావా!" అంది సృజన పట్టిపట్టి చూస్తున్న నా చూపులని తప్పించుకుంటూ ఎటో చూస్తోంది సృజన బరువుగా గడుస్తున్నాయి నిమిషాలు

ఉద్యోగం బాగుందా? హైదరాబాదు మారుస్తారని విన్నానే

సృజనే నయం ఏదో ఒకటి మాట్లాడుతోంది సృజన ప్రశ్నలకి జవాబియవల్సింది లేనట్లు ఆ గదిలోంచి ఆ చంటిపిల్ల తల్లి వెళ్ళటంకోసం ఆత్రుతగా చూస్తున్నాడు

'ఏం బావా మాట్లాడవు? అమ్మా, నాన్న నువ్వు రావటం చూసారా? అత్తయ్య వచ్చింది చూసావా? తలూపాను

హమ్మయ్య! ఆమె పిల్లాడిని పడుకోబెట్టి గదిలోంచి వెళ్ళిపోయింది బారం దిగినట్టు నిట్టూర్చాను ముందుకు వంగాను

సృజనా!

సృజన అడగబోయే దాడికి సిద్ధపడినట్టు ధైర్యంగా ముఖంలోకి చూసింది

సృజనా! ఏమిటిది?

ఏమిటి బావా? నవ్వింది

అదే దీ నర్థం ఏమిటి? ఎందుకిలా చేసావని అడుగుతున్నాను?

నా కళ్ళు నాకు తెలియకుండానే ఎర్రబడివుంటాయి మాటల్లో కఠినత్వం వచ్చింది

ఏం చేసానుబావా? అమాయకంగా ముఖంపెట్టింది

ఆమె కళ్ళల్లో యిందాకటి కంగారు, బెదురు లేదు కొంటెగా మెరుస్తున్నాయి ఆమె పెదవుల్లో చిన్న నవ్వు తొంగిచూస్తోంది ఆ నవ్వులో ఏదో సాధించా నన్న గర్వం తొంగిచూస్తున్న భావం కన్పిస్తోంది నా ఒళ్ళు మండింది ఆమె మొహం చూస్తుంటే

'సృజనా! నటన చాలు జవాబుచెప్పు

అదేచూపుతో అదే నవ్వుతో తల ఎగరేసింది సృజన

ఏం అడుగుతున్నావో తెలియకుండా జవాబేం చెప్పను బావా?

నన్ను రెచ్చగొడ్తూంది ఏం తెలియనట్టు నటిస్తూంది స్పష్టంగా నా నోట నన్నెందుకు పెళ్ళాడటంలేదు అని అడిగించాలని చూస్తూంది అంత తేలికగా బైటపడతాననుకుంది కాబోలు ఘాటుగా దులిపేద్దామనుని నోరు తెరిచాను

అమ్మా తల్లీ - పెళ్ళికూతురా యిక్కడ వున్నావు వెతికి వెతికి చస్తున్నాం! అంటూ ఓ అరడజనుమంది అమ్మాయిలు స్నేహ బృందం కాబోలు బిలబిలలాడుతూ లోపలికి వచ్చారు

ఆ క్షణంలో నా కెంతో కోపం వచ్చింది దాంతోపాటు ఏదో నీరసం, నిస్పృహ వచ్చాయి బయటకు వెడుతూ ఒక్కసారి సృజన మొహంలోకి చూసాను వాళ్ళతో మాట్లాడుతూనే సృజన నావంక చూసోంది ఇప్పుడా చూపులో యిందాకటి కొంటెతనం, గర్వం లేదు ఆ స్థానే ఏదో బాధ తొందరపడ్డానేమో నన్న పశ్చాత్తాపమో తప్పుచేస్తున్నానన్న బావంతో నొమలినపడినట్లనిపించింది క్షణం నా ఊహపోతల త్రిప్పుకుని గబగబా వెళ్ళిపోయాను

ఆ పగలంతా ఎన్నివిదాల ఎన్నిసార్లు ప్రయత్నించినా సృజనను ఒంటరిగా పట్టుకోలేకపోయాను సంగతి తెల్సుకోవాలన్న నా ఆఖరికోరికకి స్వస్తి చెప్పక తప్పలేదు

రాత్రి సృజన శాశ్వతంగా పరాయిదయిపోయింది సృజన మెడలో అతను మూడు ముళ్ళు వేస్తుంటే ఏదో పోగొట్టుకున్నానన్న బావం నన్ను కృంగదీసింది అందరితోపాటు యిన్ని అక్షంతలిచ్చారెవరో నా మనసులో కోరికలు ఆశలు లాగే నా చేతిలోంచి నాకు తెలియకుండానే అక్షింతలు జారిపోయాయి

ఆ రాత్రే ప్రయాణం అయ్యాను ఎవరు చెప్పినా వినకుండా! అపును యింకేముందక్కడ?

* * *

చాలా రోజుల తర్వాత సృజన పెళ్ళయి రెండేళ్ళపైన అయింది సృజనకు ఏడాది కొడుకని అమ్మవాళ్ళదగ్గర అప్పుడప్పుడు సంగతులు వినటంతప్ప నేను తర్వాత సృజనను చూడలేదు

సృజన పెళ్ళయ్యాక నాకు రాజా లాంటి సంబంధాలు చాలా వచ్చాయి ఏం ఎందుకురావు? అంతో యింతో చదువు మంచి ఉద్యోగం వున్న మొగాడికి సంబంధా లేం కొదవ! కానీ ఏమిటో యింకా ఈ రాజాగారి జీవితంలోకి యింకా ఏ రాణీగారు ప్రవేశించలేదు

మొదట్లో జరిగిన పరాభవాన్ని దిగమింగటంతో గడిపాడు

మరి కొన్నాళ్ళు ఏదో నిర్లిప్తత ఆవహించి వెనక్కు నెట్టాను పెళ్ళి యింట్లోవాళ్ళ బలవంతంవల్ల చూసినవి కొన్ని నాకు నచ్చక, కొన్ని

టిట్ ఫర్ టాట్

(22) కొంచెమేనా "తడి" లేకపోతే నేనేం చెయ్యలేను! (22)

మరికొన్ని వాగ్బాణాలు

"ఆ'తడే' నాకుంటే ఇ 'తడి' దగ్గరికెందుకొస్తానండీ?"

–ఎం. ఎన్. సింహం (మండపేట)

"ఇప్పటికే తడిసి మోపెడంతయ్యింది. ఇంకా ఏం తడి?"

–వి. వి. సుబ్బయ్య (నాయుడుపేట)

"పోనీ 'తడి' వుందే అనుకో, గారంటీగా పనైపోతుందా?"

–పి. శివాజి (హైదరాబాద్)

"అడిగిన వాళ్ళందరినీ 'తడిపి' నేను ఎండిపోయాను!"

–వేమూరి మాధవ (సికింద్రాబాద్)

వాళ్ళకు నచ్చక... అలా అయి ప్రస్తుతం యింకా ఒంటరిగానే మిగిలాను.

ఆ రోజు... శలవు రోజు. ఏం తోచలేదు... బయటకి వెడదామంటే వర్షం!! క్రొత్త పుస్తకాలేమీ కనబడలేదు. పేపరన్నా రాలేదు. ఆ రోజు టైమ్ ఎలా గడపాలో తెలియక పుస్తకాల అలమరా వెతికాను..... ఏదన్నా చదవనిది కనబడదానని చూస్తుంటే 'తెగిన తీగలు' అన్న నవల చూసాను. అది నాదికాదు. ఎలా వచ్చిందో అంతకంటే గుర్తురాలేదు.... అసలు నాకు తెలుగు పుస్తకాలు చదవటం అలవాటు లేదు. బహుశా పద్మజదయి ఉంటుంది. ఆర్నెల్ల క్రితం పురిటికి యింటికి వెడుతు మధ్యలో నా దగ్గర ఓ రోజు ఆగి వెళ్ళింది. మరిచిపోయి ఉంటుంది బహుశా, అలమరాలోకి ఎలా వెళ్ళిందో!!

సరే, కాలక్షేపానికి ఎలా ఉంటుందో చదివి చూద్దామనిపించి రచయిత పేరు చూసాను. మంచి పేరు ప్రఖ్యాతులున్న నేటి రచయిత బెహరా వెంకట సుబ్బారావు. అంతే చదవనారంభించాను. పేజీలు తిరుగుతుంటే పరవాలేదనిపించింది.

హీరో, హీరోయిన్ చిన్నతనం రోజులు చదువుతుంటే సృజన హఠాత్తుగా గుర్తువచ్చింది.... సృజన నేను.... ఎంత వద్దనుకున్నా ఆ రోజులు కళ్ళ ముందు మెదిలాయి. నిట్టూర్చాను.

పుస్తకం సగం చదివేసరికి... హఠాత్తుగా ఇన్నాళ్ళ నుంచి నన్ను వేదిస్తున్న సమస్యకి మెరుపులా జవాబు తట్టింది. ఆ క్షణాన ఆ కథలో నాయిక స్థానంలో సృజన నిల్చుంది... సందేహం నివృత్తి అయింది.

సృజన నన్ను కాదనటానికి యిదేనా కారణం? యిదే అయి ఉంటుంది బహుశా!! సృజన నన్ను ఎంత పొరపాటుగా అర్థం చేసుకుంది. ఎంత తొందరపడింది. సృజన నన్ను అపార్థం చేసుకుంది.

సృజన అలా ఆలోచిస్తుందని నేనూహించ లేకపోవడం నా తప్పేనేమో!! పొరపాటు పడ్డానేమో! తెగేవరకు లాగాను తాడు.

....నిజమే

సృజన నిశ్చయంగా నాదేనన్న నమ్మకంతో సృజనకాని, మావయ్యకాని నన్ను కాదనరన్న నమ్మకంతో అభిమానిని అయిన సృజనతో చెలగాటం ఆడాను.... చెలగాటం అని యిప్పుడనుకుంటున్నాను. కానీ అప్పుడది వినోదం.

పదిసార్లు అడిగించుకుంటూ అడిగిన దానికి తిన్నగా సమాధానం ఇయ్యకుండా వాళ్ళని సందిగ్ధావస్థలో పెట్టి వాళ్ళ మొహాలు చూసి మనసులో ఆనందించే వాడిని.

పాపం మావయ్య నేను ఉద్యోగంలో ప్రవేశించిన దగ్గర్నుంచి వారానికో ఉత్తరం వ్రాసేవాడు. శలవులకు వెళ్ళినప్పుడు – 'ముహూర్తం ఎప్పుడు



రజనీకాంత్ అలవాటు!

బస్సు కండక్టరుగా జీవితాన్ని ఆరంభించి సినీస్టార్ అయిపోయిన రజనీకాంత్ ఒంటరిగా వుండటానికి యిష్టపడతాడట.

షూటింగ్ పూర్తయిన వెంటనే ఏ పార్టీలకు, షికార్లకు వెళ్లకుండా నేరుగా యింటికెళ్లిపోతాడట బుద్ధిగా! కొంతసేపు పిల్లల్తో, భార్యతో కాలక్షేపం చేసి రాత్రి 9.30కల్లా అందర్నీ (పెళ్లాంతోసహా) నిద్రబుచ్చి లైట్లన్నీ ఆర్పేసి ఒక్క డిమ్ లైటుమాత్రం వేసుకొని కూర్చుంటాడట ఒంటరిగా. ఊరికే కూర్చుంటాడనుకుంటున్నారా? లేదు... ఎంచక్కా మందుకొడుతూ కూర్చుంటాడట కాసేపు తను రజనీకాంత్‌నని మరచిపోయి. అదొక ఆనందం మరి!

పెట్టించమంటావ్?' అంటూ వేధించేవాడు.

రెండేళ్ళు ఏదీ తిన్నగా, చెప్పకుండా డొంక తిరుగుడు సమాధానం చెప్పి తప్పించుకునే వాడిని. ఓ రెండు మూడేళ్ళు కాలయాపన చేయాలన్నది నా ధ్యేయం.... దానికి కారణాలు వాళ్ళకి చెప్పకుండా ఏవేవో చెప్పి వాళ్ళను ఏడిపించేవాడిని.

ఓసారి మావయ్య గట్టిగానే నిలేసాడు. "ఏరా ఎన్నాళ్ళిలా అడిగించుకుంటావు?... ఏదో ఒకటి చెప్పు. నువ్వు చేసుకుంటావా? లేదా వేరే సంబంధం చూసుకోమంటావా?" అప్పటికి ఓ పదిసార్లయినా ఈ విషయం ఎత్తిన మావయ్య ఆ రోజు కాస్త గట్టిగానే అడిగాడు.

"ఓ ... చూసుకో... చూసుకో... నేను కాక మరింకెవరు నీ కూతుర్ని పెళ్ళాడతారో నేనూ చూస్తాను. పోనీ ఏదో మావయ్యవు... బ్రతిమాలుతున్నావుకదా ఆలోచిస్తున్నాను." ఫోజుపెట్టి అన్నాను.

సృజన తీక్షణంగా చూసింది.

ఉడుక్కుంటోందని నవ్వుకున్నాను మనసులో.

"పోనీలేరా, దానికి తగ్గవాడు దానికి వస్తాడులే..." నవ్వుతూ అన్న మావయ్య మాటల్లో నిష్ఠూరం వినిపించింది.

"ఆ చూడు!! తగ్గవాడిని. నన్నెందుకిలా బాధపెడతావు... వచ్చినప్పుడల్లా పెళ్ళి, పెళ్ళి అనే మాట తప్ప యింకోటి మాట్లాడవు... అలా అయితే రానేరాను... చూడు బాబూ సంబంధం చూడు... అలా అయినా కొన్నాళ్ళు నా జోలికి రావు... అప్పటికయినా నీ కూతురికి నేను తప్ప మరొకడు దొరకడని తెల్సుకుంటావు..." పెళ్ళి కొడుకు దర్పంతో టెక్కుగా అన్నాను.

"ఒరేయ్ నిజంగానే అంటున్నావా?" మావయ్య గాబరా!

"ఊరుకోండి, అతనేదో తమాషాగా అంటుంటే..." అత్తయ్య నమ్మకం.

సృజన చివుక్కున లేచి లోపలి గదిలోకి వెళ్ళిపోయింది. సృజన మొహం చూస్తూ బాగా ఏడిపించానని సంతోషించాను.

"కట్నం కావాలేమో అల్లుడికి....." అత్తయ్య ఎలాగైనా నా మనసులో ఉద్దేశం లాగాలని ప్రయత్నిస్తూంది.

"ఏం వద్దేమిటి? మేనల్లుడు కనుక ఎగవేద్దామనుకుంటున్నారులా ఉంది. అదేం కుదరదు. పదిహేను వేలు కూడబెట్టాల్సిందే!!" అలా ఏ సంగతి తేల్చి చెప్పకుండా మాట తేల్చేసి నవ్వులాటలోకి దింపే వాడిని.

మావయ్య యింకేమనాలో తెలియక విసుక్కుంటూ వెళ్ళిపోయాడు.

మర్నాడు ఉదయం నా గదిలోకి వచ్చింది సృజన. మావయ్య ఆఫీసుకి, అత్తయ్య వంటింట్లోను, పిల్లలు స్కూలుకి వెళ్ళారు. వస్తూనే నా ఎదుట నిల్చుంది. ఆమె ముఖం చూస్తుంటే రోజులా బాతాఖానీకు రాలేదని తెలుస్తూంది.

"బావా!!" అంది అదోలా సీరియస్‌గా.

"ఓయ్" అన్నాను రోజూలాంటి హాస్య ధోరణిలో

"నిన్ను ఓ సంగతి అడగాలని వచ్చాను."

"ఓ అడుగు. ఒకటేం ఖర్మ ఓ వందో లక్షో అడుగు." నవ్వుతూ పుస్తకం పక్కన పెట్టి తలగడా మీద చెయ్యి ఆన్చి శేషశాయిలా విలాసంగా

టూలేట్

పడుకున్నాను

"హాస్యంకాదు సరి అయిన జవాబు చెప్పాలి "

"బాగుంది అడక్కుండానే ఏం సమాధానం చెప్పమంటావు? యింతకీ దేవీగారీవేళ ఈ అపరకాళి అవతారం ఎందుకు ఎత్తినట్టు తమరు ముందుగా కుర్చీలో ఆసీనురాలయి చెప్పరాదా అలా నిలబడితే నా కాళ్ళు నొప్పెడుతున్నాయి "

సృజన కళ్ళు నవ్వబోయి మానేసాయి "బావా!!" అంది మాటలకి తడుముకుంటూ

"బావ సహస్ర నామార్చన చేస్తున్నావేమిటి?" హాస్యం ఆడాను

"అది కాదు నీకు నేనంటే "

సృజనేమి అడగటాన్కి వచ్చిందో అర్థమయింది నాకు అలా సృజనను చూస్తుంటే చిన్నప్పటిలా పలక పుల్లలు దాచి, పుస్తకాలు చింపేసి, చేసిన లెక్కలనిండా యింకు పులిమి మేష్టారు చేత చివాట్లు తినిపించి, ఆటల్లో చేరుకోకుండా ఎడిపించి, జడ పట్టుకు గుంజి రక రకాలు ఎడిపించడాలు చేసి సృజన మొహం చూస్తుంటే ఘనకార్యం చేసినట్లు ఫీలయ్యే ఆ నాటి బాల్య ప్రవృత్తి నాలో తొంగి చూసింది ఆ క్షణాన

నేనంటే రెట్టించాను

యిష్టముందా లేదా? ఒక్క మాటలో జవాబు చెప్పు సూటిగా చూస్తూ అడిగింది

బాగుంది యిష్టమంటే యిష్టంలో ఎన్ని రకాలు నాకు చెగోడీలు యిష్టమా కాదా అన్నంత సులువుగా

నా జవాబు పూర్తయ్యే లోపలే అత్తయ్య క్రింద నుంచి కొంప మునిగి నట్టు కేకలు పెట్ట సాగింది పాపం అత్తయ్యకి నేను, సృజన ఒంటరిగా రెండు నిమిషాలుంటే అనుమానం నా జవాబుకి ఆరాటంగా కొన్ని క్షణాలు ఎదురు చూస్తూ నిలిచిన సృజన అంతకంతకి అత్తయ్య పిలుపులు ఎక్కువవడంతో వెళ్ళిపోక తప్పలేదు తర్వాత మళ్ళా మధ్యాహ్నం నా చేత జవాబు చెప్పించటాన్కి ప్రయత్నించింది నేనిక్కడ అంత సులువుగా దొరుకుతానా . అంత సులభంగా బయట పడతానా?

ఆ శెలవుల తర్వాత ఇలా పదిహేను రోజులకే పెళ్ళి శుభలేఖ హు సృజ నెంత తొందర పడింది. నా జాప్యాన్ని మరోలా అర్థం చేసుకుంది

ఉద్యోగంలో ప్రవేశించి కాస్త కాలు చెయ్యి కూడదీసుకోకుండానే పెళ్ళేంటి? సృజన ఎక్కడికి పారిపోతుంది? కాస్త యింటికి కావల్సినవి, నా హోదాకు సరిపడ్డట్టు నాల్గూ అమర్చుకోకుండా పెళ్ళాడేస్తే తర్వాతింక నాల్గు అమరటం ఒట్టి మాట! కొత్త పెళ్ళాంతో షికార్లు తిరగటానికి కారు లేకపోయినా కనీసం స్కూటరైనా వద్దా యివన్నీ అమరటాన్కి కనీసం రెండేళ్ళు కావాలి మావయ్య మేనల్లుడే కదా?యింటరు చదువుతో చాలించి కూతుర్ని అంటగడదా మన్న ఎత్తులో ఉన్నాడు నా పెళ్ళానికి డిగ్రీ ఉండపోతే ఎలా? అందుకే బి ఏ లో చేర్పించ మన్నాను ,నా కొచ్చే వెయ్యి రూపాయలు కలకత్తా లాంటి మహా పట్నంలో ఏమూల? మా కంపెనీ బ్రాంచి కలకత్తాలో పెడతారని ఏరియా మేనేజర్‌గా నన్ను వేస్తారని వార్తలు నే ననుకున్నవన్నీ జరగాలంటే తప్పకుండా రెండు మూడేళ్ళు వాయిదా వెయ్యాలి

అప్పట్లో నా ఊహలను ఉన్నదున్నట్లు చెప్పకుండా పెళ్ళి కొడుకు లీవీ చూపిస్తూ వాళ్ళందరినీ సందిగ్ధంలో పడేస్తూ వినోదించడం కాలయాపనకి మాత్రమే! నా ఆలోచనలని ఎవ్వరికీ చెప్పక పోవటం నా తప్పేనేమో!

యిప్పుడింక ఎవరికి చెప్పాలి? సంజాయిషీ ఎవరడిగారు? ఆ పెళ్ళి నాటి సృజన కళ్ళతో గర్వానికి అర్థం ఈ నాడు బోధపడింది దెబ్బ తీసానని, బదులు చెప్పానని ఆ చూపులకు అర్థం

ప్చ్! సృజన ఎంత తొందర పడింది ఎంత తొందర పడింది! లేదు లేదు నేను తొందర పడలేదు అదే అనర్థం అయింది యిప్పుడింక ఏం లాభం? టూలేట్ నిట్టూర్చాను ●

నూతన యవ్వనం పొందండి! సంతానవంతులుకండి చర్మవ్యాధులు నుండి విముక్తులుకండి!



వాస్త ప్రయోగము వలన కలిగిన నరముల బలహీనత, అంగము చిన్నదగుట అవసర కాలమందు అసంతృప్తి దాంపత్య సుఖం లేక పోవుట సంతానము లేకపోవుట, ఉబ్బసం, సొరియాసిస్ పొడలు, పరద, తెలుపు (బొల్లి), నలుపు, ఎరుపు మచ్చలు, రసిపుండ్లు, ఎలుసంబంధమైనవ్యాధులు ఫ్ట్సులా, మూలశంకలు, స్త్రీలకుసుమ వ్యాధులు బ్లడ్‌ప్రషర్, పక్షవాతము, మేహపొడలు సమస్త దీర్ఘ వ్యాధులకు, చర్మవ్యాధులకు ఆయుర్వేద చికిత్స, పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు

ప్రతినెల క్యాంపులు :-

ప్రతినెల క్యాంపులు:

రాజమండ్రి 1,16 తేదీలలో "అశోకాలాడ్జి", కోటగుమ్మం వద్ద,
కాకినాడ 2,17 తేదీలలో "వీనస్ AC లాడ్జి", కల్పనాటాకీస్ ఎదుట
భీమవరం 3,18 తేదీలలో "షణ్ముఖ లాడ్జి"
ఒంగోలు 9 వ తేదీ "హోటల్ పూర్ణిమ" AC, బస్టాండ్ దగ్గర
ఖమ్మం 25 వ తేదీ "హోటల్ కిన్నెర" AC, బస్‌స్టాండ్ దగ్గర

Note ప్రతికేంద్రంలో ఉ॥ 10-00 గం॥ నుండి రాత్రి 10-00 గం॥ వరకు పైతేదీలు మినహా మిగిలిన దినములలో డాక్టరుగారు గుడివాడలోని క్లినిక్‌లో వుంటారు

SHAH.

డా॥ డి. మార్కండేయులు
ఆయుర్వేదభిషక్, సెక్స్ & స్కిన్ స్పెషలిస్ట్
పార్కురోడ్, గుడివాడ-521301 * ఫోన్స్: 2522 & 2540.

హర్రీ అప్... హర్రీ అప్ మీ కాపీలు నేడే రిజర్వ్ చేసుకోండి

జూలై మొదటివారం విడుదల!...





అధర్మం విశ్వరూపం ప్రదర్శిస్తున్నవేళ ధర్మ సంస్థాపన కోసం "కల్కి" రూపుదాల్చిన ఒక యువ సాహసి ధీరోదాత్త గాథ!....

స్వాతిలో (డైరెక్ట్ నవల) కల్కి


ఈదశాబ్దపు రైటర్ అద్భుతసృష్టి



జి.వి. అమరేశ్వరరావు
డ్రైవర్ చైతన్య
(ఆంధ్రప్రభ వీక్లీ సీరియల్)

డా॥ సి. ఆనందారామం
రేపటి మహిళ
(ఆంధ్రపత్రిక సీరియల్)

శ్రీ గాయత్రీ పబ్లికేషన్స్
3/55 అజిత్‌సింగ్ నగర్ విజయవాడ-520 015


ఆంధ్రపత్రిక
దినపత్రికలో త్వరలో
ఆమె కనుసన్నలలో కదలాడే
నీలినీడ కదలికకు కాలిబూడిదవుతుంది
ఏడంతస్తుల మేడ
ఆమె
జీవన సూత్రం-
అవసరమైతే
తెంచగలదుమరో
స్త్రీ
మంగళసూత్రం
ద్వేషాన్ని ప్రేమించే ఆమె మనసు
మనసారా అతన్ని ద్వేషిస్తే ఏం జరుగుతుంది...?
చదవండి....
నవల: నయాగరా
చల్లా సుబ్రహ్మణ్యం
సృష్టిస్తున్న
అక్షర నక్షత్రం

1989 సం. ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ మొదటి నుండి సంచలనాత్మక సన్నివేశాలతో ప్రారంభమయి ఎవ్వరూ ఊహించని సరికొత్త మలుపు తిరిగ అతి పిన్న వయస్కులైన ఛాంపియన్స్‌తో అంతమయ్యింది! ఏ గ్రేట్ యూపెంట్?

నాలుగు గ్రాండ్‌శ్లామ్ పోటీల్లో "క్లే కోర్టు" (మట్టి కోర్టుపై)ఆడే ఈ ఓపెన్ పోటీలలో పురుషుల

ఛాంపియన్ షిప్‌ను అమెరికాకు చెందిన మైఖేల్ ఛాంగ్, స్త్రీల విభాగంలో స్పెయిన్‌కి చెందిన అరెంటా సాంఛెజ్– రికార్డులు సృష్టించి మరీ విజయం సాధించారు.



స్టెఫీగ్రాఫ్

తల్లక్రిందులు

ఈ ఛాంపియన్ షిప్ ప్రారంభంలో ఇవాన్‌లెండల్, స్టెఫీగ్రాఫ్ చాలా సులభంగా గెలుస్తారను కొన్నారు. కానీ లెండల్ ప్రీక్వార్టర్స్‌లో, గ్రాఫ్ ఫైనల్‌లో అనుకోని విధంగా "తలవంచారు."

ప్రారంభం నుండి సీడెడ్ ప్లేయర్స్ అంతా ఓడిపోతూ వచ్చారు. మొదటి రౌండ్‌లోనే ప్రస్తుతం ఆస్ట్రేలియా తరఫున ఆడుతున్న "హానామాండ్లికోవా" ఓడిపోయింది. చెకొస్లొవేకియాకి చెందిన హెలీనాసుకోవా, అమెరికాకి చెందిన లోరీమెక్‌నల్ పురుషుల్లో జిమ్మి కానర్స్, యానిక్‌నోవా, టిమ్‌మాయొట్టీ వోడిపోయారు. ఒలింపిక్స్‌లో బంగారు పతక విజేత మిలోస్లావ్ మెసిర్ తన "పూర్‌ఫామ్"ని కొనసాగిస్తూ మొదటి రౌండ్‌లో ఫ్రాన్స్‌కి చెందిన "తులస్నీ" చేతిలో పరాజయం పొందాడు.

లెండల్‌కి ఈ పోటీ గెలవడానికి ప్రధాన ఆటంకాలుగా భావించబడ్డ అమెరికా యువతార 19 యేళ్ళ ఆంద్రు అగాస్సీ, 20 యేళ్ళ అర్జంటీనా "ప్రిన్స్ అల్బర్టో" కనీసం సెమీస్‌కి రాలేక పోయారు. ఎవరూ అనుకోని విధంగా రష్యాకి చెందిన చెస్నకోవ్ సెమీస్ చేరాడు. 1972లో ఫ్రెంచ్ ఓపెన్ సెమీస్ చేరుకొని ఓడిన అలెక్స్‌మాట్రివిక్సీ తరువాత మళ్ళీ సెమీస్‌కి ఒక రష్యన్ చేరుకో గలిగాడు.

ఈ టోర్నమెంట్‌లో అయిదవ సీడ్ అగాస్సీ తనతో పాటు ఆట ప్రాక్టీస్ చేసే స్నేహితుడు జిమ్‌కొరియర్ చేతిలో 6–7, 6–4, 3–6, 2–6 స్కోరుతో మూడవ రౌండ్‌లో ఓడిపోయాడు! మాట్స్ విలాండర్‌ని రెండుసార్లు, బోరిస్ బెకర్‌ని ఒకసారి ఓడించి మాంటోకార్లో, ఇటాలియన్ ఓపెన్ టైటిల్స్ సాధించిన అల్బర్టోమాన్సినీ క్వార్టర్ ఫైనల్స్‌లో స్టిఫాన్ ఎడ్బర్గ్ చేతిలో ఏమాత్రం పోటీ ఇవ్వకుండా 1–6, 3–6, 6–7 (5–7) స్కోరుతో ఓడిపోయాడు.

సంచలనం

అత్యంత సంచలనాత్మకమైన మ్యాచ్ లెండిల్, ఛాంగ్‌ల మధ్య జరిగింది. 6–4, 6–4 స్కోరుతో చాలా సునాయాసంగా ఆధిక్యత లెండిల్ సంపాదించ గలిగాడు. కానీ ఆ తరువాతే మైఖేల్ ఛాంగ్ తన రికార్డు స్థాపనకి పునాది వేశాడు. తైవాన్‌కి చెందిన ఈ 17 సం.ల అమెరికన్ పౌరుడు వరల్డ్ నెం.1 ప్లేయర్ ఇవాన్ లెండిల్ 6–3, 6–3, 6–3 స్కోరుతో ఓడించాడు. ఈ మ్యాచ్ గెలవడానికి లెండల్‌కు చాలా అవకాశాలు కూడా వచ్చాయి. ఛాంగ్ ఒక దశలో కాళ్ళు బెణికి కూర్చోలేని పరిస్థితికి వచ్చినప్పటికి గేమ్స్ మధ్య సమయంలో కూర్చోకుండా అలా నిలబడే లెండిల్‌ని ఓడించాడు. అతని మాటల్లో చెప్పాలంటే అతణ్ణి "ఏసుక్రీస్తు" గెలిపించాడు.

క్లేకోర్ట్ స్పెషలిస్ట్, నిరుటి విజేత మాట్స్ విలాండర్ క్వార్టర్ ఫైనల్స్‌లో రష్యాకి చెందిన వివ్లవతార ఆంద్రీ చిస్నకోవ్ చేతిలో 4–6, 0–6, 5–7 స్కోరుతో ఓడిపోయాడు.

రెండుసార్లు వింబుల్డన్ గెలిచిన బూమ్– బూమ్ బెకర్ క్వార్టర్ ఫైనల్స్‌లో, తనను అంతకు పూర్వం 6–1, 6–1 తో ఓడించిన అమెరికన్ జేబెర్గర్‌ని వరుస సెట్స్‌లో ఓడించి, రెండవసారి సెమీస్ చేరుకొన్నాడు. 1987లో సెమీస్ విలాండర్ చేతిలో ఓడిపోయాడు.

నాలుగు గంటలకు పైగా సాగిన రసవత్తరమైన మ్యాచ్‌లో ఎడ్బర్గ్, బెకర్‌ని అయిదు సెట్లలో ఓడించి మొట్ట మొదటిసారిగా ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్ చేరుకొన్నాడు. ఛాంగ్ నాలుగు సెట్లలో చెస్నకోవ్‌ని ఓడించాడు.


ఫైనల్స్‌లో ఎడ్బర్గ్‌ని ఒక అద్భుతమైన మ్యాచ్‌లో 17 సం. 3 నెలల ఛాంగ్ ఓడించాడు. 6–1 తేడాతో



మైఖేల్

బాప్ రే! సాం







ంగ్ నెం 3

రేఛాంగ్!

మొదటి సెట్ గెలిచి [illegible] వాత వరుసగా (3-6)(4-6) స్కోరుతో ఓడి[illegible] తిరిగి నాలుగు అయిదు సెట్ల[illegible] 4 [illegible] -2) స్కోరుతో ఓడించి ఈ టోర్నమెం[illegible] లిచిన పిన్న వయస్కు డయ్యాడు [illegible] రకు వున్న మాట్స్ విలాండర్ రికార్డును బ్రద్దలు కొట్టాడు అంతేకాకుండా 1955లో టోనీట్రాబెర్ట్ తరువాత ఈ టైటిల్ గెలిచిన అమెరికన్ అయ్యాడు దీనితో ఇతనికి 180000 పౌండ్లు లభించాయి ఎ టి పి ర్యాంకింగ్ కూడా 19 నుండి పెరుగుతుంది



స్త్రీల విభాగం

స్త్రీల విభాగంలో కూడా ఇంతే రసవత్తరంగా పోటీలు జరిగాయి ఫైనల్సుకు చేరుతుందని అందరూ ఊహించిన గాబ్రియేలాసబటినీ (గాబీ) ప్రీక్వార్టర్సులోనే 4-6, 4-6 స్కోరుతో చిత్తుగా అమెరికా టీనేజర్ మేరీజో ఫెర్నాండెజ్ చేతిలో ఓడిపోయింది కానీ మేరీజో సెమీస్‌లో స్పెయిన్‌కి చెందిన అరంటాసాంచెజ్ చేతిలో చాలా తేలికగా ఓడిపోయింది

అందరూ ఊహించినట్లు 15 యేళ్ళ "మోనికా సెలీస్ సెమీస్ చేరుకొంది యుగోస్లావియాలోని "నోవిసాద్ లో పుట్టి అమెరికాలో స్థిరపడుతున్న మోనికాసెలీస్ ఆల్‌టైమ్ గ్రేట్ క్రిస్‌ఎవర్ట్‌ని ఓడించి 64 నుండి 22వ స్థానానికి ఎగబ్రాకింది

మోనికాకోసం ఆమె తల్లిదండ్రులు ఒకపూట మాంసం ఖర్చును తగ్గించుకొని ఆ డబ్బును టెన్నిస్‌కై వినియోగించేవారు యుగస్లావియా ప్రభుత్వం ప్రోత్సాహం లభించక అమెరికాలో స్థిరపడడానికి నిశ్చయించుకొంది ఈ 15 యేళ్ళ(కేవలం 43 కిలోల) మోనికా సెలీస్ ప్రీక్వార్టర్స్‌లో జినాగారిసన్‌ని 6-3, 6-2 స్కోరుతో ఓడించింది పూలబుట్టలు వేసుకోవడానికి ఇష్టపడే సెలీస్ మ్యాచ్‌కి ముందు గారిసన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తే దానిని గారిసన్ తిరస్కరించింది తరువాత సెలీస్ క్షమాపణ చెప్పింది ఈ పోటీల్లో ఇదొక ముఖ్య చర్చనీయాంశం అయింది

సెమీస్‌లో గ్రాఫ్‌మీద రెండవ సెట్ గెలిచిన మోనికా మూడవ సెట్‌లో ఆధిక్యత సాధించి సంచలనం కలిగించింది అయితే గ్రాఫ్ తరువాత విజృంభించి 6-2 స్కోరుతో ప్రతీషాట్ తరువాత అరుస్తూ ప్రోత్సహించుకొనే సెలీస్‌ని ఓడించింది

స్పెయిన్‌కి కీర్తి

ఫైనల్స్‌లో మొట్టమొదటి సారిగా ఒక స్పెయిన్ దేశీయురాలు అడుగుపెట్టింది 17 సంవత్సరాల అరాంటా సాంఛెజ్ క్రిందటి సంవత్సరం ఫ్రెంచ్ ఓపెన్‌లో క్రిస్ ఎవర్ట్‌ని ఓడించింది స్టెఫీగ్రాఫ్‌పై ఈమె గంటా ఇరవై అయిదు నిముషాలు హోరాహోరీ పోరాడి 7-6 (8-6)తో మొదటి సెట్ గెలిచింది రెండవ సెట్‌లో గ్రాఫ్ సులువుగా 6-3 స్కోరుతో గెలిచింది మూడవ సెట్‌లో గ్రాఫ్ 5 3 ఆధిక్యత సంపాదించింది మ్యాచ్ కోసం సర్వీస్ చేస్తున్న గ్రాఫ్ గేమ్‌ని బ్రేక్ చేసింది తరువాత 7 5తో ఆ సెట్ గెలిచి, గ్రాఫ్‌పైనే గ్రాఫ్ రికార్డు బ్రద్దలు కొట్టి అతి చిన్న వయస్సు 17 సంవత్సరాల అయిదు నెలలు కలిగిన ఛాంపియన్ అయింది అరాంటా అన్నలు ఎమిలియొ, జేవియర్ సాంచెజ్‌లు డబుల్స్‌లో సిద్ధహస్తులు ఈ మ్యాచ్ ఓడిపోవడం వల్ల గ్రాఫ్ వరుసగా ఆరు గ్రాండ్ శ్లామ్ టైటిల్స్, వరుసగా ఐదు ఫ్రెంచ్ ఓపెన్స్ గెలుద్దామన్న ఆశలు కల్లలయ్యాయి 1935-36 37లో గెలిచిన పశ్చిమ జర్మనీకి చెందిన హిల్డాస్పెర్లింగ్ తరువాత ఈ విధంగా ఎవ్వరు గెలవలేకపోయారు గ్రాండ్‌శ్లామ్ గెలిచిన మార్గరెట్ కోర్ట్, మార్గరెట్ కోర్ట్ స్మిత్, మార్టినాలు వరుసగా ఆరు గ్రాండ్‌శ్లామ్ టైటిల్స్ గెలిచారు

గ్రాఫ్ ఈ టోర్నమెంట్ మొదటి నుండి తన ఎక్కువ గేమ్స్ పట్టు కోల్పోయింది అయిదవ పాయింటునే డిన్నిస్ ప్రారంభించిన సాంచెజ్ దీనిని బాగా ఉపయోగించుకొని తన డబుల్ పిస్టిడ్ బ్యాక్‌హాండ్స్‌లో గ్రాఫ్‌ని ముప్పతిప్పలు పెట్టగలిగింది దీనిబట్టి 26 నుండి ప్రారంభమయ్యే వింబుల్డన్‌లో గ్రాఫ్‌కి అరంటా, మోనికాల పోటీ ఎక్కువ అవుతుందేమో! మార్టినా



ఆరెంటాసాంఛెజ్

సబటినీలు ఎల్లప్పుడూ గ్రాఫ్ ప్రక్కలో బల్లెములే! జూన్ 14కి 20 యేళ్ళు నిండిన గ్రాఫ్ తన బ్యాక్‌హాండ్, తన ఫోర్ హాండ్ (ఫ్రాలిన్ ఫోల్‌హ్యాండ్) సర్వీస్ అభివృద్ధి చేసుకొని వింబుల్డన్‌లో తప్పక విజృంభిస్తుందని ఆశించవచ్చు

డబుల్స్ కూడా గ్రాఫ్, సబటినల జంటకు (క్రిస్, మార్టినాల జంటలా) చుక్కెదురయింది రష్యాకి చెందిన జ్వరేవా, పెవ్చెంకోలు వీరిని ఓడించారు పురుషుల డబుల్స్ జిమ్‌గ్రాబ్, పాట్రిక్ మెక్నరీలు మిక్సడ్ డబుల్స్‌లో మునన్‌బోల్‌గ్రాఫ్, టామ్‌నిజ్‌సెన్‌లు, అర్జటా, డెలాపెనాలను ఓడించి గెలిచారు జూనియర్స్‌లో ఫ్రాన్స్ బాలుడు ప్రాబిస్ సాంటోవా గెలిచాడు

- పి. వి. భైకిరణ్



46

(గత సంచిక తరువాయి)

మీనాక్షి పిచ్చిదైపోయింది. ఆమె పిచ్చి చేష్టలు చూడలేక విశాలాక్షి కృంగిపోయింది

మోహన్ జాడ తెలియడంలేదు. అతని కోసం బెంగపెట్టుకుని జీవచ్ఛవంలా అయిపోయింది పరిమళ.

కొడుకు కోసం జయరాజ్, కుమార్తె ఆరోగ్యం బాగు చేయించాలని గురూజీ ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నారు ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నారు కాని, ఫలితం కనిపించడం లేదు.

పోవడం లేదు. ఏదో విధంగా ఆ సమస్యలు పరిష్కరించడానికే నిశ్చయించుకున్నారు.

ఇద్దరూ- గురూజీ గెస్ట్ హౌస్‌లో సమావేశమయ్యారు. ఎయిర్‌కండిషన్డ్ గదిలో కూర్చున్నారు. కోల్డ్ బీర్ తాగుతూ తమ జీవితాలను సింహావలోకనం చేసుకున్నారు. గతాన్ని తర్జనభర్జన చేశారు ప్రస్తుత సంఘటనల మీద వాదోపవాదాలు జరుపుకున్నారు కాని, ఓ నిర్ణయానికి రాలేకపోయారు

చల్లగా ఉంది వాతావరణం అయినా వారి

> **జరిగినకథ-11 :** జోషి కేసు దర్యాప్తులో భాగంగా పంచశూలమ్ పంపిన యువకుడు ఇన్స్పెక్టర్ 'షా'గా చెలామణి అవుతుంటాడు. జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్ళి కావలసిన గురూజీ కూతురు మీనాక్షి అంధురాలు కాగా పంచశూలమ్ మోహన్‌ని కిడ్నాప్ చేయిస్తాడు. రక్తపు మడుగులో స్పృహతప్పి పడివున్న ఎం. ఎల్. ఏ. దివాదేవిని ఆస్పత్రిలో చేరుస్తాడు షా. దివాదేవి మాజీ భర్త భీమరాజు పోలీసు లాకప్‌లో హత్య చేయబడతాడు. సుభాష్, మదన్‌ల తండ్రి ఒక్కడేనని పంచశూలమ్ వారికి తెలియజేస్తాడు.

మీనాక్షికి కళ్ళు పెట్టించాలని, పిచ్చి పోగొట్టాలని ఎంతోమంది డాక్టర్లను పిలిపించాడు గురూజీ. వచ్చిన వాళ్ళంతా ధైర్యం చెబుతున్నారు తప్ప, మీనాక్షిని మామూలు- మనిషిగా చెయ్యలేక పోతున్నారు.

మోహన్‌ని వెదకమని నలుగురు గుమస్తాలను డార్జిలింగ్ పంపించాడు. కాశ్మీర్, ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసుల్లో వెదికించాడు. కాని మోహన్ ఆచూకీ తెలియలేదు. అతని దగ్గర నుండి మళ్ళీ ఫోన్ రాలేదు.

జయరాజ్, గురూజీల్లో నిస్పృహ ఆవరించింది. కాని, ఆశ చావలేదు. వ్యాపారాల మీదకు మనసు,

ముఖాల మీద చెమటలు పోస్తున్నాయి మెదడులో రాకెట్లు పరుగెత్తుతున్నాయి భయాందోళనలతో శరీరం సల- సల కాగిపోతోంది

"రాజూ! ఎన్ని విధాల ఆలోచిస్తున్నా, పంచశూలమే ఈ అనర్థాలన్నిటికీ కారకుడనిపిస్తోంది" అన్నాడు గురూజీ.

"అతనికి మన మీద కక్షదేనికి? అతనెవరో మనకు తెలీదు".

"అతనే- జోషి".

"జోషివి తేనె కళ్ళు. ఇతని కళ్ళు నల్లగా ఉన్నాయి."

"ఉండొచ్చు".

"జోషిది మొనదేరిన ముక్కు ఇతనిది తప్పిడి ముక్కు".

"కావచ్చు. పాతికేళ్ళు గడిచిపోయాయి. రూపురేఖల్లో మార్పు రావచ్చు".

"ముఖం మారవచ్చు కాని ముక్కు, కళ్ళు మారవు".

"మేకప్ వల్ల ముక్కు, కాంటాక్ట్ గ్లాసులవల్ల కళ్ళు కూడా మారిపోతాయి." చెప్పాడు గురూజీ

"కుడి చేతి మీది పచ్చబొట్టు చూశావా?"

"చూశాను- 'పంచశూలమ్' అని ఉంది అది కూడా అతని మేకప్‌లో ఓ భాగమే. కళ్ళు, ముక్కుతో పాటు పేరు కూడా మార్చుకున్నాడు ఒకనాడు వచ్చి నన్ను విపరీతంగా బెదిరించాడు"

"నన్ను కూడా బెదిరించాడు. పాతికేళ్ళ క్రిందటి సంఘటనలు పూసగుచ్చినట్లు చెబుతున్నాడు.

"కనుక సందేహంలేదు. అతనే జోషి".

"అతని కోసం ఆకాశం భూమి ఏకం చేసి వెదికింది పోలీసు డిపార్టుమెంటు. చివరకు అతను చచ్చిపోయాడని నిశ్చయించుకుని, ఫైల్ మూసేసింది ఇంతకాలం అతను ఎలా దాగి ఉండగలిగాడు?"

"రాజూ! జోషి తెలివైనవాడు దేశ దేశాలు తిరిగినవాడు శిక్షపడిన మర్నాడే జైల్లోంచి పారిపోయిన మొనగాడు పాతికేళ్ళపాటు పోలీసువారి కళ్ళు గప్పి తిరగడం అతనికి పెద్ద సమస్య కాదు"

"ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడు?? ఇంత కాలం ఏం చేస్తున్నాడు???"

"జైల్లోంచి పారిపోయాక కొన్నాళ్ళు ఇండియాలోనే ఉండి ఉంటాడు విదేశాల్లోని తన మిత్రుల్ని సహాయం కోరి ఉంటాడు పంచశూలమ్ పేరు మీద పాస్‌పోర్ట్ తీసుకుని విదేశాలకు వెళ్ళి ఉంటాడు అక్కడ బాగా డబ్బు సంపాదించి తిరిగి యిండియాకు వచ్చి ఉంటాడు"

"గురూ! నీ హేతువాదాన్ని అంగీకరిస్తున్నానురా నేను. ఎందుకంటే- అప్పటి నుండి జోషి యిండియాలోనే వుండి వుంటే, ఎప్పుడో మన మీద [illegible] కట్టేవాడు. ఇంతవరకు మనల్ని బ్రతకనిచ్చేవాడు కాదు"

"అదేరా యిప్పుడు మనం చెయ్యవలసిన పని"

"ఏమిటది?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు జయరాజ్.

"మనం అతన్ని బ్రతకనివ్వకూడదు".

మౌనం వహించాడు జయరాజ్.

"అతను ప్రాణాలతో ఉంటే, మన ప్రాణాలు మనకు దక్కవు".

"ఏం చేద్దామో చెప్పు".

బీర్ గ్లాసు పైకెత్తాడు. గడ- గడా తాగేశాడు. గ్లాసు టీపాయ్ మీద పెట్టాడు. "ఎలా చెప్పాలో అర్థం కావటం లేదు" అన్నాడు గురూజీ.

ఈ సీరియల్ MAHARAJA APM INDIA వారు సమర్పిస్తున్నారు.

"నా దగ్గర నీకు, నీ దగ్గర నాకు సంకోచ-మేముంది? ఒకరి కోసం మరొకరు ప్రాణాలయినా యివ్వడానికి సిద్ధంగా ఉండాలి".

"నేను సిద్ధంగా ఉన్నాను. నువ్వు కూడా రెడీగా ఉండాలి"

"నేను రెడీ"

"జోషీని హతమార్చడానికి ఎలాంటి త్యాగమైనా చెయ్యాలి".

"చేస్తాను ఏమిటో చెప్పు"

రెండు గ్లాసుల్లో జానీవాకర్ విస్కీ వేశాడు గురూజీ ఓ గ్లాసు జయరాజ్‌కి యిచ్చాడు మరో గ్లాసులోని రా విస్కీ సగం తాగేశాడు కొంచెం మొండి ధైర్యం వచ్చింది "జోషీకి మొదటి నుండి ఆడవాళ్ళ మీద మహా మోజు" అన్నాడు

"ఒకటి రెండుసార్లు చెప్పావ్- ఈ విషయం ఇద్దరు ముగ్గురు అమ్మాయిల్ని కూడా సప్లయ్ చేశానన్నావ్. "

"ఆ రోజుల్లో- చీపురుపుల్లకు చీర కడితే వంకర్లు తిరిగిపోయేవాడు జోషీ"

"ఆ బుద్ధి యిప్పుడు కూడా ఉంటుంది వయసు పెరిగినా, ఒంట్లో ఓపిక లేకపోయినా కోరిక చావదు అలవాటు పోదు" చెప్పాడు జయరాజ్

"కరెక్ట్ అతనిలోని ఆ బలహీనతనే యిప్పుడు మనం అడ్డం వేసుకోవాలి"

"ఎలా?"

"అప్పట్లో పరిమళ అంటే మహా మోజు జోషీకి రోజూ బ్యాంకుకు పిలిపించుకుని పలకరిస్తుండేవాడు "

ఉలిక్కిపడ్డాడు జయరాజ్ ఆత్మాభిమానం దెబ్బతిన్నట్లు పీలయ్యాడు

"విశాలాక్షి మీద మనసు పారేసుకున్నాడని కూడా విన్నాను" అన్నాడు

"ఔను అయితే పరిమళ మీద ఎక్కువగా మొగ్గు చూపించేవాడు"

చిరాకుగా ఏదో అనబోయాడు జయరాజ్

అతనికి మాట్లాడ్డానికి అవకాశమివ్వలేదు గురూజీ



ACC. NO.
CL. NO.
LANGUAGE
DATE

"కాని పరిమళ నిప్పులాంటిది ఎప్పుడూ అతన్ని లెక్క చెయ్యలేదు అయినా, జైలుకెళ్ళేంత వరకూ ఆమె మీద మమకారం పోలేదు జోషీకి ఆ ఆరాధనా భావం యిప్పటికి కూడా అతనిలో ఉంటుంది" అన్నాడు

అతని అభిప్రాయాన్ని అర్థం చేసుకున్నాడు జయరాజ్ కాని, పరిమళను జోషికి ఎరగా వెయ్యడం అతనికిష్టంలేదు "గురూ! మోహన్ మీద బెంగతో సగం చచ్చిపోయింది పరిమళ అప్పుడప్పుడు ఫిట్స్ వస్తున్నాయి, స్పృహ తప్పిపోతున్నది ఈ పరిస్థితిలో ఆమెకు ఈ బాధ్యత అప్పగించడం మంచిదికాదు" అన్నాడు

వాక్ మెన్ వీడియో

లండన్ నుంచి న్యూయార్క్ మరియు అన్ని ఇంటర్నేషనల్ విమానయాన సర్వీసుల్లో ఫస్ట్ క్లాసులో ప్రయాణించే ప్రయాణీకులకు జాల్ (జపాన్ ఎయిర్ లైన్స్) ఒక కొత్త వాక్ మెన్ వీడియోని సప్లయి చేస్తున్నారు. ప్రయాణీకులను ఉల్లాసంగా ఉంచేందుకై చేసే యత్నా లలో ఇదొకటి. కుమియోషియానో అనే ఈ జాల్ ఎయిర్ హోస్టెస్ ప్రయాణీకు-లకు సంతోషంగా వీడియోలను అందజేస్తున్న దృశ్యాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు.



మౌనం వహించాడు గురూజీ

"మరో విషయం దీప ప్రోద్భలం వల్ల భారత్ బ్యాంక్ దోపిడీలోను, కోర్టులో సాక్షులుగాను విశాలాక్షి, పరిమళలు చాలా ముఖ్యమైన పాత్రలు వహించారు ఆ షాక్ నుండి తేరుకోవడానికి సంవత్సరం పట్టింది మనం హైదరాబాద్ వచ్చాక కూడా- జోషీ ప్రస్తావన తెచ్చేసరికి కంపించి పోయేవారు అందుచేత ఆ యిద్దర్నీ తిరిగి ఈ ఊబిలోకి దింపవద్దు మరో మార్గం ఆలోచించు"

'పోతే, ఒక్కటే మార్గం ఉంది'

"ఏమిటి?"

"కిరాయి గూండాలను ఏర్పాటు చేసి, జోషీ తల తీయించాలి"

తృప్తిపడ్డాడు జయరాజ్ అతని చేతిలోని విస్కీ గ్లాసు తొణికిసలాడింది అంతలోనే తమాయించుకున్నాడు "ఈ వయసులో మళ్ళీ మనం దౌర్జన్యానికి పూనుకోవడమా? పోలీసులకు తెలిస్తే, మన పాత కథ బైట పడుతుంది పరువు పోతుంది" అన్నాడు

"జోషీని విచ్చలవిడిగా విడిచిపెడితే, మన ప్రాణాలే పోతాయి"

"అదీ నిజమే" క్లుప్తంగా అన్నాడు జయరాజ్

"మరో పాయింట్",

"ఏమిటది?"

"మన పెళ్ళి ముందు- తాము కన్యలమేనని చేతిలో హారతి కర్పూరం వెలిగించుకుని, దేవుని ఎదుట ప్రమాణం చేశారు విశాలాక్షి, పరిమళలు"

"ఔను అందులో సందేహంలేదు"

"అసలు పాయింటు విను అప్పట్లో విశాలాక్షి, పరిమళలు తనకు లొంగలేదని, ఈనాడు మీనాక్షికి, మోహన్‌కి ఈ దుర్గతి కలిగించాడు జోషీ ఆ తర్వాత వరుసగా విశాలాక్షిని, నిన్ను, నన్ను, పరిమళను కూడ హతమారుస్తాడు"

అతని ధోరణి చూస్తే, అలాగే ఉంది"

'అందుకే మనం మేల్కోవాలి వీలయినంత త్వరలో అతని పీడ వదలించుకోవాలి మనకు శత్రు శేషం లేకుండా చేసుకోవాలి" ఒత్తి ఒత్తి చెబుతూ నూరిపోశాడు గురూజీ

"నిజమే కాని, మన పీకల మీదకు రాకుండా చూడు"

"నువ్వు నిశ్చింతగా ఉండు ఆ సంగతి నేను చూసుకుంటాను" అని మరో పెగ్గు విస్కీ తాగాడు గురూజీ టెలిఫోన్ దగ్గరకు లాక్కున్నాడు ఓ నెంబర్ డయిల్ చేశాడు 'హలో!' అన్నాడు

"యస్" అవతలి నుండి వినిపించింది

"మిస్టర్ మదన్ ఉన్నారా?"

"యస్ స్పీకింగ్" మదన్ కంఠం వినిపించింది

"నా పేరు గురూజీ"

"విన్నాను"

"మూడునెల్ల క్రితం మీరు మా ఆఫీసుకు వచ్చారు మీ అడ్రసు కార్డు, ఫోన్ నెంబరు యిచ్చారు అవసరమైనప్పుడు మిమ్మల్ని ఉపయోగించుకోమన్నారు"

"యస్ యస్ గురూజీ సాబ్! గుర్తొచ్చింది నేను చెయ్యగల పనేమిటో చెప్పండి"

"మీరు యిక్కడికి వస్తే, అన్ని వివరాలు మాట్లాడుకోవచ్చు"

"వివరాలు, పూర్వ పరంపరాలు అవేమీ అక్కర్లేదు, సాబ్! పాయింట్ చెప్పండి- చాలు చెయ్యి విరిచేయాలా, కాలు తీసెయ్యాలా, కిడ్నాప్ చెయ్యాలా, మర్డరా?"

"మర్డర్"

"ఎంత మందిని?"

"ఒక్కర్నే"

"ఆడదాన్నా, మగవాడినా?"

"మగవాడినే"

"ఓ కే పేరు చెప్పండి"

"మీ ఫీజు ?" అడిగాడు గురూజీ

"వెరీ సింపుల్"

"ఎంత?"

"కాలేజీ స్టూడెంట్ అయితే 50 వేలు, గవర్నమెంటు ఉద్యోగి అయితే లక్ష, కోటీశ్వరుడయితే ఒన్ క్రోర్, అవతలి పార్టీ స్టేటస్‌ను బట్టి నా రేటు ఉంటుంది అతని పేరు చెబితే కరెక్ట్ రేటు మనవి చేసుకుంటాను"

"జోషీ తెలుసా?"

"తెలీదు"

"పంచశూలమ్ తెలుసా?"

"హోటల్ పంచామృతం పార్ట్‌నరా?"

"ఔను"

"ఇందిరాగాంధీ వీదిలో, 32వ నెంబరు బంగ్లాలో ఉంటున్నాడు రిటైర్డ్ మిలటరీ ఆఫీసరు అతనేనా?"

"కరెక్ట్ అతనే" అన్నాడు గురూజీ ఉత్సాహంగా

"అతనే జోషీయా?"

"అనే నా అనుమానం"

"ఆల్ రైట్ ఏం చెయ్యమంటారో చెప్పండి"

"అతన్ని మర్డర్ చెయ్యాలి"

అవతలి నుండి కొన్ని క్షణాల వరకు సమాధానం రాలేదు తర్వాత "రేటు కాస్త ఎక్కువవుతుంది" అన్నాడు మదన్

"ఇస్తాను ఎంత?"

"పదికోట్లు"

"పదికోట్లా?" ఆశ్చర్యపోతూ రెట్టించాడు గురూజీ

"యస్ ఓన్లీ టెన్ క్రోర్స్"

"టూమచ్"

"ఆఫ్‌కోర్స్ పంచశూలమ్ ఈజ్ ఎ బిగ్ షాట్ వైట్ ఎలిఫెంట్ రిటైర్డ్ మిలటరీ ఆఫీసర్ ఫైవ్ స్టార్ హోటల్ పంచామృతంలో పార్ట్‌నర్ అంతేకాదు అతనికి రెండు మూడు వందల మంది గూండాలు, రౌడీలు శిష్యులున్నారు అడ్డొస్తే వాళ్ళల్లో కొందరి ప్రాణాలు తియ్యాలి తర్వాత అతన్ని మర్డర్ చెయ్యాలి అందుకే, కాస్త రేటు ఎక్కువ చెప్పవలసి వచ్చింది ఆలోచించి మళ్ళీ ఫోన్ చెయ్యండి" అని, సమాధానానికి ఎదురు చూడకుండా అవతలి వైపు రిసీవరు పెట్టేశాడు మదన్

"మనిద్దరి ఆస్తులు అమ్మినా పది కోట్లుండదు" మరో పెగ్గు విస్కీ పోస్తూ అన్నాడు గురూజీ

"వేరే మార్గం ఆలోచించాలి' విస్కీ సిప్ చేస్తూ అన్నాడు జయరాజ్

ఐదు నిముషాల పాటు యిద్దరూ మళ్ళీ రక - రకాల ప్లాన్లు వేశారు కాని, ఓ నిర్ణయానికి రాలేక పోయారు

ఇంతలో ఫోన్ మోగింది రిసీవరు అందుకున్నాడు జయరాజ్ "హలో!" అన్నాడు

'మిస్టర్ గురూజీ కావాలి అవతలి నుండి గంభీరమైన కంఠం వినిపించింది

'మాట్లాడుతున్నాను

మదన్ ఫోన్ చేసి, మీ ప్రాబ్లమ్ చెప్పాడు మీ వూహ కరెక్ట్

ఏమిటది?

పంచశూలమే జోషీ

మీ కెలా తెలుసు?

ప్రొఫెషనల్ క్రిమినల్‌ని నేను ఇలాంటి టాప్ సీక్రెట్స్ తెలుసు కోవడమే నా వృత్తి

కాని, జోషీ ముక్కూ, కళ్ళూ వేరు ఇతని ముక్కూ, కళ్ళూ వేరు
ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నాడు మేకప్‌లో ఉన్నాడు అంతేకాదు– మరో టాప్ సీక్రేట్ చెప్పనా?"

ఏమిటది?'

"పాతికేళ్ళ పాటు అజ్ఞాతంలో ఉండి, పంచశూలమ్ అని మారుపేరు పెట్టుకుని, తన శత్రువుల్ని వేటాడ్డానికి హైద్రాబాదులో డేరా వేశాడు జోషీ"

"మీ రెవరు?"

"నా పేరు టైగర్."

"ఈ సందర్భంలో మీరు ఏం సహాయం చెయ్యగలరు?"

"పంచశూలమ్ అలియాస్ జోషీని మర్డర్ చేస్తాను.'

"మీ రే టెంత?" అడిగాడు గురూజీ.

"ఐదు కోట్లు."

"ఒక్క క్షణం." అని, రిసీవరు మూశాడు గురూజీ. విషయమంతా జయరాజ్‌కి చెప్పాడు. అతన్ని ఒప్పించాడు. మళ్ళీ రిసీవరులో "అడ్వాన్సు ఎంత కావాలి?" అని అడిగాడు.

నేను, మీరు ఈ వూరు విడిచి పెట్టి ఎక్కడికీ పోము అడ్వాన్సు అక్కర్లేదు

పని ఎప్పటికి పూర్తవుతుంది?

ఈ రోజుకు సరిగ్గా పదో రోజున అమావాస్య నాడు రాత్రి పది గంటలకు - గోల్కొండ కోటకు పది కిలో మీటర్లు వెనక్కి రండి ఐదు కోట్ల రూపాయలు ఒకే సారి తీసుకు రండి పంచశూలమ్ ఉర్ఫ్ జోషీ తల మీకు అప్పగిస్తాను

ఓ కే

ఖాయమేనా?

మేము చెప్పిన విధంగా చేసి మీరు అడిగిన డబ్బు మేమిస్తాము ఖాయం

అలా జరగలేదో మీ కుటుంబాన్ని కళ్లెదుట మీ భార్యలకు విధవరికం ఖాయం అని ఫోన్ పెట్టేశాడు టైగర్

అతని చివరి మాటలు విన్న సరికి గుండె గుబేలు మంది గురూజీకి!!!

47

రాత్రి తొమ్మిది గంటలైంది

టి వి పెట్టుకుని కూర్చుంది పరిమళ

ప్రస్తుతం లోకమంతా క్రైమ్‌తో నిండి పోయింది డిటెక్టివ్ పత్రికలు, క్రైమ్ నవలలు, హార్రర్ పిక్చర్స్, వార్ న్యూస్‌లు, వంచన్స్‌తో కూడిన డ్రామాలు - ఏది చూసినా, ఎక్కడ చూసినా హత్య, రక్తపాతం, ప్రతీకారం అంతా క్రైమే! అన్నీ భయంకర దృశ్యాలే!! బీభత్స కరమైన సంఘటనలే!!!

నాటకం వస్తోంది టి వి లో పాత పగను మనసులో పెట్టుకుని ఓ రాక్షసుడు తన శత్రువులందరినీ వరుసగా చంపుతున్నాడు ఆ దృశ్యాన్ని చూడలేక పోయింది టి వి ఆపు జేసింది పరిమళ

ఇంతలో ఫోన్ మోగింది, రిసీవరు అందుకుంది హలో? అంది





శ్రీ మాదాల రంగారావుకి విజయలక్ష్మి స్మారక అవార్డు

1988 సంవత్సరమునకుగాను ప్రతిష్ఠాకరమైన విజయలక్ష్మి స్మారక అవార్డుకు విప్లవ సినిమాల నిర్మాత, నటుడు శ్రీ మాదాల రంగారావును ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ అధ్యక్షుడు డా సుంకర బలరాం తెలియజేస్తున్నారు.

శ్రీ మాదాల పోస్ట్ గ్రాడ్యుయేట్, రైతు కుటుంబం నుంచి వచ్చారు విద్యార్థి దశ నుంచే అయన వామపక్ష ఉద్యమం వైపు ఆకర్షితులైనారు సినిమారంగంలోకి ప్రవేశింపక మునుపు అనేక నాటకాలు వేసారు

శ్రీ మాదాల రంగారావుకి ఈ అవార్డును త్వరలో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే ఒక కార్యక్రమంలో అందజేస్తారు

పంచశూలమ్

మమ్మీ! ఎలా ఉన్నావ్?' అవతల నుండి మోహన్ కంఠం వినిపించింది

'ఎక్కడి నుండి మాట్లాడు తున్నావ్: మోహన్?' ఆతురతగా అడిగింది పరిమళ

బోంబే నుండి

నువ్వు మళ్ళీ ఫోనెందుకు చెయ్యలేదు?'

అమెరికా వెళ్ళాను, మమ్మీ! గొప్ప 'ఐ' స్పెషలిస్టును కలుసు కున్నాను మీనాక్షికి కళ్ళు పెడతానని చాలెంజ్ చేశాడు మీనాక్షిని తీసుకెళ్ళడానికి వచ్చాను "

హైద్రాబాదు ఎప్పుడొస్తున్నావ్?"

'పదకొండు గంటలకు ఫ్లైయిట్ ఉంది ఇంటికి వచ్చే సరికి రాత్రి ఒంటి గంట దాటి పోతుంది

ఇవ్వాళే వస్తున్నావా?' సంతోషంగా అడిగింది పరిమళ

'యస్ మమ్మీ! డాడీని ఓ సారి పిలు

ఏదో అర్జంటు పనుందని మీ డాడీ, మీ మామయ్య గెస్ట్ హౌస్ కెళ్ళారు– సాయంకాలం ఆరు గంటలకి ఇంత వరకు రాలేదు '

'ఓ కే, మమ్మీ! గెస్ట్ హౌస్‌కి ఫోన్ చేసి, డాడీతో మాట్లాడుతాను నేను వచ్చే సరికి భోజనం రెడీ చేయించు అని, సమాధానానికి ఎదురు చూడకుండా – అవతలి వైపు రిసీవరు ఫోన్ మీద పెట్టేశాడు మోహన్

ఉత్సాహంగా సోఫాలోంచి లేచింది పరిమళ. నౌకర్లను, వంట మనిషిని పిలిచింది "మోహన్ వస్తున్నాడు అతని బెడ్‌రూమ్ శుభ్రం చెయ్యండి కొత్త దుప్పట్లు వెయ్యండి. ఫ్రిజ్‌లో ఆపిల్ జూసు, గ్రేప్ జూసు పెట్టండి. దొండకాయల వేపుడు అతనికి చాలా యిష్టం హోటల్ కెళ్ళి పాలకోవాలు కూడా తీసుకురండి. ఎవరూ పెరుగు వేసుకో వద్దు. అంతా అతనికి అట్టే పెట్టండి మీరు పడుకోవద్దు. అతను వచ్చేంత వరకు– ఒంటి గంట దాకా మేలుకొని ఉండండి." అని, రక– రకాల ఆజ్ఞలు జారీ చేసింది.

అంతా తమ –తమ పనుల మీద వెళ్ళగానే, హుషారుగా అటూ – యిటూ తిరగ నారంభించింది పరిమళ

ఇంతలో మళ్ళీ ఫోన్ మోగింది. రిసీవరు అందుకుంది గురూజీ గెస్ట్ హౌస్ నుండి భర్త ఫోన్ చేశాడనుకుంది "హలో! పరిమళా జయరాజ్ మాట్లాడుతున్నాను " అంది

నువ్వే మాట్లాడతావని నాకు తెలుసు ఆ నమ్మకంతోనే ఫోన్ చేశాను " అవతలి నుండి ఓ గంభీరమైన కంఠం వినిపించింది

ఉలిక్కి పడింది "ఎవరు కావాలి మీకు?జయరాజ్‌గారా?" అని అడిగింది

"కాదు. నువ్వే."

"మీ రెవరు?"

ఆ విషయం నా దగ్గరకు వచ్చిన తర్వాత తెలుస్తుంది నీకు

"మీ దగ్గర కెందుకు రావాలి నేను?'

'రావాలి వచ్చి తీరతావు

ఎందుకు?" విసుగ్గా ప్రశ్నించింది

'టాప్ సీక్రెట్ పరమ రహస్యం రహస్యాలు ఫోన్‌లో చెబితే రహస్యాలుగా దాగవు చెప్పడానికి అభ్యంతరం లేదు నాకు కాని, పాతికేళ్ళ క్రిందట మద్రాసులో సమాధి చేసిన నీ నగ్న జీవితం ఈ నాడు పదిమందికీ వెల్లడై పోతుంది. నీ భర్త జయరాజ్ దృష్టిలో మహా పతివ్రతగ పూజింప బడుతున్న నువ్వు

– పతితగా అపఖ్యాతి పాలవుతావు పెళ్ళి కాకుండానే మరొకడితో నీ కొక కొడుకు పుట్టాడని, ఆ పసికందును ఓ బిక్షగత్తె కిచ్చావని తెలిస్తే ప్రజలు నిన్ను అసహ్యించుకుంటారు బొంబాయి నుండి వస్తున్న నీ కొడుకు మోహన్ – నువ్వొక కులటవని తెలిశాక, నీ ముఖం మీద ఉమ్మి వేస్తాడు కనుక, అలాంటి విషయాలూ, రహస్యాలూ ఫోన్‌లో

మాట్లాడుకో కూడదు నీ అపవిత్ర మైన పాత చరిత్ర రహస్యంగా ఉండాలంటే, నీ మోహన్‌కి తల్లిగా బ్రతకాలనుకుంటే, పది రోజుల పాటు జయరాజ్‌తో కాపరం చెయ్య దలచుకుంటే – వెంటనే, ఇందిరా గాంధీ వీధిలోని 32వ నెంబరు బంగ్లాకు వచ్చి, నన్ను కలుసుకో లేదా, జోషీతో నువ్వు సాగించిన ప్రేమ కలాపాలు, భారత్ బ్యాంక్ దోపిడీ రహస్యాలు నీ యింటి గోడల మీద కెక్కుతాయి – పంచరంగుల సిరాలతో "

అవతలి వైపు దభాలున రిసీవరు ఫోన్ మీద పెట్టినట్లు పెద్ద శబ్దమయింది.

పరిమళ చెవిలో బాంబు పేలినట్లయింది

అదిరి పోయింది ముఖం పాలిపోయింది అవతలి నుండి వినిపించిన మాటలు ఒక్కొక్కటి గుర్తు చేసుకునే సరికి ఆపాద మస్తకం కంపించి పోయింది. గుండెలు దడ – దడ లాడాయి

రిసీవరు ఫోన్ మీద పెట్టింది కొన్ని క్షణాల పాటు శిలాప్రతిమలా ఉండి పోయింది

అంతలోనే ధైర్యాన్ని కూడ గట్టుకుంది మొండిగా తల ఎగరేసింది

గాద్రేజ్ బీరువా తెరిచింది రివాల్వర్ తీసుకుంది తన వ్యానిటీ బ్యాగ్‌లో పెట్టుకుంది

బట్టలు సవరించుకుని, బైటకు వచ్చింది పోర్టికోలోని ఫియెట్ కారులో కూర్చుని ఇంజన్ స్టార్ట్ చేసింది

ఇందిరా గాంధీ వీధిని వెదుక్కుంటూ బయలు దేరింది పరిమళ.

(ఇంకా ఉంది)

న్యాయపీఠం

బి. బి. రావు. ఎమ్.ఏ. ఎల్ఎల్.బి.

షాపు ఉద్యోగి డైరక్టుగా కోర్టులో దావా వెయ్యవచ్చును

ఆంధ్రప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టం (1966) లోని 2, 40, 41, సెక్షనులు మరియు పారిశ్రామిక వివాదాల చట్టములోని 2, 10, 15 సెక్షనుల ప్రకారం 1977లో విశాఖపట్నం జిల్లా మార్కెటింగ్ కో ఆపరేటివ్ సొసైటీ



కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచి రెండు చట్టముల మధ్య భేదము వున్నట్లు తీర్పు ఇచ్చారు. ఒక కార్మికుని ఉద్యోగం నుండి తొలగించినట్లయితే ఆ వివాదం షాపుల చట్టంలో 40, 41 సెక్షనులక్రిందకు వస్తుందని తీర్పులో పేర్కొన్నారు. ఒక కార్మికుని వివాదం విషయంలో యూనియన్ మద్దతు ఇచ్చిన పక్షంలో పారిశ్రామిక వివాదాల చట్టంలోని 10 సెక్షన్ క్రింద వివాదం పరిష్కరించవచ్చునా అన్న విషయం మీద ఫుల్ బెంచ్ అభిప్రాయం వ్యక్తం చేయలేదు. బృందావన్ హోటల్ కేసులో రెండవ ఫుల్ బెంచ్ ఈ వివాదం పారిశ్రామిక వివాదాల చట్టం (1947) క్రింద పరిష్కరించాలని, షాపుల చట్టం వర్తించదని తీర్పు చెప్పారు. ఈ రెండు ఫుల్ బెంచీల యొక్క తీర్పులు విరుద్ధంగా వుండటం వలన 1978లో డివిజన్ బెంచ్ ఐదురుగు జడ్జీల ఫుల్ బెంచ్ తీర్పు కావాలని కోరారు. ఐదుగురు జడ్జీల ఫుల్ బెంచ్ తీర్పులో ఈ రెండు బెంచీల తీర్పులు వేర్వేరు విషయాల మీద ఇచ్చినవి గనుక ఈ తీర్పులు పరస్పర విరుద్ధంగా లేవు అన్నారు. మొదటి ఫుల్ బెంచ్ తీర్పులో షాపు ఉద్యోగి తొలగించబడినపుడు అతని వివాదము యూనియన్ ద్వారా కోర్టుకు సమర్పించక పోయినచో ఆ వివాదం షాపుల చట్టం క్రిందకు వస్తుందని పేర్కొన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టంలోని 2-ఎ సెక్షన్ ప్రకారం ఒక ఉద్యోగి తొలగించబడినప్పుడు అతను స్వతంత్రంగా కోర్టులో దావా వెయ్యవచ్చును. ఈ వివాదమునకు యూనియన్ పార్టీ కానవసరంలేదు అని ఐదుగురు జడ్జీల ఫుల్ బెంచ్ అభిప్రాయ పడ్డారు. పారిశ్రామిక వివాదాల చట్టము 1.12.1965 నుండి అమలులోనికి వచ్చినది. షాపుల చట్టము 21-11-1966 నుండి అమలులోనికి వచ్చినది. కనుక పారిశ్రామిక వివాదాల చట్టములోని 2 ఎ సెక్షను ముందుగా అమలులో ఉన్నది. దుకాణముల చట్టము లోని 40, 41 సెక్షనులు షాపు ఉద్యోగి యొక్క హక్కును తొలగించలేదు. పారిశ్రామిక చట్టములోని 2-ఎ సెక్షన్ క్రింద ఉద్యోగి కోర్టుకు వెళ్లినప్పుడు దుకాణముల చట్టంలోని 41వ సెక్షన్ క్రింద ఉన్న హక్కును కోల్పోతాడు, అని తీర్పు చెప్పారు. ఐదుగురు జడ్జీల ఫుల్ బెంచ్ మొదటి ఫుల్ బెంచ్ యొక్క తీర్పును అంగీకరించలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునకు సంబంధించినంతవరకు దుకాణముల చట్టంలోని 40, 41 సెక్షనులు పారిశ్రామిక వివాదముల చట్టములోని 2-ఎ సెక్షన్‌ను తొలగించలేవు. కనుక ఒక షాపు ఉద్యోగి తొలగించబడినపుడు 2 ఎ సెక్షను క్రింద యూనియన్‌తో సంబంధం లేకుండా కోర్టులో దావా వెయ్యవచ్చును అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచ్ (ఐదుగురు జడ్జీలు) 1986లో తీర్పు చెప్పారు.

కొత్త శీర్షిక

ఆంధ్రసచిత్రవారపత్రిక

"న్యాయపీఠం" శీర్షిక క్రింద పాఠకుల సందేహాలకు సమాధానాలు ప్రారంభించ దలిచాము !

మీ ప్రశ్నలు క్లుప్తంగా - సూటిగా - సాధ్యమైనంత చిన్నవిగా వుండాలి. ఈ క్రింది కూపన్ నింపి మీ ప్రశ్నకి జతచేయాలి. ప్రశ్న క్రింద కూడా మీ పేరు, పూరిపేరూ రాయాలి- మీ పూర్తి చిరునామా, పిన్‌కోడ్ వెయ్యాలి. జవాబులు ఇవ్వదగిన ప్రశ్నలకు ప్రముఖ న్యాయవాది - న్యాయశాస్త్ర విషయాల గ్రంథకర్త అయిన - శ్రీ బి. బి. రావు - జవాబులు ఇస్తారు.

న్యాయపీఠం - ప్రశ్నోత్తరాలు

ప్రశ్న పంపినవారి పేరు..

చిరునామా..

- సం.

తిరిగివచ్చినవసంతం

పి. శైలజ

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు ఆరోజు కళకళలాడి పోతూంది కొత్త ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వస్తాడని ఆఫీసుస్టాఫ్ మెంబర్స్ అంతా కుతూహలంగా ఎదురుచూస్తున్నారు పది గంటలకు ఆఫీసు ముందు ఒక కారు వచ్చి ఆగింది అందులోనుండి కొత్త ఆఫీసరుగారు దిగారు ట్రాన్స్‌ఫర్ అయిపోయి వెళ్ళిపోయే పాత ఆఫీసరు చార్జి యివ్వడానికి సిద్ధంగా వున్నాడు

అతడు లోపలికి రాగానే చూసిన యు డి సి కస్తూరి "మన కొత్త ఆఫీసరు చాలా యంగ్‌గా వున్నాడుకదా ఆఫీసర్ అనగానే ముసలివాడనుకున్నాను అంది టైపిస్ట్ కరుణతో! కరుణ అవునని తల వూపబోతూ ఆఫీసర్‌ను పరిశీలనగా చూసి ఉలిక్కిపడింది అతను అతను భాస్కర్ నిజంగా భాస్కరేనా? కళ్ళప్పగించి చూడసాగింది కరుణ

మేనేజర్ స్టాఫ్ నంతా కొత్త ఆఫీసరుకు పరిచయంచెయ్యసాగాడు తనను పరిచయం చేస్తుండగా కరుణ దేహంలో వణుకు భాస్కర్ తనను గుర్తిస్తాడా?

కరుణ దగ్గరకు రాగానే అతడు కళ్ళజోడు తీసి ఐ సీ అన్నాడు కరుణను చూడగానే అతడి కళ్ళలో నూ ఆశ్చర్యం కనిపించింది

అతడు తన గదిలోకి వెళ్ళగానే కరుణ "హమ్మయ్య అనుకుని నిట్టూర్చింది అతడు తనను గుర్తించాడా లేదా? గుర్తించలేదేమో! అయినా ఒకే ఆఫీసులో వుంటే ఎప్పటికైనా గుర్తించకుండా వుంటాడా? భాస్కర్ తనపై ఆఫీసరుగా వస్తాడని తను యిలా ఉద్యోగం చెయ్యాల్సివస్తుందని కలలో కూడా ఊహించలేదు జీవితంలో తను చేసిన ఒకే ఒక అతిచిన్న పొరబాటుకు శిక్ష అనుభవిస్తూనే వుంది ఆ రోజంతా అన్యమనస్కంగానే గడిపింది

పాత ఆఫీసర్ వెళ్ళిపోతూ కొత్త ఆఫీసరు వచ్చిన సందర్భంగా కేంటిన్‌లో పార్టీవుంది పార్టీలో కూడా కరుణ అన్యమనస్కంగానే గడిపింది పార్టీలో భాస్కర్ తన సబార్డినేట్స్ అనే భేదంలేకుండా అందరితో సరదాగా కలిసిపోయాడు

కరుణ అదోలా వుండటాన్ని గమనించి "ఏమిటి కరుణా అదోలా వున్నావు? అనడిగింది కస్తూరి

తల నొప్పిగావుంది అంటూ సమాధానం చెప్పింది కరుణ

కరుణ కళ్ళముందు ఒక అందమైన వూహ! తను భాస్కర్‌ను అతడు కోరిన రోజే పెళ్ళిచేసుకుని వుంటే ఈనాడు అతని భార్యగా తన కెంత గౌరవం లభించి వుండేది కానీ తనకు అంత అదృష్టంలేదు కాదు తనే చేతులారా అదృష్టాన్ని కాలదన్నుకుందా? కానీ తన తప్పేంవుంది? తన పరిస్థితుల్లో ఏ ఆడపిల్ల వుండినా అలాగే చేసేది

పార్టీ అయిపోయేవరకు ముళ్ళమీద వున్నట్టు గడిపి యింటికి వచ్చేసింది

* * * * * * * *

ఆ రోజు కరుణ టైప్ చెసుకుంటుండగా 'అయ్యగారు పిలుస్తున్నారు' అంటూ వచ్చాడు ప్యూను

తడబడుతూనే ఆఫీసరు గదిలోకి అడుగు పెట్టింది

భాస్కర్ ఆమెను గమనించకుండానే ఆ రోజు డిస్పాచ్ చెయ్యాల్సిన లెటర్స్ గూర్చి చెబుతూ తప్పులు లేకుండా త్వరగా టైప్‌చేసి మేనేజరుగారికి యివ్వండి" అన్నాడు

'ఇందుకేనా పిలిపించింది మామూలుగా ఈ విషయాలన్నీ మేనేజరుగారే చూసుకుంటారు అనుకుంటూ తలవూపి వెళ్ళబోతుండగా కరుణా అన్న భాస్కర్ పిలుపు విని మీట నొక్కినట్టు ఆగిపోయింది

కరుణా నిన్ను ఈస్థితిలో యిలా చూస్తాననుకోలేదు నన్ను కాదన్నందుకు నాకంటె అన్నిట్లో అధికుడైన వ్యక్తిని పెళ్ళిచేసుకుని వుంటావనుకున్నాను

అతడి మాటలకు చివ్వున వెనుతిరిగి చూసింది కరుణ పెదవులు కోపంతో అదురుతున్నాయి కళ్ళలో నీళ్ళు తిరిగాయి

అదిచూసి బాధపడుతున్నట్టుగా కరుణా! నిన్ను అవమానించాలని నేను అలా అనలేదు పేరుముందు యింకా 'మిస్' అనివుంటె చూసి అలా అడిగాను" అన్నాడు

ఇది ఆఫీసు పర్సనల్ విషయాలకు తావులేదు నేనెలా వుంటే మీకు ఎందుకు? దయచేసి గతాన్ని తవ్వకండి అనేసి రివ్వున వెలుపలికి వచ్చేసింది

ఆమెను చూసిన కస్తూరి ఆశ్చర్యంగా అదేమిటి? నీ మొహం అలా అయిపోయిందేమిటి? మన కొత్త ఆఫీసరు ఏమయినా అన్నారా?' అనడిగింది

లేదు ఎలా వున్నాను?' అంటూ కళ్ళనీళ్ళను బలవంతంగా ఆపుకుంది

లెటర్స్ టైప్ చేస్తున్నా కరుణ చెవుల్లో నాకంటె అధికుడైన వ్యక్తిని పెళ్ళిచేసుకుని వుంటావనుకున్నాను అన్న భాస్కర్ మాటలు గింగురు మంటున్నాయి భాస్కర్ మగవాడు కాబట్టి తనను హేళనచేశాడు మనదేశంలో మగవాడికి ఒక న్యాయం ఆడదానికి ఒక న్యాయం ఆడపిల్లకు పీటలవరకు వచ్చిన పెళ్ళి ఆగిపోయినా, ఎవరినయినా తిరస్కరించినా జీవితాంతం కుమిలిపోతూ శిక్ష అనుభవించాలి అదే మగవాడి కయితే పీటలమీద పెళ్ళి చెడిపోయినా, పెళ్ళిమీద పెళ్ళి చేసుకున్నా, పెళ్ళిచూపుల పేరుతో ఎంతమంది ఆడపిల్లలను కాదన్నా అతనికి పెళ్ళవుతుంది యింకా ఎన్ని తరాలు ఇలా పురుషాధిక్యతతో సాగాలి?

లంచ్ అవర్‌లో కూడా కస్తూరితో సరిగా మాట్లాడలేదు ఆఫీసులో చేరాక కరుణకు కస్తూరి పరిచయమయ్యింది కస్తూరికి పెళ్ళయింది ఇద్దరు పిల్లలు వున్నారు కరుణకు మంచిస్నేహితురాలు కస్తూరి ఒక్కటే!

సాయంత్రం ఆఫీసయ్యాక కరుణను బలవంతంగా తన యింటికి లాక్కునివెళ్ళింది కస్తూరి

చిన్న యిల్లు ముచ్చటయిన సంసారం కస్తూరి భర్త యింకా ఆఫీసునుండి రాలేదు పిల్లలిద్దరూ స్కూల్‌నుండి వచ్చి కాఫీ, టిఫిన్ అయ్యాక ఆడుకోవడానికి వెళ్ళారు

వాళ్ళిద్దరు కూడా కాఫీ టిఫిన్ తీసుకున్నాక 'కరుణా నువ్వు ఈమధ్య ఆఫీసులో అదోలా వుంటున్నావు ఎంత అడిగినా చెప్పడంలేదు నన్ను

ఒక స్నేహితురాలిగా భావిస్తే నీ సమస్య ఏమిటో చెప్పు నాకు తోచిన సలహాయిస్తాను కానీ నువ్విలా వుంటే నాకేం బాగుండలేదు" అంది

కస్తూరి ఆప్యాయతకు చలించిపోయింది కరుణ కస్తూరీ నాకున్న ఒకే ఒక స్నేహితురాలివి నువ్వు నీతో చెప్పకూడని విషయాలుకాదు కానీ ఎవరితో చెప్పినా, నా బాధకు పరిష్కారంలేదు ఈ ఆఫీసులో నేను పనిచేస్తున్నంతకాలం ఈ బాధ అనుభవించాల్సిందే! అలా అని ఈ ఉద్యోగం వదలలేను ఇది వదిలితే యింట్లో నా పరిస్థితి యింకాహీనమయిపోతుంది

కరుణా . నీ బాధ ఏమిటో నాకు చెప్పవా? అనడిగింది కస్తూరి

ఎనిమిదేళ్ళకు పూర్వం ఆ రోజు భాస్కర్‌ను చూడగానే తన మనసు ఎలాపులకరించిందో ఈరోజూ అదే అనుభూతి

* * *

కరుణ మధ్య తరగతి కుటుంబంలో ఒకటే ఆడపిల్లగా పుట్టింది కరుణకు కుమార్ అనే అన్నయ్య వున్నాడు ఉన్నంతలో ఇద్దరు పిల్లల్ని గారాబంగా పెంచారు తల్లిదండ్రులు కరుణను బి ఎ వరకు చదివించారు తండ్రి ఆరోగ్యం బాగలేక కరుణ పెళ్ళి చెయ్యాలని పట్టుబట్టాడు కుమార్‌కు కరుణ బి ఎ చదువుతుండగానే పెళ్ళయింది పెళ్ళి అనగానే మధ్య తరగతి ఆడపిల్లలు ఎదుర్కొనే సమస్యలే కరుణకూ ఎదురయ్యాయి సంబంధాలు వస్తున్నాయి కరుణ అందం అందరికీ నచ్చుతోంది కానీ కరుణ తండ్రి ఇవ్వబోయే కట్నం మగపెళ్ళి వాళ్ళకు నచ్చడం లేదు తండ్రి ఆరోగ్యం రోజురోజుకు దిగజారి పోతూంది కరుణ పెళ్ళి గూర్చి ఆయనకు బెంగ ఏర్పడింది ఆ సమయంలో ఓ సంబంధం వచ్చింది అతడు ప్రభుత్వ ఆఫీసులో మేనేజరుగా పని చేస్తున్నాడు అందగాడు, ఆస్తి వుంది వాళ్ళకు అమ్మాయి నచ్చితే చాలు కట్నం గూర్చి పట్టింపు లేదు అతను పెళ్ళి చూపులకు వచ్చాడు

కరుణ, భాస్కర్‌లు పరస్పరం ఇష్టపడ్డారు కట్నం పట్టింపు లేనందు వలన పెళ్ళి నిశ్చయమయి పోయింది కరుణ అదృష్టాన్ని అందరూ పొగిడారు కరుణ వదిన శ్యామల కరుణను కాలు కింద పెట్టనివ్వనంత అపురూపంగా చూసేది కరుణ భాస్కర్ గూర్చి కలల్లో తేలిపోయేది ఆ సమయంలో పిడుగు లాంటి వార్త!? భాస్కర్ ప్రవర్తన మంచిది కాదని, అతడు స్త్రీ లోలుడని, వార్తలు తెలిసాయి కరుణ అన్నయ్య స్వయంగా వెళ్ళి కనుక్కున్నాడు ఆ వార్తలు నిజమే అని తెల్సుకుని వచ్చేశాడు అన్నీ వున్నా దుర్వ్యసనాలు వున్న వ్యక్తికి తన కూతుర్ని ఇవ్వడానికి అంగీకరించ లేదు కరుణ తండ్రి ఇరుగు, పొరుగు వారు అలాంటి అబ్బాయికి పిల్లనిచ్చి పెళ్ళి చేసే బదులు పెళ్ళి చెయ్యక పోవడమే ఉత్తమం అని సలహా ఇచ్చారు కరుణకు కూడా అతడి ప్రవర్తన మీద ఏవగింపు కలిగింది కరుణ పెళ్ళి ఆగి పోయింది తరువాత భాస్కర్ వాళ్ళు మధ్యవర్తి ద్వారా ఎన్నిసార్లు కబురు పెట్టించినా పెళ్ళికి కరుణ తండ్రి ససేమిరా అంగీకరించ లేదు అబ్బాయి ప్రవర్తన మంచిది కాదు కాబట్టి కట్నం కోరలేదు - అనే నింద కూడా వేశారు భాస్కర్ తల్లిదండ్రులపై

ఆ రోజు కరుణ స్నేహితురాలి ఇంటికి వెళ్ళి వస్తుండగా రోడ్డు పక్కగా స్కూటర్ ఆపి నిలుచుని వున్న భాస్కర్ కరుణా! మీతో కాస్త మాట్లాడాలి అన్నాడు గంభీరంగా

అసహ్యంగా చూస్తూ ఏం మాట్లాడాలి?" అంది అతడి మీద వున్న గౌరవం స్థానే జుగుప్స ఆమెలో!

మన పెళ్ళి విషయం ఒకసారి అన్నీ కుదిరిన తరువాత ఈ పెళ్ళి ఇష్టం లేదని అవమానపరచడం మర్యాదస్తుల లక్షణం కాదు అందరిలా మీకూ తలవంపులే నాకూ అవమానమే! అన్నీ కుదిరి వెడ్డింగ్ కార్డ్స్ వరకు వచ్చాక నన్నెందుకు కాదన్నారు? ఆవేశంగా అడిగాడు

మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు మా నాన్నగారు చెప్పి పంపారుగా మర్యాద గూర్చి మాట్లాడటానికి అర్హత వుండాలి కోపంగా అంది

కరుణా మీ నాన్నగారు నా ప్రవర్తన మంచిది కాదని విరమించుకున్నామని చెప్పి పంపారు నా ప్రవర్తనలో లోపం ఏమిటి? కరుణా నాకు వేరే అమ్మాయిలు దొరకరని నిన్ను ప్రాధేయ పడటం లేదు ఎన్నో సంబంధాలు చూశాను ఏ అమ్మాయి నచ్చలేదు మనస్ఫూర్తిగా నచ్చావు నువ్వు అందుకే నిన్ను కోరు కుంటున్నాను కరుణా మరొక్క సారి ఆలోచించు అన్నాడు

మీ ప్రవర్తనగూర్చి నా నోటితోనే చెప్పించకండి అదృష్టవంతురాలిని పెళ్ళికిముందే మీ స్త్రీ లోలత్వం తెలిసిపోయింది ప్రతి మగవాడు తన భార్య పురుషుని మొహం ఎరుగకుండా ఎంత



తిరిగి వచ్చిన వసంతం

పవిత్రంగా వుండాలనుకుంటాడో అలాగే ఆడపిల్ల కోరుకోవడం తప్పా? నే నెంత స్వచ్ఛంగా వున్నానో నా భర్త కూడా అంతే స్వచ్ఛంగా వుండాలని కోరుకుంటున్నాను కాబట్టి మీకు నాకు జతకుదరదు తీవ్రంగా అంది

అచేతనావస్థలో వున్నట్లుగా నిలిచిపోయాడు కరుణా అనుకున్నట్లు నేను స్త్రీలోలుడిని కాను. పరాయి స్త్రీ పట్ల జాలితో ఆమెను ఆదరిస్తున్నాను. నాకూ ఆమెకూ ఏ సంబంధం లేదు యింకా ఏదో అనబోతుండగా


'ఆహా! ఎంత సంస్కారం చెబుతున్నారు. ప్రతి వ గవాడూ స్త్రీ జాతిని ఉద్ధరిస్తున్నాననుకుంటూనే ఆమెను అధఃపాతాళానికి నెట్టివేస్తున్నాడు మీ మాటలు నమ్మి మోసపోవడానికి నేను వెర్రిదాన్ని కాను

"కరుణా నేను నిజం చెప్పినా మీరు నమ్మేస్థితిలో లేరు అలాగని నాకు మంచి అనిపించిన పని చెయ్యడం మానను ఈ లోకం ఏమనుకున్నా ఒక అమాయకురాలికి చేయూత నిస్తాను ... నన్ను కాదన్నా నీకు అన్నిట్లోకంటే అధికుడైన భర్త దొరకాలని కోరుకుంటున్నాను విష్ యూ ఆల్ దసక్సెస్" అనేసి వెళ్ళిపోయాడు

తరువాత కరుణ జీవితమే మారిపోయింది పెళ్ళి సంబంధాలు వస్తున్నాయి పోతున్నాయి. వాళ్ళు అడిగిన కట్నాలు వీళ్ళు యివ్వలేరు. వీళ్ళు యిచ్చే కట్నాలకు ఈకాలం పెళ్ళికొడుకులు రారు. అంతేకాక యింతకుముందు పెళ్ళిదాకా వచ్చి ఆగిపోయిన భాస్కర్ సంబంధం ఒక చరిత్ర అయిపోయింది. ఈ బాధతో సంవత్సరం తిరగకుండానే కరుణ తండ్రి చనిపోయాడు. తండ్రి చనిపోయాక వదిన శ్యామలది యింటిపెత్తనం అయిపోయింది పెళ్ళికాలేదని కరుణను విసుక్కునేది, సూటిపోటి మాటలు అనేది తల్లివున్నా ఏమీ చెయ్యలేని అశక్తురాలు అన్నయ్య వదిన మాటలకు ఎదురుచెప్పలేడు కట్నాలు యివ్వలేక పెళ్ళిసంబంధాలు చూడటం మానేశాడు కుమార్ టైప్ - షార్ట్‌హాండ్ నేర్చుకున్న కరుణ యధాలాపంగా అప్లయిచేసిన ఉద్యోగం వచ్చింది కరుణ సంపాదించే డబ్బుతో తన యింటికి కావలసిన వస్తువులు ఒక్కొక్కటే సమకూర్చుకున్నారు అన్నావదినలు కరుణను యింటిదాన్ని చెయ్యాలనే ఆలోచన వదిలేసారు అలాగే ఎనిమిది సంవత్సరాలు గడిచిపోయాయి కరుణ తల్లి కరుణ పెళ్ళి గూర్చి బెంగతో కన్ను మూసింది కరుణకు ముప్ఫయి ఏళ్ళుపైన వచ్చేశాయి అప్పటి అమాయకపు ఆలోచనలులేవు ఇన్ని ఏళ్ళలో తన చుట్టూవున్న ప్రపంచంలో చాలా మార్పువచ్చేసింది ఇప్పుడు ఆడపిల్లల పెళ్ళికి బంగారం, కట్నం, లాంఛనాలేకాక టీ వీ, ఫ్రిజ్‌లు తప్పనిసరిగా చోటుచేసుకుంటున్నాయి మధ్య తరగతి కుటుంబాలకు యిది అదనపుభారం ఇలాంటిస్థితిలో కరుణ పెళ్ళి ఎలా జరుగుతుంది? అందుకనే కన్యగానే మిగిలిపోయింది కరుణ.

* * *

"ఇప్పుడు చెప్పు కస్తూరీ...... నేను చేసింది తప్పా? నా భర్త మంచివాడు, శీలవంతుడు అయివుండాలని కోరుకోవడం తప్పంటావా? ఇదే తప్పు అయితే ఈ ఒక్కతప్పు చేసినందుకు జీవితమంతా కుమిలిపోయేంతటి శిక్ష అనుభవిస్తున్నాను. జీవితంలోనే అనుకుంటే ఆఫీసులో కూడా యితను నా ప్రత్యర్థిలాగ ఎదురయ్యాడు' అంది కరుణ ఆమె కళ్ళనుండి నీళ్ళు కారిపోతున్నాయి



శశాంక ఆర్ట్స్ వారి "తాతయ్య పెళ్ళి - మనవడి శోభనం"

దీర్ఘంగా నిట్టూర్చింది కస్తూరి ఎంత పిచ్చిపని చేసింది కరుణ చిన్నతనపు ఆవేశంలో, ఆశయాల వేడిలో భాస్కర్‌ను కాదంది కానీ నేటి ఆర్థిక పరిస్థితి ఎలావుంది? ఆడపిల్లల పెళ్ళిళ్ళు అంటే భయపడేలావుంది గొంతెమ్మ కోరికలు ఎక్కువయ్యాయి ఇలాంటిస్థితిలో కరుణ లాంటి ఆడపిల్లలకు పెళ్ళిచెయ్యడం సాధ్యమేనా?

కరుణా నా అభిప్రాయం ఏమిటంటే నువ్వు చాలా పొరబాటు చేశావనిపిస్తుంది మనకు యవ్వనంలో ఎన్నో ఆశలు ఆశయాలు వుంటాయి కానీ అవన్నీ నెరవేరాలికదా! నీ భర్త నీలాగే పవిత్రంగా వుండాలని నువ్వు కోరుకునే కోరికలో తప్పులేదు కానీ ఒక అభాగినికి చేయూత నిస్తున్నాను అనే భాస్కర్ గొప్పవాడుకాదా అందులోనూ అతడు నిన్నే కోరి చేసుకుంటాననేటప్పుడు తిరస్కరించావు ఇప్పుడు మీ అన్నయ్య నీ పెళ్ళి ఎందుకు చెయ్యలేదు? ఇన్నేళ్ళ నీ జీతమంతా ఏం చేశావు?

నవ్వింది కరుణ ఇన్నేళ్ళ జీతమా? ఇంకా ఎక్కడుంది? ఒక సంవత్సరం నా జీతంతో అన్నయ్య టీ వీ కొన్నాడు రెండేళ్ళ జీతంతో అన్నయ్య ఆఫీసుకు యిబ్బంది అవుతుందని రాజదూత్ కొనుక్కున్నాడు

ఇంకా మూడేళ్ళ నా జీతం, అరియర్సు అన్నయ్య ఆఫీసు లోను తీసుకుని మొత్తంతో యిల్లు కట్టుకున్నాడు. ఇప్పుడు చెప్పు అన్నయ్య నాకు కట్నం ఎలా యివ్వగలడు? ఎలా పెళ్ళిచెయ్యగలడు? వాళ్ళ యింటికి డబ్బు సంపాదించిపెట్టే యంత్రాన్ని నేను " అంది కళ్ళలో నీళ్ళు తిరుగుతుండగా

'ఎంత అమాయకురాలివి కరుణా. భాస్కర్‌ను కాదని ఎంత పొరబాటు చేశావో నీ కింకా అర్థం కాలేదా? నువ్వు యిప్పుడు చేసే చాకిరీ, పెళ్ళయిన తరువాత చేసివుంటే నీ యిల్లు, నీ పిల్లలు, నీ సంసారానికి చేశాను అనే తృప్తి వుండేదికదా!'

పోనీలే కస్తూరి నా జీవితంలో యిలా జరగాలని రాసివుంది ఎవరేం చెయ్యగలరు చాలా లేటు అయిపోయింది వదిన విసిరే విసుర్లు భరించడం కష్టం యిక వెళతాను అంటూ కస్తూరి వద్ద శెలవుతీసుకుంది

'నిజమే! మనదేశంలో చాలామంది కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతున్నందువలన నిశ్చింతగా బ్రతికేస్తున్నారు లేకపోతే లాజికల్‌గా ఆలోచిస్తే దాదాపు తొంభయితొమ్మిది శాతం మనుష్యులకు మనశ్శాంతి వుండదు' వెళ్ళిపోతున్న కరుణను చూస్తూ బాధగా అనుకుంది

* * * * * * *

కరుణ యింటికి వెళ్ళగానే అన్నయ్య కొడుకు మోహన్ అత్తయ్యా అమ్మ ఎదురింటికి వెళ్ళింది నేను ట్యూషనుకు వెళుతున్నాను.

"నువ్వు యింట్లోవుంటావుగా" అంటూ వెళ్ళి పోయాడు

ఎదురింట్లో వాళ్ళు అప్పుడప్పుడు వి. సి. ఆర్. అద్దెకు తెచ్చి సినిమాలు వేసుకుంటూ వుంటారు అలా వేసినప్పుడల్లా శ్యామల, శ్యామల కూతుర్లు రాధ యిద్దరూ వెళతారు. ఇప్పుడు కూడా అందుకే వెళ్ళింది శ్యామల

ఇంట్లోకి వెళ్ళగానే ఉస్సూరుమంది కరుణ ప్రాణం ఇంట్లో ఎవరూ లేరు తన గూర్చి పట్టించుకునేవాళ్ళేలేరు. అందరి దృష్టిలో తను ఒక యంత్రం. కొద్ది ఏళ్ళక్రితం యింటికి రాగానే ఆత్మీయమైన తల్లి ఆప్యాయత, పలకరింపు లయినావుండేవి. ఇప్పుడు అవీలేవు. తల్లి చనిపోయాక తను మరీ మరమనిషిలా అయి పోయింది ముప్పయి రెండేళ్ళవయసుకే తనను వయసుమళ్ళినదానిలా చూస్తుంది వదిన ఇకముందు జీవితమంతా యింతేనా? ఇలా అన్నయ్య యింట్లో ఒక కుర్చీలాగానో, సోఫాలాగానో వుండాల్సిందేనా? ఆ రోజు భాస్కర్‌ను కాదనకుండా అన్నీ కుదిరిపోయిన ఆ పెళ్ళి చేసుకునివుంటే . యిలా తన కీ వంటరితనం వుండేదా? తనకూ పిల్లలు వుండేవాళ్ళు తనూ తనకు తోడుగా భాస్కర్ ఎంత మధురంగా వుండేది జీవితం! తుళ్ళిపడ్డట్టుగా అయింది తనేమిటి? యిలా ఆలోచిస్తుంది ఇన్నేళ్ళతరువాత యిలా ఛ ఛ తనకు భాస్కర్ గూర్చి ఏమితెలుసు .. భాస్కర్‌కు పెళ్ళయిపోయివుంటుంది, పిల్లలు కూడా వుంటారు మగవాడికి యిన్ని ఏళ్ళవరకు పెళ్ళి కాకుండా వుంటుందా? భాస్కర్‌ను గూర్చి ఆలోచిస్తూ వుండిపోయింది

* * * * * * *

ఆఫీసులో కూర్చున్నాడన్నమాటేకానీ భాస్కర్ మనసంతా చిరాకుగావుంది నాలుగు రోజులుగా కరుణ జ్వరం అని లీవులెటర్ పంపింది ఆ రోజు నుండి కరుణను చూడాలనుకుంటున్నాడు. ఎలా చూడాలో తెలియక చిరాకు పెరిగిపోతూంది

ఈమధ్యకాలంలో భాస్కర్ – కరుణ లిద్దరికీ ఒకరి గూర్చి ఒకరికి పూర్తి వివరాలు తెలిసాయి కరుణలాగే భాస్కర్ పెళ్ళిచేసుకోలేదు. ఆఫీసులో అందరికీ అతనంటే యిష్టం ఏర్పడింది. భాస్కర్ ప్రవర్తన చూసి అలాంటి వ్యక్తిని కాదన్న కరుణ మూర్ఖత్వానికి జాలిపడేది కస్తూరి. అదేమాట కరుణతో కూడా అంది.

పెళ్ళిమీద సంతకాలకోసం భాస్కర్ దగ్గరకు వచ్చిన కస్తూరితో "కరుణకు ఎలావుందండి?" అనడిగాడు. కరుణకు, కస్తూరికి మంచి స్నేహం అని అతనికి తెలుసు.

భాస్కర్ మనసు తెలిసిన కస్తూరి "కరుణకు బాగానే వుందండి రేపో, ఎల్లుండో ఆఫీసుకు వస్తుంది. సర్. ... మీ పర్సనల్ విషయాలని మీరేమి



శత్రుఘ్నసిన్హా- మాధవిల 'వ్యవహారం' రసకందాయంలో పడిందట. సిన్హా తిరిగినన్నాళ్లు తిరిగాం యిక చాల్లే అన్నట్లు అంటీ ముట్టకుండా తిరుగు తుంటే మాధవి మాత్రం వదల్లేక పోతోందట.

ఇట్లా లాభం లేదనుకుంది కాబోలు ఒక కొత్త పద్ధతి కనిపెట్టిందట. అదేంటంటే... శత్రుసింధీ భార్య పూనమ్‌తో ఫ్రెండ్‌షిప్ చేసుకుంటోందట. ఆమె ద్వారా అయినా శత్రుకు చేరువవుదామని కాబోలు! ఇదేం వదల్లేని 'సంబంధ'మో మరి! పూనమ్ ఇందుకు ఎంతవరకు సహకరిస్తుందో వేచి చూడాలి.

అనుకోకపోతే ఒక చిన్న రిక్వెస్టు కరుణ నాకు అంతా చెప్పింది సర్ కరుణ గూర్చి అంత ఆరాటపడే మీరు ఆమె కెందుకు సహాయం చెయ్య కూడదు ఆమెను మీరు పెళ్ళిచేసుకుని ఆ నరకం నుండి ఎందుకు తప్పించకూడదు? అనడిగింది

భాస్కర్ ఆశ్చర్యపోతూ 'కరుణకు నామీద అసహ్యంలేదూ?" అనడిగాడు

"లేదు సర్ చిన్నతనంలో తెలిసీతెలియని వయసులో కరుణ పొరపాటుచేసి వుండొచ్చు కానీ యిప్పుడు అన్నా, వదినల మధ్య ఎంత నరకం అనుభవిస్తోందో .. ఆమెను మీరే కాపాడగలరు . యింకా వయసు ఎక్కువయి బాధపడే కంటే మీ జీవితాలకు పరిష్కారం చూడండిసార్. . ఎక్కువ మాట్లాడానని నామీద కోపం వద్దు క్షమించండి" అనేసి వెళ్ళిపోయింది

ఆలోచనలోపడ్డాడు భాస్కర్ ఎనిమిది ఏళ్ళకు పూర్వం తను కరుణను ఎంత యిష్టపడ్డాడు? పెళ్ళి యిక పదిహేను రోజులు వుంది లగ్నపత్రికలు ఆర్డర్ యివ్వాలనుకుంటుండగా వాళ్ళనుండి ఈ పెళ్ళి నిలిపివేసుకుంటున్నట్టుగా కబురు వచ్చింది తన ప్రవర్తన మంచిది కాదన్నారు తను అన్నపూర్ణకు చేయూత నిచ్చినమాట నిజమే! అయితే తా మిద్దరిమధ్య ఏ శారీరకసంబంధం లేదు ప్రేమించిన మగవాడు మోసంచెయ్యగా పసివాడితో ఈ లోకంలో మిగిలిపోయిన ఆమె పసిబిడ్డతో సహా ఆత్మహత్య చేసుకోబోతున్న తరుణంలో తన కంటబడింది. ఆ రోజు ఆమెను ఆత్మహత్యా ప్రయత్నం నుండి కాపాడి వారిద్దరి పోషణభారాన్ని వహిస్తానని మాట యిచ్చాడు. అలాగే చేశాడు. ఇప్పుడూ చేస్తున్నాడు. అన్నపూర్ణకూడా టైలరింగ్ నేర్చుకుని చిన్న టైలరింగ్‌షాపు పెట్టుకుంది గౌరవంగా జీవిస్తోంది. బాబు చదువుకోసం అప్పుడప్పుడు తను డబ్బు సహాయం చేస్తుంటాడు కానీ తా మిద్దరిమధ్య యిక ఏ సంబంధంలేదు అయినా ఈ లోకం వూరుకోదుగా తనకు తోచిన సంబంధం అంటగట్టి తృప్తి పడింది ఈ లోకం నిందలకు తను ఏరోజూ భయపడలేదు తన భార్య తనను అర్థం చేసుకుంటే చాలనుకున్నాడు కానీ అక్కడే గట్టి దెబ్బతగిలింది కరుణ కాదన్నాక. పీటల వరకు వచ్చినట్టయిన పెళ్ళి నిలిచిపోయాక తరువాత పెళ్ళిచేసుకోవాలనిపించలేదు ఆ బెంగతోనే అమ్మా, నాన్న కన్ను మూసారు అలాగే యిన్ని ఏళ్ళు గడిపేసాడు తన వయస్సు యిప్పుడు ముప్పయి ఆరేళ్ళు ఒకోసారి వంటరితనంగా అనిపిస్తుంది తనకోసం ఎదురుచూసే భార్య పిల్లలు . కావాలనిపిస్తుంది ఎటూ తోచక అయోమయంగా వున్న ఈ స్థితిలో కరుణ మళ్ళీ కనిపించడం చిన్నప్పటి అహంపోయి మనసువెదగడం. . కరుణకు యింకా పెళ్ళికాకపోవడం .కస్తూరి అన్నట్టు తను 'కరుణను ఎందుకు పెళ్ళిచేసుకో కూడదు?" ఆలోచిస్తూ వుండిపోయాడు.

* * * * * * * *

ఆరోజుతో జ్వరం పూర్తిగా తగ్గిపోయింది ఆ రోజే తలస్నానంచేసి కాస్త అన్నం తింది కరుణ మరునాడు ఆఫీసుకువెళ్ళాలనుకుంది జ్వరంతో వున్నా వదిన అనే మాటలు సూదుల్లా గుచ్చు కుంటున్నాయి కరుణకు. ఇలాంటి వాతావరణంలో ఎన్నిరోజులు. . ఎలావుండాలి? ఆలోచిస్తున్న కరుణ దగ్గరకు వచ్చి "మీ ఆఫీసరట.... నిన్ను చూడటానికి వచ్చాడు ముందుగదిలో కూర్చుని వున్నాడు" అని చెప్పింది శ్యామల.

ఆఫీసర్ అనగానే దిగ్గునలేచింది కరుణ. భాస్కర్ భాస్కర్.. వచ్చాడా? ఎందుకూ? కంగారుగా ముందుగదిలోకి వచ్చింది



తిరిగి వచ్చిన వసంతం

ఆమెను చూసిన భాస్కర్ [illegible] ఎనిమిదేళ్ళకు పూర్వం [illegible] అమాయకంగా వుండేది కరుణ [illegible] తిరుగుతున్న వయసుతో పాటు [illegible] మనిషిలా [illegible] పెద్దదానిలా అనిపిస్తోంది [illegible] కరుణా యిలా చేశావు [illegible] యిప్పటివరకు [illegible] ఆలోచనలనుండి [illegible]

జ్వరం [illegible] కరుణా! అనడిగాడు

బాగానేవుంది [illegible] వదిన యితడు [illegible] లేదు ఆఫీసనే అనుకుంది

'మరి [illegible]? నీతో ఆఫీసువిషయాలు [illegible]

ఒక్క క్షణం ఆశ్చర్యంగా [illegible] 'అయిదు నిముషాల్లో [illegible] వుండండి అంటూ లోపలికి వెళ్ళి గబగబా చీరమార్చుకుని, తల దువ్వుకుని

ఆఫీసు విషయాలు మాట్లాడాలి మా ఆఫీసరు గారితో వెళుతున్నాను ఇప్పుడే వచ్చేస్తాను అని శ్యామలతో చెప్పి బయలుదేరింది

* * * * * * * * *

కారు అతడు డ్రైవ్ చేస్తుండగా అతనిపక్కన కూర్చుని వెళ్ళడం ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది కరుణకు.

"కరుణా . ఆఫీసు విషయాలు మాట్లాడాలని కాదు మన విషయం మాట్లాడాలనే పిలిచాను

మన విషయమా?

అవును కరుణా ఈమధ్య నాకు యింట్లో [illegible] అనిపిస్తోంది నాకోసం ఎదురుచూసే [illegible] అనిపిస్తోంది నువ్వు పెళ్ళి వద్దన్నాక ఎవరినీ చేసుకోవాలనిపించలేదు చెప్పు కరుణా [illegible] నువ్వు నాకు తోడుకాగలవా?

కరుణలో కూడా ఏదో ఉద్వేగం ఎన్ని ఏళ్ళు గడిచిపోయాయి? ఏనాడో అతని భార్య నవ్వా [illegible] అయినా యిన్నేళ్ళు ఎదురుచూసి నట్టుగా ఎవరినీ పెళ్ళిచేసుకోలేదు అది తన అదృష్టం అతడు అన్నట్టుగా యిప్పటికయినా [illegible]?

'చెప్పు కరుణా నీకు నామీద యింకా అనుమానమా? మీరంతా అనుకున్నట్టు నేను స్త్రీలోలుడిని కాను కరుణా అన్నపూర్ణకు నాకు మధ్య మీరు వూహించేటంత నీచమయిన సంబంధం లేదు కేవలం ఆమెకు సహాయం చేశాను చేస్తున్నాను ముందు జీవితంలో కూడా చేస్తాను మనిషిగా యింకొక మనిషికి సహాయం చేస్తే తప్పంటావా కరుణా అవిడది కాబట్టి అన్నపూర్ణకు నాకూ సంబంధం అంటగట్టింది ఈలోకం అదే ఒక మగవాడికి నేను చేయూత నిచ్చివుంటే విశాలహృదయుడు అని బిరుదు యిచ్చేది ఈలోకం చెప్పుకరుణా ఒకమగవాడు చెడిపోయిన ఒక స్త్రీకి చేయూతనిస్తే వారిమధ్య శారీరకసంబంధం తప్పనిసరిగా వుండాలా? ఆవేశంగా అడుగుతున్నాడు భాస్కర్

ప్లీజ్ ఆపండి. మీరు నాకు ఏ సంజాయిషీలు యివ్వనక్కర్లేదు.. అవన్నీ ఏనాడో ఎపుడో దాటిపోయాను

అంటే యింకా నామీద అసహ్యమేనా నన్ను నమ్మలేవా?'

కాదు కాదు యిప్పుడు మీముందున్న మీరూహించే కరుణకాదు భాస్కర్ చిన్న తనంలో ఆవేశంలో ఆశయాల వేడిలో మిమ్మల్ని మూర్ఖంగా తిరస్కరించాను ఇన్ని సంవత్సరాలలో ప్రపంచాన్ని గూర్చి చాలా తెలుసుకున్నాను పైకి ఆప్యాయత నటిస్తూ లోపల విషం కుమ్మరించే చాలామంది మనుషులకంటే మీరెంతో మంచివారు మీరు యింకా పెళ్ళిచేసుకోకుండా వుండటం నా అదృష్టం అంతేకాదు నామీద మీకు యింకా అభిమానం వుండటం నేను అంత అవమానం చేసినా నన్ను క్షమించడం నా అదృష్టంకాదూ

'కరుణా సంతోషంతో ఉక్కిరిబిక్కిరవుతూ అయితే పెళ్ళికి నువ్వు ఒప్పుకున్నట్లేనా? అనడిగాడు

నేను ఒప్పుకోవడం ఏమిటి? మీకు నాకు నిశ్చితార్థం జరిగిన రోజే మన పెళ్ళి స్వర్గంలో జరిగిపోయింది ఇన్నేళ్ళు ఏదో అవాంతరం వచ్చి విడిపోయాము అంతే'

ఓహ్ నే నెంత అదృష్టవంతుడిని ఆలస్యంగా అయినా అమృతం దొరికింది కరుణ చెయ్యిపట్టుకున్నాడు

మౌనంగా అతనిచేతిలో తన చేతిని ఉంచింది కరుణ "తన మూర్ఖత్వం వలన జీవితంలో అన్నీ పోగొట్టుకుంది అని బాధపడేది ఆలస్యంగా అయినా తిరిగి తన జీవితంలో వసంతం ప్రవేశించింది" అనుకుంది తృప్తిగా ●

సీరియల్



సూపర్ గర్ల్

వింజమూరి విజయ శాంభవి

(గత సంచిక తరువాయి)

ధర్మరాజ్ కళ్ళు కార్తిని చూడగానే ఎర్రబడ్డాయి! పెదవులు బిగుసుకున్నాయి! ముక్కు పుటాలు ఉబ్బినాయి!

ఒకే ఒక్క క్షణం మాత్రమే అతడిలో ఈ మార్పు! మరుక్షణం ఎప్పటిలా ప్రసన్నంగా అయింది అతడి మొహం! పెదవుల మీద అతిసహజంగా కనిపిస్తున్న చిరునవ్వు!

కార్తి ఆశ్చర్య పోయింది! ఒకే ఒక్క క్షణంలో వూసరవెల్లిలా మొహంలో రంగు భావాలు మార్చిన అతన్ని చూసి! మొదట ఆమె గుండె ఝల్లుమంది! తడబడిం దామె! కానీ, ఆమెలో నూ అది క్షణికం మాత్రమే! చిరునవ్వు మొహం పెట్టింది కార్తి!

"ఏమ్మా ఇలా వచ్చావు? ఏం తోచటంలేదేమిటి? అన్నాడు అతడి పెదవుల మీది చిరునవ్వు ఎంత సహజంగా వుందీ అంటే అతడి కంఠంలో ధ్వనించిన ఆత్మీయత ఎంత గొప్పగా వుందీ అంటే కార్తికి తన చెవులమీద వాటి వినికిడి శక్తిమీద తనకే అనుమానం వచ్చింది! ఇతని మాటల్నేనా తను కొద్ది క్షణాల క్రితం విందీ?

చప్పున తేరుకుంటూ అంది కార్తి "అవును అంకుల్! ఏం తోచటం లేదు! బోర్‌గా వుంది! మీరు కనిపిస్తారేమో కబుర్లు చెబుదామని ఇలా వచ్చాను! ఇప్పుడే నేను వచ్చి క్షణం అయినా కాలేదు నోటికి వచ్చినట్టు మాట్లాడేసింది కార్తి!

"మంచి పని చేశావమ్మా అదే చిరునవ్వుతో అన్నాడు ధర్మరాజ్!

"పద ! నీ రూమ్‌లో కూర్చుని కబుర్లు చెప్పుకుందాం !

ఉలిక్కిపడింది కార్తి! ఆమెకి అర్థమైంది! ఇక ఇతడు తనని క్షణం కూడా వదిలిపెట్టడు!

అబ్బే! ఫరవాలేదు అంకుల్! మీకేదయినా పని వుందేమో " కార్తి ఖంగారుని అణచుకుంటూ అనబోయింది!

"అబ్బే! అదేం లేదు! ప్రస్తుతం నాకు వున్న పని నా నెత్తిన వున్న బాధ్యత నిన్ను పంపివెయ్యటమే ఆ మాటల్లో ద్వంద్వార్థాన్ని గ్రహించిన కార్తి గుండె ఝల్లుమంది!

ధర్మరాజ్ ఆమెని వదిలి పెట్టలేదు! ఆమెతో క్రిందకి వచ్చి రూమ్‌లో కబుర్లు చెబుతూ కూర్చున్నాడు! అతడి మాటలు వింటూ అనుకుంది కార్తి "మేకవన్నె పులి"!

ఎలా ఈ దుర్మార్గుడి చేతిలో నుండి బయట పడటం? ఇప్పుడో ఇంకాసేపట్లోనో రాణి సూట్‌కేస్‌ని గురించి అడుగుతాడు తనని! అప్పుడు చూపిస్తాడు తన విశ్వరూపాన్ని! ఎలా? ఆలోచిస్తూనే కార్తి ధర్మరాజ్‌తో పాలపీకల పరిశ్రమ దగ్గర్నుండి పొలిటిక్స్ దాకా అనర్గళంగా మాట్లాడుతోంది!

నటిస్తున్నారు! ఇద్దరూ నటిస్తున్నారు! ఆ విషయం ఇద్దరికీ తెలుసు!

ఎదురుగా వున్న ఎరమీదకి సమయం సందు చూసి లంఘించి నంజుకోవాలని చూసే మేనీటర్‌లా కనిపిస్తున్నాడు కార్తికి ధర్మరాజ్

తను కనురెప్ప ఏమారిస్తే మోసం చేసి పారిపోవడానికి సిద్ధంగా వున్న లేడిపిల్లలా కనిపిస్తోంది ధర్మరాజ్ కంటికి కార్తి!

మనసుల్లో కల్మషం లేనట్టు ఒకరి మీద ఒకరికి ఎంతో గౌరవం అభిమానం వున్నట్టు అమోఘంగా నటిస్తున్నారు ఇద్దరూ! దర్మరాజ్ కార్తితో కలసి భోంచేశాడు! కార్తి నిశ్చింతగా భోం చేసింది వీళ్ళకి తనతో ఇంకా అవసరం తీరిపోలేదు! ఇంతలో తనకేదో అపకారం తలపెట్టరని ఆమెకి తెలుసు!

తాపీగా ఇప్పట్లో అక్కడ్నుంచి కదిలే ఉద్దేశ్యం తనకి లేదన్నట్టు అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికను గురించి మాట్లాడుతూ కూర్చున్న దర్మరాజ్ బయటి నుండి ఎవరో పిలవడంతో తప్పనిసరి అన్నట్టు లేచి వెళ్ళాడు!

మెల్లగా కిటికీ దగ్గరికి లేచి వెళ్ళింది కార్తి! ఇద్దరూ సంజ్ఞలు చేసుకోవటం ఆ వ్యక్తి బయటికి వెళ్ళి పోవటం ధర్మరాజ్ మేడమీదికి వెళ్ళట గుర్తించింది కార్తి! అప్పుడు చిక్కిందామెకి ఒ అవకాశం! ఇందాకటి నుంచి తనలో రూపు దిద్దుకుంటున్న ఆలోచనకి తుది రూపం ఇచ్చే ప్రయత్నంలో పడింది కార్తి!

ఈ దుర్మార్గుల నుండి తను బయటపడటమే గాదు వీళ్ళని ఈ ఇంట్లోనే శాశ్వత సమాధి చేసెయ్యాలి! ఆ ప్రయత్నంలో తన ప్రాణాలు పోయినా ఫరవాలేదు! ఈ రాక్షసులు మాత్రం బ్రతకడానికి వీల్లేదు! ఆ రహస్యాలు మాత్రం వీళ్ళ చేతిలో పడకూడదు! అక్కడేవున్న తన ఏర్‌బాగ్ దగ్గరికి పరుగెత్తింది కార్తి! నల్లని ఆ ఏర్ బాగ్ సంజయ్‌ది గ్రనేడ్స్ టైంబాంబ్స్ వున్న ఆ బాగ్‌ని ఎందుకైనా మంచిదని తన వెంట తెచ్చుకున్న ఆమె బాగ్‌లో పైన తన దుస్తులు పెట్టింది! పైపైన చెక్ చేసి వదిలేశారో, లేక మరి దాన్ని గురించి పట్టించుకోలేదో గాని ఆమెతో పాటే దాన్నీ ఆ రూమ్‌లో పడేశారు శంకర్ బృందం!

ఓ రెండు టైంబాంబ్స్ అందుకుంది కార్తి! మరో పది నిముషాల వ్యవధిలో పేలిపొయ్యేలా వాటిని సెట్ చేసి ఒకటి ఆ గదిలో బెడ్ క్రింద పెట్టింది! మరొక దాన్ని తెచ్చి బయటి హాల్లో సోఫా క్రింద పెట్టింది! ఇక క్షణం ఆలస్యం చెయ్యలేదామె! రూమ్‌లోకి పరుగెత్తి తన హేండ్‌బేగ్‌ని మాత్రం తీసుకుని బయటికి వచ్చింది!

సరిగ్గా అదే సమయంలో దర్మరాజ్ పైనుండి రావడం ఒక్కసారి జరిగింది! అతడ్ని చూసి సర్పదష్టలా ఆగిపోయింది కార్తి! ఆమెని ఆమె చేతిలోని హేండ్‌బాగ్‌ని చూసి విషయం గ్రహించిన ధర్మరాజ్ నవ్వాడు!

"వెళ్ళిపోతున్నావన్న మాట? మళ్ళీ నవ్వాడు అతడు! "నాకు తెలుసు శంకర్ మాటలు అబద్ధంకావు! ఒక్క క్షణం నీకు అవకాశం ఇచ్చినా ఇలాంటి ప్రయత్నం చేస్తావని ప్చ్ లాభం లేదు! అంత తేలిగ్గా నా పంజా నుండి తప్పించుకు పోలేవు!" అతడి నవ్వు ఒళ్ళు జలదరించేలా మేనీటర్ నవ్వులా క్రూరంగా వుంది!

ఎలా ఇప్పుడు? మెరుపు వేగంతో ఆలోచించ సాగింది కార్తి! అతడు ఒక్కో అడుగేసుకుంటూ వచ్చి సోఫాలో కూర్చున్నాడు! తాపీగా వెనక్కి

జరిగినకథ-23 : రాణికి సహాయం చేద్దామని కంకణం కట్టుకున్న కార్తికి అడుగడుగునా శత్రువుల ముఠాలు ఆటంకాలు కల్గిస్తుంటాయి. రోజ్ ద్వారా సమాచారం తెలుసుకొని కార్తిని వెతుకుతూ మద్రాసు చేరిన చైతన్య నిరాశకు గురవుతాడు. బావ అర్జున్ కళ్ళు గప్పి తప్పించుకుపోయిన కార్తి వేరే హోటల్‌లో దిగుతుంది. రాణి అత్తగారినంటూ ఒకావిడ వచ్చి ఆమె తాలూకు రెడ్ సూట్‌కేసును యివ్వమంటుంది. అద్ది పసిగట్టిన ఛండీరాజ్ అనే వ్యక్తి ఆమెను చంపి కార్తిని తీసుకు వెళ్తుండగా మరో ముఠా వ్యక్తి అతడ్ని హతమార్చి కార్తిని ఢిల్లీకి తీసుకువెళ్తాడు. ఆ ముఠా నాయకుడు తనను అంతం చేయాలని పథకం వేస్తున్న విషయాన్ని కార్తి తెలుసుకుంటుంది.

వాలాదు! కార్తి బయటికి వెళ్ళాలంటే అతడ్ని దాటుకుని వెళ్ళాలి! అతడి చేతిలో నల్లగా నిగ నిగలాడుతున్న రివాల్వర్ ప్రత్యక్షమైంది మళ్ళీ నవ్వాడతను!

కార్తి అక్కసుగా అనేసింది "దుర్మార్గుడా నన్ను వెళ్ళనీ మర్యాదగా లేదంటావా అంకుల్ చైతన్య మిమ్మల్ని పగబట్టిన త్రాచులా వెదుక్కుంటూ వస్తాడు"

బెదిరింపుగా వున్న కార్తి మాటలకి తాపీగా నవ్వాడతడు!

"చూడు నిన్ను వదిలేయడానికి నాకెలాంటి అభ్యంతరమూ లేదు! ఇందాక విన్న నా మాటలు మర్చిపో! ఇప్పుడు ఆ ఉద్దేశ్యం మార్చుకున్నాను నేను! ఈ క్షణమే నిన్ను వదిలేస్తున్నాను! నీ ఇష్టం వచ్చిన దగ్గరికి వెళ్ళిపోవచ్చు! యు ఆర్ ఫ్రీ " అన్నాడతను!

నమ్మలేనట్టు త్రాచుపాము కళ్ళలా మెరుస్తున్న అతడి కళ్ళలోకి చూసిందీ కార్తి!

"సో ఒక్క షరతు!" అన్నాడతడు "బుద్ధిగా ఆ సూట్‌కేస్ అడ్రస్ చెప్పి వెళ్ళు !"

అర్థమైంది అతడి ప్లాన్ కార్తికి! ఆ రహస్యం తన నుండి బయటపడిన మరుక్షణం ఈ రాక్షసుడు తనని నిర్దాక్షిణ్యంగా కాల్చేస్తాడు! ఈ ఆలోచన రావటంతో కోపంతో ఆవేశంతో అదిరాయి కార్తి ముక్కుపుటాలు! ఆగ్రహాన్ని అణచుకోలేని ఆమె తన హాండ్‌బేగ్‌ని విసిరింది అతని మొహం కేసి!

ఇలాంటి పనేదో కార్తి చెయ్యబోతోందని ఆమె మొహం చూసి క్షణం ముందే అనుమానించిన ధర్మరాజ్ చప్పున ప్రక్కకి తొలిగాడు! గిరికీలు తిరుగుతూ వెళ్ళి అంతకు ముందు అతడు కూర్చున్న దగ్గరపడిందా బ్యాగ్!

బిగ్గరగా నవ్వాడు ధర్మరాజ్ "నీ పొగరు అణచడం ఎలాగో నాకు తెలుసు " అతడి మొహం ఎర్రబడి పోయింది! ముక్కుపుటాలు పెద్దవై అదరసాగాయి!

రివాల్వర్‌ని కార్తి కేసి ఎయిమ్ చేశాడు! భయపడలేదు కార్తి! చప్పున ముందుకు ఒంగి తనకి అందుబాటులో వున్న టీపాయ్ మీది ఖాళీ ట్రేని అందుకుని అతడి మీదకి విసిరేసింది

"యు లిటిల్ డెవిల్ " ఈ సారి ట్రే బారి నుండి తప్పించుకోలేని ధర్మరాజ్ బిగ్గరగా అరుస్తూ లేచాడు!

కార్తి ఆగలేదు! సివంగిలా దూసుకువచ్చి అతడి మీదకి దూకింది! ధర్మరాజ్‌కి ఆమెని కాల్చిపారెయ్యటం చిటికెలో పని! కానీ ఆమెతో అతడి అవసరం అసలు ఇంకా తీరనేలేదు! అందుకే అతడు రివాల్వర్ చూపించి ఆమెని బెదిరించాలని చూశాడు!

ఇక లాభం లేదని కార్తి కోపంతో నిజంగా డెవిల్‌లా తయారయిందని గ్రహించిన అతడు రివాల్వర్ బట్‌తో బలంగా పొడిచాడు ఆమె తలమీద! కానీ అది గురితప్పి ఆమె భుజం మీద పడింది! భుజం వూడివచ్చిన బాధతో కెవ్వుమంది కార్తి! ఆమె కళ్ళు పచ్చబడి పోయినట్టు అనిపించింది కానీ, నిగ్రహించుకుంది కార్తి! అంత బాధనీ ఓర్చుకుంది!

ఫెడీ ఫెడీ మని తలతో అతడి భుజం మీద పొడవసాగింది! అదే క్షణంలో ఆమె చేతులు అతడి చేతిలోని రివాల్వర్‌ని లాక్కున్నాయి బలవంతంగా!

'యూ బిచ్ నిన్ను ఇక ఉపేక్షించ గూడదు ! ఆమె తలపొట్టకి గద్దం అదిరిపోగా బాధని బలవంతాన ఓర్చుకుంటూ పళ్ళు పటపట కొరుకుతూ ఆమె జుట్టు పట్టుకున్నాడు ధర్మరాజ్!


ఈడ్చిపెట్టి ఆమెని సోఫాలోకి నెట్టాలని చూస్తున్నాడతను! కార్తి జంకలేదు! అతడ్ని వదల లేదు! మోకాలు మడిచి అతడి పొట్టలో కుమ్మింది! వికృతంగా అరిచాడు ధర్మరాజ్! ఆ వూపుకి ఇద్దరూ వెళ్ళి సోఫాలో పడ్డారు! మొదట ధర్మరాజ్ అతడిపైన కార్తి!

ఇక తను క్షణం ఆలస్యం చేస్తే ఆ పిల్ల రాక్షసిలా మారి తన రక్తం జుర్రేస్తుందన్నంత భయం కలిగింది ధర్మరాజ్‌కి! రెండు చేతులూ చాపి తన ఛాతీ మీద వున్న ఆమెకంఠాన్ని దొరకబుచ్చుకుని నులమసాగాడతను! కార్తికి వూపిరి అందటం

MJC మూర్తి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి

(డే-కం-రెసిడెన్షియల్ & కో-ఎడ్యుకేషన్)

ప్లాట్ నెం 123 124, ప్రశాంతినగర్, గోద్రెజ్ గొడౌన్ వెనుక, కూకట్‌పల్లి బస్ డిపో వద్ద, హైద్రాబాద్-37



—• మా స్వంత భవనము •—

రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సు నకు అడ్మిషన్లు ప్రారంభ మైనవి.
గ్రూపులు. M.P.C, BI.P.C, C.E.C, M.E.C, H.E.C.

ఉన్నత విద్యాప్రమాణాలతో సకల సౌకర్యములతో రూపు దిద్దుకున్న కాలేజి ఇది.

గమనిక:- రెగ్యులర్ సిలబస్ తో పాటు, ఉచితముగా EAMCET COACHING మరియు రివిజన్ తరగతులు నిర్వహించబడును. అప్లికేషన్లు మరియు PROSPEETUS 10/- BY M.O/D.D/BY CASH చెల్లించి పొందవచ్చును.. PRINCIPAL.G.V.S.MURTHY M.Com, M.B.A

మానేసింది! పెనుగులాడ సాగింది అతడి చేతుల్లో

వికృతంగా భయంకరంగా వున్న ధర్మరాజ్ మొహంలో రాక్షసానందం కనిపించింది ఆమె మొహంలోని బాధ చూసి "యూ డెవిల్! చావు. " అంటూ

విలవిల్లాడసాగింది కార్తి! అయితే అతడి వుద్దేశ్యం ఆమెని చంపడం ఎంతమాత్రమూ కాదు! అంత తెలివితక్కువ వాడేం కాదు ధర్మరాజ్!

కార్తితో అతడు తనని చంపెయ్య బోతున్నాడన్న భయాన్ని కలిగించి ప్రతిఘటించే శక్తిని ఆమె కోల్పోయిన వెంటనే ఆమెని స్పృహ తప్పించాలి! ఇదీ అతడి ప్లాన్!

కార్తి బలవంతాన బాధని ఓర్చుకుంది! రివాల్వర్‌ని బిగించి పట్టుకున్న ఆమె చేతులు హఠాత్తుగా పైకి లేచాయి! బలంగా దాని బట్‌తో అతడి నెత్తిన బాదెయ్య సాగింది! వూపిరి సైతం సరిగ్గా అందని ఆ స్థితిలో కూడా ఒంట్లోని బలాన్నంతా చేతుల్లోకి తెచ్చుకుందా అన్నట్టు అతడి తలని చితకబాదిచేయసాగిందామె!

ఓర్చుకో లేక పొయ్యాడు ధర్మరాజ్ ఆ బాధని! అతడి చేతులు . ఆమె మెడమీది పట్టు సడలి పొయ్యాయి!

వెర్రిగా అరిచాడు ధర్మరాజ్ .... వికృతంగా!

కార్తికి మరికాస్త పట్టు చిక్కింది! ఆమెకి తెలుసు మేడమీద వున్న అతడి మనుషులు ఏక్షణంలో నైనా ఈ గొడవకి క్రిందకి పరుగెత్తుకు వచ్చే ప్రమాదం వుందని.. వారు అలా వచ్చిన మరుక్షణం తనపని ఖాళీ అని! చావు ధైర్యం .... పట్టుదల వచ్చిందామెకి! మరింత బలంగా బాదవసాగింది అతని తలమీద!

రక్తపు ధారలు విరజిమ్ముతూండగా అతడు ఆఖరిసారిగా వెర్రిగా అరవడం స్పృహ కోల్పోవటం కార్తి అక్కడ్నుంచి బయట పడటం మేడమీది ధర్మరాజ్ మనుషులు ఆ హాల్లోకి వచ్చి పడటం ఒక్కసారి జరిగింది!

వారిలో శంకర్ లేడు! ధర్మరాజ్ మనుషుల్లో, అతి ముఖ్యుడైన సృజన్ హాల్లో కనబడిన దృశ్యం చూడగానే రాక్షసుడై పోయాడు !

"గుడ్ గాడ్! ఆ పిల్ల రాక్షసి పనేఇది! పరుగెత్తండి! పట్టుకోండి దాన్ని! ఏకీలుకాకీలు విరిచెయ్యండి!" అంటూ ముఖద్వారం కేసి పరుగెత్తాడు అతడు!

ముందుకి లాగివున్న ఆ తలుపులు బయట [తె]రిచియ పెట్టి బడ్డాయన్న విషయాన్ని గ్రహించి [ని]ర్ఘాంత పొయ్యాడు! అరక్షణం మాత్రమే అది ప్రక్కకి తిరిగి ఆ పాతకాలం నాటి హాలుకి వున్న పెద్ద కిటికీ దగ్గరికి పరుగెత్తాడు! మెయిన్‌గేటు వైపు పారిపోతూ కనిపించింది అతనికి కార్తి!

ఆలస్యం చెయ్యలేదతడు! తన చేతిలో వున్న రివాల్వర్‌ని ఆమె కాలికి ఎయిమ్ చేసి పేల్చాడు! ఆ గుండు కార్తి కాలికి రాచుకుంటూ పోయింది! తూలి



ముందుకి పడబోయి ఎలాగో నిగ్రహించుకుని నిలదొక్కుకుని పళ్ళ బిగువున బాధని భరిస్తూ అడుగులు ఆపకుండా పరుగెత్త సాగింది కార్తి!

ఆమె తన ఫైరింగ్ రేంజ్‌ని దాటి పోయిందని గ్రహించి కసిగా తలుపులు వైపు పరుగెత్తి దబదబ కాళ్ళ చేత వాటిని తన్నసాగాడతను! అతనికి సాయపడసాగారు అతని మిత్రులు! బలంగా వున్నాయి పాతకాలం నాటి ఆ బంగళా తలుపులు! అయినా సరే కేవలం బయట గడియ మాత్రమే పెట్టబడిన ఆ తలుపులు వారి ధాటికి వూడి రావటం తొందరగా జరగవచ్చు! సరిగ్గా అదేసమయంలో బయట

మెయిన్ గేటులో నుంచి బయటపడి నరుగుడు తోటకేసి పరుగు పెట్టబోతున్న కార్తిని ఎక్కడికో పని మీద వెళ్ళి అప్పుడే తన స్కూటర్ మీద తిరిగివస్తున్న శంకర్ చూడనే చూశాడామెని! చూస్తూనే గ్రహించేశాడు లోపల ఏదో గొడవ చేసి ఆమె తప్పించుకుని బయటపడిందని! పళ్ళు పటపట కొరికాడతను! వెంటనే దూసుకొచ్చింది అతని స్కూటర్ కార్తి మీదికి!

అతను అంత హఠాత్తుగా రాక్షసుడిలా అక్కడ ప్రత్యక్షమయ్యేసరికి సర్పద్రష్టలా ఆగిపోయింది కార్తి! అదీ ఒక్క క్షణం మాత్రమే మరుక్షణం ముందుకి పరుగెత్తబోయిందామె తెలివి తెచ్చుకొని అప్పటికే ఆలస్యమయి పోయింది! దూసుకొచ్చేసింది స్కూటర్ ఆమె మీదకి! అతను తనను స్కూటర్‌తో గుద్దెయ్యదలచుకున్నాడని అర్థం చేసుకున్న కార్తి ఛంగున ప్రక్కకి దూకబోయింది!

కానీ శంకర్ స్కూటర్ ఆమెని రాచుకుంటూ ముందుకు పోయింది! బోర్లాపడిపోయింది కార్తి! ఆమె తిరిగి లేచే లోపలే స్కూటర్‌ని వదిలేసి వచ్చి ఆమె మీద పడిపోయ్యాడు శంకర్?

"ఎక్కడికి పోతావే? మా బారి నుండి బయటపడటం నా కళ్ళు గప్పటం అంత తేలిక అనుకున్నావా "? కార్తి జుట్టు పట్టి పైకి లేవదీశాడతను!

అప్పుడే గమనించాడతను ఆమె చేతిలోని రివాల్వర్‌ని!

ధర్మరాజ్ రివాల్వర్‌గా కూడా పోల్చుకున్నాడు దాన్ని! కార్తి తమ బాస్‌ని దెబ్బ తీసి మరీ అతడి రివాల్వర్‌తో బయటపడిందన్న సత్యం గ్రహించాడతను అదే సమయంలో బంగళా లోపల తలుపులు బాదుతున్న తమ వాళ్ళ గోలని కూడా అతడి చెవులు ఆలకించాయి! ఒడుపుగా కార్తి చేతిలోని రివాల్వర్‌ని లాక్కోబోయాడతను!

అతని ప్రయత్నం సాగనీయలేదు కార్తి! కసిగా కొరికిందతని చేతిని! ఆమె పళ్ళు అతడి మణికట్టు దగ్గర దిగిపొయ్యి ఆ బాధకి కెవ్వుమన్నాడు శంకర్! పిడికిలి బిగించి గుద్దాడు ఆమె మొహం మీద! వెల్లకిలా పడిపోయింది కార్తి!

ఈ గొడవలో ఘర్షణలో రివాల్వర్ ట్రిగ్గర్‌ని అసంకల్పితంగా నొక్కిందామె చెయ్యి! రివ్వున బయటికి వచ్చిన గుండు అతడి తొడలో దిగబడింది! వికృతంగా అరిచాడు శంకర్! చతికిలబడిపోయాడు క్రింద! లేచి పారిపోబోయింది కార్తి! ఆమెని వదిలిపెట్టలేదు శంకర్!

ఆమె కాలుని చేజిక్కించుకుని ముందుకి లాగాడు! అతడి ఒళ్ళో వచ్చి పడింది కార్తి! ఆమె చేతిలోని రివాల్వర్ ఎగిరి దూరంగా పడిపోయింది! తన ఒళ్ళో వచ్చి పడిన కార్తిని అంత తేలిగ్గా లేవనీలేదు శంకర్! రెండు చేతులూ బిగించి ఆమె వీపు మీద బాదెయ్యసాగాడు! క్షణక్షణానికీ కార్తిలో శక్తి క్షీణించిపోతోంది!

అంతకు ముందు భుజానికి రివాల్వర్ గుండు చేసిన గాయం ధారాపాతంగా రక్తాన్ని స్రవిస్తోంది! అంతకు ముందే ధర్మరాజ్ చేతిలో బాగా దెబ్బతిన్న ఆమె అలసటతో ఆయాసంతో రొప్పుతూనే అతన్ని ప్రతిఘటిస్తోంది! మరో నిముషంపాటు శంకర్ చేతిలో వుంటే కార్తి స్పృహ కోల్పోయేదేమో ఇంతలో

"ధనేళ్ ధనేళ్ " మన్న భయంకరమైన చప్పుడుతో పేలిపోయాయి అంతక్రితం ఆమె బంగళాలో అమర్చిన టైమ్ బాంబులు!

ధణ ధణమన్న చప్పుడుతో కూలిపోవటం ప్రారంభించింది పాతకాలం నాటి ఆ బంగళా!

లోపలనుండి ధర్మరాజ్ అనుచరుల చావుకేకలు ఆర్తనాదాలూ భయంకరంగా వినిపించసాగాయి! అదిరిపొయ్యాడు శంకర్! జరిగినదేమిటో అర్థం చేసుకోవడానికి అయిదు నిముషాలు పట్టింది అతనికి! ఈ అవకాశం చాలు కార్తికి! ఒంట్లోని శక్తినంతా కూడగట్టుకుని అతడి చేతుల్లో నుండి ఆమె బయటపడటం లోపల ఇంకా బ్యాగ్‌లో వున్న గ్రనేడ్స్ అంటుకుని ప్రచండమైన శబ్దంతో పేలిపోవటం జరిగిందేమిటో ముందుకి పట్టించుకుని లేచి పారిపోవడానికి ప్రయత్నించిన శంకర్ మీద బంగళా తాలూకు పెద్ద కాంక్రీటు పెచ్చు ఒకటి ఎగురుకుంటూ వచ్చి పడటం వికృతమైన అరుపుతో అతడి ప్రాణాలు పోవటం ఒక్కసారే జరిగిపొయ్యాయి!

కార్తి వెనుదిరిగి చూడలేదు! శరీరంలోని శక్తినంతా కాళ్ళలోకి తెచ్చుకుని పరుగు సాగించిందామె! అలా ఆమె ఎంతసేపు పరుగెత్తిందో ఎంత దూరం పరుగెత్తిందో ఆమెకి తెలీదు! హఠాత్తుగా ఆమె కళ్ళు మసకబడిపొయ్యాయి! నీరసించిన శరీరం ఏ క్షణంలోనో స్పృహని కోల్పోయి నేలజారి పోవడానికి సిద్ధంగా వుంది!

అప్పుడు వినిపించిందామెకి. దూరం నుండి వస్తున్న ఏదో వెహికల్ శబ్దం! అటుగా పరుగెత్తాయి తడబడుతున్న ఆమె పాదాలు

"ప్లీజ్ హెల్ప్ మి నన్ను రక్షించండి " అరవబోయిందామె ఆమె నాలుక ఆమెకి సహకరించలేదు!

శక్తిని కోల్పోయిన ఆమె కాళ్ళు ఆమెకి సహకరించలేదు! తూలి ముందుకు పడిపోయింది కార్తి! సరిగ్గా అప్పుడే వచ్చి ఆగింది అక్కడ ఆ జీపు! చిరాగ్గా జీపులో నుండి దిగిన ఆ వ్యక్తి

'ఎవడో తాగుబోతు పడిపోయి వుంటాడు! వెధవ న్యూసెన్స్ ఈ తాగుబోతురాయుళ్ళకి యావజ్జీవ కారాగార శిక్ష విధించాలన్న కొత్త రూల్‌ని అమలులోకి తెస్తే బావుణ్ణు గవర్నమెంటు " చిరాగ్గా విసుగ్గా అనుకుంటూ వచ్చిన ఆ వ్యక్తి

కార్తి దగ్గరికి వచ్చి జీప్ హెడ్ లైట్ల వెలుగులో ముందుకి వంగి క్రింద పడివున్నది ఒక స్త్రీగా గుర్తించి ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూసి ఉలిక్కిపడి

" బేబీ " అన్నాడు!

అతని కంఠంలో ఆనందం ఆశ్చర్యం అపనమ్మకం పోటీపడ్డాయి! అప్పటికే కార్తి ఆ పిలుపుని అందుకోలేని విధంగా స్పృహని కోల్పోయింది!

ఆ వ్యక్తి ఎవరు?

(ఇంకా ఉంది)


అమెరికాలో ఉత్తమ ఇంజనీర్!

1989 సంవత్సరానికి ' ఉత్తమ ఫెడరల్ ఇంజనీర్'గా అమెరికాలోని ప్రొఫెషనల్ ఇంజనీర్ల జాతీయ సంఘం భారతీయ సంతతి వ్యక్తిని ఎంపికచేసింది.

ఆయన పేరు డాక్టర్ రవిజైన్. ఈయన అమెరికా సైనిక నిర్మాణ ఇంజనీరింగ్ పరిశోధనాశాల విభాగం ప్రధానాధికారిగా పనిచేస్తున్నారు.

భారతీయ సంతతి వ్యక్తికి ఈ గౌరవం లభించడం యిదే ప్రథమం. గత పదేళ్ల కాలంలోను అమెరికన్ సైనిక ఇంజనీరు ఈ విశిష్ట గుర్తింపును పొందటంకూడా యిదే తొలిసారి. 34 మంది నామినేటెడ్ ఇంజనీర్లలో ఈ పురస్కారానికి రవిజైన్ ఎంపిక చేయబడ్డారు.

ఈ పురస్కారం క్రింద ఆయనకు స్వర్ణపతకం బహూకరించ బడింది. పంజాబ్‌కు చెందిన రవిజైన్ కాలిఫోర్నియా యూనివర్శిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో మాస్టర్ డిగ్రీని పొందారు. భారతీయుడికి ఈ గౌరవ పురస్కారం లభించటం ఎంతైనా ముదావహం.




కొత్తది!

మీ కుటుంబానికి
అమృతాంజన్ సంస్థ
అందిస్తున్న
మరొక ఉత్పాదన

అమృతాంజన్ కోల్డ్ రబ్. మృదువైన, సున్నిత మైన జలుబు నివారిణి — మేలుచేసే యూకలిప్టస్(నీలగిరి తైలం) చేరినది.

అమృతాంజన్ కోల్డ్ రబ్
గుండెలలో కఫం పేరుకు పోవడం,
ముక్కు దిబ్బడ వేయడం నుంచి
శీఘ్రంగా నివారణ కలిగిస్తుంది.
ప్రత్యేకంగా పసిపాపల లేత
చర్మాలకు సున్నితమైనది
— తల్లి చల్లని స్పర్శలాగా.



కొత్త
అమృతాంజన్ కోల్డ్ రబ్

బొమ్మల సీరియల్

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము

...అయిదవ భాగము

(గతసంచిక తరువాయి)



...గేయరచన...
నండూరి రామమోహనరావు ✿ బొమ్మలు.. బాపు



(ఇంకావుంది)



"సార్వభౌముడు"లో కృష్ణ, రాధ

సినిమా సినిమా

-జి.వి.జి

విజయలక్ష్మి మూవీస్ చిత్రం

"ప్రయోగించే గాలాలకు, ఆయుధాలకు మెదడు, మనసు, విచక్షణా జ్ఞానవుంటే సమాజంలో మంచేదో, చెడేదో ఆ ఆయుధాలే నిర్ణయిస్తాయి. సమాజంలో నిజమైన ధర్మం కాపాడబడుతుంది. ఇదే థీమ్‌మీద పిక్చర్ నడుస్తుంది" అన్నారు కోడి రామకృష్ణ. ఈయన కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంలో జి.వి.జి రాజు సమర్పించే విజయలక్ష్మి మూవీస్ 10వ చిత్రంలో రాజశేఖర్, ఆహుతి ప్రసాద్, బ్రహ్మానందం,రాజాకృష్ణమూర్తి, శాంతిప్రియ వగైరా నటవర్గం. గణేష్‌పాత్రో మాటలు, సి. నారాయణరెడ్డి-జొన్నవిత్తుల గీతాలు, రాజ్-కోటి సంగీతం, కె. ఎల్. రావు ఛాయ, బాలు శిల్పం, సూరవనేని రాధాకృష్ణ- డి. ఆర్. కె. రాజు సంయుక్త దర్శకత్వం,డి. రాజేంద్రరాజా ప్రొడక్షన్,తిరున వుక్కరసు కూర్పుతో ఈ చిత్రాన్ని నిర్మించే జి. వి. ఎస్. రాజు " జూన్ 1 నుంచి 15 వరకు తొలి షెడ్యూల్ జరిగింది. మలి షెడ్యూల్ జూలై 1 నుంచి 20 వరకు తిరుపతి పరిసరాలలో" అన్నారు.

కృష్ణ "పసిడిపంటలు"

"ముగ్గురన్నదమ్ముల నడుమ ఏర్పడ్డ విభేదాలను ఓ యువతి ఎలా పరిష్కరించింది? ఆమెకు అండగా నిలబడి హీరో ఆ గ్రామాన్ని ఎలా సుభిక్షం చేశాడన్నది ప్రధాన ఇతివృత్తం" అన్నారు పి. చంద్రశేఖరరెడ్డి. ఈయన కథ- స్క్రీన్ ప్లే-దర్శకత్వంలో షంసుద్దీన్, ఫజలుల్లాహోక్ నిర్మించే చందన్ సినీ క్రియేషన్స్‌వారి "పసిడిపంటలు" చిత్రంలో కృష్ణ, భానుప్రియ, ప్రభాకరరెడ్డి, గిరిబాబు, అన్నపూర్ణ ఆదిగాగలవారు పాల్గొంటున్నారు. సత్యానంద్ మాటలు, పి. దేవరాజ్ ఛాయ, ధ్రువకుమార్ నిర్వహణ, అంకిరెడ్డి కూర్పు తెరవెనుక హంగులు. .

శ్రీరామ్, సీతల "స్వరకల్పన"

"పూర్తిగా గ్రామీణ వాతావరణంలో జరిగే కథ. రెండు కుటుంబాల మధ్య తలెత్తిన అపోహలను నాయికా నాయకులు ఎలా పరిష్కరించారన్నది ప్రధానాంశం" అన్నారు వంశీ. ఈయన కథ షమకూర్చి, దర్శకత్వంవహించే పూర్ణోదయా, ఆర్ట్ క్రియేషన్స్ "స్వరకల్పన" చిత్రంలో ఏడిద శ్రీరామ్, సీత, జె. వి. సోమయాజులు, కోట శ్రీనివాసరావు, రాళ్ళపల్లి, తనికెళ్ళ భరణి, సుబ్రహ్మణ్యం, భాగ్యలక్ష్మి, అన్నపూర్ణ, డబ్బింగ్ జానకి వగైరా నటవర్గం. వంశీ-తనికెళ్ళభరణి స్క్రీన్ ప్లే, భరణి సంభాషణలు రాశారు. సీతారామశాస్త్రి, జొన్నవిత్తుల, నాయని కృష్ణమూర్తి, ముళ్ళపూడి శాస్త్రి గీతాలను అమర్ స్వరపరిచారు. హరి అనుమోలు ఛాయ, అరుణ్ గొడగాంక్వర్ శిల్పం, శివశంకర్ నృత్యాలు, అనిల్ మల్నాడ్ కూర్పుతో ఏడిద రాజా నిర్మాణసారథి. తాడి రామకృష్ణ, హరిబాబు, బాబ్జి సహ నిర్మాతలు. "తణుకు సమీపంలోని అలంపురంలో మే 20న షూటింగ్ ప్రారంభించాం. నిరవధికంగా జూలై 5 వరకు కొనసాగే ఒకే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు నిర్మాత ఏడిద నాగేశ్వరరావు.

"బావగారు"లో మాధురి, సుమన్





"ఆర్తనాదం"లో
డా.రాజశేఖర్. సీత

"తాతయ్యపెళ్లి - మనవడి శోభనం"లో క్రికెట్ క్రీడోపాఖ్యానం!

"ఇట్ ఈజ్ ఎ గ్రేట్ క్యాచ్. 1942-లో కిన్‌హెకెన్స్ పట్టగా చూశాను. మళ్ళీ నువ్వు పట్టావు. కంగ్రాట్యులేషన్స్!" అని రాంబాబు (సుధాకర్)ని ఆనందరావు (గొల్లపూడి) అభినందించి "ఎవరు బాబూ నువ్వు? మంచి క్రికెట్ ప్లేయర్‌లా ఉన్నావ్!" అని ప్రశ్నించాడు.

"అవున్సార్. నేనొక అనాధను. అనాధాశ్రమంలో వుంటూ, హైస్కూల్‌లో చదివేటప్పుడే 22 సెంచరీలు చేశాను. కార్లు తుడుస్తూ కాలేజీలో చదివేటప్పుడే 108 కేచ్‌లు పట్టాను సార్" అన్నాడు రాంబాబు.

"ఆ హో! అంటే సెకండ్ క్లాస్ క్రికెట్‌లోనే వరల్డ్ రికార్డ్ స్థాపించావన్నమాట!"

"ఈ క్యాచ్ దేముందిసార్! నేను క్రికెట్‌ను శోధించి, పరిశోధించి, క్రికెటర్స్‌కి అంతుచిక్కని ఎన్నెన్నో కొత్తకొత్త విషయాలు కనిపెట్టాను. వింటే మీరే ఆశ్చర్యపోతారు ఈ క్రికెట్ పాశ్చాత్యుల - అంటే బ్రిటిష్ దేశంలో పుట్టిన ఆట అని అందరూ అనుకుంటూ ఉంటారు. కాని అది నిజం కాదు. దీని ప్రస్తావన మన పురాణాల్లోనూ, ఇతిహాసాల్లోనూ ఉంది. పాండవులు బంతి ఆడుకునేటప్పుడు ఆ బంతి బావిలో పడితే, దానిని ద్రోణాచార్యుడు బాణాలతో వెలికి తీశాడు చూడండి. ఆ బంతి ఏమిటనుకున్నారు? మన క్రికెట్ బంతే! ఆనాటి కవచాలే నేటి గార్డులుగా, ప్యాడ్‌లుగా మారాయన్నమాట! ఆనాటి శిరస్త్రాణాలే నేడు హెల్మెట్స్ అయ్యాయి. జెండా కర్రలే స్టంపులయ్యాయి. జెండాకర్రలు పడిపోయినా, స్టంపులు పడిపోయినా - ఆ సైడు కష్టాల్లో ఉందన్నమాట! రాముడు బంగారులేడి కోసం వెనక రన్ తీశాడు చూడండి - ఆ రన్ ఏ రన్ అనుకున్నారు? ఈనాటి పరుగులన్నమాట! గిరగిర తిరిగే విష్ణుచక్రమే స్పిన్‌బాల్ అయిందన్నమాట! వేగంగా వెళ్ళే పాశుపతాస్త్రమే సాఫ్ట్‌బాల్ అయిందన్నమాట. ఇక పోతే ఇద్దరిమధ్య కలహాలు పెట్టి వినోదించే నారదున్నాడే - ఎవరనుకున్నారు? ఈనాటి అంపైర్ అన్నమాట!"

ముగ్ధుడై వింటున్న ఆనందరావు "ఆహా! క్రికెట్ మీద ఎంతగొప్ప పరిశోధన చేశావు బాబూ! మనలాంటి మేధావుల్ని ఈ సమాజం గుర్తించదు. నిలువ నీడ కల్పించదు. ఈరోజు నుంచి నువ్వక్కడ గోడౌన్ల కింద, గోనెపట్టాలకింద ఉండక్కర్లేదు బాబూ. మా ఇంట్లోనే ఉండు" అన్నాడు.

సాహితి కథ - స్క్రీన్‌ప్లే - దర్శకత్వం వహించిన శశాంక ఆర్ట్స్ "తాతయ్యపెళ్ళి-మనవడి శోభనం" చిత్రానికి ఎ. ఎస్. నూకరాజ్, కె. శ్రీనివాసులు నిర్మాతలు.

భానుప్రియ హిందీచిత్రాలు

జితేంద్ర, చుంకీపాండేలతో "జిహ్రిలే", జితేంద్ర, సంజయ్‌దత్‌లతో "కసమ్ పర్దీకే", మిథున్‌చక్రవర్తితో "గరీబోంకే దాదా", గోవిందాతో ఒక చిత్రం, వినోద్‌ఖన్నాతో ఒక చిత్రంలో తాను నటిస్తున్నట్లు భానుప్రియ తెలియజేసింది. ఈమె తమిళంలో 1, తెలుగులో 3 చిత్రాలలో నటిస్తోంది. దాసరి నారాయణరావు దర్శకత్వంలో సుమన్ సరసన శ్రీనివాసా ప్రొడక్షన్స్, క్రాంతి కుమార్ దర్శకత్వంలో నాగార్జున సరసన ఈమె నటించబోతోంది.



దశాబ్దాలో....

ఎవరికి తెలుసు ?

పొద్దున్నే లేవటం, కాలకృత్యాలు తీర్చు-కోవటం, కాసేపు పూజ చేసుకోవటం, కాస్త ఉడకేసుకోవటం, పేపరు చదవటం, కాసే-పు లైబ్రరీలో కూర్చోవటం, భోంచెయ్యటం, నిద్ర పోవటం, లేవటం, మిగిలిన వ సలా-ళ్లతో కలిసి కాలవగట్టుకి వెళ్లటం, వాళ్లతో పిచ్చాపాటీ మాట్లాడటం, రాత్రికి మళ్లీ ఉడకేసుకోవటం, తినడం, పడు కోవటం... ఇదే నా దినచర్య - ఇదే నా దినచర్య...

మిగిలిన సమయంలో పడక్కుర్చీలో ఓ మూటలా కూర్చోవటం, గతించిపోయిన గతం గురించి, ఆశలేని భవిష్యత్తు గురించి ఆలో-చించడం -

ఆలోచించడం -

ఆలోచించడం -

కుర్వన్నేవేహ కర్మాణి
జిజీవిషేచ్ఛతగ్ం సమాః
ఏవంత్వయి నాన్యథేతో
స్తినకర్మవిప్యతేనరే!

ఈ శ్లోకం మళ్లీ చదివాను. దాని అర్థం కూడాచదివా-ను. నా బుర్రకి ఎక్కలే-దు.

మళ్లీ మళ్లీ చదివాను.

మానవుడు కర్మలను చేయుచునే వంద సంవత్సరములు జీవించాలని కోరుకోవలెను. అట్టి కర్మ అతనిని కర్మ శాసనమునకు బంధిం-పదు. మానవునికి ఇంతకంటే వేరే మార్గ-ము లేదు.

శ్రీ ఈశోపనిషత్ చెప్తోంది.

నాకు ఏమాత్రం అర్థం కాలేదు. ఇది నా అవగాహన లోపమా? లేక ఉపనిషత్తులు ఈ కాలానికి వర్తించవా?

పుస్తకం మూసేసి కుర్చీలో వెనక్కి-వాలాను.

* * *

ఏం చెయ్యాలి ?
ఎలా చెయ్యాలి ?
అసలేముంది చెయ్యడానికి ?
ఎన్నాళ్లిలా ?
ఏమో ?
ఎన్ని నెలలో, ఎన్ని సంవత్సరాలో, ఎన్ని

నాకీ ఆలోచన మీద విసుగెత్తిపోయింది.

ఈ ఆలోచనల్ని ఎవరైనా ఆపగలరా ?

భగవద్గీత చదివినా, ఈశోపనిషత్ చదివినా, విష్ణుపురాణం చదివినా -

ఎక్కడా నా ఆలోచనలకి పొంతన కుదరడం లేదు. బతక్కూడదు - నాలాంటి వాళ్లు బతక్కూడదు.

ఇలాంటి దుర్భర వేదనతో, ఇంత దారుణమైన ఒంటరితనంతో ఏ మనిషీ బతక్కూడదు.

కాని బతకక చేసేదేమిటి ?

ఆత్మహత్య...

అది పాపంట, అది పిరికితనంట, అది దుందుడుకుతనంట. కాని ఎలా ?

ఇంత దుర్భర ఒంటరితనం గడుపుతూ బతకటం ఎలా ?

జీవితంలో నేనెప్పుడూ ఇంతలా బాధపళ్లేదు.

చిన్నతనం బాగానే గడిచింది.

ఇదే ఊళ్లో-

కాలువలో ఈదులాడుతూ, పులుపు మామిడి కాయలు కోసుకు తింటూ, కలువపూలు కోసం చెరువులో ఈతలాడుతూ, గుమ్మడిపూల మధ్య పరుగెడుతూ, పంట చేలగట్ల మీద నడుస్తూ - ఆవుదూడల్ని తరుముతూ, తల్లి ఆప్యాయతను, తండ్రి ఆదరణను చవిచూస్తూ హాయిగానే గడిచిపోయింది.

హైస్కూలు చదువు పూర్తికాగానే మా నాన్న పిలిచి "ఒరేయ్- పమ్మి, కాలేజీ చదువుకి వెడతావంటున్నావట. మంచిదే. పై చదువులు చదువుకుని జీవితంలో పైకి వస్తే మంచిదే- నేనూ సంతోషిస్తాను. కాని ఒరేయ్ కన్నా - నాకు నువ్వు ఒక్కగానొక్క కొడుకువి. నువ్వు చదువుకని , ఉద్యోగానికని దూరం వెళ్లపోతే - నేను, అమ్మ ఎలా బతకాలి? నిన్ను విడిచి, నీకు దూరంగా ఎలా బతకాలి ? కొంచెం ఆలోచించు.' మనకా లోటు లేదు. ఉన్న కొంద్ర పండించుకున్నో మనకి హాయిగా గడిచిపోతుంది. ఆలోచించు- కన్నా - ఆలోచించి నీకేది మంచిదని తోస్తే అదే చెయ్యి" అన్నాడు.

ఆ ఊళ్లోనే ఉండిపోయి - తల్లిదండ్రుల మంచిచెడ్డలు చూస్తూ ఉండిపోవాలని నిర్ణయించుకున్నాను. తర్వాత కొన్నేళ్లకి పంచాయితీ ఆఫీసులో గుమాస్తా ఉద్యోగం వచ్చింది. ఓ పక్కన వ్యవసాయం చేసుకుంటూ, మరోపక్క ఉద్యోగం చూసుకుంటూ -

పెళ్లైంది. యోగ్యురాలైన భార్య వచ్చిందని అంతా సంతోషించారు. మా అమ్మని, నాన్నని కంటికి రెప్పలా చూసుకొనేది. వృద్ధాప్యంలో అమ్మ, నాన్న భగవన్నామ స్మరణతోను, పురాణ కాలక్షేపం తోను హాయిగా గడిపే వారు.నాకు పిల్లలు కలిగారు. తాత, నాయనమ్మల ప్రేమతోను, గుమ్మపాలతోను, సున్ని ఉండలతోను, పెరుగు మీగడలతోను, స్వచ్ఛమైన గాలి పీలుస్తూ పెరిగారు.

వాళ్లు నాలా హైస్కూలు చదువుతో ఆపెయ్యకూడదని అనుకున్నాను. వాళ్లకీ పై చదువుల మీద ఆసక్తి వుంది. పెద్దాడు ఎం. ఎస్. సి. - పి. హెచ్. డి. చేసి ఢిల్లీలో కొన్నాళ్లు ఉద్యోగం చేశాడు. రెండోవాడు ఇంజనీరింగ్ చదివి బొంబాయిలో స్థిరపడ్డాడు.



వాళ్ళకీ పెళ్ళిళ్ళయ్యాయి-వాళ్ళకీ పిల్లలు కలిగారు. పెద్దాడికి అమెరికాలో ఉద్యోగం వచ్చింది. వెడతానన్నాడు. వద్దని నేనలేదు. రెండోవాడు బొంబాయిలో ఇల్లు కట్టుకుని స్థిరపడ్డాడు. దానికీ నేను బాధపడలేదు.

నాపిల్లలు కూడా నాలాగే స్థిర ధ్రువ, వరద్ధ్రువ అయిపోవాలని నేనెప్పుడూ అనుకోలేదు.

కాని-ఒకటి మాత్రం అనుకున్నాను.

ఈ కాంతం శాశ్వతం అనుకున్నాను...-కాంతం నా భార్య-నా తోడు, నీడ. .నాతో కలిసి ఏడడుగులు వేసిననాటినుంచి ఆమె ఆగలేదు. నాతో కలిసి అడుగులు వేస్తూనే-ఉంది...

నిజం చెప్పొద్దూ-పిల్లలిద్దరూ అలా దూరప్రాంతాల్లో ఉండడందానికిష్టంలేదు. అలాగని మేం వెళ్ళి అక్కడ ఉండనూలేం! నేనే దానికి నచ్చజెప్పాను. 'కాలం మారుతోంది. కాలానుగుణ్యంగా మనుషులు మారాలి' అని నేనే నచ్చజెప్పాను. అదే సర్దుకుని, మనసుకి సమాధానం చెప్పుకుంది. దానికన్నాముందు నేనే పోతాననుకున్నాను. కాని తనే ముందు-

అదుగో అప్పట్నుంచి నన్నీ భయంకరమైన ఒంటరితనం పీడిస్తోంది.

వాడు "అమెరికా వచ్చెయ్" అంటాడు.

వీడు "బొంబాయి వచ్చెయ్" అంటాడు. అంతకీ వెళ్ళాను-అక్కడికీ వెళ్ళాను- ఇక్కడికీ వెళ్ళాను ఎక్కడా ఉండలేకపోయాను.

ఈ గాలీ, ఈ నేల, ఈ నీరు-ఈ స్వచ్ఛత ఏది? ఏదో కూపంలో బంధింపబడినట్టుగా- ఊపిరాడనట్టుగా-

అందుకే మా ఊరికి తిరిగివచ్చాను....

కొడుకులు, కోడళ్ళతో ఉంటూ, మనవలతో ఆడుకుంటూ-వాళ్ళకి కథలు, కబుర్లు చెప్తూ-

నో-ఆ అదృష్టం అందరికీ రాదు.

అది అదృష్టమా?

ఏమో-మనసునిబట్టి ఉంటుందనుకుంటూ-

రామ్మూర్తి-

అతనూ నాలాగే వృద్ధుడు.

కొడుకు మాఊరి హైస్కూల్లో టీచరు. కొడుకుదగ్గరే ఉంటున్నాడు భార్యతో సహా-

రోజూ సాయంత్రం కాలువగట్టుకి వెళ్ళినపుడు వాళ్ళగురించి ఏవో ఒకటి చెప్తూనే ఉంటాడు. కొడుకు తను చెప్పినమాట వినడంలేదంటాడు. కోడలికి తనమీద గౌరవం లేదంటాడు. మనవలకి తనమీద గౌరవం లేదంటాడు. అతను చెప్పే కారణాలన్నీ హాస్యాస్పదంగా ఉంటాయి.

"కాలం మారింది. మనమూ మారాలి.

వాళ్ళ ఆలోచనలేమిటో అర్థం చేసుకుని మనం మసలు కోవాలి" అని చాలాసార్లు చెప్పాను.

అతనికి నామాటలు రుచించవు.

నేనెప్పుడూ అనుకోలేదుగాని-కాంతం బతికున్నపుడు అంటూండేది. "పిల్లల్ని అనవసరంగా పెద్ద చదువులు చదివించారు. మన చేతికి అందకుండా వెళ్ళిపోయారు." ఆమె అలా అన్నపుడల్లా నేను నవ్వి ఊరుకునేవాణ్ని. తలిదండ్రులంతా పిల్లలు తమని ఒదిలి వెళ్ళిపోకూడదని, ఎప్పటికీ తమతో పాటే తమ ఊళ్లోనే ఉండాలని అనుకుంటే ప్రపంచం ఇంత అభివృద్ధి చెందేదా? అనిపిస్తుంది.

రోజూ ఇవే ఆలోచనలు-

బంధాలు చిత్రంగా ఉంటాయి.

ఒక మనిషి మహా అయితే డెబ్బైఏళ్ళు బతుకుతాడు. డెబ్బైఏళ్ళలో సగం నిద్రకే సరిపోతుంది. మిగిలిన దాంట్లో కొంతకాలం ఏవీ తెలియని బాల్యం, మరికొంతకాలం బాధ్యత తెలియని యవ్వనం-

మిగిలిన కాస్త కాలంలో-ఏవో బంధాలు, అనుబంధాలు, ప్రేమలు, ద్వేషాలు, కోపాలు, శతృత్వాలు, మిత్రత్వాలు.

పడకకుర్చీలో కూర్చుని ఆలోచిస్తుంటే పోస్టుమాన్ వచ్చి ఉత్తరాలు ఇచ్చివెళ్ళాడు.

ఒకటి పెద్దాడు రాశాడు-అమెరికానుంచి. వాడి కొడుకు క్లాసు ఫస్ట్ వచ్చాట్ట. ఆ సంతోషవార్త చెప్పడానికి రాశాడు. ఒక్కసారి నామనసు అమెరికా వెళ్ళిపోయింది. పెద్దాడికి అమెరికాలోఉన్న స్థిర చరాస్తులన్నీ అమ్మేస్తే పదిలక్షలరూపాయలదాకా వస్తుంది. అంత సంపాయించాడుకదా-వెనక్కి వచ్చెయొచ్చుగా-అని ఓ క్షణం అనిపించింది.

మళ్ళీ నాకే నవ్వొచ్చింది.

బొంబాయిలోవున్న చిన్నాడు నెలకో ఉత్తరం రాస్తూనే ఉన్నాడు-తన దగ్గరకి వచ్చెయ్యమని...వెళ్ళానా?

ఇండియాలోఉన్న కొడుకు దగ్గరకి వెళ్ళకుండా అమెరికాలో ఉన్న కొడుకు ఇండియా రావాలని కోరుకుంటున్నాను

ఏమిటో-మనసు చిత్రమైంది...

"వాళ్ళకి రెక్కలొచ్చాక వాళ్ళు మనని పట్టించుకోరండీ?" అంటాడు రామ్మూర్తి

నిజవా? ఏమో

అతనివట్ల నిజమేమో-

ఏది నిజమో-ఎవరు చెప్తారు?

అదిగో మళ్ళీ- ఆలోచనల గుహల్లోకి వెళ్ళిపోతున్నాను.

"హల్లో మిస్టర్ పార్వతీశం- హౌ ఆర్-యూ?" పిలుపు విని గుమ్మంలోకి చూశాను.

ఆదిత్య...

అతనలా పిలుస్తుంటే ఒకోసారి నాకు కోపం వస్తుంది. నాకతని పెదనాన్న వయసుంటుంది. నన్ను మిస్టర్ పార్వతీశం అంటాడు-

అతని తప్పూలేదు.

ఇంగ్లీషులో వయసు భేదం లేకుండా అలానే పిలుస్తారు. అతను బాగా చదువుకున్నవాడు- ఇంజనీరింగ్ చదివి, మా ఊళ్లో ఏదో ఫ్యాక్టరీ పెట్టాడు. మా ఇంట్లోనే ఓ వాటాలో అద్దెకుంటున్నాడు. ఇల్లు కట్టుకునేదాకా మా ఇంట్లోనే ఉంటానన్నాడు. అతని భార్య విలాసిని- బంగారు బొమ్మలా ఉంటుంది. గుణమూ బంగారమే-

వీళ్ళిద్దరూ పట్నాల్లో పెరిగి నగరాల్లో చదువుకుని పల్లెటూళ్లో స్థిరపడటానికి వచ్చారు.

చిత్రం! ఆ అమ్మాయికి తొమ్మిదో నెల గర్భిణీ...కొద్దిరోజుల్లో పురి టికి పుట్టింటికి వెడుతుంది.

"తాతగారూ! అన్నం తిన్నారా?" అని రెండుపూటలా అడుగుతుంది. అప్పుడప్పుడు పండో ఫలమో ఇస్తూ ఉంటుంది.

ఓసారి ఏదో మాటల్లో "నేను చటుక్కున గుటుక్కుమంటే మా పిల్లలకి తెలిపే బాధ్యత మీదే" అంటే చాలా నొచ్చుకుంది.

"మేముండగా మిమ్మల్ని గుటుక్కుమననిస్తామా?" అంది.

ఓ అర్ధరాత్రి నిద్రోపోతుంటే తలుపు కొట్టిన చప్పుడైంది.

"ఎవరూ" అనడిగితే

"నేను-ఆదిత్య"

తీరా తలుపు తీస్తే అతను వణికిపోతున్నాడు. ఏం జరిగిందని నేను అడక్కుండానే "విలాసినికి నొప్పులొస్తున్నాయి. నాకు చాలా భయంగా వుంది." అన్నాడు.

"భయం ఎందుకూ? నే వెళ్ళి డాక్టర్ని పిలుచుకొస్తాను." అన్నాను చొక్కా తొడుక్కుంటూ.

"వెళ్ళొచ్చాను. డాక్టర్ ఊరెళ్ళాట్ట." అన్నాడు.

మా ఊళ్ళో ఉన్న మంచి డాక్టర్ ఒక్కడే- అతను కాస్తా ఊళ్ళోలేడు- ఏమిటి

భలే కవలలు



చదువులో ఘటికులైన దీనా, సునయన

'77 ఫిబ్రవరి 13వ తేదీన పదినిముషాల తేడాతో హైదరాబాద్‌లో జన్మించిన వీరి పేర్లు దీనా-సునయన కాలకంటి విశ్వనాథ్- స్వర్ణవేణి వీరి తల్లిదండ్రులు చిన్నప్పుడు వీరిద్దరూ ఎర్రగా బొమ్మగా వుండేవారు ఇద్దరిలోకి దీనా పెద్దది

విచిత్రం ఏమంటే వీరిద్దరి స్వభావాలూ విరుద్ధంగా వుంటాయి పెద్దమ్మాయి నెమ్మది పిల్లకాగా, చిన్నమ్మాయి మహాగడుసరి కాని చదువులో యిద్దరూ ఘటికులే. వీరిప్పుడు హైదరాబాద్‌లోని సాయి పబ్లిక్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నారు

— యం రాజశ్రీగాయిత్రి, హైదరాబాద్

మార్గం.

అప్పటికే వర్షం పడుతోంది.

మా ఊరికి నాల్గుమైళ్ళదూరంలో మరో ఊళ్లో మరో డాక్టర్ ఉన్నాడు. అతన్ని పిల్చుకువస్తే?

కాని ఎవరెడతారు? ఎవరు పిల్చుకొస్తారు.

"మీరేసాయం చెయ్యాలి. విలాసిని నొప్పులు భరించలేకపోతున్నది." ఆదిత్య కంగారు పడిపోతున్నాడు.

ఆకాశం నిండా మేఘాలు. కన్ను కనపడని చీకటి. వర్షం పెద్దదైంది.

నాలో ఏదో తెగింపు వచ్చింది.

పంచె పైకి ఎగ్గట్టి, తువ్వాలు చెవులమీదుగా తలకి చుట్టి ఆదిత్య సైకిల్ తీసుకుని మెట్లు దిగుతుంటే

"ఏం చేస్తారు?" అనడిగాడు.

"ఇక్కడికి నాల్గుమైళ్ళ దూరంలో డాక్టరున్నాడు. తీసుకొస్తాను" అన్నాను.

"మీరా?"

"ఆ నేనే- ఏం ఫర్వాలేదు. నువ్వు నీ పెళ్ళానికి ధైర్యం చెప్తూ ఉండు."

తీరా రోడ్‌మీద కొచ్చి సైకిలెక్కాక కన్ను పొడుచుకున్నా దారి కనబడ్డంలేదు. రోడ్డంతా గోతులు. నీళ్ళునిండి ఉన్న కారణంగా సైకిల్ గోతిలోకి వెడుతున్నట్టు కూడా తెలియడం లేదు. ఓ చోట సైకిల్ గోతిలో పడి ఆ కుదుపుకి సైకిల్‌మీంచి కిందపడ్డాను. లేచి మళ్ళీ సైకిలెక్కాను. తడిసి ముద్దైపోయాను.

అలాగే పడుతూ, లేస్తూ పడుతూ లేస్తూ ఆ ఊరు చేరుకున్నాను. అదృష్టవశాత్తు డాక్టర్ ఇంట్లోనే ఉన్నాడు. నేను చెప్పినదంతావిని స్కూటర్ బైటికి తీశాడు.

* * * *

"కేర్"మన్న ఏడుపు విని చటుక్కున లేచి నిలబడ్డాను. "మగపిల్లాడు" మంత్రసాని చెప్పింది.

"ఆదిత్యా- కంగ్రాట్యులేషన్స్."

"మీరు సమయానికి ఆదుకోకపోతే...."


అతని కళ్ళలో నీళ్ళు.

పిల్లాడు పుట్టాడు. వాడు పెరిగి పెద్దవాడౌతాడు. "తాతయ్యా" అంటూ నా దగ్గరికి వస్తాడు. నా ఒళ్ళో కూర్చుని ఆటలాడుకుంటాడు. నా గుండెల మీద పడుకుంటాడు.

ఆలోచనలు, ఆలోచనలు, ఆలోచనలు....ఆపడం ఇష్టంలేని ఆలోచనలు.

"మానవుడు కర్మలను చేయుచునే వంద సంవత్సరములు జీవించాలని కోరుకోవలెను"

ఇదా ఈశోపనిషత్ సారం!



ఆదిశంకరులమాతృభక్తి!

ఆది కాలం నుంచీ మానవులలో ఆస్తికులతోపాటు నాస్తికులూ ఉంటున్నారు. కలియుగంలో దైవ భక్తి అంతరించిపోతున్నదని, దేవుడు లేడనేవాళ్ళే ఎక్కువగా ఉన్నారనీ అనుకోనక్కరలేదు. ఇప్పుడు దేవాలయాల సంఖ్య పెరుగుతూనే ఉన్నది. పట్టణాల్లో పేటకు, కాలనీకి ఒక దేవాలయం నిర్మింపబడుతూనే వున్నది. మ్రొక్కుబడులు చెల్లింపబడుతూనే వున్నవి. భక్తుల సంఖ్య పెరుగుతూనే వున్నది. అనేక ఉత్సవాలు జరుగుచునే ఉన్నవి. శ్రీమంతులు పేరు ప్రతిష్ఠల కోసం ఎంతో ధనం ఖర్చు పెడుతూనే వున్నారు.

అయితే ఇంట్లో వున్న వృద్ధులైన తల్లిదండ్రులను గమనించకుండా, చాలా హీనంగా చూస్తూ, దేవాలయాలకు పోయి మహావైభవంగా పూజలు జరిపించేవారు ఎందరో ఉన్నారు దేవాలయాల్లోని దేవుళ్ల కంటే తల్లిదండ్రులే ముఖ్యులనే, వారు దైవసమానులని భావించడం ధర్మం. "మాతృదేవోభవ పితృదేవోభవ, నమతః పరదైవతం" అనే వేద వాక్కును, పెద్దల మాటలు ఎరగనివారు లేరు. భగవదవతారమూర్తియగు ఆది శంకరులు తమ ప్రశ్నోత్తరమాలికలో మాతృదేవతయే ఇతర దేవతలకంటే ఉత్తమమైన దేవత అని వివరించి యున్నారు.

తాను సన్యసించినా, తల్లి అవసానసమయంలో తలుచుకొన్న మాత్రాన వత్తునని వాగ్దానం చేసి, ఆ విధంగానే వచ్చి ఆమెకు తృప్తికలిగించారు. సన్యాసికి సంసారసంబంధం లేనందున, ఆయన జననికి అంత్యక్రియలు జరుపకూడదని ఇతరులు తన్ను విమర్శించినా లెక్క చేయక ఆమెకు అంత్యక్రియలు జరిపారు. తల్లి దైవసమానురాలైనందున తాను చేసిన ఆ అంత్యక్రియ దేవతా పూజ అనే ఆయన భావించెను.మాతృదేవతను నిందిస్తూ ఎందరు దేవతలను పూజించినా ఆ పూజ బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది.

-బులుసు వేంకటరమణయ్య

ఒకరికొకరు అతుక్కుపోయి పుట్టిన 'సయామీస్'

హైదరాబాద్‌లో జరిగిన శస్త్రచికిత్స

- వేదగిరి రాంబాబు

1811లో థాయ్‌లాండ్‌లో ఇంగ్-చాంగ్ అనే ఇద్దరు మగపిల్లలు కలసి పుట్టారు. అలాగే కలసి వుండేవాళ్లు. చాలా కాలం బ్రతికారు. అప్పట్లో శస్త్ర చికిత్సతో వాళ్లను విడదీయడానికి భయపడ్డారు. వాళ్లిద్దరికీ కూడా విడిపోవడం ఇష్టం లేదు.

అతుక్కుని వుండే వాళ్ళిద్దరినీ అందరూ ఆశ్చర్యంగా చూస్తుండేవారు. వాళ్లు అమెరికా వెళ్లి బర్నామ్ సర్కస్‌లో చేరి ఎంతో మందికి ఆనందాన్ని పంచిపెట్టారు. అక్కచెల్లెళ్లనే పెళ్లి చేసుకుని ఇద్దరూ చక్కటి దాంపత్య జీవితాన్ని అనుభవించారు. ఇంగ్‌కి 12 మంది, చాంగ్‌కి పది మంది పిల్లలు పుట్టారు.

-అలా అరవై మూడు సంవత్సరాలు ఆనందంగా గడిచిపోయాయి. న్యుమోనియా వచ్చి 63 సం. చాంగ్ చనిపోయాడు. సరిగ్గా రెండు గంటల తర్వాత ఇంగ్ కూడా చనిపోయాడు.

సోదరుడు మరణించాడన్న షాక్‌తో ఇంగ్ చనిపోయాడనుకున్నారు అప్పట్లో. కాని ఇద్దరి శరీరాల్లోపల కొన్ని భాగాలు కలసి వుండటంవల్ల బ్లడ్ డ్రెయిన్ అయి రెండో వ్యక్తి చనిపోయుంటాడని ఇప్పుడనుకుంటున్నారు.

థాయ్‌లాండ్ పేరు మీదుగా అప్పటి నుంచి కలిసి పుట్టిన పిల్లల్ని 'సయామిస్ ట్విన్స్' అని వ్యవహరించసాగారు.

ప్రతీ అరవై వేల జననాలలోను ఒకటి 'సయామిస్ ట్విన్స్' మాదిరి జననం వుంటుంది! సంపర్కం తర్వాత ఏర్పడే జైగోట్‌లో విభజన పూర్తిగా జరగకపోవడంవల్ల పిల్లలు ఇలా కలిసి పుడుతుంటారు. కలిసి పుట్టేవాళ్ళలో ఆడవాళ్ళెక్కువ! పుడితే ఆడవాళ్లిద్దరూ కలసి పుడతారు. లేకపోతే మగవాళ్లిద్దరూ కలసి పుడతారు. అంతేగాని ఒక ఆడ, ఒక మగ కలిసి పుట్టడం జరుగదు!

క్రిందటి సంవత్సరం సెప్టెంబరు నెలలో కలిసి పుట్టిన ఆడపిల్లలకు మర్నాడే శస్త్ర చికిత్స చేసి, విడదీశారు-హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రిలో.


ఈ శస్త్ర చికిత్సలో డా. సి.-ఎన్. ప్రసాద్, డా. హరిహరన్, డా. జి.ఆర్. ప్రసాద్, డా. శివకుమార్, డా. ప్రభాకర్‌లతో పాటు అనస్థటిస్టులు మాధవరావు, సుదినలక్ష్మి, ఇంకా నర్సింగ్ స్టాఫ్ కొంతమంది ప్రముఖ పాత్ర వహించారు. ఆపరేషన్ దిగ్విజయంగా జరిగింది.

అందుకని ఆ వివరాల్ని పూర్తిగా తెలుసుకుని పాఠకులకు చెప్పడానికని ఆ సర్జికల్ టీమ్‌లో ఒకరైన డా. సి. ఎన్. ప్రసాద్‌గార్ని కలుసుకుని చర్చించగా వారు చెప్పిన విశేషాలిలావున్నాయి.

"కలిసి పుట్టిన కవలలందర్నీ ఆపరేషన్ ద్వారా వేరు చేయవచ్చుంటారా?"

శస్త్ర చికిత్స చేయడానికి ముందు కొన్ని పరీక్షలు చేసి వాళ్లిద్దరూ ఏ యే అవయవాల్ని కామన్‌గా షేర్ చేసుకుంటున్నారు అనే విషయాన్ని తెలుసుకుంటాం. ఇద్దర్నీ వేరు చేసేప్పుడు ఆ అవయవాల్ని ఇద్దరికీ సక్రమంగా పంచివ్వగలం అనే ధైర్యముంటేనే శస్త్ర

ఆపరేషన్‌కి ముందు....



ఫొటోలు :

కలిసిపుట్టిన కవ

కవలల్ని వేరు చేసిన ఘనత మనవాళ్లు!

చికిత్సతో విడదీస్తాము. ఒక్కోసారి కలసి వున్న ఇద్దరిలో ఒకరికి శారీరక అవకతవకలుండవచ్చు. ఈ అవకతవకల అనారోగ్య ఫలితం రెండోవారి మీద వెంటనే పడుతుంది. అందుకని అటువంటి పరిస్థితుల్లోనూ వెంటనే ఆపరేషన్ ద్వారా విడదీస్తాము. అలా కాకుండా లివర్, హార్ట్‌లాంటి భాగాలు శస్త్ర చికిత్స ద్వారా ఇద్దరికీ అందివ్వలేమనిపించినా, విడదీయడం ఆ ప్రాణాలకి ఏ మాత్రం హానికరమనిపించినా శస్త్ర చికిత్సద్వారా విడదీయం. కాబట్టి ముందు మేము ఏ యే అవయవాల్ని ఆ శిశువులు రెండూ కలసి పంచుకుంటున్నాయి. ఎలా పంచుకుంటున్నాయి అనే విషయాల్ని నిర్ధారణ చేసుకున్న తర్వాతే శస్త్ర చికిత్స చేయాలా? వద్దా? అనే విషయాన్ని నిర్ధారించుకుంటాము" అన్నారు డాక్టర్ సి.ఎన్. ప్రసాద్.


అల శస్త్ర చికిత్స!

"మీరు ఇలాంటి ఆపరేషన్లు ఎన్ని చేసారండీ."

"నా పదిహేనేళ్ల సర్వీసులో ఇలాంటి కేసులు రెండే నా దగ్గరకి వచ్చాయి. ఆ రెంటినీ చేశాను. ఇలాంటి ఆపరేషన్లు విజయవంతం కావడం టీమ్ అందరి ప్రతిభమీదా ఆధారపడి వుంటుంది. అందుకని పుట్టిన రెండోరోజే మేము చేసిన శస్త్ర చికిత్స దిగ్విజయం కావడానికి మా టీమ్‌లోని అందరి - సర్జన్, అనస్థటిస్టులు నర్సింగ్ స్టాఫ్ తీవ్ర కృషే కారణం. ఎప్పుడో గాని ఇలాంటి కేసులురావు, కొంతమంది పిల్లలకు మర్మావయవాల నిర్మాణం సరిగ్గా వుండకపోవచ్చు, ఇంకొందరికి ట్యూమర్స్ రావచ్చు, మరి కొందరు మల

ఆ తరువాత.....

ద్వారము సరిగ్గా లేకుండా పుట్టవచ్చు, పుట్టుకతోనే ఆహార నాళాల అవరోధాలు కొందరికుండవచ్చు, వెన్నుపూస వ్యాధులలో జన్మించవచ్చు....ఇలా రకరకాల వ్యాధులతో పుట్టే పిల్లలకి శస్త్ర చికిత్సతో స్వస్థత చేకూరుస్తుంటాము. కలిసి పుట్టే పిల్లల కేసులు మాత్రం ఎప్పుడోగాని రావు."



డాక్టర్ సి.ఎన్. ప్రసాద్
ఎం.ఎస్.ఎం.సి హెచ్.[పీ.డి.]
- నీలోఫర్ ఆసుపత్రి



వై. భీమారావ్

"పుట్టిన మర్నాడే ఇటువంటి శస్త్ర చికిత్సని మన దేశంలో మొట్టమొదట చేసినవారు మీ టీమ్ వారే అవుతారు కదండీ.....?"

"ఉత్తర భారతంలో ఇంతకు ముందు ఇటువంటి ఆపరేషన్లు చేసారు... కాని అవి పిల్లలు పుట్టిన కొన్ని నెలల తర్వాత! మేము పిల్లలు పుట్టిన మర్నాడే శస్త్ర చికిత్స ద్వారా విడదీశాము."

"అంత తొందరగా ఎందుకుచేశారండి?"

"ఉప్పుగూడలో ఎక్కడో ఆమె ప్రసవం జరిగింది. ఇద్దరాడ పిల్లలు పుట్టారు. కాకపోతే వాళ్ళిద్దరూ ఉదర భాగంలో కలసిపుట్టారు. పిల్లల అనారోగ్య చికిత్సకి నీలోఫర్ హాస్పిటల్‌కి మంచి పేరుంది. కాబట్టి వెంటనే ఆ పిల్లల్ని మా హాస్పిటల్‌కి పట్టుకొచ్చారు. పరీక్ష చేసిన తర్వాత వాళ్లిద్దరూ లివర్, జీర్ణకోశాల (డుయోడినమ్) దగ్గర కలసి పుట్టారనే విషయం నిర్ధారణైంది. లివర్ ఇద్దరికీ విడివిడిగా పంచడానికి వీలుగా ఉంది. ఆపరేషన్ చేసి ఇద్దరి లివర్‌లనూ వేరు చేయవచ్చనుకున్నాను. ఒక పాపకి ఆహారనాళము సరిగా

సయామీ కవలలు

లేదు. వెంటనే ఆపరేషన్ చేసి ఆ లోపా-న్ని సరిచేయకపోతే ఆ పాప ప్రాణానికే కాదు రెండో పాప ప్రాణానికే ముప్పు. అందుకని వెంటనే ఆ శిశువుల్ని శస్త్ర చికిత్సద్వారా విడదీయాలనుకున్నాము అన్నారు డాక్టర్ సి. ఎన్. ప్రసాద్."

"ఈ ఆపరేషన్ ఎప్పుడు జరిగింది ప్రసా-ద్ ?" అని అడిగారు మా ప్రక్కనే వున్న మరో పాపులర్ జనరల్ సర్జన్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు.

"18-9-88నాడు... " జవాబిచ్చారు ప్రసాద్.

"ఈ శస్త్రచికిత్స ఎంతమంది చేశారు? ఎంత సమయం పట్టిందండి. కాస్త వివరంగా చెప్పండి" అని అడిగాను.

రెండు టీములు

"ఇటువంటి ఆపరేషన్లని రెండు టీమ్స్ కలిపి చేస్తాము. వేరు చేయగానే రెండు టీములూ రెండు శిశువుల్ని విడిగా అటెం-డవుతాయి. ముందు ఏయే అవయవాల్ని ఆ శిశువులు పంచుకుని పుట్టాయో తెలుసు-కుంటామన్నాను కదా...అలా శిశువుల్ని పరీక్ష చేయడానికి దాదాపు నలభై అయిదు నిమిషాలు పట్టింది. అనస్థటిస్టుల, నర్సింగ్ స్టాఫ్ సహకా-రంతో తర్వాత శస్త్ర చికిత్సచేసి ఇద్దర్నీ విడ-దీసాము. ఈ ఆపరేషన్‌కి దాదాపు మూడు గంటలు పట్టింది. తర్వాత ఆహార నాళంలో అవకతవకలున్న పాప ఆహార నాళాన్ని సరి-చేశాము. ఇలా శస్త్ర చికిత్స చేసిన పాపల్ని కాస్త వేడి వాతావరణంలో అతి పరిశుభ్ర-మైన ప్రాంతంలో ఉంచాలి. అందుకని కాస్త ఇన్‌కన్వీనియన్స్ అయినా ఆపరేషన్ థియే-టర్‌లో ఓ ప్రక్క జాగ్రత్తగా ఈ శిశువుల్ని ఉంచి, హీటర్స్ ద్వారా అవసరమైన వేడి-ని కలిగిస్తూ, ఇంట్రావీనస్ ద్వారా గ్లూకోజ్ వాటర్ని ఆహారంగా ఇస్తూ ఎంతో జాగ్రత్త-గా ఆ శిశువుల్ని చూసుకున్నాం. నర్సుల దగ్గర నుంచీ అందరూ వాళ్లని అపురూపం-గా చూడబట్టి మూడు వారాలలోనే వాళ్లకి పూర్తి స్వస్థత చిక్కింది. శుభ్రం చేయ-డం దగ్గర నుంచీ అన్ని పనులూ మా వాళ్లే చూశారు. పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు అని నిర్ధారణైన తర్వాతే తల్లికి పాలకోసం అప్పజెప్పాం."

"సర్జరీ చేయడానికి సరిపడా చర్మం ఎలా దొరికింది ప్రసాద్?" మా సంభాష-ణలో పాలుపంచుకుంటున్న డాక్టర్ కోడెల అడిగారు.

"రెండు పిల్లలమధ్య ట్యూబ్‌లా ఏర్ప-డ్డ పాసేజ్ మీదున్న చర్మం సరిపోయింది" అన్నారు డాక్టర్ ప్రసాద్.

"ఆ పిల్లల్ని మీ హాస్పిటల్‌లో ఎన్నా-ళ్లుంచారండి?" అడిగాను.

"పద్దెనిమిది రోజులు. మాకు ఆ కేస్ ఒక ఛాలెంజ్. అందుకని వాళ్లని మరి కొంత-కాలం హాస్పిటల్‌లో ఉంచుకోవాలనుకున్నాం. కానీ తల్లిదండ్రుల కేవో సమస్య లున్నాయ-ట. అందుకని పద్దెనిమిది రోజులు కాగానే తీసికెళ్లిపోయారు. హాస్పిటల్‌లో ఉన్నన్నాళ్లూ వాళ్లకి రకరకాల మందుల్ని మా హాస్పిటలే భరించింది."

"సాధారణంగా ఏయే ప్రదేశాలలో కలసి పిల్లలు పుడుతుంటారండి?"

"పొట్ట దగ్గర, గుండె, క్రింద పెల్వి-క్‌గర్డిల్ దగ్గర ఎదురుబొదురు అతుక్కుని పుడుతుంటారు. ఇలా పుట్టిన వాళ్ళకి తల-లు కొద్దిగా వెనక్కి ఉండవచ్చు. క్రమంగా వాటిని సరిచేయవచ్చు. ఒక్కోసారి వెను-క భాగం తలల దగ్గర లేక గుదము దగ్గర కలసి పుడుతుంటారు. గుండె కలసి వుంటే తప్ప మిగతా అవయవాలు కలసి వుంటే శస్త్ర చికిత్స చేయడం అంత కష్టం కాదు. ఇలా కలసి పుట్టే పిల్లల్లో ఆడ పిల్లలే ఎక్కువ !" అన్నారు డాక్టర్ సి. యన్. ప్రసాద్.

పిల్లల ఆరోగ్య విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. లేకపోతే వాళ్లు భవిష్య-త్‌లో ఎన్నో సంవత్సరాలు రకరకాల బాధలు అనుభవించాల్సి వస్తుంది. నేటి పిల్లలే రేప-టి పౌరులు కాబట్టి వీళ్ల ఆరోగ్యమే రేపటి దేశ ఆరోగ్యము. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లల ఆరోగ్య పరిస్థితుల్ని మెరు-గుపరచడానికి ప్రయత్నించాలి. పిల్లల ఆసు-పత్రులకు ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి పరచాలి. అక్కడ అన్ని వసతులతోపాటు, మందులూ లభ్యమయ్యేలా చూడాలి. ఇది ప్రభుత్వ కనీస కర్తవ్యం.

పెద్దల చమత్కారాలు

ఆయనకేఆ శక్తి వుంటె....

విడాకుల కోసం కోర్టు కెక్కేందుకు సిద్ధంగా వున్న భార్యా భర్తలు ఒకసారి ప్లీడర్ సలహా కోసం వెళ్లారు ఆ దంపతులను కలిపి వుంచేందుకు ఆయన శతవిధాల ప్రయత్నించాడు కాని వాళ్ళు ససేమిరా వినలేదు

'సరే అయితే మీరు విడాకులు తీసుకునేందుకే నిర్ణయించుకుంటే మీరు మీ ఆస్తుల్ని సమంగా పంచుకోవల్సి వుంటుంది' అన్నాడు ప్లీడర్

దానితో ఆ అమ్మాయి అంతెత్తున లేచింది 'అంటే నేను కష్టపడి దాచుకున్న యాభై వేలలో ఆయనకు సగం ఇవ్వాలంటారా?' అంది కోపంగా



'ఇవ్వాల్సిందే నీకు పాతిక వేలు, మీ ఆయనకు పాతికవేలు'

'మరి మా ఇంటి సంగతేమిటి? దానికి పెట్టిన డబ్బంతా నాదే' అంది ఆవిడ ఉక్రోషంగా

'అదీ అంతే నీకు వంటిల్లు డైనింగ్ హాలూ వస్తే మీ ఆయనకు పడకగది, 'డ్రాయిరీగ్ రూమూ వస్తాయి ' అన్నాడు ప్లీడర్


'ఆహా! అలాగా' అంది వెక్కిరింపుగా ఆ అమ్మాయి తరువాత కళ్ళతో నే నవ్వింది

'మరి మాకు ముగ్గురు పిల్లలే' అంది ఈ చిక్కుముడి ఎలా విప్పుతావో చూద్దాం అన్నట్లు

ప్లీడర్‌కు నోట్లోంచి మాట రాలేదు కాసేపయ్యాక తేరుకుని నవ్వుతూ 'సలక్షణంగా ఇద్దరూ యింటికి వెళ్ళండి ఇంకో పిల్లో పిల్లవాడో పుట్టేవరకూ కలిసి వుండండి' తరువాత చెరో ఇద్దరు పిల్లల్నీ తీసుకోండి' అన్నాడు

'అయ్యోరామ! అదేం జరిగే పని కాదులేండి ఈయన మీదే ఆధారపడ్డట్టుంటే నాకీ ముగ్గురు పిల్లలు కూడా వుండే వారు కాదు' ఆ అమ్మాయి తల అడ్డంగా తిప్పింది

—ప్రయాగ



ధర్మరాజు పట్టాభిషేకం

(గత సంచిక తరువాయి)

రాజ ప్రాసాదంలో పాండవుల గౌరవార్థం ధృతరాష్ట్రుడు విందు ఏర్పాటు చేశాడు. అక్కడికి పాండవులతో పాటు కృష్ణుడు కూడా వెళ్ళాడు. విందు సమావేశంలో ధృత రాష్ట్రుడు పాండవులను ఆశీర్వదిస్తూ "నాయనలారా! నా తమ్ముడు పాండురాజు ఈ రాజ్యాన్ని అభివృద్ధి చేశాడు. అతని కుమారులైన మీరు కూడా మీ తండ్రికి మల్లే కీర్తి ప్రతిష్టలు గడించి చల్లగా వర్థిల్లండి. మీరు ఖాండవ ప్రస్థానికి పోయి అక్కడే మీ రాజధానిని ఏర్పాటు చేసుకోండి. మన పూర్వీకులైన పురూరవ, నకుషుడు, యయాతి మొదలైన రాజులంతా ఆ నగరంలోనే వుండి రాజ్యం పాలించారు. మన వంశం వారికి అదే పురాతన రాజధాని" అన్నాడు.

ధృతరాష్ట్రుడి రాజకీయం కృష్ణుడికి అర్థమైంది. ఆయన చిలిపిగా నవ్వాడు. ధర్మరాజు ధృతరాష్ట్రుడికి నమస్కరించి "మీరెలా ఆదేశిస్తే అలా నడుచుకుంటాను" అన్నాడు. ధృతరాష్ట్రుడు విదురుణ్ణి పిలిచి ధర్మరాజు పట్టాభిషేకానికి ఏర్పాట్లు చెయ్యమని ఆదేశించాడు. ఇంతలో వ్యాసుడు వచ్చాడు అక్కడికి. ధృతరాష్ట్రుడి నిర్ణయం విని "శుభం" అన్నాడు. ఆయనే ధర్మరాజు పట్టాభిషేకానికి ముహూర్తం నిర్ణయించాడు. యుధిష్ఠిరుడి పట్టాభిషేకం రోజున హస్తినాపురంలో హడావుడి అంతా యింతా కాదు.

కౌరవ రాజ్యంలోని ఆబాలగోపాలం హస్తినాపురం తరలింది.

కొందరు నడచి వచ్చారు. కొందరు బళ్ళ మీద వచ్చారు. మరికొందరు రథారూఢులై వచ్చారు. అందరి సమక్షంలో ధర్మరాజుకు యథావిధిగా పట్టాభిషేకం జరిగింది.

ధృతరాష్ట్రుడు, కృపాచార్యుడు, భీష్ముడు, ద్రోణుడు, ధౌమ్యుడు, విదురుడు, వ్యాసుడు, కృష్ణుడు, బలరాముడు- యుధిష్ఠిరుడిని ఆశీర్వదించారు.

"నీవు ధీరుడివి, వీరుడివి, ఉత్తముడివి, ధర్మతత్పరుడివి. నీవు అజేయుడవై ప్రపంచాధి నేతవు కావాలి. నీ చేతుల మీదుగా రాజసూయ యాగం, అశ్వమేధయాగం జరగాలి. నీవు దీర్ఘాయుష్మంతుడవై చిరకాలం రాజ్యపాలన చేసి ప్రజల మన్ననలు పొందాలి. నీవు అజరామరమైన ఖ్యాతిని పొందాలి" అని దీవించారు.

ధర్మరాజు కృష్ణుడి పాదాలకు మొక్కి "కృష్ణా! కృతజ్ఞతలు చెప్పకోడం చేతకాని వాణ్ణి. ఈ అధికారం, ఈ రాజ్యం, ఇందరి ప్రేమాభిమానాలూ అన్నీ నీ దయే. నీ కృప మా మీద ఎల్లవేళలా వుండాలని ప్రార్థిస్తున్నాను. అనుగ్రహించు" అన్నాడు. కృష్ణుడు ఆయన వంక కరుణతో చూసి తలపంకించాడు.

ఖాండవ ప్రస్థం ఒకప్పుడు చాలా అందమైన నగరం.

బుధుని కుమారుడి దుష్ప్రవర్తనకీ, అకృత్యానికీ వృద్ధులైన మునుల శాపం ఆ నగరాన్ని ఎడారి చేసింది.

ఆ కారణంగా జనులంతా ఆ ఊసర క్షేత్రాన్ని వదిలి వెళ్ళవలసి వచ్చింది. ఇప్పుడెవరూ అక్కడ వుండలేరు. పచ్చని మొక్క, ప్రాణికోటి ఏదీ మనలేదక్కడ. జంతువులు కూడా వుండలేవు.

అలాంటి నిరుపయోగమైన బంజరుని అర్థరాజ్యం కింద ప్రేమంగా పాండవులకి ఇచ్చాడు ధృతరాష్ట్రుడు.

ధర్మరాజు పెదతండ్రి మోసం గ్రహించకపోలేదు. తమకు అన్యాయం జరుగుతోందని తెలిసి కూడా మౌనంగా భరించాడు.

అజాత శత్రువతను. ఎవరితోనూ అతనికి తగాదా వుండదు. ఎవర్నీ నొప్పించడు.

పాండవులు బయలుదేరి ఖాండవ ప్రస్థానికి వెళ్ళారు. కృష్ణుడు వెంటనే ఇంద్రుడికి కబురంపాడు.

ఆయన ఆఘమేఘాల మీద వచ్చాడు. "ఇంద్రా! ధృతరాష్ట్ర మహారాజు ఎంతో ఉదారంగా ఈ భూమినేలుకోమని పాండవులకిచ్చాడు. ఈ పాడు పడిన ప్రాంతాన్ని ఖాండవ ప్రస్థం అంటారు. దీనిని నువ్వు ఇంద్రప్రస్థం చెయ్యాలి. సుందరమైన రాజమహలులూ, దేవిడీలూ, భవనాలూ, కోటలూ, ఆలయాలూ నిర్మించు. చూసిన వారు అసూయ పడేలా నువ్వు ఖాండవ ప్రస్థాన్ని ఇంద్రలోకంతో సమానం చెయ్యాలి" అన్నాడు. ఇంద్రుడు సరేనని ఆ బాధ్యతను విశ్వకర్మకు అప్పగించాడు.

విశ్వకర్మ చేతిలో ఖాండవ ప్రస్థం కొత్త అందాలు సంతరించుకుంది.

ఈ మాట ఆనోటా ఆనోటా అందరికి తెలిసింది. పాండవ నగరానికి వచ్చే సందర్శకుల సందడి ఎక్కువైంది.

ఆ నగరానికి వచ్చిన వాళ్ళు తిరిగి వెళ్ళడం లేదు. ధర్మరాజు పాలనలో ఖాండవ ప్రస్థం కన్నతల్లి వొడిలా వుందని ప్రజలు ఆనందిస్తున్నప్పుడు కుంతి మనసులోనే కృష్ణుడికి నమస్కరించింది.

నారదోపదేశం

"మహారాజా! మహర్షి నారదుడు మీ సన్నిధికి వస్తున్నాడు అని అంతరంగిక సేవకుడు ధర్మరాజుకు నివేదించాడు

జరిగినకథ-7 : పాంచాల రాజు ద్రుపదుడు ద్రోణుడితో సాహచర్యం గురించి గుర్తు చేసుకుంటాడు. ద్రుపదుడివల్ల అవమానం పాలైన ద్రోణుడు అర్జునుడి ద్వారా తన ప్రతీకారం తీర్చుకుంటాడు. ద్రుపదుడు చేసిన యజ్ఞం ఫలించి కొడుకు, కూతురు జన్మిస్తారు. అర్జునుడు స్వయంవరంలో ద్రుపద రాజపుత్రి ద్రౌపదిని గెలుచుకుంటాడు. పాండవులకు ద్రౌపదినిచ్చి పెళ్ళి చేయటంలో అధర్మమేదీ లేదని వ్యాస మహర్షి ద్రుపదుడి సందేహం నివృత్తి చేయటంతో ఆ పెళ్ళి తంతు పూర్తి చేస్తాడు.

ఈ సీరియల్ శాంతవెట్‌గ్రైండర్స్ డిస్ట్రిబ్యూటర్స్_మల్టికమర్షియల్ ఎంటర్‌ప్రైజ్ వారు సమర్పిస్తున్నారు.

'అలాగా! వెంటనే తమ్ముళ్ళకు కబురు చెయ్యి మహారాణిని కూడా వెంటనే రమ్మన్నామని చెప్పు ఆ మహర్షికి ఎదురేగి స్వాగతం చెప్పాలి" అని ధర్మరాజు సింహాసనం మీద నుంచి లేచాడు

సేవకుడు వెళ్ళి భీమార్జున నకుల సహదేవులను, మహారాణి ద్రౌపదీ దేవిని వెంటబెట్టుకుని వచ్చాడు

వాళ్ళందరూ మహర్షికి ఎదురు వెళ్ళి ఆయనను సముచిత మర్యాదలతో తీసుకు వచ్చారు

నారద మహర్షి దీవెనలు అందుకుని ద్రౌపదీదేవి రాణివాసానికి తిరిగి వెళ్ళిపోయింది

ఆ తరువాత నారదుడు పాండవుల్ని ఉద్దేశించి "నాయనలారా! ద్రౌపది మీ అయిదుగురికీ భార్య ఒకే స్త్రీతో అయిదుగురు కాపురం చేస్తున్నప్పుడు అనేక సమస్యలు ఉత్పన్నం కావచ్చు మీ అయిదుగురి మధ్యా దాంపత్య సంబంధమైన అనుమానం గానీ, అసూయగానీ, అపోహలు గానీ కలగకుండా మీరు జాగ్రత్తపడాలి ఆడదాని మూలంగా రాజ్యాలు కోల్పోయిన వారున్నారు అన్నదమ్ముల మన్న సంగతి మర్చిపోయి ఏకోదరులే ఒకరినొకరు హతమార్చుకున్న వారున్నారు. మీరు ఆ విధం కాకూడదు. ద్రౌపది మూలంగా మీరు వీధిన బడితే చూసి సంతోషించాలని ధృతరాష్ట్ర సంతతి ఎదురు చూస్తోంది ఆపైన మీ ఇష్టం" అని హెచ్చరించి 'మీకో కథ చెప్పనా?' అన్నాడు.

ధర్మరాజుతో సహా అందరూ చిన్న పిల్లల్లా 'ఊ' కొట్టారు.

సుందోపసుందులు

హిరణ్యకశిపుని వంశంలో నికుంభుడనే రాజు గారికి ఇద్దరు పిల్లలు కలిగారు వాళ్ళే సుందోపసుందులు అల్లరిలో ఒకరినొకరు తీసిపోరు ఇద్దరూ ఎంతో ప్రేమగా వుండేవారు

కొంచెం పెరిగి పెద్దయ్యాక వాళ్ళకి ప్రపంచమంతా జయించాలన్న కోరిక కలిగింది

అందుకని వింధ్య పర్వతం మీద తపస్సు ప్రారంభించారు వేసవికాలంలో అగ్నిగుండంలో నిలిచి, శీతాకాలంలో చలియేటిలో మునిగి తలను నేలకు ఆన్చి చేతులు గాలిలో నిలిపి అతి కఠోరంగా తపస్సు చేశారు వాళ్ళ ఉగ్ర తపస్సుకు దేవతలు భయపడి బ్రహ్మ దగ్గరకు పరిగెత్తి 'మహానుభావా! రక్షించండి సుందోపసుందుల తపస్సు ఆపి పుణ్యం కట్టుకోండి' అని ప్రార్థించారు వెంటనే బ్రహ్మ సుందోపసుందుల ఎదుట ప్రత్యక్షమై నాయనా! మీ తపస్సుకు మెచ్చాను మీ కోరిక లేమిటో చెప్పండి అని అడిగాడు

ఇద్దరూ చేతులు జోడించి స్వామీ! ఎక్కడికి కావాలంటే అక్కడికి ఏక్షణానైనా వెళ్ళగలిగే కామగమన విద్యనూ, ఏ రూపం కావాలంటే ఆరూపం పొందగలిగే కామ రూప విద్యనూ , వాటికి తోడు సకల మాయా ప్రదర్శన శక్తినీ అనుగ్రహించండి, ఎవరి వలనా మాకు చావు లేకుండా అమరత్వాన్ని ప్రసాదించండి అని వేడుకున్నారు

ఎవరివల్లా మీకు చావు రాదు మీ వలన మీరే మరణిస్తారు ఇక తపస్సు ఆపి ఇంటికి వెళ్ళండి అని అనునయంగా చెప్పాడు బ్రహ్మ

మా చేతిలో మేము చావడమా! అది జరిగే పనికాదు' అని నవ్వుకుని వారు విచ్చలవిడిగా ప్రవర్తించడం ప్రారంభించారు

అసలే రాక్షస పిల్లలు దానికి తోడు బ్రహ్మదేవుని వరం ఇక అడ్డూ ఆపా! తోకలు తెగిన కోతుల్లా లోకం మీద పడ్డారు

ప్రజలూ, రాజులూ, బ్రహ్మర్షులూ ఎవరూ వాళ్ళ ధాటికి తట్టుకో లేకపోయారు

జపతపాలు నిలిచి పోయాయి

యజ్ఞ యాగాలు ఆగిపోయాయి

మున్యాశ్రమాల మీదికి మదపుటేనుగుల్లా, తోడేళ్ళలా, సింహాల్లా కామరూపాల్లో విరుచుకుపడేవారు

ప్రపంచమే సుందోపసుందుల ఆగడాలకు అల్లకల్లోలమైంది.

వాళ్ళ హింసా కాండను భరించలేక దేవ, గంధర్వ, సిద్ధ గణాలు బ్రహ్మను మళ్ళీ ప్రార్థించాయి.

అప్పుడు బ్రహ్మ విశ్వకర్మను పిలిచి "నీ ప్రతిభంతా వుపయోగించి ఒక అతిలోక సౌందర్య రాశిని, సృష్టించు" అన్నాడు.

ఆయన తన శక్తినంతా వినియోగించి ఒక సౌందర్యవతిని సృష్టించాడు. బ్రహ్మ ఆమెకు ప్రాణం పోశాడు

ఆ అందాల భామే తిలోత్తమ.

ఆ అమ్మాయి అందానికి, శరీర లావణ్యానికి అందరూ ఆశ్చర్యపోయారు

బ్రహ్మ ఆ పిల్లను దగ్గరకు పిలిచి "అందంలో నీకు సాటి వచ్చే వారు లేరు ఒగలు, హొయలు నీ స్వంతం నువ్వు వెళ్ళి సుందోపసుందులను ఆకర్షించు నీ మూలంగా వాళ్ళ మధ్య విరోధం రావాలి ఆ కోపంతో ఒకరినొకరు వాళ్ళే చంపుకోవాలి ఎలా ఈ కార్యం నెరవేరుస్తావో నీ ఇష్టం వాళ్ళిద్దరికీ అన్ని మాయలూ తెలుసు అంతకు మించిన మాయలు చూపాలి నువ్వు" అన్నాడు

అలాగే అని వెళ్ళిపోయింది ఆ సుందరాంగి

వెళ్ళి సుందోప సుందుల ఎదుట సాక్షాత్కరించింది

ఆవిడ్ని చూస్తూనే ఆనంద పరవశులయ్యారిద్దరూ

'ఈమే నా తోడు, నీడ' అని అన్నగారంటే 'ఈ అమ్మాయిని నేను పెండ్లి చేసుకోబోతున్నాను తమ్ముడి భార్య నీకు మరదలవుతుంది. దూరంగా వుండు' అని ఉప సుందుడన్నాడు

ఆవిడ కుడి చేతిని ఒకరు పట్టుకుంటే ఎడమ చేతిని మరొకరు పట్టుకున్నారు

ఆ అమ్మాయి విలాసంగా నవ్వుతూ ఇద్దర్నీ రెచ్చగొట్టింది

అంతే–

అంతవరకూ ఎంతో వాత్సల్యంతో వున్న ఆ అన్నదమ్ములిద్దరూ పిడిగుద్దులు గుద్దుకున్నారు

ఈ అమ్మాయి నాదంటే నాదని ఇద్దరూ ఘోరంగా పోట్లాడుకున్నారు

అన్నదమ్ముల మన్న సంగతి కూడా మర్చిపోయి ఒకరి నొకరు పొడుచుకుని రక్తం కక్కుతూ నేలకూలారు

కనుక–

"అన్నదమ్ముల మధ్య కలహానికి ఆడది కూడా కారణ మవుతుంది ద్రౌపదీదేవి మీ అయిదుగురికీ భార్య గనుక ఆ క్లేశం రాకుండా అన్యోన్యంగా, నియమ బద్ధంగా మెలగండి" అని పాండవులకు నారద మహర్షి హితవు చెప్పాడు ఆయన సలహా ప్రకారం ద్రౌపదితో ఒకరు కలిసి వున్నప్పుడు మిగిలిన నలుగురూ వాళ్ళ మందిరం వైపే వెళ్ళకూడదని పాండు కుమారులు కచ్చితమైన నియమం చేసుకున్నారు. నియమభంగం ఎవరు చేసినా పన్నెండేళ్ళు బ్రహ్మచారిగా అడవిలో తిరుగుతూ వుండాలి. అదీ కట్టుబాటు.

ఖాండవ దహనం

నడి వేసవి

ఎండలు మండి పోతున్నాయి.

చల్లగాలి కోసం యమునా తీరానికి వెళ్దామనుకున్నారు బావ మరదు లిద్దరూ.

అర్జునుడు వెళ్ళి యుధిష్ఠిరుడి అనుమతికోరాడు

"యమునా నది వొడ్డున– ఖాండవ వనం వుంది దట్టమైన అడవి పచ్చగా గుబురుగా వుంటుంది ఆ అడవిలోకి సూర్యుడి కిరణం కూడా సోకదు అక్కడికి వెళ్ళి రెండు రోజులు గడిపి వస్తాం" అన్నాడు

యుధిష్ఠిరుడు సరేనని వాళ్ళకు కావల్సిన ఏర్పాట్లన్నీ చేసాడు

క్షణాల మీద రథాలూ బళ్ళూవచ్చి నిలిచాయి రథాల్లోకి అర్జునుడు, ద్రౌపది, సుభద్ర, కృష్ణుడు, సత్యభామ ఎక్కి కూర్చున్నారు

గూడు బళ్ళలోకి వెన్న, పాలు, పెరుగు, పళ్ళు, నీళ్ళు, తినుబండారాలు ఎక్కించి దాస దాసీజనం కూర్చున్నారు

ముందు రథాలు కదిలాయి

ఆ వెనకే బళ్ళు నడిచాయి

మధ్యాహ్నమైంది

వాళ్ళంతా యమునాతీరంలో విడిది చేసారు

నదిమీద నుంచివచ్చే గాలి చల్లగా హాయిగా వుంది అక్కడికి కొంచెం దగ్గరలో నే ఖాండవ వనం

వుంది సర్పరాజు తక్షకుడు ఆ వనంలో నే వుంటాడు

ఉండుండి పాముల బుసబుసలూ, సింహ గర్జనలూ, పులుల గాండ్రింపులూ వినిపిస్తున్నాయి

ఆ అరుపులకు ద్రౌపది, సుభద్ర వులిక్కిపడి, అర్జునుణ్ణి గట్టిగా కౌగలించుకున్నారు

"మీకేం భయంలేదు నేనున్నానుగా" అని వాళ్ళను ఇంకా దగ్గరగా తీసుకున్నాడు పాండవ మధ్యముడు

"ఏవమ్మో మరదలా! ఏదో వంక దొరికింది కదా అని మీ యిద్దరూ మా తమ్ముణ్ణి ఇలా పట్టపగలే హవ్వ అని బుగ్గలు నొక్కుకుంటూ సత్యభామ సుభద్రతో పరిహాస మాడింది

సుభద్ర సిగ్గు పడింది

ఆమె బుగ్గలు ఎర్రగా అయిపోయాయి

అయిదుగురూ ఇసుక తిన్నెల మీద నడుస్తున్నారు

కృష్ణుడికి యమునంటే ప్రాణం

తన తండ్రి వసుదేవుడు తను పసి బిడ్డగా వున్నప్పుడు పొత్తిళ్ళలో చుట్టుకుని మదుం నుంచి వ్రేపల్లె తీసుకు వెళ్ళిన నాడు ఈ యమునే పరవళ్ళు తొక్కింది కృష్ణ వర్ణుడు వస్తున్నాడని ఆనందంతో అంచుల దాకా పొంగింది

ఆ ప్రవాహ వేగానికి తన తండ్రి బయపడి మ్రాన్పడి నిలబడి పోయాడు దానికి తోడు ఉరుములూ మెరుపులూ తోడయ్యాయి

"రేపటి నుంచి నా బిడ్డ ఆటపాటలన్నీ నీ చెంతనే కదా! కాస్త దారి ఇవ్వు యమునమ్మ తల్లీ అని వసుదేవుడు వేడుకున్నాడు

యమున శాంతించింది

పరవళ్ళు తొక్కడం మాని రెండుగా చీలి దారి యిచ్చింది

తను వ్రేపల్లె వెళ్ళాక గోప బాలురతో అలమందలు కాస్తూ ప్రొద్దస్తమానం ఈ నది వొడ్డునే వుండేవాడు

అదిగో అక్కడే-

ఆ సంపెంగ పొదల చాటున రాధ ముందు తను మోకరిల్లినప్పుడు కంటి కాటుక తీసి తన బుగ్గన దిష్టి చుక్క పెట్టింది



"నల్లవాడివే గాని బహు చక్కని వాడివి" అంది. తనను పైట చెంగు చాటున దాచుకుని ముద్దులు కురిపించింది.

"తన ప్రియురాళ్ళలో అగ్ర గణ్యు ఆవిడ. రాధ ఒక్కటే తను ఏ వేషంలో వున్నా, ఏ రూపంలో వున్నా గుర్తుపట్ట గలదు. సృష్టిలో ప్రతి వస్తువులో దాని బాహ్యాకారం ఎలా కని పించినా అన్ని వస్తువుల్లోనూ తనను చూడటం నేర్చుకుంది రాధ!" అనుకొన్నాడు కృష్ణుడు. అందుకే మాధవుడికి రాధంటే అంత ప్రేమ–

ఇంతలో గాలి తెర ఒకటి వచ్చి చుట్టేసుకుంది. ఆ చల్లగాలిలో "రాధాకృష్ణ... రాధాకృష్ణ" అన్న మధుర నాదం వినిపించింది:

తను పెద్ద వాడయ్యాడు.

గోకులం వదిలేసి మధురకు వెళ్ళాడు.

మధుర వెళ్ళాక జీవితమే మారిపోయింది.

అష్టపత్నులు వచ్చి చేరారు.

రుక్మిణి, సత్యభామ నెత్తిమీది దేవతలయ్యారు. వాళ్ళతో టిదే బ్రతుకైపోయింది...

"బావా ఏమిటి ఆలోచిస్తున్నావు" అన్నాడు అర్జునుడు వచ్చి.

గోపాల దేవుడు మందహాసం చేశాడు.

తలపైకెత్తి చూసేసరికి ఎదురుగా అర్జునుడి పక్కన ఒక బ్రాహ్మణుడు కనిపించాడు. దీప శిఖలా ఎర్రగా వున్నాడు.

"విప్రోత్తమా ఎవరు నువ్వు?"

"నాయనలారా! నేను అగ్నిని. హోమగుండాల్లోని ఆజ్యం తాగి తాగి నాకు అజీర్ణం చేసింది. ఈ ఖాండవ వనంలో అనేక దివ్య ఓషధు లున్నాయి. ఆ ఓషధుల్ని స్వాహా చేస్తేగాని నా ఆరోగ్యం కుదుటబడదు. నేను వన దహనాన్ని ప్రారంభించ గానే ఇంద్రుడు కుండపోతగా వర్షం కురిపిస్తున్నాడు. నా ప్రయత్న మంతా విఫలమవుతోంది. భూమిపై కృష్ణార్జునులుగా అవతరించిన నర నారాయణులు మీరు. నాకు సహకరించి పుణ్యం కట్టుకోండి" అని ప్రార్థించాడు అగ్ని.

"మేము నదీ తీరానికి వాహ్యాళికొచ్చిన వాళ్ళం. మా దగ్గర అస్త్రాలూ, ఆయుధాలూ లేవు" అన్నాడు అర్జునుడు.

అగ్ని వరుణుడ్ని ప్రార్థించాడు.

వరుణుడు ప్రత్యక్షమై అర్జునుడికి చంద్ర ధనుస్సు ఇచ్చాడు. దానికి అక్షయ తూణీరం వుంది. అది ఎప్పుడూ శర సమృద్ధమై వుంటుంది. కపికేతనం వున్న ఒక దివ్య రథాన్ని కూడా ఇచ్చాడు. ఆ రథానికి నాలుగు బలిష్టమైన తెల్ల గుర్రాలు వున్నాయి.

ఆ నాలుగింటికీ కళ్ళేలుగా నాలుగు బంగారపు గొలుసులు వున్నాయి.

అర్జునుడు వాటిని స్వీకరించి వరుణ దేవుడికి నమస్కరించాడు.

ఖాండవ దహనం ప్రారంభమైంది. ఇంద్రుడు ధారాపాతంగా వర్షం కురిపించాడు. అర్జునుడు ఆకాశంలో కిలంబులు విడిచి అగ్ని దహిస్తున్నంత మేరా శరఛత్రం ఏర్పరిచాడు. ఆ బాణాల గొడుగు చాటున అగ్ని విజృంభించాడు. ఎర్రటి మంటలు– కాళిక నాలిక చాపినట్టు... ఖాండవ వనం కాలి బూడిదవుతోంది. నల్లటి పొగ ఆకాశమంతా అలుముకుంది.

మంటలకి తట్టుకోలేక అడవి జంతువులు హాహాకారాలు చేస్తున్నాయి.

అగ్ని నిప్పులు చెరుగుతుంటే తాపసులు భయభ్రాంతులై పరిగెత్తారు.

కాళ్ళు నేలమీద ఆనలేక గెంతుతున్నాయి జంతువులు. దాహంతో నాలుక పిడచకట్టుకుపోయి నీటి కోసం అరులు చాస్తున్నాడు 'మయుడు.' పారిపోదామంటే కృష్ణార్జునులు శస్త్రాస్త్రాలూ చేతబట్టి వనం వెలుపల కాపలా కాస్తున్నారు. అరివీర భయంకరుల్లా వున్నారు. లోపలి ప్రాణులు బయటకు వెళ్తే పట్టి పల్లార్చుస్తున్నారు వాళ్ళిద్దరూ.

చావు దగ్గర పడుతోంది.

ప్రాణాలు దక్కించుకునే వుపాయం కనిపించడం లేదు మయుడికి. వాడు రాక్షసుడే కాని రాక్షస మాయలేవీ పనికొచ్చేట్టు లేవు. ఏ రూపంలో బయటకు వెళ్ళినా కృష్ణార్జునుల చేతుల్లో చావు కొనితెచ్చుకున్నట్టే...

అయినా ప్రయత్నించాడు.

"ఎవడు రా నువ్వు... దమ్ములుంటే బయటకురా– వచ్చి మా ఎదుట నిలబడు... నీ కామరూప విద్యలు మాకు తెలీవనుకోకు. నేనే అసలు మాయల వాణ్ణి! నా దగ్గరా నీ ఆటలు? తల్చుకుంటే నువ్వు ఎక్కడ వున్నా ఏ రూపంలో వున్నా హతమార్చ గలను" అన్నాడు కృష్ణుడు.

మాయా రాక్షసుడు భయపడి పోయాడు.

వనం వెనుక వేపుకు పరిగెత్తాడు.

అక్కడ అర్జును డున్నాడు.

"కుంతీ తనయా! నేను మయుణ్ణి. రాక్షసుల గృహ నిర్మాణ శిల్పిని. ఈ వనంలో ఎంతో కాలంగా వుంటున్నాను. నువ్వు తప్ప నన్ను ఆదుకునే వాళ్ళెవరూ లేరు. నన్నీ మంటల నుంచి కాపాడు. నాకు ప్రాణభిక్ష పెట్టు" అని అర్జునుడి కాళ్ళమీద పడ్డాడు.

అర్జునుడు అతనిని లేవనెత్తి "నీకొచ్చిన భయ మేం లేదు" అన్నాడు.

రాక్షసుడి ప్రాణం కుదుటపడింది.

అర్జునుడు చేరదీశాడు గనుక కృష్ణుడు కూడా అతనిని కనికరించి వదిలేశాడు.

మయుడు వాళ్ళిద్దరికీ నమస్కరించి–

"నాయనలారా! మీరు నా ప్రాణాలు కాపాడారు.

విలువైన పాఠకులకు బహుమతులు!

ప్రయాగ రామకృష్ణ ద్రౌపది సీరియల్ మీద ఒక చిన్న పోటీ విజేతలకు విజయవాడ నాగేశ్వరీ పబ్లికేషన్స్ వారు యిచ్చే బహుమతులు!

వివరాలకు వచ్చేవారం ఆంధ్ర సచిత్ర వారపత్రిక చూడండి!

–ఎడిటర్

కృతజ్ఞతగా మీకు నేనేమి ప్రత్యుపకారం చెయ్యగలనో చెప్పండి' అన్నాడు

"ప్రయోజనాన్నీ, ప్రత్యుపకారాన్నీ ఆశించి సహాయం చెయ్యడం ధర్మం కాదు అది మా అభిమతం కూడా కాదు

"ప్రభూ! మీ దయకు నేను ఖరీదు కట్టడం లేదు మీరు చేసిన సహాయానికి కృతజ్ఞతలు మాత్రమే చెల్లిస్తా నంటున్నాను పొరపాటు మాట్లాడితే మన్నించండి అని మయుడు చేతులు జోడించాడు

"మాయా! నువ్వు నీలోని రాక్షసత్వాన్ని జయించావు కృష్ణపరమాత్మకు ఏది ప్రీతి కలిగిస్తే అది చెయ్యి అయనకు యేది ఇష్టమో నాకూ అదే ఇష్టం' అన్నాడు అర్జునుడు

మయుడు కృష్ణుడి ఆజ్ఞ కోసం చేతులు కట్టుకుని నిలబడ్డాడు

శ్రీ కృష్ణమూర్తి అంతర్ముఖుడయ్యాడు

దేవకీ నందనుడిగా ధర్మ సంస్థాపన కోసం తను అవతరించాడు ధర్మానికి ఆపద వాటిల్లుతోందని తెలిసి భూమికి దిగి వచ్చాడు

"తండ్రీ! నాకు పాపభారం పెరిగింది నేనీ బరువును మొయ్యలేను నా బాధను నివారించు అని నేలతల్లి మొరపెట్టుకుంటే శ్రీ మహావిష్ణువే శ్రీ కృష్ణుడై జన్మించాడు

"కంసుడై పుట్టిన కాలనేమితో మొదలైన రాక్షస సంహారం కురుక్షేత్రంలో మహాభారత యుద్ధం ద్వారా పరిసమాప్తం కాబోతోంది"– అనుకున్నాడు కృష్ణుడు.

జయ విజయులకు తను ఇచ్చిన మాట కూడా గుర్తొచ్చింది అయనకు

"హిరణ్యాక్ష హిరణ్యకశిపులుగా వాళ్ళు భూమి మీద అవతరించారు

వాళ్ళను తను సంహరించాడు

మళ్ళీ వాళ్ళు రావణ కుంభ కర్ణులుగా జన్మించారు

వాళ్ళనీ హతమార్చాడు తను

ఇప్పుడు జయ విజయులు శిశుపాల, దంత వక్త్రులుగా పుట్టారు

ఇదే చివరి జన్మ వాళ్ళకు ఆఖరి మెట్టు మీద వున్నారు తను వాళ్ళని సంహరించి మోక్షమివ్వాలి.

ఈ ఆలోచన రాగానే కృష్ణుడు చిన్నగా నవ్వుకుని "కౌరవ నాశనానికి ఉడుతా భక్తిగా 'మయుడు' కూడా తోడ్పడ బోతున్నాడు అనుకున్నాడు

అంకురార్పణ ఈ రాక్షస శిల్పే చేస్తున్నాడు

ఆకాశంలో పిడుగు పడింది

మేఘాలు గర్జించాయి

ఉన్నట్టుండి చీకటి అలుముకుంది

అర్జునుడు, మయుడు ఆశ్చర్యంగా చూశారు

"మరేం లేదు ఖాండవ వన దహనం పూర్తయింది అగ్ని చల్ల బడ్డాడు" అన్నాడు

వారఫలం

30-6-1989 శుక్రవారం మొదలు **6-7-1989** గురువారం వరకు

మేషం: గగనమండలిలో, తారాపథంలో, రాశిచక్రంలో అనుకూల మార్పులు వచ్చాయి. భారీ వ్యాపారం లాభప్రదాయకం. రాజకీయాలందు అనుకూలత. విద్యావేత్తల సహాయమున్నది. ప్రభుత్వాదరణ యున్నది. స్త్రీలకు: వాహనానుకూలత, వృత్తియందు పెంపు.

వృషభం: అనవసరంగా కాలయాపన చేయవలసిన సమయం రావచ్చు, జాగ్రత్తపడాలి. పత్రికా వ్యాపారం చేసేవారికి, పాత్రికేయులకు అనుకూలసమయం. రాజకీయాలందు అనుకూలం. సభారంగాన ప్రసిద్ధి యున్నది. ఒకానొక గడ్డుసమస్య పంచాయతీమార్గాన పరిష్కారం కాగలదు. స్త్రీలకు: సర్వవిధాలా మేలు.

మిధునం: పదిమందిలో ప్రతిష్ఠ రానున్నది. మాటకు గౌరవం చేకూరనున్నది. ప్రభుత్వ పరంగా మీకు రావలసిన డబ్బు ఉంటే మేలు. పాత్రికేయులకు, పత్రికారంగ ప్రసిద్ధులకు అనుకూల సమయం. రాజకీయంగా పెంపు చెప్పదగిన సమయం. స్త్రీలకు: ధన విషయంగా ఎలాంటి యిబ్బంది లేదు. ఆరోగ్య వృద్ధి.

కర్కాటకం: కళారంగావకాశాలు కొందరకు, చలన చిత్ర పరిశ్రమయందు పెంపు కొందరకు, వస్తు వాహన సేకరణ నిమిత్తం దూర ప్రాంతాలకు ప్రయాణం కొందరకు చెప్పదగిన అంశం. వృత్తియందు పెంపు కొందరకు, ప్రయాణానుకూలత కొందరకు. స్త్రీలకు: ఉద్యోగించు అందరకు ప్రసిద్ధి, ఆదాయ వృద్ధి.

సింహం: చుట్టుప్రక్కల వారితో, ఉద్యోగమందు సాటి మిత్రులతో, రాజకీయ వేత్తలతో యిబ్బందులకు గురి కారాదు. అనుకూల సమయం గాదు. గ్రహించండి. దూర ప్రాంతాలకు వెళ్లాలనే మీ యత్నం సానుకూలమయ్యే సమయం. స్త్రీలకు: అధిక ఆదరణ, వృత్తి పెంపు, ఆరోగ్యమందు అభివృద్ధి, గ్రహించాలి.

కన్య: వ్యవహారరీత్యా మీకు అనుకూలమే. వస్తు వాహన సేకరణకు అనుకూలమే. సభారంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. నూతన వ్యాపారారంభానికి అనుకూలం. శుభదాయక వారం. శుభం నిశ్చయం కావచ్చు. రాహు కేతు గ్రహాల అనుకూలత యున్నది. స్త్రీలకు: ప్రయాణించ వలసిన మానుకోవటం శ్రేష్ఠం. వ్యాపారం చేసేలాగైతే 'జాయింటు' మానుకోటం మేలు. అభిమానించే వారున్నారు, గ్రహించాలి.

తుల: అప్రయత్న ధనలబ్ధి. రాజకీయరంగాన ప్రసిద్ధి కనిపిస్తుంది. విద్యార్థులకు ఆశించిన విధంగా విద్యారంగాన అభివృద్ధికరమైన మార్పులు రానున్నవి. వివాదాలకు చోటివ్వకండి, అనవసర వ్యక్తులు యింటికి రానున్నారు. స్త్రీలకు: ఆనంద సమయం, వృత్తియందు పెంపు.

వృశ్చికం: క్రమంగా మీకు అభివృద్ధికరమైన మార్పులు వృత్తి ఉద్యోగ రంగాలందు కనిపిస్తాయి. విద్యావేత్తల సహాయ మున్నది. ఒక సంస్థ నుండి మరియొక సంస్థకు పోగల అవకాశాలున్నాయి. విలువగల వస్తువులు సేకరించుకో నున్నారు. స్త్రీలకు: నగలు చేయించుకొనుట, శుభ కార్యాచరణం చెప్పదగిన ముఖ్య మార్పులు, సదవకాశాలు, గ్రహించండి.

ధనుస్సు: చాలమందికి ప్రయాణావకాశాలున్నాయి. ఒకవేళ వ్యాపార సంబంధంగా ప్రయాణించవచ్చు. వృత్తియందు వికాసం, సజ్జన సాంగత్యం, రాజకీయరంగాన ప్రతిభ రాణించే అవకాశా లుంటాయి. ఏమైనా యింకా కొంతకాలం 'శనిబాధ' ఉండనే ఉన్నది. శని గ్రహ జపం అవసరం. స్త్రీలకు: అన్నిరంగాలలో అభివృద్ధికరమైన మార్పులు రానున్నవి గ్రహించాలి.

మకరం: వృత్తి వ్యాపారాలందు మీకు అభివృద్ధికరమైన మార్పులు రాగలవు. సుఖశాంతు లున్నాయి, ఆదాయ లోపం లేదు. అనుకోకుండా దూర బంధువులు రానున్నారు. సభారంగాన చక్కని అవకాశాలు రానున్నవి, గ్రహించాలి. స్త్రీలకు: ఉద్యోగమందు చక్కని మార్పులు రానున్నవి, ఒకవేళ ఎంతకాలంగానో రావలసిన 'ప్రమోషన్'లు అయినా రావచ్చు, గ్రహించండి.

కుంభం: 'శనిగ్రహ' బలమున్నది. లాభస్థాన స్థితుడు శనిగదా! నాల్గు విధాలా మేలైన సమయం. అధికారమందు వృద్ధి చేకూరనున్నది. ఆదాయమందు అభివృద్ధి. సభారంగావకాశా లున్నాయి. యత్న కార్యసిద్ధి. రచనారంగాన ప్రసిద్ధి గలవారికి చక్కని అవకాశాలున్న సమయం. స్త్రీలకు: అన్నివిధాలా అభివృద్ధికరమైన మార్పులున్నాయి.

మీనం: ఏదో చేద్దామని, ఏదో సాధించాలని, ఉబలాటపడటం మేలుగాదు. గ్రహబలంలో అనుకూల మార్పులు యింకా అమరలేదు. వృత్తి ఉద్యోగాలందు పెంపు చెప్పదగిన సమయం గాదు. కళాసాహిత్యరంగాలలో చిక్కిన అవకాశాలు దూరమవుతాయి. స్త్రీలకు: ధన ధాన్యవసతికి ఆస్కారం, విద్యారంగాన వృద్ధి, సుఖానందం, స్త్రీమూల కానందం చెప్పదగిన అంశం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

గోపాల దేవుడు నవ్వుతూ

ముగ్గురూ నడుస్తున్నారు

విడిదికి చేరే ముందు కృష్ణుడు మయుణ్ని దగ్గరకు పిలిచి- "యుధిష్ఠిరుడి కోసం నువ్వొక అద్భుతమైన రాజమహల్‌ను నిర్మించాలి అది చూసి ముల్లోకాలూ విస్తుపోవాలి నీ చాతుర్యంతో దానిని ఉజ్వలంగా తీర్చి దిద్దు నీకేం కావాలన్నా విజయుణ్ని అడుగు అని ఆదేశించాడు

మయుడు సరేనని శిరసా నమస్కరించాడు

లీలామానుష విగ్రహుడైన శ్రీ కృష్ణమూర్తి చిరునవ్వులు చిందించాడు

ఆ చిరు నగవుల కాంతి ప్రసరించి మయుడికి ఎక్కడలేని శక్తి, ఉత్సాహం వచ్చాయి

మయసభ

కోటి మెరుపు తీగల వెలుగుతో, వేగంతో పరవళ్ళు తొక్కుతూ, సుళ్ళు తిరుగుతూ, నురగలు కక్కుతూ జల రూపం దాల్చిన ప్రభంజనంలా దివి నుంచి భువికి దిగి వచ్చిన సురగంగను శివుడు తన జటాజూటంతో పట్టి నిలిపాడు జడలు కట్టిన ఈశుడి శిరోజాల నుంచి గంగమ్మ తల్లి బొట్టు బొట్టుగా రాలిపడటం వలన కైలాస పర్వతానికి, మైనాక పర్వతానికి దగ్గరలో ఒక సరస్సు ఏర్పడింది దానినే బిందు సరస్సంటారు

ఈ సరస్సు నుంచే గంగ ఏడు పాయలుగా చీలింది మూడు పాయలు తూర్పు దిక్కుగా, మరో మూడు పాయలు పడమర దిక్కుగా

ద్రౌపది

ప్రవహించాయి ఇంకొకటి భగీరథుడ్ని అనుసరించి బాగీరథి అయింది

బిందు సరస్సుకు దగ్గరలోనే నర నారాయణులు తపస్సు చేశారు

మయుడు రకరకాల రత్నాలనూ, మంచి ముత్యాలనూ, మణులనూ ఆ సరస్సులోనే దాచి వుంచాడు ధర్మజుడి సభా భవన నిర్మాణానికి ఇప్పుడు అవి అవసర మొచ్చాయి

కామగమనంతో క్షణాల మీద మయుడు బిందు సరస్సు చేరాడు సరస్సు లోపలి మణులూ, రత్నాలూ, శంఖము, గద తీసుకుని సభా భవన నిర్మాణానికి సాయపడేఅనేక వందల మంది అనుచరులని కూడా తనతో పాటు ఇంద్ర ప్రస్థానికి తీసుకు వెళ్ళాడు

గదను బీముడికి బహూకరించాడు

అతను మహదానంద పడ్డాడు

దేవదత్త శంఖాన్ని అర్జునుడికిచ్చాడు

ఆయన అందల మెక్కినంత సంబర పడ్డాడు

మయుడు సభా భవన నిర్మాణాన్ని ప్రారంభించాడు భూలోకానికే తలమానికంగా దానిని నిర్మించాడు సభా భవనాన్ని చూసిన వాళ్ళందరూ ఖాండవ ప్రస్థానికేదో గొప్ప అదృష్టం పట్టిందనుకున్నారు పధ్నాలుగు నెలల్లో అపురూప రాజ ప్రాసాదాన్నీ, పాండవ సభా భవనాన్నీ నిర్మించి ఆ నగరానికి కొత్త వూపిరి లూదాడు మయుడు

సభా బవనం చుట్టూరా సుందర నందనోద్యాన వనం అక్కడ, గాలిలో చెట్లు ధైర్యంగా తలలూపుతున్నాయి మధు మాలతీ లత వొకటి చిత్రంగా సభా భవనం స్తంభాలను పెన వేసుకుని తన చివురు చేతులతో చక్కిలిగిలి పెడుతోంది

ప్రేయసి చేతులు సాచి ఉన్నతుడయిన ప్రియుణ్ని కౌగలించు కుంటున్నట్టుంది- మాధవీ లత మణిమయ కంబాన్ని ఆలింగనం చేసుకోవడం

ద్రౌపదికి ఎంతిష్టమో ఆ లత చేష్ట, పూలతీవల పచ్చని నాళాలలో ప్రవహించే ప్రేమ రస వాహినిని గురించే ఆ తోటలోని కోకిలలు గానం చేస్తున్నట్టని పిస్తుంది పాండవ పత్నికి

చల్లగాలి పసిపిల్లలాగా వచ్చి ఆ పువ్వుతో కాసేపు, ఈ పువ్వుతో కాసేపు ఆనందంగా ఆడుకుంటుంటే ద్రౌపదికి తనువు పులకరించేది బిడ్డలను చూసుకుని మురిసే తల్లిలాగా అక్కడ నుంచి కదిలి వచ్చేది కాదు ఆ చెట్లు, ఆ పూలు, కోకిలమ్మ పాటలు, పూల లేత రంగులు, చెట్ల సందుల్లోంచి దూసుకుపోయే చల్లగాలులూ ఇవన్నీ అమృతోపమానంగా వుండేవి ఆవిడకు


రాజమహల్‌నీ, పూలతోటనీ వూరికే మనసులో తలుచుకుంటేనే ఆమె పరవశురాలయ్యేది నిన్న గడిచి పోయింది రేపు ఇంకా రాలేదు కనుక ఆ రెంటినీ అసత్యాలుగానే బావించాలని తెలియని అబలత్వం ఆవిడది


ఈ రోజు ఆవిడ ఉనికి, ఆట పాటలు, బ్రతుకు అన్నీ ఒక మహా సౌధంలో!


మరి రేపో?

(ఇంకా ఉంది)

నేషనల్ అవార్డు & క్వాలిటీ కంట్రోల్ సర్టిఫికేట్ పొందిన ఏకైక వెట్‌గ్రైండర్.







శాంతా వెట్ గ్రైండర్స్.

డిస్ట్రిబ్యూటర్స్: మల్టీకమర్షియల్ ఎంటర్‌ప్రైజెస్.

5/467, అశోక్‌నగర్ విజయవాడ-7 Ph:52521

138, రాష్ట్రపతి రోడ్ సికిందరాబాదు Ph:834207

షాపునెం:9 లీలామహల్ కాంప్లెక్స్ డాబాగార్డెన్స్, విశాఖపట్టణం Ph:60415

రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు A.P.S.T.C. ద్వారా సులభ వాయిదాలపై లభించును.

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు –13

ఆధారాలు

నిలువు

2 లవణములో కొంచెమున్నది
3 కృష్ణుని తమ్ముడు యయుదాసుడన్నా నితడే
4 అలకలు సవరిస్తే కపంపన్నది
5 విన్నుకు ప్రథమ అంటితే విష్ణువు
7 నిలివగంలం కదు వ్రాత చూడండి
9 రెక్కలు కొద్దిగ మారితే యుక్కలు
10 న దగియున్నను ప్రసూదము తప్పదు రాజరాజ
13 దేశభాషలందు తెన్ను
14 ఇది తగిలితే బాధ తప్పదు
16 యీాడు నీళ్ళు కాదు సముద్రమే
17 తెలుగులో విఘ్నేశ్వరుడు
18 ~వి చెంచుకుంటే కాళ్ళ మీద పడుతుంది


అడ్డం

1 కౌరవుల సోదరి సైంధవుడి భార్య
3 శ్రీకాళహస్తి తో మొదట కనబడేదిదే
6 గుచ్చుకుంటుంది
8 ఇంట్లో గబ్బిలాల కంపు ఇంటి పేరు ఇదయితే సామెత
10 మన్మథుడు
11 బొక్కలు వెదకితే వెనుక నుండి ఇలా అంటారు
12 ఏనాడు లేనిది ఈ మధ్య మన రాష్ట్రంలో ఇవి ఎక్కువైనాయి
13 ఈ నిలువును గజిబిజి చేస్తే రోగమే
15 పంచకల్యాణి బిరుదు దీనికేవుంది
17 రామాయణంలో పిడకల వేట
19 రాముడికి ఎంగిలి పండ్లు పెట్టింది
20 చక్కిలి గ్రక్కునున్నదే!

ఆధారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/- ల బహుమతి లభిస్తుంది– ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

– సం.

గడువు తేదీ : 29–6–'89



కూర్పు పింగళి వి కృష్ణారావు

ఆంధ్రసచిత్రవారపత్రిక


పేరు ....

చిరునామా : ....

....

....

ACC. NO.
CL. NO.
LANGUAGE
DATE



ఆయుర్వేదం ద్వారా కేన్సర్ చికిత్స

39 సంవత్సరాల వయసుగల లక్ష్మప్ప హనుమంతప్ప పూజారి అను నేను కేన్సర్ (Sarooma Soft tissue of left leg)తో బాధపడుచుండే డివాడిని. నేను రెండు శస్త్రచికిత్సలు, కెమోథెరిపి మరియు రేడియేషన్ కూడా చేయించుకొన్నప్పటికి తగినంత గుణం కన్పడలేదు.

నేను ఆశలు వదులుకొన్నప్పుడు కన్నడ మాగజైన్‌లో చిక్కడపల్లి, హైదరాబాద్‌నకు చెందిన ఒక ఆయుర్వేద డాక్టరు, డాక్టరు ఎమ్. బాబూరావు గారిచే క్యాన్సరు రోగ నివారణ గురించి ఒక ప్రకటన చూడటం తటస్థించింది. గత 9 నెలల నుండి ఆయన మందులు తీసుకొన్నాను. నాకు పూర్తిగా నయమయినట్లు వైద్యపరంగా క్యాన్సరు నిపుణుల నుండి తెలిసికొన్నాను.

ఈ రోగంచే బాధపడుచున్న ఇతర రోగుల క్షేమం కోసం నేను ఈ ప్రకటన ప్రచురిస్తున్నాను. ఇట్టివారు నివారణ కోసం డాక్టరు గారిని సంప్రదించండి.

ప్రచురిస్తున్నవారు

శ్రీ లక్ష్మప్ప హనుమంతప్ప పూజారి,
క్లాత్ మర్చంట్,
పోస్టు: మూడల్గి తాలూకా, గోకక్,
జిల్లా: బెల్గామ్ (కర్ణాటక రాష్ట్రం)

ప్రోగ్రామ్ షెడ్యూలు

చిరునామా	ఫోన్లు	సంప్రదించు రోజులు
నివాసం డా. ఎం. బాబూరావు, క్యాన్సర్ ఇన్‌ఫెర్మరీ 2-1610, సెడామ్‌రోడ్, మోములక్యాంటం, గుల్బర్గా (కర్ణాటక రాష్ట్రం)	21452	ప్రతి సోమవారం, మంగళవారం
క్యాన్సర్ ఇన్‌ఫెర్మరీ 1-1-271/3, చిక్కడపల్లి, బస్‌స్టాప్ దగ్గర, హైదరాబాద్-20.	64735	ప్రతి శుక్రవారం మధ్యాహ్నం
C/o హోటల్ రామ్ ఇంటర్నేషనల్ 114, కోడంబాకమ్ హైరోడ్, మద్రాసు-600 034	473350 473422	ప్రతి శనివారం
C/o హోటల్ బృందావన్, ఎం.జి. రోడ్, బెంగుళూరు	573271	ప్రతి ఆదివారం
C/o హోటల్ మిడ్‌టౌన్. అంధేరి రైల్వే స్టేషన్ ఎదుట (వెస్ట్) బొంబాయి	6288882 6203476 6286635	ప్రతి బుధవారం

శ్రీక్షరఛాఫ్లజ

(5వ పేజీ తరువాయి.....)

'అన్న'గారి బొమ్మ

ఆరుకోట్ల ఆంధ్రులచే 'అన్న'గా పిలబడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, నేషనల్‌-ఫ్రంట్ అధ్యక్షుడిగా, తెలుగుదేశం పార్టీ అధినేతగా దేశ ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటున్న అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారి (ముఖచిత్రం-26-5-89) జన్మదినం మే 28వ కావడం, పత్రిక ప్రత్యేకంగా ముస్తాబై అన్న గురించిన ఎన్నో విషయాలను తెల్పినందులకు మాకెంతో ఆనందంగా ఉంది.

ఏ పత్రికా ప్రవేశపెట్టని విధంగా పాఠకుల ఉత్తరాలకు బహుమతి ప్రవేశపెట్టిన మొదటి పత్రిక మన ఆంధ్రపత్రికే కదా! ఎన్నో శీర్షికలతో, ఎంతో మంది పాఠకులు పాల్గొని "మెదడుకు మేత" పెట్టే విధంగా దిన దినం ఎంతో అందంగా తయారౌతూ అందరి ఆదరాభిమానాలను చూరగొంటూ మూడు తరాల పాఠకులచే 'భేష్' అనిపించుకుంటున్న పత్రిక బహుశా వేరే లేదేమో! మరి. ముఖ్యంగా నూతన రచయిత(త్రు)లు పాల్గొనే శీర్షిక ఈ 'కథల వర్క్‌షాప్' చక్కని ఆలోచన. అభినందనలు.

శ్రీమతి పోలోజు ధనలక్ష్మి,
ఏ. వెంకటాచారి, బోడుప్పల్

శ్రీశ్రీ కథ

16 జూన్ ఆంధ్ర సచిత్రవారపత్రిక మాకు ఎంతో ఆనందము కలిగించినది. ఈ వారము మీరు ప్రచురించిన "శ్రీశ్రీ కథ విందామా?" నిజంగా ఈ వారము పెద్ద హైలైట్. ఏ పత్రిక చెప్పని విషయాలను శ్రీశ్రీ గురించి మొదటిసారి తెల్పినందుకు మీకు మా యొక్క కృతజ్ఞతలు. సూపర్ హిట్ రచయిత శాతవాహన కలం నుండి విరజిమ్ముతున్న వజ్ర సంకల్పం సీరియల్‌తో పత్రిక యొక్క ముఖచిత్రం వజ్రములాగా వెలిగిపోతున్నది.

-వి. హన్మాండ్లు, నిజామాబాద్.

నాటికి-నేటికి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గారి ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్రవారపత్రిక మమ్మెంతగానో ఆకట్టుకుంది. తాజాకాలమ్‌లో 'మెనీహ్యాపీ రిటర్న్స్, ఆఫ్‌దడే !' శీర్షికన ఎన్టీఆర్‌తో వీరాజీగారి ఇంటర్వ్యూను ప్రచురించారు. ఇరవై అయిదుసంవత్సరాల క్రిందట ఆయన భావాలు నేటికీ అక్షరసత్యాలుగానే ఉన్నాయి. ఎప్పటికీ తరగని ప్రజాభిమానం గల నాటి అందాలరాముడు నేటి తెలుగు దేశాధీశుడు, ఆయన పుట్టినరోజు సందర్భంగా ఆనాటి మాటలు ఈనాడు గుర్తుచేయటం సందర్భోచితం. నిజంగా ఎన్టీఆర్ ఎవర్‌గ్రీన్ స్టార్. ముఖచిత్రం పత్రికకే హైలైట్. మనోజ్ఞకరం. ముగ్ధమనోహరం.

పత్రిక పాఠకునిగా మాదొక చిన్న [illegible] ముఖచిత్రం వేసిన ఎన్.టి. [illegible]. ఫొటో మరియు వ్యాసంలో [illegible] ఫొటోలు మాకు [illegible]ంచగలరా దానికయ్యే ఖర్చు మొదలగు వివరాలను తెలుపరూ.

ఎన్.రాజేశ్వరరావు, విశాఖపట్నం

మీరు అవికొని చూసే ఈ ఉత్తరం రాశారు. సం.

ముగింపు

పత్రికలో మీరు ప్రచురిస్తున్న "అన్వేషి" సీరియల్ ముగింపు చాలా బావుంది. ఈలాంటి మంచి సీరియల్స్ ప్రచురించండి.

కామవరపు శ్రీదేవి, ఏలూరు.

పురాణపండ లక్ష్మి, కాకినాడ.

కామవరపు సత్యలక్ష్మి, ఏలూరు.

చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ వారి

ఉచిత వైద్యసలహాలు

ఆయుర్వేద రంగంలో విశేష అనుభవంగల వైద్యవిద్వాన్, ఆయుర్వేద భిషక్ శ్రీ ద్విభాష్యం కాశీ విశ్వనాథం సన్స్ వారు మీ ఆరోగ్య సమస్యలకు ఆంధ్ర సచిత్రవార పత్రిక ద్వారా వ్యక్తిగత సలహాలు యిచ్చెదరు. మీ సమస్యలను క్లుప్తంగా కార్డు/ఇన్‌లాండ్ లెటర్ ద్వారా , ఆంధ్రసచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి వ్రాయండి.

పేరు . . . .

వయస్సు . . . .

వ్యాధి వివరములు. . . . .

చిరునామా . . . .

. . . .

ACC. NO.
CL. NO.
LANGUAGE
DATE:

ఇది పత్రిక
అందరి పత్రిక...
ఆంధ్ర సచిత్రవార పత్రిక

తెల్ల మచ్చలు



ఇటీవలనే కనుగొన్న మా ఔషధాన్ని పై పూతగా వాడినట్లయితే 3 రోజుల తెల్లమచ్చలు రంగు మ[illegible] చర్మం మామూలు రంగుకి వస్తుంది [illegible] పూర్తి వివరాలు వ్రాయండి.

SHYAM AYURVED BHAVAN (A)
P. O. KATRI SARAI (GAYA)

Adviser S RADHAKRISHNA, Editor VEERAJI,
Printed and Published by S NAGESWARARAO for Nageswara Rao Estates Ltd,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003
Phones Editorial 75667, Business 61247, 61248